పరిణామం

డా॥ సమరం

నవభారత్ బుక్ హౌస్

SHOUT
SHARE
IT

PSYCHO

డా॥ సమరం

నవభారత్ బుక్ హౌస్

సైకో (రెండవ భాగం)

(ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సౌజన్యంతో)

రచన :

డా॥ జి. సమరం, M.B.B.S.

వాసవ్య నర్సింగ్ హోమ్,

రైలు స్క్వేర్, విజయవాడ-520 003.

ప్రథమ ముద్రణ : నవంబర్, 1993

ISBN - 81 - 85659 - 48 - 6

ముద్రణ :

అనూరాధా ప్రింటర్స్,

విజయవాడ-520 001.

వెల : రు. 30-00

ప్రచురణ :

నవభారత్ బుక్ హౌస్

ఏలూరు రోడ్డు • విజయవాడ-2

"స్టిమ్యులేషన్" కోసం
సిగిరెట్ త్రాగేవారు కొందరయితే—
విలాసానికే – వినోదానికే
పొగ పీల్చేవారు మరికొందరు
కానీ—
భార్యల వంటిమీద చురకలు
పెట్టడానికి సిగిరెట్ ముట్టించుకునే
మహనీయులు కూడా ఉంటారంటే
మీరు నమ్ముతారా ?
సిగిరెట్ కాల్చి
ఆనందించడం – 'సహజం'
సిగిరెట్‌తో భార్యను
కాల్చి – హింసించి–
మహదానంద పడడం – 'శాడిజం'
వేదించే భర్తలూ—
రోదించే భార్యలూ—

మీ ఊళ్ళో—
మీ వీధిలో—
మీ పొరుగున—
మీ స్నేహితురాళ్ళలో—
ఎవరో ఒకరు
బలి అవుతూ ఉండొచ్చు
అటువంటి వంచితల
రోదనలకు సరైన
నవలా ప్రిస్క్రిప్షన్—

సైకో

రెండవ భాగం

రెండవ భాగం

ఆ గదికి నలువైపులా స్మోక్ గ్లాసెస్ పైపెచ్చు ఏ.సి.

ఆ గదిలోని వ్యక్తి పరిసరాల్ని చూడగలడు.

కానీ అతడ్ని బయటివారు చూడలేరు.

అది ఏ.సి. రూము అయినందున లోపలి మాటలు బయటకు వినిపించవు.

డ్రాయింగు రూములో కూర్చుని మాట్లాడుకుంటున్న గాయత్రిని– రజితని గ్లాసు రూము నుంచి జయంత్ గమనిస్తున్నాడన్న విషయం వారికి తెలియదు.

అంతకు మించి–వారు కూర్చున్న సోఫా ప్రక్కన ఓ టెలిఫోనువుంది. చూసేవారికి ఫోను రిసీవర్ క్రెడిల్ చేసినట్లు కనిపిస్తుందిగాని, దానిని సరిగా క్రెడిల్ చేయలేదు. ఆ ఫోనుకి ఆవలివైపు నున్న వ్యక్తి వారి సంభాషణని వినగలడు.

ఇప్పుడు జరుగుతున్నది అదే– గాయత్రి, రజితల సంభాషణని కార్డ్‌లెస్ ఫోనుమీద జయంత్ వింటున్నాడు.

ఆ ఇంట్లో రెండు ఫోనులు వున్నాయి. రజిత ఇంట్లోకి రావడం చూసిన జయంత్ తన ఇంట్లోని ఒక ఫోను నుంచి మరో ఫోనుకి డయల్‌చేసి ఈ ట్రిక్ ప్లేచేశాడు. ఈవిషయం ఆ ఆడవాళ్ళిద్దరికీ తెలియదు. తమ ధోరణిలో తాము మాట్లాడుకుంటున్నారు.

వాడాక్కగా ఓ ముప్పావు గంట తర్వాత రజిత వెళ్ళిపోయింది.

రజిత వెళ్ళగానే పై అంతస్తు నుంచి క్రిందికి దిగాడు జయంత్– "అబ్బా, నలభైఏడు యుగాల తర్వాత నా హృదయ రాణిని చూడగలుగుతున్నాను" అంటూ!

అతని మాటలు బిల్లియడింగ్‌గా వున్నాయి; అంతకు మించి మనసును మల్లెల మాలలా తాకుతున్నాయి.

రావడం రావడం లిన్నగా గాయత్రి కూర్చున్న సోఫా ప్రక్కకి వచ్చాడు.

జయంత్‌ని తన పై ఆఫీసరుగా చూసింది ఎక్కువ– భర్తగా చూసింది తక్కువ. ఆ అలవాటు కొద్దీ చివాలున లేచి నిలబడిపోయింది. కాని అతడు ఆమె కా అవకాశం ఇవ్వకుండా పొదివి పట్టుకుని ముందు తాను సోఫాలో కూర్చున్నాడు; తర్వాత ఆమె! అలా కూర్చోవడంలో ఆమె తిన్నగా అతడి ఒళ్ళో కూర్చుంది. తన ఎడమ చేతిని ఆమె నడుము చుట్టూ చుట్టి చీర కుచ్చెళ్ళ పైన, జాకెట్‌కి అడుగు భాగాన అదిమి పట్టుకున్నాడు— కుడి

చేతిని ముందుకు జరిపి లోనికి జారిపో వైఖరిలోకి మార్చాడు.

ఆ భంగిమ ఆమెకు ఆనందంగా వుంది; పులకింతగా వుంది; మైమరపించేలా వుంది.

ఇతడి గురించేగా రజిత అలా మాట్లాడింది? అని మనసులోనుగా అనుకుంటున్నది.

"ముందో రాత్రివేళ— స్నేహితురాలింట్లో మనుష్యుల్లోకి వచ్చి నా నుంచే దూరమైపోయినట్లున్నాడు" కుసుమకి ఫ్రెండు వైఖరి మరింతగా సుకారంగా దొక్కి పడిరేలు అన్నాడు.

ఆ స్పర్శ ఆమెలో ముందుకి రాజేసింది. కళ్ళు లేచిపోసాగాయి.

అంతటిలో సరిపెట్టుకోలేదు. ఆమె చలను దొడ్డిగా వెనుకకు వంచాడు. అలా వంచడంతో ఆమె ముందుభాగం వెనుకకి పిల్లిలావంగింది. అప్పుడు ఆమె సుడిదిమిప లని పెదవులతో గాఢంగా ముంచాడు. ఆమె రెండు చేతుల్నీ ముందుకి జరిపాడు. ఈ పర్యాయం లని రెండు పెదవులతో ఆమె ముక్కు చివరి భాగాన్ని గట్టిగా దొక్కి పట్టాడు.

—అదో వింత భావన; కడలి తరంగం బంధరాయినవాకి ప్రిదిరి పోయిన అనుభూతి; అయిసులో కరిగిపోతున్న భావ పరంపర:

అప్పుడు అనిగాడు— "ఏమంటున్నది మీ స్నేహితురాలు" అని.

నిశ్శబ్దం కూడా అక్కడ అందాన్ని సంతరించుకుంది.

ఆ నిశ్శబ్దంలో శబ్దీకరిస్తూ ఇలా అంటే—

గాయత్రి గుండె పొరల్లో ఏదో ఎక్కడో కదులుతున్న భావన—

మైనం బొమ్మలా కరిగిపోతున్న ఫీలింగ్.

అతడి గుండెల్ని ఆనుకుంటూ... భుజానికి, గుండెలకి మధ్య మొహం ఆన్చుకున్న అమె సుఖానందాంటి అతడి శ్వాస, ఆ చెంపలపేడి, ఆ కంఠపు మెరుపూ, ఆ పెదాల నునుపూ చూస్తోందిగాని అతడి కళ్ళలోకి లోతుగా చూడలేదు. చూస్తే మిలమిల మెరిసే అందమైన ఆ రెండుకళ్ళలో

నిర్ధయ ఘనీభవించి విషాదపు పొరలా కనిపించేది.

"ఏమంటున్నది మీ స్నేహితురాలు..." మరొక్కమారు తన ప్రశ్నని పునరుద్ఘాటించాడు జయంత్.

అతని శరీరంలో శరీరంగా, ఎముకలోపలి ఎముకగా, ప్లాస్మాలో ప్లాస్మాలా, ఊపిరిలో ఊపిరిగా అరక్షణం ఒడినించా ఆక్రమించుకుని కూర్చున్న ఆమె అతడి ప్రశ్నతో ఈ లోకానికి వచ్చింది. సమాధానమిచ్చింది– "ఉద్యోగానికి ఎందుకు రాజీనామా చేశావు లని అడిగింది." అని.

"ఏమని సమాధానం చెప్పావు?-"

"మీరు రాజీనామా ఇవ్వమన్నారని చెప్పాను"

"ఇంకా ఏముంది?"

"...పెద్దగా ఏమనలేదు"

"...పెద్దగా అంటే నీ ఉద్దేశం?"

"ప్రత్యేకంగా ఇది అని చెప్పలేనుగాని, ఏ సోఫాసెట్ బాగుందన్నది... ఇంటిముందున్న మొక్కలు చాలా బాగున్నాయని చెప్పింది" రజిత మాటల్ని గుర్తు తెచ్చుకుంటూ అన్నది.

"లోపలికి తీసుకు రాలేదేం... నీ కొలీగ్స్, నీ స్నేహితురాండ్రను, నీ చుట్టాలు ఎవరైనా ఇంటికి వస్తే ముందుగా ఇల్లంతా చూపించాలి. అప్పుడు తినడానికి ఏదైనా పెట్టాలి, ఓ కూల్‌డ్రింకు ఇవ్వాలి. ఆ తర్వాత నీ బీరువా తీసి నీ పట్టుచీరలు, నీ నగలు చూపించాలి. ఆ తర్వాత నీ అజమాయిషీలో వున్న నా బ్యాంక్ పాస్‌బుక్– బ్యాలెన్స్ చూపించాలి"

"ఎందుకూ– అవన్నీ చూపిస్తే వారికి ఈర్ష్య కలుగుతుంది. దిష్టి పెడతారు"– ఆమె చెప్పటం ఆపి, అతని కళ్ళలోకి చూసింది.

అతను చూస్తూనే వున్నాడు. కనుపాపలు నల్లగా జ్వలిస్తున్నాయి. ఆమెకు తనలోని రక్తం ముద్దలా హత్తుకుపోతున్నట్లనిపించింది.

"అవును గాయత్రీ, వారు నీ ఐశ్వర్యాన్ని– అదృష్టాన్ని చూసి ఈర్ష్యపడాలి. జీవితంలో ఒక మనిషిని చూసి మరో మనిషి ఈర్ష్యపడు

తున్నాడూ అంటే ఒకతరి వ్యక్తి అంతగా ఎదిగాడన్నమాట; ఎదుటివ్యక్తి ఈర్ష్య-అసూయ మన ఎదుగుదలకి ఒక రకమైన కొలమానం. ఓ సగటు ఉద్యోగినికి ఓ లక్షకొంట్సు బనరల్- అదీ పైసా కట్నం లేకుండా లభిస్తే సాటి ఉద్యోగినులకు ఈర్ష్యగా వుండదా? వారంతా ఉదయం పదిగంటలకు ఆఫీసుకి వెళ్ళడానికిగాను చీటిలో లేచి ఇంటిపని, వంటపని పూర్తి చేసుకుని బస్టాపుకి పరుగెత్తుతారు. సాయంత్రం పరకు రెక్కలు ముక్కలు చేసుకుని తిరిగి ఇంటికి వస్తారు. మళ్ళీ పని...పని. కాని నీ పరిస్థితి అలాకాదు. ఫ్రీ బంగ్లా-సర్వెంట్స్-కారు. బ్యాంకు బ్యాలెన్స్... వాట్ నాట్... అందుకే నిన్నుచూసి, నీ వైభోగాన్ని చూసి వారు ఈర్ష్య పడుతున్నారు. ఆ ఈర్ష్యలోనే ఉద్యోగానికి సీచ్చిన రిజిగ్నేషన్‌ని వాపసు తీసుకోమని నీపై వత్తిడి తెస్తున్నారు. తనని చేసుకోకుండా నిన్ను చేసుకున్నందుకు నాపై తనకి కష... నీపై ఆమెకి అసూయ; నన్ను ఓ ఆఫీసరుగా కాక, ఓ క్లార్క్ భర్తగా నా హోదాని దిగజార్చడానికి ఆమె కుట్ర పన్నుతున్నది. నీకు బ్రెయిన్ వాష్ ఇస్తున్నది. అయినా ఒకటి అర్థంకాక అడుగుతున్నాను, చెప్పు- నీవు ఎవరికోసం ఉద్యోగం చేయాలి? ఎందుకోసం చేయాలి? నీ సంపాదన లేకపోతే నేను కుటుంబాన్ని పోషించలేనా? అవసరం లేకపోయినా ఉద్యోగం ఎందుకు చేయాలి- కాలక్షేపానికి ఉద్యోగం చేస్తున్నవారు ఈ విషయమై ఎందుకు ఆలోచించరు? నిరుద్యోగులకు ఆ అవకాశం ఇవ్వడం తమ సామాజిక బాధ్యత కాదా? ఈ దేశంలో ప్రభుత్వ, ప్రైవేటురంగాలలోకూడా కొన్ని ఉద్యోగాలున్నాయి. పలుకుబడి డబ్బు వున్నవారికే ఆ ఉద్యోగాలు వస్తాయి. ఆ డబ్బు, పలుకుబడి వున్నవారు కాలక్షేపానికి, సోషల్ స్టేటస్‌కోసం ఆ ఉద్యోగాలు చేస్తుంటారు. ఫ్యాషన్‌కోసం తాము చేసే ఆ ఉద్యోగాలు పరో కుటుంబానికి జీవనాధార మవుతుందని వారు ఎందుకు భ్రమించరు?" గాయత్రి ముఖంలోని భావాల్ని పరిశీలనగా చూస్తూ ఒక్కొక్క మాట ఎక్కడ వత్తి పలకాలో పలుకుతూ మాట్లాడాడు.

జయంత్ మాటలలో రీబనింగ్ కనిపించింది. అంతకుమించి ఏథమ్ ఆమెని మెస్మరైజ్ చేసింది.

సరిగ్గా ఆ సమయంలోనే, గుర్తుచూసి మరో వాక్యాణం పదిలాడు జయంత్- "మై ఫ్రెండ్ రజిత వుంది- ఆఫీసుకి ఆమె కట్టుకుని వచ్చే చీర ఖరీదు వేయి రూపాయలకు తక్కువ వుండదు. ఆఫీసుకివచ్చినప్పుడు కూడా ఆమె ఒంటిమీద పాతిక ముప్పై సావరన్స్ ఆఫ్ గోల్డు కనిపిస్తుంది. కల్చరల్ ఆర్గనైజేషన్ అనో మరొకటి అనో ఎప్పుడూ ఏదోఒక పనిమీద తిరుగుతూనే వుంటుంది. ఆఫీసులో సీటులో కూర్చుని తను పని ఎంతవరకు చేస్తుంది? అని మీలో ఏఒక్కరైనా, ఏరోజైనా ఆలోచించారా? లేదు... చేయరు... కారణం- ఆమెకు వున్న పరిచయాలు; పలుకుబడి. ఆఫీసుకి వస్తే రోజుకి ఎన్ని పర్సనల్ ఫోన్‌కాల్స్ చేస్తుందో గమనించారా? వర్క్ సిన్సియారిటీలేని ఆమెకి ఆర్గనైజేషన్ యాక్టివిటీస్ ఎందుకు? పని దొంగల్ని మించిన దేశద్రోహి/సామాజిక ద్రోహి మరొకరు వుండరు. వారిలో మై ఫ్రెండ్ రజిత ప్రథమురాలు-"

రజితని అంత దుర్మార్గురాలిగా గాయత్రి మనసు అంగీకరించలేక పోయింది. కాని జయంత్ వాదననీ ఖండించలేకపోయింది.

యూనియన్స్- కల్చరల్ ఆర్గనైజేషన్స్ నిర్వహించే బృహత్తర పాత్ర; ఆర్గనైజర్స్ కుటుంబ వ్యవహారాల్ని సయితం పట్టించుకోకుండా యూనియన్స్, ఆర్గనైజేషన్స్‌కి ఏవిధంగా అంకితమయ్యేదీ గాయత్రికి తెలియదు. కనుకనే ఒక యాంగిల్‌లో- పర్ఫెక్షన్ విషయంలో-జయంత్ వాదన సబబుగా కనిపించింది.

"ఓకే మేడమ్- ఈవేళ ఆంజనేయులు- సరసి పెళ్ళికి మనం వెళ్ళాలి. తమరు స్నానానికి బయల్దేరతారా?" అంతకుపూర్వం తాను మాట్లాడిన విషయమై గాయత్రి ఎక్కడఆలోచిస్తుందోనని అ సంభాషణని అంతటితో త్రుంచివేశాడు.

అదే జయంత్ గొప్పతనం- ఎప్పుడూ ఎదుటివ్యక్తి తాను చెప్పేది

వినేలా చేస్తాడు; కాని ఎదుటివ్యక్తిని ఆలోచించనివ్వడు.

జయంత్‌కి భాష మీద అపారమైన అధికారం వుంది. అతడి స్వరంలో మాధుర్యం వుంది. మాట్లాడడానికి మాటలకోసం అతడు తడుముకోడు. సెలయేటి వాగులా మాటలు దొర్లుతాయి. అతడు మాట్లాడుతుంటే ఇంకా ఇంకా వినాలనిపిస్తుంది. గుండెల్ని అరగదీసే ఆ గొంతులో అది ఇది అని చెప్పలేని ఆర్ద్రత-ఆకర్షణ:

అతడు మాట్లాడుతున్నప్పుడు మాట వినడమే కాదు; మనిషిని కూడా చూడాలి. అతడి ముఖంలోని భావాన్ని, చేతుల కదలికల్ని జాగ్రత్తగా పరిశీలించగలిగితే అతడిలో ఓ నాచురల్ యాక్టర్ కనిపిస్తాడు.

శ్రోతల చూపుల్ని తన ముఖంనించి పక్కకు మరల్చనివ్వడు. మాడ్యులేషన్‌కి అనుగుణంగా బాడీ మూవ్‌మెంట్స్ ఇస్తాడు.

—అటువంటి వాక్చతురుడ్ని క్లార్క్ ఉద్యోగం చేస్తున్న ఓ ఆడపిల్ల,

—అందునా కొత్తగా పెళ్ళయిన అమ్మాయి.

—ఎంత ఎడ్మైరింగ్‌గా చూస్తుందో మనం ఊహించుకోవచ్చు.

అదే జరిగింది ఇక్కడానూ:

బాత్రూమ్‌లోకి వెళ్ళి లోపల్నుంచి లాక్ చేసుకున్న గాయత్రి ఒంటిమీదున్న వలువల్ని ఒక్కొక్కటిగా వలపసాగింది.

ఆ బాత్రూమ్ తమ ఇంట్లో పడక గది అంత వుంది. ఓ మూలన ఎత్తుగా ప్లాట్‌ఫార్మ్ కట్టించి ఫైబర్ బాత్ టబ్ పెట్టించాడు: లోపల వాష్ బేసిన్, డ్రెస్సింగ్ టేబుల్‌తోపాటు షోల్డింగ్ ఛైర్‌కూడా వుంది. కార్డ్‌లెస్ ఫోను, ఎలక్ట్రికల్ రేజర్, టూత్‌బ్రష్ సరేసరి. ఇవిగాదు ఆ గది ప్రత్యేకతలు- ఆ బాత్రూమ్‌లో గోడకి ఓ పెద్ద బుక్‌రాక్ వుంది. క్రింద మెత్తటి చేసన మేగజైన్స్ స్టాండ: ఆ వారం వచ్చిన దిన – వారపత్రికలన్నీ అక్కడ వున్నాయి. జయంత్ బాత్రూమ్‌లోకి వెడితే దాదాపుగా గంట-గంటన్నర వుంటాడు.

-ఇవేమీ ఆలోచించడం లేదు గాయత్రి.

ఎదురుగా గోడకి ఆమర్చివున్న 'గోల్డెన్ ఫిష్' అద్దంలో తన రూపాన్ని చూసుకుంటోంది. ఆ సమయంలో ఆమె ఒంటిపై ఒక నూలుపోగు కూడా లేదు. తమ ఇంట్లో అంత పెద్దబాత్ రూమ్ లేదు. ఇక్కడ వుంది- అటాచ్డ్ బాత్రూమ్‌లో!

అద్దంలో తన దేహాన్ని చూసుకోవడానికి తనకే సిగ్గుగా వుంది. ఏమిటో ఈయన- రోజు పగలనక రాత్రనక గదిలో లైటు వుండగానే అన్నీ తీసేస్తారు... ఈ తతంగం వద్దని చెప్పాలి అనుకున్నది కానీ నీళ్ళు తీసుకుని ముఖంమీద పోసుకుంటూ. పూర్ణకుంభంలా వున్న గుండెలమీదనుంచి నీళ్ళు క్రిందకు జారుతుంటే పాలకెంతగా వుంది. తడిపొడి శరీరాన్ని మరోమారు అద్దంలో చూసుకుంది. ట్యూబులైటు కాంతి తడిపొడి శరీరంమీద పడి నియాన్ బల్బులా మెరిసిపోతోంది. యౌవనపు కాంతితో వొళ్ళు మిసమిస లాడుతోంది.

తిరిగి మరో లోటాడు నీళ్ళు తీసుకుని ముఖంమీద పోసుకుంది. అలా నీళ్ళు పడటంలో కళ్ళు మూతలు పడ్డాయి. కళ్ళు తెరవకుండానే పక్కనే వున్న సోప్ బాక్సులోని సోప్ తీసుకుని ముఖానికి రుద్దుకుంది. అప్పుడు గమనించిందామె తన చేతులు రెండూ తన ముఖంమీద వుండగానే మరో రెండుచేతులు తన వీపుమీద సోపు పెడుతున్నాయి.

ఈ లోకాని కొచ్చిన ఆమె కొయ్యబారిపోయింది భయంతో!

'కిచ'మన్న శబ్దం ఆమె గొంతులోనే సమాధిఅయింది. భయంతో వణికిపోసాగింది. టవిరి పీల్చడమే మర్చిపోయింది.

ఆమె ముఖంమీదనుంచి గుండెలపైకి నీళ్లుజారాయి- సబ్బు సురగ కొట్టుకుపోయింది అంత భయంలోనూ కళ్లు మిప్పిళ్ళిచి. ఎదురుగా అద్దంలో రణయంత్!

అప్పుడుగాని ఆమె ఆ షాక్‌నుంచి తేరుకోలేదు.

ఆ బాత్రూమ్‌కి లోపలివైపు నుంచి తాళం వేసినా బయట్నుంచి తాళం తీయవచ్చునని ఆమెకి తెలియదు.

ఇస్త్రీ చేసి వుంచిన టర్కీ టవలుతో అతడే తడి అద్దాడు. ఆపైన మునుపటి మామూలే!

గాయంత్రి పాటు కుటుంబంలాంటి తెల్లటి షర్టూ, ప్యాంటూ- అదే రంగు చీర వేసుకున్నాడు. గాయత్రి కూడా! ఆమె వేసుకున్న తెల్లటిచీర బరీ బోర్డరు పాదాలమీద ప్రేలాడుతూ బంగారు పట్టాలని భ్రమింప చేస్తోంది. ఎప్పటికొన్నాడోగానీ చేతులకి, చెవులకి, మెడలోకి డైమండ్స్ సెట్ గాయత్రి అలంకరించుకుంది.

అతడితోపాటు ఐదారేళ్ళు-సరసి మ్యారేజ్‌కి కారులో బయలుదేరింది.

మ్యారేజీ దగ్గర స్టాఫ్ ప్రతి ఒక్కరూ తనని ఆసక్తిగా చూడటం, రకరకంగా పలకరించటం జరిగింది. అంతకుమించి వారి కళ్ళలో కనిపించిన అసూయని కూడా ఆమె గమనించకపోలేదు.

ప్రత్యేకించి ప్రతి ఒక్కరూ డైమండ్స్ ఖరీదు అడిగినప్పుడు-

తాను వాటి విలువ ఎంతని చెప్పగలదు?

పైగా డైమండ్స్ పెట్టుకోవడం ఇదే మొదటిసారి.

వారు ఆ ప్రశ్నలు అడుగుతున్నప్పుడు వాటి వివరాలు సేకరించడంలో ఆసక్తికన్నా, తన అదృష్టానికి వారు ఎక్కువగా అసూయపడుతున్నట్టు అభిప్రాయపడింది గాయత్రి.

మనసు చివుక్కుమంది. అంతలోనే జయంత్ మాటలు జ్ఞప్తికి వచ్చాయి. తాను అకౌంట్స్ ఆఫీసర్ భార్యనన్న విషయమూ గుర్తుకొచ్చింది. మనసు గర్వంగా కులికింది.

అప్పుడు వచ్చింది రజిత.

"హాయ్ గాయ్..." అంటూ సొమ్మదిగా మాటలలో పెట్టి పక్కకు తీసికెళ్ళింది.

తాను అకౌంట్స్ ఆఫీసర్ భార్యనని మురిసిపోతున్న గాయత్రికి ఆ సమయంలో తనని 'గాయ్...' అని రజిత పిలవడం కొద్దిగా చికాకని పించింది. అయినా రజితను కాదనలేక ఆమె వెంట వెళ్ళింది.

"రాజీనామావిషయం ఏంతేల్చావ్?" సూటిగా పాయింటుకొచ్చింది రజిత.

"ఇంకా ఏమీ అనుకోలేదు..."

"గాయ్... నాకు చెల్లెలు వుంటే ఏం చెప్పేదానినో అదే చెబుతున్నాను. జాగ్రత్తగా విను. ఆడదానికి జీవిత భద్రత కావాలి. ఆర్థిక స్వేచ్ఛలోనే ఆడదానికి వ్యక్తిత్వం; జీవితభద్రత చేకూరుతాయి. లేనిరోజున పంటలుండి కుండేలవుపుండి, ఓ ఇల్లాలు ఉద్యోగం చేయరాదని ఎక్కడా లేదు. అంతగా ఇబ్బంది వుంటే కొంతకాలం శెలవుపెట్టు. ఆ తర్వాత పరిస్థితి మీమిటి అన్నట్టి నిర్ణయిద్దాం"

"..."

గాయత్రి నుంచి సమాధానం రాకపోవడంతో తిరిగి అన్నది రజిత.

"గాయత్రీ, ఈరోజున ప్రతి ఆడపిల్లా చదువుకుంటోంది. ఎందుకో తెలుసా? జీవితభద్రత కోసం—

ఆడపిల్లకు ఒకప్పుడు పెళ్ళి ముఖ్యం. ఈ రోజున ఉద్యోగం. తర్వాతే పెళ్ళి.

చూస్తూ చూస్తూ బంగారంలాంటి ఉద్యోగాన్ని ఎందుకు విడిచి పెడతావ్?"

"ఆయన సంపాదన మూ ఇద్దరికి సరిపోదంటావా?"

"ఉద్యోగం కేవలం డబ్బు సంపాదనకోసమే కాదు గాయత్రీ— సామాజిక అవగాహన కోసం కూడా. నీకు తెలుసా— ఈ మేల్ డామినేటెడ్ సొసైటీలో ఇల్లాలు చీకటితో లేచి భర్త నిద్ర లేచేసరికి ఇంటి పని పూర్తిచేసి భర్తగారికి బెడ్‌కాఫీ ఇస్తుంది. ఆ ఇంటి పని చేయడానికి పనిమనిషిని పెట్టుకుంటే రెండొందలు జీతంగా ఇచ్చి ఓపూట భోజనం పెడతారు. అంతకుమించి భర్తగారి అవసరాలు తీర్చాలి. ఇలా ఓ ఇల్లాలు ఇంట్లో చేసే ప్రతి పనికి లెక్కకడితే ఆ ఇల్లాలి నెలసంపాదన వేయిరూపాయలకు పైగా వుంటుంది. కాని ఇల్లాలికి ఓ గుర్తింపు— జీవిత భద్రత— సామాజికఅవగాహనకోసం వంటఇల్లువిడిచి బయటకురావాలి. ఆమె ఇంట్లో

చేసేపని అసలు పని అయితే, ఉద్యోగం రూపంలో ఓవర్ టైమ్ చేసి సంపాదిస్తుంది. ఫలానా వ్యక్తి భార్యని అని ఆడది చెప్పుకునే కంటే ఫలానా ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నాను- అని చెప్పుకోవడం గౌరవంగా వుంటుంది."

"కావచ్చు... కాని ఆయన అకౌంట్స్ జనరల్‌గా పనిచేస్తున్న ఆఫీసులో నేను క్లాక్కుగా" ఆగిపోయింది గాయత్రి.

"అమాయకంగా మాట్లాడకు గాయత్రీ. డిగ్నిటీ ఆఫ్ లేబర్ అంటే ఏమిటో తెలుసుకో-నువ్వు ఇంట్లో పాచిపని చేస్తున్నావు; పసి పిల్లలకు ఏవో ఏవేవో చేస్తున్నావు; భర్త కోరుకున్నప్పుడు మంచం ఎక్కుతున్నావు. అంటే నువ్వు చేస్తున్న ఆయా పనులను బట్టి నిన్ను అలా... అలా ఊహించుకోమంటావా? ఎందుకింత అజ్ఞానంగా మాట్లాడుతున్నావ్-ఇంత అమాయకురాలివి గనకనే నీ గురించి బెంగపడుతున్నాను గాయత్రీ... ప్లీజ్, ప్రస్తుతానికి నీ రాజీనామా ఉపసంహరించుకో. లాంగ్ లీవు పెట్టు- అనక ఆలోచిద్దాం" అన్నది రజిత.

గాయత్రి ఏమైపోతుందో అన్న బెంగతో చెప్పుకుపోతున్న రజిత "తప్పక ప్రయత్నిస్తాను" అన్న ఒకే ఒక్క ముక్క విని తక్కున ఆగిపోయింది.

కంటి రెపరెపల నుంచి మనిషి స్వభావాన్ని అంచనా వేయగలదు రజిత. అసహనంగా కదులుతున్న విసనకర్రల్లాంటి "గాయ్" కనురెప్పల వెనుక దోబూచులాడుతున్న అయిష్టతను, చికాకును పసిగట్టింది. ఇక ఇక్కడితో తమ సంభాషణ ఆపు చేయడం బాగుంటుంది అనుకున్నది. 'అభం శుభం తెలియని కొత్త పెళ్ళికూతురు, వివాహ వ్యవస్థ తాలూకు వెలుతురు కోణాలనే చూసి, కొత్త మోజులో పూలవాగై ప్రవహిస్తున్న గాయత్రి ఇప్పుడు జయంత్ గురించి నెగెటివ్ భావనల్ని మొహమాటాని

కైనా సహిస్తుందా తనదే పొరపాటు. ఇప్పుడు ఇక్కడ ఇలా ప్రస్తావించ డం' అనుకుంది.

రజిత పెదవులపై నిశ్శ్వబ్దంగా నవ్వు కదలాడింది. అల్లంత దూరాన నిశితంగా తమనే గమనిస్తూ ఏమీ ఎరుగనట్లు తోటివారికి వేడి వేడి జోకులు పంచుతున్న జయంత్‌ని రజిత గమనించకపోలేదు.

"అలాగే... తప్పకుండా ప్రయత్నిస్తాను" అన్నది.

ఇక్కడ ఈ సంభాషణ జరుగుతున్న సమయంలోనే, పెళ్ళి పందిట్లో మరోచోట మరో ఆసక్తికరమైన సంభాషణ జరుగుతోంది.

జి.ఎం., అతడి భార్య సుందరమ్మ మాత్రమే సోఫాలో కూర్చుని వున్నారు. ఎవరికి వారు జి.ఎం. దగ్గరికి వచ్చి విష్ చేస్తున్నారుగాని అక్కడే సోఫాలో కూర్చోవడం లేదు.

కేటరర్ కూర్చీ సెంటర్‌కి వెడుతున్నట్టుంది- సుందరమ్మ స్లిమ్‌గా తయారయింది.

జి.ఎం. కూడా!

వాడిలో పూర్వం లేని జీవకళ తొణికిస లాడుతోంది! డ్రెస్ కూడా మారిపోయింది. కుర్రవాడిలా డ్రెస్ చేసుకున్నాడు.

జయంత్‌ని చూస్తూనే, "కమాన్ మైబోయ్..." అంటూ ఆహ్వా నించాడు జి.ఎం.

"ఏమిటి సార్, రోజు రోజుకీ కుర్రవాడయిపోతున్నారు" డై చేసిన హెయిర్‌ని, బుష్ షర్ట్-పేరలల్ ప్యాంటుని పరిశీలనగా చూస్తూ అడిగాడు జయంత్.

"కుర్రోడిలా కనిపిస్తున్నానా... అసలు నేను ముసలోడ్నయిం దెప్పుడయ్యా" అంటూ పకపకా నవ్వాడు జి.ఎం.

"మీదమ్మగారు కూడా..." స్లీవ్‌లెస్ జాకెట్‌ని, లిప్‌స్టిక్ పులుము కున్న పెదవుల్ని ఓరగా చూస్తూ అన్నాడు జయంత్.

జయంత్ కామెంట్స్‌ని కాంప్లిమెంట్‌గా తీసుకున్నది సుందరమ్మ.

"ఇదిగో జయంత్, యూత్ అంటే ఏమిటనుకున్నావ్- యూత్ ఫుల్‌గాకనిపించడం; యూత్‌ఫుల్‌గా ఆలోచించడం, యూత్‌తో కలిసి పోవడం: నెరిసిన జుత్తు–పాత కాలపు కోటు–వయసు మీద పడిన వారి కంపెనీలో వార్ధక్యం ముంచుకొచ్చినట్లు కనిపిస్తుందయ్యా. అందుకే ముసలి వాసన పోవడానికి కుర్ర వేషం వేశాను. కుర్రవారితో కలిసిపోతున్నాను. మేము నిన్నటి తరం వాళ్ళం–మీరు ఈ తరం వారు. మేము మా రోజుల్ని, మా అనుభవాల్ని దృష్టిలో పెట్టుకుని ప్రవర్తిస్తాం. అది సరికాదు, మీరు ఏం మిస్సవుతున్నారో అది మీ పిల్లలకు అందాలని మీరు ఆలోచిస్తారు. అదీ సరికాదు. రేపటితరం తమకు కావలసిందేమిటో వారే ఎన్నిక చేసుకుంటారు. వారి జీవిత సరళిని మనం నిర్దేశించకూడదు.

బైదిబై నీకు పురో జీవిత సత్యం చెప్పనా?

ఎంజాయ్ ది లైఫ్:

ఎంజాయ్ ది వైఫ్::

తిను–తాగు–పేకాడు– రేసులకి వెళ్ళు– దేశదేశాలు తిరుగు. లైఫ్‌ని ఎంజాయ్ చేయడమంటే ఇవే అనుకుంటే చాలా పొరపాటు. వైఫ్‌ని ఎంజాయ్ చేయనివాడు లైఫ్‌ని ఎంజాయ్ చేయలేడు. వైఫ్ లేకుండా లైఫ్ లేదు. నువ్వు హస్త సాముద్రికం నమ్ముతావా? నమ్మితే వైఫ్ అంటే ఎవరనుకున్నావ్ నీ లైఫ్ లైన్: సంఘంలో నీ మనుగడ, కీర్తి ప్రతిష్టలు, మానసిక ప్రశాంతత నీ భార్య చేతిలో వుంటాయి. ఆమె నీకు స్వర్గమూ చూపించగలదు నరకమూ చూపించగలదు.

మిస్టర్ జయంత్

నీకు కొత్తగా పెళ్ళయింది గదూ.

నాకూ కొత్తగా పెళ్ళయినప్పుడు 'వైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాను; లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాను' అనుకున్నాను. రెండూ సరికాదు. పెళ్ళయిన కొత్తలో కూర్చియాసిటీ, ఓపిక వుంటాయి గనక రోజుకి మూడు, నాలుగుసార్లు ప్రయత్నిస్తాం. కాని అది ఎంజాయ్‌మెంట్ కాదు. దుడుకు

లనం. నాకు ఇప్పుడు అర్థమవుతోంది లైఫ్‌ని ఎంజాయ్ చేయడమంటే ఏమిటో! ఎంత జీవితాన్ని వ్యర్థంగా గడిపానో గుర్తుకొస్తే కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. జీవితంలో అమూల్యమయిన కాలాన్ని వృధా చేశాను. జీవితం మళ్ళీ ప్రారంభమయితే ఎంత బాగుణ్ణు అనుకుంటున్నాను. అది సాధ్యం కాదుగనక మిగిలిన ఈ కొద్దిపాటి జీవితాన్ని జ్ఞాపకోవడానికి ప్రయత్నిస్తున్నాను" అని "ఏమంటావ్ సుందరీ" అంటూ ఆమె బుగ్గపై చిటికె వేశాడు.

ఆమె సిగ్గు మొగ్గయింది.

అంత వయసొచ్చినా శోభనపు పెళ్ళి కూతురులా సుందరమ్మ సిగ్గపడటం చూసి షాక్ తిన్నాడు జయంత్.

బహుశా జయంత్ షాక్ తినడం జీవితంలో అదే మొదటిసారి కావచ్చు.

* * *

దాదాపుగా ఆఫీసులోని స్టాఫ్ అంతా తనని పలకరించడం–

ప్రత్యేకించి మహిళలు తన ఒంటిమీదున్న డైమండ్స్ గురించి వాకబు చేయడం.

అంచర్స్ని మించి జీ ఎం., ఆయన సతీమణి తనని మర్యాద చేయడం గాయత్రికి పులకింతగా వుంది.

ఆమెకి అర్థమయింది–ఈ గుర్తింపు, ఈ ఆదరణ తన ఒంటి మీదున్న డైమండ్స్ సంపాదించి పెట్టినవని, ఇంకా చెప్పాలంటే జయంత్ భార్య స్థానంలో ఎవరు వుంటే వారికి లభిస్తాయని.

జయంత్‌ని భర్తగా పొందిన తన అదృష్టానికి మురిసిపోయింది. దానితో జయంత్ పట్ల గౌరవం, అభిమానం మరింతగా పెరిగాయి. జయంత్‌ని విడిచి వెళ్ళడానికి మనస్కరించలేదు. అతడ్నే అంటిపెట్టుకుని తిరగసాగింది.

జీవితంలో ఆ రోజున ఆమె అనుభవించిన ఆనందం మున్నెన్నడూ పొందలేదు.

తొమ్మిదిన్నర అయిందో లేదో "ఇంక మేము వెడతాం..." అంటూ లేచాడు జి.ఎం..

తన ఒంటి మీదున్న నగల్ని నలుగురికీ చూపెడుతూ తిరిగే మహా దవకాశం అంతటితో ముగుస్తున్నందుకు బాధగా వున్నా తన బాధని దిగ మ్రింగక తప్పలేదు గాయత్రికి.

"అప్పుడే వెడుతున్నారా..." అని ఆడిగిన జయంత్‌కి ఓ చిన్న సైజు లెక్చరు ఇచ్చాడు జి. ఎమ్.

"అర్ధరాత్రి అపరాత్రి వరకూ పార్టీలు అంటూ కాలక్షేపం చేసేది ఎవరు అనుకుంటున్నావ్?

ఇంట్లోని ఇల్లాలికి, పిల్లలకి ముఖం చూపడానికి భయపడేవాడు, ఒంట్లో సత్తా లేనివాడు, లైఫ్‌ని వైఫ్‌ని ఎంజాయ్ చేయడం చేతగానివాళ్ళు. మా కా బాధ లేదు. వెడుతున్నాం" అంటూ జి.ఎమ్., సుందరమ్మ వెళ్ళి పోవడంతో రోషం పొడుచుకొచ్చిన జయంత్ కూడా గాయత్రిని బయల్దేర దీశాడు.

ఆ రాత్రి చాలాసేపటి వరకూ గాయత్రికి నిద్రపట్టలేదు. కంటి మీద కునుకు తొంగిచూసినా అది కలత నిద్దే అయింది. ఆమె ఆ రాత్రి ఓ కలగన్నది. ఆ కలలో జయంత్, తను ఆకాశంలో మేఘాల పరదాల చాటున దోబూచులాడుకుంటున్నారు. చందమామని బంతిగా చేసుకుని ఆడుకుంటున్నారు. అందకుండా పరుగెత్తుకున్న తనని పట్టుకోవడానికి జయంత్ ఓ రథం మీద బయల్దేరాడు. ఆ రథానికి గుర్రాలున్నాయి. అయితే ఆ గుర్రాలకి రెక్కలున్నాయి. కనక అవి ఆకాశంలో ఎగుస్తున్నాయి. వాటితో పాటే రథమూ గాల్లో తేలిపోతోంది. ఆ రథానికి అందకుండా తాను మరింత వేగంగా పోలోంది. అంతలో జయంత్ రథం వచ్చి తన దోవకి అడ్డుగా నిలిచింది. జయంత్ రథం దిగకుండానే తనని రథం మీదికి చేర్చుకున్నాడు.

ఆ తర్వాత ఏం జరిగేదో...

ఫోను మోగడంతో గాయత్రి కల చెదిరిపోయింది వాస్తవానికి వచ్చి "హలో..." అంటూ రిసీవర్ అందుకున్నది.

అంజనేయులు- సరసి పెళ్ళికి వెళ్ళి వచ్చారు జయంత్, గాయత్రి.

ఆ పెళ్ళి నుంచి అంత తొందరగా తిరిగి వచ్చేయడం గాయత్రికి ఇష్టం లేదు. ఖరీదయిన చీరెని, అతి ఖరీదైన నగల్ని అతి సామాన్యులయిన సాటి ఉద్యోగుల వద్ద ప్రదర్శించాలన్న ఆమె కోరికకు అంత తొందరగా తెరపడం ఆమెకి ఇష్టం లేకపోయింది. గాయత్రి మాత్రమే కాదు, పెళ్ళిళ్ళకు పట్టుచీరెలు కట్టుకుని-వజ్రాణాలు పెట్టుకుని వెళ్ళే చాలా మంది సరదా ఇదే!

పెళ్ళిళ్ళకు వగైరాలకు మాత్రమే వారు ఆ చీరెల్ని-నగల్ని బయటకు తీస్తారు. మిగతా రోజుల్లో మడతపెట్టి దాచేస్తారు. సుందరమ్మ-ఆమె భర్త పెందరాడే ఇంటికి బయల్దేరడంతో తప్పనిసరయి బయల్దేరారు జయంత్, గాయత్రి. అంత తొందరగా అక్కడ్నించి వచ్చేయడం అసంతృప్తిగా వున్నా, సాటివారు తనని అడ్మయిరింగ్‌గా-జెలసీగా చూడటం చూసి పొంగిపోయింది గాయత్రి. పైకి ప్రశాంతంగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నా లోలోన సంచలనం! కార్లో డ్రైవింగ్ సీట్లో కూర్చుని కుడిచేయి స్టీరింగ్ మీద, ఎడమచేయి ఆమె నడుము మీద వేసి దగ్గరకు లాక్కుని గట్టిగా తనకేసి అదుముకున్నాడు జయంత్.

అతని కౌగిలిలో వొళ్ళు మత్తెక్కి పొర్లింతలై, నరాలు వంకర్లు తిరిగి పులితాళ్ళలా చుట్టిచేస్తున్న భావన-ఆమె తడి పెదవులు మండుతున్నాయి.

ఒకచేత్తో డ్రైవ్ చేస్తూనే మరో చేతిని ఆమె నడుము మీద నుంచి తలమీదకు జరిపి దగ్గరకు తీసుకున్నాడు. నిప్పురవ్వలా జ్వలించే నోటి మీద పెదవులు అర్పి నొక్కాడు. ఆమె శరీరం మతాయిలా వెలిగి నీళ్ళలోంచి వుప్పెనలా పొంగి పుక్కిలింతలుగా తెలుతున్నట్లుంది.

మెడ ఎత్తి అతడి నుదుటిమీద పెదవులు అద్దింది. యేదో పరిమళం ఆ కారంతా ఆవరించింది.

ఆరాధన-అర్పణ-మమత-ప్రేమ-లాలిత్యం-ఆత్మీయత-ఆదరణ-ఒకటనేమిటి అతడే సర్వస్వంగా కనిపించా డామెకు.

ఆ కారులో కాలం గడవటంలేదు. గడవటంలేమ అనడం కూడా సరికాదు. నిలిచిపోయిన ఫీలింగు!

అతడి ఎడమచేయి ఆమె తలమీద నుంచి వీపుమీదకి జారినట్లు జారింది-ఆమెని నిలువెల్లా స్పృశించసాగింది. అతని చేతివేళ్ళ క్రింద ఆమె తన్మయిస్తోంది. అతడి స్పర్శ ఆమెని ప్రకంపింపజేస్తోంది- శృతి పెట్టిన శతతంత్రుల వీణలా పల్లవింపజేస్తోంది. స్థలకాలగతులు దాటి ప్రకంపిస్తోంది. శరీరం వెచ్చగా అయి మేల్కొంది. లోలోన ఏదో తపన-తమాషా అయిన తపన! గుండెలు పొంగుతున్న భావన. మాంసపు గొట్టాలలో రొద అతని భుజమ్మీద తలవాల్చి, అరమోడ్పుకళ్ళతో వర్త మానాన్ని మర్చిపోయింది. అతడి పూపిరి వెచ్చదనం ఆమె చెంపల్ని తాకుతోంది.

ప్రేమ రుచి-

దాంపత్యానికి అర్థం-

సాటి మనిషి అవసరమూ-అన్నీ ఇప్పుడిప్పుడే ఆమెకి అవగత మవుతున్నాయి.

యాంత్రికంగా, రొటీన్‌గా సాగిపోయే జీవితంలో అది ఇది అని చెప్పలేని చిత్రమైన ఆనందాన్ని పంపి చేశాడు జయంత్.

తన జీవితం ఇంత అందమయిన మలుపు తిరుగుతుందని అనుకో లేదు- ఆలోచించలేదు. నీళ్ళపైన నడుస్తోన్నట్టు, గాల్లో తేల్తున్నట్టు, వెన్నెల్లో విహరిస్తోన్నట్టు వుందామెకు.

తన భర్త జయంత్-మామూలు మనిషిగా కనిపించలేదు. తాను సోచిన సోములు, తండ్రి చేసిన పూజల ఫలంగా కనిపించాడు. అతడిపట్ల అవ్యాజానురాగం, అంతకుమించిన భావం ఏర్పడింది. ఇప్పు డామెకు రజితగాని, ఉద్యోగ వివరణ విషయమై తజిత హితోక్తులుగాని గుర్తురాలేదు.

పెళ్ళయిన కొత్తలో భర్త వెంట వెళ్ళి సరదాగా కాలక్షేపం చేస్తున్నప్పుడు చాలామంది ఆడపిల్లలు ఎలా ఊహిస్తారో గాయత్రి కూడా అలాగే ఊహించింది. కాకపోతే ఒకటే తేడా– గాయత్రి ఊహల్లో మరో రెండు మెట్లు ఎక్కింది. కారణం– జయంత్ అందం; అతడి హోదా; అతడి ఆస్తి; సాటి ఉద్యోగుల ప్రశంసలు; ఈర్ష్య తొంగిచూసే చూపులు; జిర మాటలు:

తన భర్త అందచందాలు–సోషల్ స్టేటస్– ప్రాపర్టీ చూసి సాటి వాళ్ళు ఈర్ష్య పడేంతగా వుంటే ఏ ఆడపిల్ల అయినా వేరేలా ఎలా ఆలోచించగలదు?

–ఆ రాత్రి వెంటనే గాయత్రిని నిద్రపోనివ్వలేదు జయంత్.

జయంత్ నిద్రలోకి జారుకున్నా గాయత్రికి నిద్రరాలేదు. సరసం అతడిపై స్లీపింగ్ పిల్‌లా పనిచేసింది. కాని నిద్రను మించిన హాయి ఏదో మనసుని ఆవరించడంతో ఆమెకు కనురెప్పలు మూతపడలేదు. తుమ్మెద కాళ్ళకింద నలిగిన పువ్వులా గొప్ప ట్రాన్స్‌లోకి జారిపోయిన ఆమె అలాగే... నెమ్మది నెమ్మదిగా నిద్రలోకి, మగత నిద్రలోకి జారిపోయింది.

* * *

తూర్పున వెలుగు రేఖలు పొడవక మునుపే నిద్రలేవడం–కాలకృత్యాలు తీర్చుకుని స్వామి వారికి పుష్పాభిషేకం తయారుచేయడం– అల్పాహారం కూడా తీసుకోకుండా గుడికి వెళ్ళడం– పూజా కార్యక్రమం నిర్వహించడం గాయత్రి తండ్రి దినచర్య.

రాత్రి ఎంగిలి పడడం మినహా తెల్లవారిన తర్వాత భోజనం చేసింది లేదు. దానికి తోడు పొగ. కడుపు మండుతున్నా; కళ్ళు కారిపోతున్నా అలాగే నిలబడి అమ్మవారికి కుంకుమ పూజ చేస్తున్న గాయత్రి తండ్రిని మైకం కమ్మేసింది. గర్భగుడిలోనే కూలబడ్డాడు.

ఈ సంఘటన జరిగిన ముప్పావు గంటకిగాని ఆయనకు మెడికల్ ఎయిడ్ అందలేదు. విషయం విన్న జయంత్ హుటాహుటిన వచ్చాడు.

స్పెషలిస్టుల్ని పిలిపించాడు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అడ్మిట్ చేయించాడు. ఏం మందులు వాడారో-ఎంత సెలైన్ పెట్టారో ఏమో తెలియదు గాని ఆ పూజారి స్పృహలోకి వచ్చాడు.

పేషెంటు నార్మల్‌కి రావడంతో అక్కడి వాతావరణంలో రిలాక్సింగ్ ఫీలింగ్. అప్పుడు మొదలయింది రెండో దశ- బ్లడ్ టెస్టు, యూరిన్ టెస్టు, ఇ.సి., స్కానింగ్, ఎక్స్‌రే- ఒకటనేమిటి ఒక వ్యక్తికి ఎన్ని పరీక్షలు చేసి అతడి ఆరోగ్యాన్ని సరిచేయవచ్చో అన్ని టెస్టులూ జరిపారు.

-ఆ ఎయిర్ కండిషన్డ్ రూములో పడుకుని వున్న ఆ పూజారి ఆ హాస్పిటల్ వాతావరణాన్ని; తన ఆరోగ్యాన్ని సరిచేస్తున్న యంత్రాల్ని; తన కోసం పిలవబడ్డ పెద్ద డాక్టర్లని; స్పెషలిస్టులు వచ్చినప్పుడు స్టాఫ్ పడే కంగారుని; అన్నిటినీ మించి తన అల్లుడు జయంత్‌కి లభిస్తున్న గౌరవాన్ని చూసిన ఆ పూజారి కళ్ళు ఆనందంతో చిత్తడి అయ్యాయి.

ఆ హాస్పిటల్‌లో రోజు వారీ అయ్యే ఖర్చు- మెడికల్ టెస్టులకి అయిన ఖర్చు మొత్తం ఎంత అయిందీ తెలిసిన ఆ పూజారి అవాక్కయ్యాడు. గాయత్రి పెళ్ళికి మినహా అంత పెద్ద మొత్తాన్ని జీవితంలో ఖర్చు పెట్టి ఎరుగ డాయన.

తన తండ్రి కోసం జయంత్ పెడుతున్న ఖర్చు చూసిన గాయత్రి మనసు కరిగి వాగై- కళ్ళు నీళ్ళయి కదిలిపోయింది; హృదయం ఆకాశమై పొంగి భూమిని తాకింది.

పేషెంటుగా బెడ్ మీదున్న ఆ పూజారికే కాదు- గాయత్రికి కూడా ఆ సమయంలో జయంత్ గుడిలోని దేవుడిలా కనబడ్డాడు.

భర్తతో అదే మాట అన్నది గాయత్రి.

కాని జయంత్ ఆమె మాటల్ని వినిపించుకునే స్థితిలో లేడు.

అతడి చూపంతా ఆమె గుండెలమీదే వుంది.

ఆమె గుండెల మీద పవిట వుండవలసిన చోట లేదు.

అసలే గాయత్రి గుండెలు ఎత్తుగా వుంటాయి. దానికి తోడు పవిట కూడా సరిగా లేదు.

ఆమె మాటలకు సమాధానంగా ఇలా అన్నాడు జయంత్–

"సరే, నీవొక పెద్ద ఛాంపియన్‌వి అని అందరికీ తెలియాలా– పెద్ద ఎగ్జిబిషన్ ఒకటి పెట్టావు. అలగా మనుషులు, అలగా బుద్ధులు." ఒక్కొక్క వాక్యాన్ని వత్తి పలుకుతూ, లోస్వరంతో ఆమెకు మాత్రమే వినిపించేలా అన్నాడు జయంత్.

మొదట జయంత్ ఏమంటున్నదీ అర్థం కాలేదు గాయత్రికి. ఆ మాటలన్నది తన భర్తేనా అన్న ఆశ్చర్యం, అపనమ్మకం. భర్త ఆ మాట అన్నాడని ధృవపడిన తర్వాత– ఆ మాటలు అర్థమయిన తర్వాత కుడి చేతితో అప్రయత్నంగా పవిట సర్దుకుంది.

భూమి విచ్చుకున్నట్టు – ఆకాశపు తెర చిరిగినట్టు – సముద్రం ఘోషిస్తున్నట్టు – పిచ్చిదానిలా చూస్తుండిపోయింది.

రక్తమంతా ఇంకి తెల్లగా పాలిపోయినట్లయిన మనవరాల్ని చూసి, "ఏమిటే అమ్మాయ్, అలా అయిపోయావ్?" అని అడిగింది బామ్మ.

ఆ ప్రశ్నకు గాయత్రి సమాధానం చెప్పే లోపునే, "ఇప్పటి వరకూ చూపగారికి మెడికల్ బిల్ ఏడువేలయితే ఫ్రెండ్స్‌కి పార్టీకి– ఒక్కొక్క పార్టీకి పదివేలు తక్కువ కాకుండా ఖర్చు పెట్టే నేను నా మావగారికి ఆ మాత్రం ఖర్చు పెట్టలేనా?" అన్నాడు.

విషయాన్ని వక్రీకరించాడు జయంత్.

'తన మెడిసిన్స్ కోసం అల్లుడు ఖర్చు పెడుతుంటే కూతురు బాధ పడుతోందా?'– అనుకున్నాడు ఆ తండ్రి.

'తన మాంగల్యం గట్టిది గనక సమయానికి అల్లుడు దేవుడల్లే వచ్చి కాపాడాడు–' అనుకుంటున్న ఆ ఇల్లాలికి కూతురు ఉద్దేశం అర్థమయింది. అర్థమయి మనసు గ్లానమయింది.

తన కొడుకు ప్రాణాల కోసం మనవడు ఖర్చుపెడుతుంటే తన కొడుకు రక్తం పంచుకుపుట్టిన తన సొంత మనవరాలు బాధపడుతోందా?

– బామ్మ కన్నపేగు కదిలింది.

కులం-వంశం-గోత్రానికి ప్రాధాన్యత ఇచ్చే ఆ కుటుంబంలో స్థానం సంపాదించిన జయంత్‌కి ఇప్పుడు వారి హృదయాలలోనే కాదు, వారి గుండె గదిలో ఆ దేవుని చెంత స్థానం లభించింది.

తండ్రికి మందుల కోసం జయంత్ పెడుతున్న ఖర్చు చూసి తాను బాధపడుతోందా?

జయంత్ ఎందుకలా తనని అపార్థం చేసుకున్నాడు?

– అని మౌనంగా విలపిస్తోంది గాయత్రి.

ఆమె గుండె ఘోష ఎవరికీ అర్థం కాదు– బయటకు చెప్పుకోలేదు కూడా!

* * *

ఆ ఫైలుకి కాళ్ళొచ్చినట్టు పరుగెత్తుతోంది.

ఆ ఫైలు గాయత్రిది!

ఆమె రాజీనామాను అంగీకరించడమేకాదు, ఆమె అకౌంట్స్ కూడా నిమిషాల మీద సెటిలయి సాగుతున్నాయి. అంతా ఎమర్జెన్సీ!

ఆ ఫైలుని అంత వేగంగా కదిలిస్తున్న వ్యక్తి– జయంత్.

ఆమెకి రావలసినదంతా చెక్ రూపంలో వచ్చింది.

సాధారణంగా బ్యాంక్‌లో చెక్ ప్రెజెంట్ చేసిన రెండు మూడు రోజుల తర్వాతగాని క్రెడిట్ కాదు. లేదా చెక్ పర్చేజ్ చేయాలి. ఈ రెండూ జరగలేదు—గాయత్రి చెక్ విషయంలో!

ఇంతకు మించిన మరో విశేషం జరిగింది. గాయత్రి చెక్ ఇవ్వకుండానే ఆమె అకౌంట్ నుంచి అంత మొత్తాన్ని డ్రా చేసి ఇచ్చారు.

— ఇది ఆఫీసులోనే కాదు బ్యాంకులో కూడా జయంత్‌కి వున్న పరపతికి కొలమానం!

అంత మొత్తాన్ని కవరులో తీసుకొచ్చి ఇచ్చినప్పుడు అదేదో సీదా సాదా కవరుగా అందుకున్న గాయత్రి - అంత మొత్తాన్ని చూడగానే విభ్రాంతి చెందింది.

"ఇదంతా నీ డబ్బు- నీ కష్టార్జితం. ఈ మొత్తాన్ని తీసికెళ్ళి మీ నాన్నగారికి ఇవ్వు. వైశ్యా బ్యాంకులో వైజ్ మనీ స్కీమ్ అని ఒకటి వుంది. ఆ అకౌంటులో డిపాజిట్ చేస్తే సంవత్సరాంతానికి వచ్చేది నీ సంవత్సర జీతం కన్నా ఎక్కువగా వుంటుంది."

జయంత్ మాట్లాడుతున్నది ఏమిటో అర్థంగాక అయోమయంగా చూస్తుండిపోయింది.

"నేను ఉద్యోగం చేస్తున్నాను. మన కుటుంబ పోషణకు నా సంపాదన చాలు. నీవు సంపాదించి ఇవ్వవలసిన అవసరంలేదు. కాని, నీ స్థానంలో ఆ ఉద్యోగం మరొక వ్యక్తికి- తన కుటుంబాన్ని పోషించుకునే ఆర్థిక స్తోమతుని ఇస్తుంది- మనం బ్రతకడమే కాదు కావలసింది, మన పక్కవాడు కూడా బ్రతకాలి. కనుక నీవు ఉద్యోగానికి రాజీనామా చేశావు. నీ సంపాదనతోనే మనం బ్రతకబోవడం లేదు. వాస్తవానికి ఈ నీ డబ్బు మీద మీ కన్నా, నా కన్నా మీ వారికి ఎక్కువ అధికారం వుంది. వృద్ధాప్యంలో వారినిడం ఆదుకోవడం నీ బాధ్యత. కనుక ఈ మొత్తాన్ని—ధర్మంగా వారికి చేరవలసినదాన్ని—తీసికెళ్ళి ఇవ్వు. దగ్గర వుంది బ్యాంకులో డిపాజిట్ చేయించు"—అన్నాడు జయంత్:

ఇప్పటి వరకూ తాను ఒకటి, తన తండ్రి వేరొకటి- అని ఆలోచించని గాయత్రి జీవితంలో మొదటిసారిగా...

వేలల్లో వున్న తన సంపాదనని తన తండ్రికి... తండ్రి సొంత ఖర్చులకి తనకి తిరిగి ఇవ్వవలసిన అవసరం లేకుండా...

ఆ ఆలోచనే ఆమెకి పులకింతగా వుంది.

బుగ్గలపై వెచ్చని ఆవిర్లు- ఆనందంతో:

ఎదురుగా వున్న జయంత్ అస్పష్టంగా కనిపిస్తున్నాడు. కన్నీటి తెర, ఆనందంతో పెల్లుబుకుతోంది:

జయంత్ మనిషిలా కనిపించడం లేదు; గర్భగుడిలో శిలారూపంలో నున్న దేవుడే జయంత్ రూపంలో తన ముందుకి వచ్చిన అనుభూతి:

తెనుగింటి ఆడపిల్ల చాలా అమాయకురాలు. తెల్లని వస్త్రాల్లో పాలు, నల్లని వస్త్రాల్లో నీళ్ళు అనుకుంటుంది.

ఇప్పుడు గాయత్రికి– తండ్రి మెడికల్ చెకప్‌ల్ విషయమై తన వారి ముందు జయంత్ చులకనగా మాట్లాడిన మాటలు గుర్తు రావడంలేదు.

తన ఉద్యోగానికి ఇచ్చిన రాజీనామా ఎంత లొంచరగా అంగీకరింప బడి అకౌంటు సెటిలయిన విషయానికి తాను చెక్‌మీద సంతకం చేసు కుంటానే నగదు చేతికి వచ్చిన మర్మం ఆమెకి స్ఫురణకు రావడంలేదు.

"మొత్తం ఎంత వచ్చిందో లెక్క చేసుకో... అన్న అతడి మాటలతో ఈ లోకానికి వచ్చింది.

"మీరు బ్యాంకు నుంచి క్యాష్ తీసుకురావడం– నేను లెక్క పెట్టడమా?"

"మగవాళ్ళం...బ్యాంకులో ఇచ్చే క్యాష్ బండిల్స్ విడివిడిగా లెక్క పెట్టం... ఖరోసాగా తీసుకొస్తాం. కాని ఇంట్లో రూపాయి రూపాయి వంతున ఖర్చుపెట్టే నీవు ఆ లెక్కలు చూసుకోవాలి. నెలకు పదివేలు ఇంటి ఖర్చుగా ఇస్తాను... చాలకపోతే అడగ, ఎంత కావాలో అడుగు ఇస్తాను. లేదా చెక్‌బుక్ మీద సంతకం చేసి నీ దగ్గర వుంచుతాను. అవ సరాలకి అనుగుణంగా డ్రా చేసుకో... చిల్లర ఖాతాల్తో నన్ను విసిగించకు. కొన్ని విషయాలు నా దృష్టికి రాకుండా నీవే మేనేజ్ చేసు కోవాలి. ఓ.కే" అని అడిగాడు. అంతలోనే ఏదో గుర్తు వచ్చిన వాడిలా "బైదిబై... నీ బ్యాంకు చెక్‌మీద సంతకం చేసి ఇవ్వు. చెక్ ఇవ్వకుండానే క్యాష్ తీసుకొచ్చాను" అన్నాడు.

"విత్ డ్రాయల్ చెక్ ఇవ్వకుండానే... బ్యాంకులో క్యాష్ ఇచ్చారా?"

"అందరికీ ఇవ్వరు. కాని గాయత్రిగారికి ఇస్తారు. గాయత్రిగారంటే

ఎవరు అనుకున్నావ్? ఓ అర్డినరీ క్లర్క్ కాదు. ఇప్పుడామె అకౌంట్స్ జనరల్ వైఫ్. శ్రీవారి బ్యాంక్ చెక్‌బుక్స్ దగ్గర్నించి, లాకర్ కీస్‌వరకు అన్నీ గాయత్రిగారి కస్టడీలోనే వుంటాయి. అయినా నీకు ఒక విషయం తెలుసా- నా దగ్గర వున్న క్రెడిట్ కార్డ్స్ అన్నీ ఉపయోగించుకుంటే మూడు లక్షల వరకు వాడుకోవచ్చు. అదీ గాయత్రిగారి సోషల్ స్టేటస్. అంతకుమించి ఫైనాన్షియల్ స్టేటస్"

జయంత్ నోటి నుంచి వెలువడుతున్న ఒక్కొక్క మాట ఆమెను మలయమారుతంలా తాకి పులకింపజేస్తోంది. ఆ ఆనందంలో తన చెక్‌బుక్ తీసుకొని సంతకాలు పెట్టి అతడికి ఇచ్చింది.

గాయత్రిని, గాయత్రి డబ్బుని తీసుకొని హాస్పిటల్‌కి వెళ్ళిన జయంత్ ఏదో ముఖ్యమయిన పని వున్నవాడిలా వెళ్ళిపోయాడు.

గాయత్రి అంత పెద్ద మొత్తాన్ని తీసికెళ్ళి తన తండ్రికి ఇస్తే అతడు ఏమంటాడో- తనని ఎంతగా పొగుడుతాడో అతడికి తెలుసు. తాను అక్కడే వుంటే వారి పొగడ్తలకు ఫుల్ స్టాప్ పెట్టడం తన బాధ్యత అవుతుంది. కాని తాను ఆశించింది అది కాదు- అందుకే వారు తన గురించి గొప్పగా మాట్లాడుకునేలా అవకాశం కల్పిస్తూ అక్కడ్నించి వెళ్ళిపోయాడు జయంత్.

జయంత్ అనుకున్నట్టే జరిగింది.

కూతురు ఉద్యోగానికి రాజీనామా చేసింది అన్న వార్త మనసుని కలత పెట్టినా అల్లుడు పెద్ద హోదాలో వున్న ఆఫీసులో కూతురు ఓ చిరు ద్యోగం చేయకపోవడమే మంచిది అన్న అభిప్రాయానికి ఆయన వచ్చాడు. అంతకు మించి కూతురు ఉద్యోగ విరమణ వలన వచ్చిన మొత్తాన్ని కూతురు తన చేతుల్లో పెట్టడంతో ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఏమిటమ్మా ఇది. నీ కష్టార్జితమంతా నీ తండ్రికి ధారబోస్తున్నావా?" అన్న ప్రశ్న వుంది ఆ చూపులో.

"మీ ఆయనకి తెలుసా... ఈ విషయం?" అన్న ప్రశ్న కూడా వుంది ఆ చూపులో.

తండ్రి చూపుల్ని గ్రహించిన గాయత్రి పెదవి విప్పింది.

"ఇది ఆయన చెప్పిందే నాన్నగారూ..." అని.

"అల్లుడు... అల్లుడుగారు ఈ మాట అన్నారా అమ్మా"

అప్పటి వరకూ శ్రోతలా వున్న గాయత్రి తల్లి అడిగింది, "నేను తప్పు వినడం లేదు గదా..." అన్న భావమూ ఆమె మాటల్లో వ్యక్తమయింది.

"నా మనవడు నీకు అల్లుడే కాదురా అబ్బాయ్... కొడుకు కూడా! నీవు వర్షం, చలి, వేసవి అనకుండా మున్నూట అరవై రోజులూ ఆ స్వామిని కొలిచినందుకు నిన్ను ఈ విధంగా అనుగ్రహించాడురా..." అంటూ కళ్ళొత్తుకుంది బామ్మ.

"అమ్మా గాయత్రీ!" అంటూ దగ్గరకు పిలిచి "కూర్చోమ్మా..." అంటూ తన మంచం మీదే పక్కనే చోటు చూపించా డాయన.

"అమ్మా... నిన్ను చూస్తుంటే... నీ ఒంటి మీదున్న ఇన్ని నగల్ని, ఇంత ఖరీదయిన చీర చూస్తుంటే మా లక్ష్మి నా కూతురులా కదిలి వచ్చిందా అనిపిస్తోంది తల్లీ. నాకు కావలసింది నా కూతురు ఒంటి మీద ఇన్ని నగలు, ఇంత ఖరీదు చీరకాదు తల్లీ... నిన్ను పువ్వుల్లో పెట్టి పూజించుకోకపోయినా పువ్వులా చూసుకునే భర్త నీకు దొరకాలని కోరుకున్నాను. నా పూజలు ఫలించాయి తల్లీ. అన్ని విధాలా యోగ్యుడయిన భర్త నా కూతురికి దొరికాడు. ఈ ఆనందాన్ని భరించలేకున్నాను తల్లీ... ఈ ఆనందంతోనే గుండె ఆగిపోతుందేమోనని భయంగా వుంది తల్లీ... కాని నాకు చనిపోవాలని లేదమ్మా... నీ అదృష్టాన్ని ఇంకా ఇంకా చూడాలని ఉందమ్మా. నా కూతురు అందగత్తె. కాని నా అల్లుడు ఇంకా అందగాడు. అందాన్ని మించిన అదృష్ట దేవతని మీ ఇంట నా మనవరాలిగా చూసుకోవాలని వుందమ్మా... అల్లుడితో చెప్పమ్మా, నన్ను ఇంకా కొద్దికాలం బ్రతికించమని... అల్లుడుగారు చెబితే చాలు ఇక్కడి

డాక్టర్లు ఏ ఒక్కర్నీ చనిపోనివ్వరు..." పసిపిల్లవాడిలా మాట్లాడసాగాడు ఆయన.

"ఏ వీడియో అ మాటలు, పైన తలాస్తు దేవతలు వుంటారు" తన సహజ ధోరణిలో కొడుకుని మందలించింది బామ్మ.

"వద్దమ్మా... నన్ను మాట్లాడనివ్వు— నా కూతుర్ని చూసి నా కూతురి అదృష్టాన్ని చూసి నే నెంతగా చుంచుపోతున్నానో నీకు తెలియదమ్మా— ఓ పూజారి కూతురికి ఇంత సంబంధం వస్తుందని ఎవరైనా— ఆఖరికి మేరైనా ఊహించారా?" అని చెప్పుకుపోతున్న కొడుకు మాటల్ని మధ్యలో తృంచివేస్తూ "నీవు అనుకోవొచ్చు— నా మనవరాల్ని చేసుకునే వాడెవడో అదృష్టవంతుడవుతాడని నేను ఎప్పుడో అనుకున్నాను. అయినా ఇది చేసుకున్నవారికి చేసుకున్నంత కర్మ సిద్ధాంతాన్ని నమ్మిన వాళ్ళం. గాయత్రి పోయిన్మలో ఎంత పుణ్యంచేసుకుందో ఈ జన్మలో సుఖపడుతోంది" అన్నది. అంతలోనే ఏదో గుర్తొచ్చిన దానిలా "అమ్మా గాయత్రీ... ఇన్ని నగలు పెట్టుకుని, ఇంత ఖరీదు చీర కట్టుకుని వస్తే నాకే కళ్ళు చెమరుస్తున్నాయి. ఇంటికి వెళ్ళగానే దిష్టి తీయించుకో..." అని కూడా అన్నది.

ఆ పూజారిని 'కర్మ సిద్ధాంతం' అన్న మాట విపరీతంగా ప్రభావితం చేసింది.

"అవును... ఏ జన్మలో ఎంత పుణ్యం మూట గట్టుకున్నదో ఈ జన్మలో అనుభవిస్తోంది" అని మనసులో అనుకున్నవాడల్లా "అమ్మా గాయత్రీ... నాకు ఈ డబ్బు ఎందుకమ్మా? తీసికెళ్ళు... కొండంత అండగా మీరు వుండగా నాకు ఈ డబ్బెందుకు? కూతురు డబ్బు తీసుకున్నాడు అంటే— అల్లుడి దగ్గర చులకనయిపోమూ" అన్నాడు.

"లేదు నాన్నగారూ— ఆయనే స్వయంగా బ్యాంకు నుంచి తీసుకొచ్చి ఈమాట చెప్పారు. మీరు కాదంటే ఆయన చాలా బాధపడతారు. ఇదే.కొడుకు ఇస్తే తీసుకోరా? కూతురు డబ్బు అనేగా తీసుకోనిది— అంటారు. మీరు కూతురుకన్నా కుమారుడికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తు

న్నట్టుగా అభిప్రాయపడతారు..." తండ్రిని కన్విన్స్ చేస్తూ మాట్లాడింది గాయత్రి.

* * *

ఎక్కడో పొగచూరిన వాసన- కాగితాలు కాలుతున్న వాసన రావడంతో హుటాహుటిన వంట ఇంట్లోకి వెళ్ళింది గాయత్రి. తగలబడ గూడనివి ఏవీ తగలబడటం లేదక్కడ. దానితో ఏకాగ్రతనంతా ముక్కు మీదకు తీసుకొచ్చింది. గుండెల నిండా గాలి పీల్చడం ప్రారంభించింది. వాసన ఎటువైపు నుంచి వస్తోందో గ్రహించింది. వడివడిగా ఆ వైపు నడిచింది. అక్కడ కనిపించిన దృశ్యం చూసి ఈ పర్యాయం తెల్లబోయింది.

అక్కడ కాగితాలు తగులబెడుతున్న వ్యక్తి-జయంత్. జయంత్ తగులబెడుతున్న కాగితాలు చిత్తు కాగితాలు కాదు; గాయత్రి డిగ్రీ సర్టిఫికెట్-ఆమె డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ వగైరా వగైరా.

ఒకరోజున ఆ సర్టిఫికెట్స్ సంపాదించడమే ఆమె జీవిత ధ్యేయం.

నిన్నటి రోజు వరకు ఆ సర్టిఫికెట్స్ మాత్రమే తనకి కూడు పెట్టాయి.

అటువంటి సర్టిఫికెట్స్‌ని భర్త నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తున్నాడు. కొంచెం కష్టపడితే ఆ డిగ్రీ సర్టిఫికెట్స్ నకళ్ళు సంపాదించవచ్చు. కాని డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ సంపాదించడం చాలా కష్టం.

ఇదే పని మరొకరు— వేరొకరు చేస్తే మీదపడి కాలుతున్న సర్టిఫికెట్స్‌ని లాక్కునేది; తగుల బెడుతున్నందుకు రక్కేది. కాని ఇప్పుడు ఆ పని చేస్తున్నది జయంత్-స్వయాన తన భర్త.

ఏం చేయాలో తోచక గిరుక్కున వెనుదిరిగింది. ఎక్కుబెట్టి విడిచిన బాణంలా తన బెడ్‌రూములోకి పరుగెత్తింది. మంచానికి అడ్డంగా-బోర్లాపడి ఏడవసాగింది.

సముద్రం మీద నుంచి తరంగాలు ఒక దాని వెనుక మరొకటి

తడుముకొస్తున్నట్టు గాయత్రి నిలువెల్లా కంపించిపోతోంది. అప్పుడు వచ్చాడు జయంత్. వస్తూనే ఆమె పక్కన కూర్చున్నాడు. లాలనగా ఆమె పీపుపేట నిమిరాడు. రెండు చేతులతో తన బలమంతా ఉపయోగించి ఆమెని లేవనెత్తాడు– తన ఒళ్ళో పడుకోబెట్టుకున్నాడు.

"గాయత్రీ— ఏడుస్తున్నావా?" అని అడిగాడు.

గాయత్రి నుంచి సమాధానం రాకపోవడంతో "నన్ను పెళ్ళి చేసుకున్న తర్వాత కూడా జీవితంలో నీవు కంట తడిపెట్టే సందర్భాలు ఉన్నాయా?" అని అడిగాడు.

అప్పటికి రెస్పాండ్ కాలేదు గాయత్రి.

"జీవితంలో ఈ జయంత్‌కి 'అకౌంట్స్ జనరల్' అనిపించుకోవడం పెద్ద క్వాలిఫికేషనా? గాయత్రి భర్త అనిపించుకోవడం పెద్ద క్వాలిఫికేషనా? అంటే– గాయత్రి భర్త అనిపించుకోవడమే పెద్ద క్వాలిఫికేషన్ అని చెబుతాను. ఎందుకంటే నా పక్కన వున్న గాయత్రికన్నా నా పేరు పక్కన వున్న డిగ్రీయే నాకు ఆనందాన్ని, తృప్తిని ఇవ్వావు. నాకు అకౌంట్స్ జనరల్ ఉద్యోగం లేకపోయినా బతకగలను గాని నా సరసన గాయత్రి లేకపోతే బతకలేను. నా ఊపిరిలో ఊపిరి ఈ గాయత్రి అనుకున్నానే గాని మరోలా అనుకోలేదు. నా గాయత్రికి నేనంటే ప్రాణం– నేనే సర్వస్వం అనుకున్నానే కాని నాకన్నా డిగ్రీ కాగితం ఆమెకు ఎక్కువ అని; ఆ డిగ్రీ కాగితం కోసం ఆమె ఇంతగా ఏడుస్తుందని అనుకోలేదు. అయామ్ సారీ— నా పరపతిని ఉపయోగించి రేపే నీకు డూప్లికేట్ డిగ్రీ సర్టిఫికెట్టు, మార్కుల్ని ఇప్పిస్తాను" అన్నాడు.

అతడి మాటలు ఆమెపై ఎంతగా పని చేశాయి అంటే వెధవ డిగ్రీకోసం తాను అంతగా ఏడవటమా అని తటాలున లేచి కూర్చుంది. కళ్ళు తుడుచుకుంది. "అయామ్ సారీ—" అంటూ ముఖం కడుక్కోవడానికి బాత్రూంకి వెళ్ళింది.

ఆమె వెళ్ళిన వైపే చూస్తూ మిస్టీరియస్‌గా నవ్వుకున్నాడు జయంత్.

మాటల్లో తేనె ఒలకబోస్తూ నోటికి విషం ఇచ్చినా దానిని అమృతంగా భావించి తీసుకునే వయసామెది. అందుకే అసలు విషయాన్ని గ్రహించలేదు- డిగ్రీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేనిదే ఆమె అవసరమయినప్పుడు మరో ఉద్యోగానికి అప్లై చేయలేదు. ఒకే ఒక్క అగ్నిపుల్లతో అతడు ఆమె ద్వారాలన్నీ మూసేశాడు. జీవితాంతం ఆమె చేయవలసిన ఉద్యోగం ఒక్కటే-అతడికి భార్యగా, అతని పిల్లలకు తల్లిగా! ఆమె కన్నవారు కూడా ఆత్మీయంగా అంతంత మాత్రమే— ఆ దంపతుల మధ్య ఏదైనా పొరపొచ్చాలు వస్తే వారు జయంత్‌ని నమ్మినట్లుగా వారి సొంత కూతుర్ని కూడా నమ్మరు.

బాత్రూం నుంచి తిరిగి వచ్చేసరికి జయంత్ ఎవరితోనో ఫోనులో మాట్లాడుతూ వుండడం చూసింది గాయత్రి. నీరసంవల్ల కాబోలు తలంతా దిమ్ముగా వుంటే టీ తాగుదామని కిచెన్ వైపు తిరిగింది. అంతలో ఫోను హుక్ చేసిన జయంత్ అన్నాడు- "గాయత్రీ, నీ డాడీని డిశ్చార్జ్ చేస్తున్నారు. అకౌంట్స్ సెటిల్ చేస్తున్నాను. మనం హాస్పిటల్‌కి వెళ్ళాలి. ఆయనని తిన్నగా మన ఇంటికే తీసుకొద్దాం-అని నేను అనుకొంటున్నాను. నీ ఉద్దేశమేమిటి?"

కొత్తగా పెళ్ళయిన అమ్మాయి జబ్బుపడిన తన తండ్రిని తన ఇంటికి తీసుకువస్తాను అంటే ఏమంటుంది?

జయంత్ తీసుకొస్తుంటే తాను కావంటుందా? ఆ తీసుకొచ్చే వ్యక్తి తన తండ్రి కాకుండా జయంత్ తండ్రి లేదా స్నేహితుడు అయినా తాను కావనదు. తన ఉద్దేశం ప్రత్యేకంగా అడగాలా?- అని ఆలోచించటం లేదు గాయత్రి. తన తండ్రి హాస్పిటల్ నుంచి తిన్నగా తన ఇంటికే వస్తున్నందుకు చాలా సంతోషంగా వుంది

తన పి.ఎఫ్., గ్రాట్యుటీ వగైరా వగైరా వేలల్లో వచ్చింది. ఆ మొత్తాన్ని తనతో తన తండ్రికే ఇప్పించిన జయంత్ తండ్రి హాస్పిటల్ ఖర్చులు కూడా భరించాడు. పై పెచ్చు రోజూ హాస్పిటల్‌కి వెళ్ళివస్తూ-

డాక్టర్ని ఎంక్వయిరీ చేస్తూ కన్న కొడుకు కన్నా ఎక్కువగా చూశాడు. అటువంటి జయంత్ ఇప్పుడు దగ్గర వుండి, తండ్రిని హాస్పిటల్ నుంచి ఇంటికి తీసుకొస్తున్నాడు.

-ఆనందంతో గాయత్రి హృదయం నర్తిస్తోంది; నేల మీద కాలు నిలవడంలేదు. 'టీ' తాగాలన్న కోరిక కూడా చచ్చిపోయింది. హడావుడిగా జయంత్‌తో పాటు హాస్పిటల్‌కి బయల్దేరింది.

హాస్పిటల్ ముందు కారు ఆపుతూ అన్నాడు జయంత్- "ఆయనకి పెద్ద జబ్బు చేసింది. దాదాపుగా మృత్యువు నుంచి బయటపడ్డట్టే లెక్క. మీ అమ్మగార్ని ముఖాన బొట్టు లేకుండా చూడవలసి వస్తుందేమోనని చాలా భయపడ్డాను. ఆమె పసుపు కుంకుమలు నిలిచాయి. ఇటువంటి సంచర్భాలలో కొత్తదుస్తులు పెడతారని విన్నాను. మీ అమ్మగారికి, నాన్న గారితోపాటు నీకు ఇష్టమైన బామ్మకి కూడా కొత్త దుస్తులు తీసుకొస్తే బాగుంటుందని నా ఉద్దేశం. నీ అభిప్రాయమేమిటి?" ఆమె సెంటి మెంటు మీద దెబ్బకొట్టాడు.

"జయంత్ ప్రతి విషయంలోనూ తన అభిప్రాయం అడుగుతున్నాడు"- ఇది కాదు ఆమె ఆనందానికి కారణం; ఆమె ఈ విషయాన్ని పట్టించుకోలేదు. తన తల్లిదండ్రులకే కాక తన బామ్మకి కూడా జయంత్ నూతన వస్త్రాలు పెడుతున్నాడు- ఇదీ ఆమె ఆనందానికి అసలు కారణం!

అనుకున్న విధంగానే గాయత్రి తండ్రిని తన సొంత కార్లో, తానే డ్రైవింగ్ చేస్తూ హాస్పిటల్ నుంచి ఇంటికి తీసికెళ్ళాడు జయంత్. ఆ తర్వాత నూతన వస్త్రాలు తీసుకు రావడానికి భార్యని వెంట బెట్టుకొని వెళ్ళాడు.

సెంట్రల్లీ ఎయిర్ కండిషన్డ్ క్లాత్ స్టోర్స్‌లోకి అడుగుపెట్టడం గాయత్రికి మొదటిసారి కాకపోయినా, ఆ షాపులోకి వెళ్ళడం అదే మొదటి సారి.

నేలమీద పరిచి వున్న కార్పెట్స్ చూడగానే- అవి డిస్ప్లే చేశారా?

లేక ఆ షాపు ఫ్లోరింగ్ కార్పెట్స్ అలాగే వుంటాయా? అన్న సంశయంలో పడింది గాయంత్రి. అదీ తృటి కాలం పాటు మాత్రమే. ముందుండి దారి తీస్తున్న జయంత్ వెనకే నడవసాగింది.

ఆ షాపులోనే తన వెడ్డింగ్ పర్చేజెస్ చేసినట్లున్నాడు-జయంత్‌ని చూస్తూనే షాపు యజమానితో సహా అందరూ అటెన్షన్ పే చేశారు.

ఆ రిసెప్షన్ ఆమెకి థ్రిల్లింగ్‌గా వుంది. అంతకు మించి నెర్వ్‌గా వుంది. అక్కడ ఉన్నవారితో ఏదేదో మాట్లాడుతున్నాడు జయంత్.

మగవాళ్ళ మాటల్లో పడడంతో ఏం చేయాలో తోచక బొమ్మలా నిలబడిపోయిన గాయత్రి "మేడమ్..." అన్న పిలుపుతో ఈ లోకానికి వచ్చింది.

గాయత్రిని "మేడమ్..." అని అడ్రస్ చేసిన వ్యక్తి సేల్స్‌బోయ్.

"చీరలు చూస్తారా మేడమ్..."

జయంత్ కబుర్లలో పడడంతో సఫోకేషన్ ఫీలవుతున్న గాయత్రికి ఆ క్షణాన అతడి ఆహ్వానం వచ్చింది.

చీరల్ని చూడాలన్న టెంప్టేషన్ కన్నా కలడేపానికి చీరలు చూడడంలో నిమగ్నమయింది.

మొదట్లో కాలడేపానికి చీరల్ని చూపించమన్నా, ఆ చీరల క్వాలిటీ ఆమెని టెంప్ట్ చేసింది. ఒక దానిని మించి మరొకటి వుంది. ఆ చీరలు చూడడంలో మునిగిపోయింది- కాలాన్ని మర్చిపోయింది.

"గాయత్రీ, ఇహ బయల్దేరదామా-" అన్న మాటలతో ఈ లోకానికి వచ్చింది. పక్కనే నవ్వుతూ నిల్చుని వున్నాడు జయంత్.

కావలసినవన్నీ జయంత్ ప్యాక్ చేయించినట్లు వున్నాడు. ఆ షాపుకి చెందిన వ్యక్తి ప్యాకెట్స్‌ని కారులో పెట్టడానికి నిల్చుని వున్నాడు. జయంత్ ఎవరెవరికి ఏఏ డ్రెసెస్ తీశాడో తెలియదు- కనుక మౌనంగా అతడ్ని అనుసరించింది.

"వెళ్ళొస్తానండీ..." షాపు యజమాని దగ్గర సెలవు తీసుకుంటూ అన్నాడు జయంత్.

"ఉంటామమ్మా..." గాయత్రిని ఉద్దేశించి అన్నాడు షాపు యజమాని.

పరాకుగా వున్న గాయత్రి ఈ మాటలకు తృళ్ళిపడింది- ఆమెలో వచ్చిన వ్యత్యాసాన్ని జయంత్ గమనించకపోలేదు.

షాపు కుర్రవాడు ప్యాకెట్స్ తీసుకొని ముందుగా కారు దగ్గరికి వెళ్ళాడు. వెనుక గాయత్రి, జయంత్.

గాయత్రి సరసన నడుస్తున్న జయంత్ అన్నాడు- నెమ్మదిగా, ఆమెకు మాత్రమే వినిపించేలా.

"నీకు చీరలు చూపించిన సేల్స్ బోయ్ చక్కగా స్లిమ్‌గా అందంగా వున్నాడు కదూ..."

అతడి మాటలకు సమాధానంగా అప్రయత్నంగా వెనుదిరిగి చూసింది.

కారిడార్ కౌంటరులోని ఆ కుర్రవాడు తమ వైపే చూస్తున్నాడు.

అప్పుడు చూసిం దతనిని పరీక్షగా-మాంసపు కండలు అనేవి ఏవీ ఎక్కువా వుండవలసిన దానికన్నా ఎక్కువగా లేకపోవడంతో ఆకర్షణీయంగా వుంది అతని శరీరం. ముఖంలో సిరి తాండవిస్తోంది. వేసుకున్న డ్రెస్ కాస్ట్లీది కాకపోయినా నీట్‌గా వుంది.

"అవును. బాగున్నాడు... అతను మీకు తెలుసా?" అమాయకంగా అడిగింది.

"ఇప్పటి వరకూ తెలీదు. రేపట్నుంచి నా ప్రమేయం లేకుండానే అతడికి అతడే వచ్చి తనని తాను పరిచయం చేసుకుంటాడు..."

"ఉద్యోగం ఇప్పిస్తారని..." అతడి మాటల్ని పూర్తి చేసింది.

"కాదు నాకు అందమయిన భార్య వుందని... అవునూ, మన ఇంటి అడ్రెస్ – ఫోను నంబరు ఇచ్చావా?" అనడిగాడు.

అతడు మాట్లాడుతున్నదేమిటో అర్థమయిన గాయత్రి మొదట తెల్లబోయింది; తర్వాత ఆకులా కదిలిపోయింది.

ఆమె స్థితిని గమనించే స్థితిలో లేడు జయంత్. చెప్పుకుపోతూనే వున్నాడు.

"ఈ తరహా క్లాత్‌స్టోర్స్‌లో సేల్స్ బోయ్స్‌ని, గరల్స్‌ని అందమయిన వాళ్ళనే సెలెక్టు చేస్తారు. ఎందుకో తెలుసా? అందమయిన వాళ్ళు ఏ డ్రెస్ చూపించినా ఎదుటి వ్యక్తికి అందంగానే కనిపిస్తుంది. అందుకని..."

గాయత్రి కాళ్ళ క్రింద భూమి కదిలిపోతున్నట్లుంది.

కాని, అప్పటికే జయంత్ కారు డోరు తెరిచాడు. షాప్ కుర్రవాడు ప్యాకెట్లు కారులో పెట్టాడు.

కుర్రవాడు వద్దంటున్నా పదిరూపాయలు టిప్ ఇచ్చాడు జయంత్.

తాను ఎలా ఆ కారులో కూర్చుందో— ఆ కారు ఎప్పుడు బయల్దేరిందో ఆమెకి తెలియదు.

ఆమె మస్తిష్కంలో పెద్ద విస్ఫోటనం!

గుండె అట్టడుగు పొరల్లో కదలిక మొదలయింది.

దుఃఖం చెదపుట్టలా రేగుతోంది.

గుండె గొంతుకకి అడ్డుపడిన ఫీలింగ్!

అలాగే కళ్ళు మూసుకుని సీట్ బ్యాక్‌మీద తల ఆన్చి కూర్చుంది.

"అప్పుడే... 'డే డ్రీమ్స్'లోకి వెళ్ళిపోయావా? దీనినే ఇంగ్లీషులో మెంటల్ హైస్టిట్యూషన్స్ అంటారు. ఒక వేలియమ్, ఒక కాంపోజ్ టాబ్లెట్ ఇవ్వలేనిపీ- ఒక సెథిడిన్, ఒక మార్ఫిన్ ఇంజక్షన్ ఇవ్వలేని మత్తు ఇటువంటి స్వీట్ సిక్స్‌టీన్స్ ఇస్తాయి. ఈ దేశంలో సజావుగా కాపురం చేస్తున్న వారిలో సగంమంది మనసులో ఒకరి రూపాన్ని నింపుకొని మరొకరికి శరీరాన్ని అప్పగిస్తున్నవారే! ఏమంటావ్ మై స్వీట్ హార్ట్..." అలవోకగా నవ్వుతూ అడిగాడు.

కాని అతడి నోటి నుంచి వెలువడుతున్న ఒక్కొక్క మాట ఒక్కొక్క ఫిరంగిలా ఆమె గుండెల్ని ఛిద్రం చేశాయి.

ఆమె గుండె భగ భగలకి ఆమెలోని దుఃఖం సయితం ఆవిరయి పోయింది కన్నీళ్ళు రాని స్థితి.

నోట మాట రాక చేష్టలుడిగి చూస్తుండిపోయింది.

గుండె కొట్టుకుంటోంది- ఊపిరాడుతోంది- కాని కళ్ళు మూతలు పడడం లేదు. పెదవులు తెరిపిడి పడడం లేదు.

సజీవ శవంలా ఆమె—అతడి తక్కానే ఫ్రంట్ సీట్లో:

పరో పది నిమిషాలలో కారు అతడి బంగ్లా చేరుకుంది. ఆ పది నిమిషాలూ అతడు ఏదో ఒకటి మాట్లాడుతూనే వున్నాడు.

కారు హారన్ వింటూనే గేటు తెరచి పట్టుకున్నాడు గూర్కా.

కారు పోర్టికో ముందాగింది.

హుందాగా కారు దిగాడు జయంత్- అతడి వెనుకే ప్యాకెట్స్ తీసుకుని గూర్కా.

అయిదు నిమిషాలు ఆలస్యంగా కారు దిగిన గాయత్రి నెమ్మదిగా లోపలికి వెళ్ళింది. ప్యాకెట్స్ విప్పి ఎవరి డ్రెస్ వారికి ఇస్తున్నాడు జయంత్- గూర్కాని కూడా మర్చిపోకుండా:

"ఎందుకు బాబు, హాస్పిటల్‌కే చాలా ఖర్చు పెట్టావు. ఇప్పుడు ఇంత ఖర్చు పెట్టి ఇవెందుకు?" అని అంటున్న తండ్రి తన అడుగుల సవ్వడికి తల తిప్పడం చూసింది.

తెల్లని పట్టుపంచెలు చూసి మురిసిపోతున్న బామ్మ కూడా తనని గుచ్చి గుచ్చి చూడడం ఆమె గమనించలేకపోలేదు.

సరిగ్గా ఆ స్థితిలో అడిగింది తల్లి, "అదేమిటి బాబు, మా అందరికీ పేరు పేరున కొత్త బట్టలు తెచ్చి మీరు మాత్రం ఎందుకు తెచ్చుకోలేదు?" అని.

ఆ మాటలు వింటూనే షార్ప్‌గా రియాక్టయ్యాడు జయంత్.

"ఈ మాట అడగవలసింది నన్నుగాదు, మీ అమ్మాయిని. ఇప్పటికే వీటన్నిటికీ చాలా ఖర్చయిపోయిందని మీ అమ్మాయి ముఖం పైసా

అంతయింది. ఇహ మాకు కూడానా?"

అప్పటి వరకూ నేల చూపులు చూస్తున్న గాయత్రి డెబ్బతిన్న లేడిలా హఠాత్తుగా తలెత్తింది.

నవ్వుతున్నాడు జయంత్. ఆ నవ్వులో కొంచె తనం వుంది- జాణతనం వుంది—

పిటన్నిటినీ మించిన టీజింగ్ వుంది. వేగంగా తన దృష్టిని జయంత్ మీద నుంచి పక్కకు మరల్చింది.

తండ్రి చూపులో ధైవం కనబడుతోంది.

'మీ నాన్నకి పెట్టిన కూతన వస్త్రాలకి కూడా డబ్బులు లెక్కేసుకుంటున్నావా అమ్మా' అని నిలదీసినట్టుంది ఆ చూపు.

తండ్రి ముఖంలోకి చూడలేక తటాలున పక్కకు తిరిగింది. ఈ దఫా తల్లి కనిపించింది.

తల్లి ముఖంలోకి చూడలేక దృష్టి తిప్పుకుంది. ఈ పర్యాయం భామ్మ కనిపించింది.

— భామ్మ తనకి భామ్మ మాత్రమే కాదు; స్నేహితురాలు కూడా!

ఆ చూపులకి తట్టుకోలేకపోయింది గాయత్రి.

"నో... నో... ఇదంతా అబద్ధం" అని అరవాలని అనుకున్నది. పెదవులయితే కదులుతున్నాయిగాని నోటి నుంచి మాట రావడం లేదు.

ఒకే ఒక్క చూపులో ఆమెని చదివేసిన జయంత్ ఎలర్ట్ అయ్యాడు. "రా గాయత్రీ..." అని, దగ్గరకు వెళ్ళి పౌడివి పట్టుకుంటున్నట్టు పట్టుకుని, "ఇంత చిన్న విషయానికే అంతగా అప్‌సెట్ అయితే ఎలా?" అంటూ తమ పడక గదిలోకి తీసికెళ్ళాడు.

అతడు ఆమెని తీసికెళ్తున్న తీరు- చూస్తున్న వారికి నడిపించుకుని వెళ్తున్నట్టు కనిపిస్తోంది.

కాని, ఆమెని బలవంతాన గదిలోకి లాక్కెళ్తున్నాడు జయంత్. డోర్ క్లోజర్ వున్న ఆ పడక గది తలుపు వారి వెనుకనే మూసుకుంది.

గదిలోకి రావడంతోనే ఆమెను విడిచిపెట్టాడు.

తిన్నగా వెళ్ళి డబుల్‌కాట్ మీదపడి వెక్కుతోంది గాయత్రి.

గది తలుపు లోపల గడియపెట్టాడు జయంత్.

ఆ శబ్దానికి తలెత్తింది గాయత్రి— దెబ్బతిన్నదానిలా చూసిందామె.

"ఏమండీ, ఏమిటండి ఇదంతా- వారంతా నా గురించి ఏమనుకుంటారు? అసలు నా గురించి మీరేమనుకుంటున్నారు? షాపులో సేల్స్ బోయ్‌కి నాకు..." ఇంకా ఏమీ మాట్లాడలేని దానిలా ఆగిపోయింది గాయత్రి.

ఆమె అంతగా బాధపడుతుంటే వినోదంగా చూశాడు జయంత్... విలాసంగా నవ్వాడు. నవ్వి అన్నాడు- "గాయత్రీ! మరీ చిన్నపిల్లలా ప్రవర్తించకు. సెక్స్ ఈజ్ జస్ట్ ఫర్ ఫన్... ఆస్తులు, అంతస్తులు, హోదాలు అక్కడ గుర్తుకురావు. అంత చిన్న విషయానికి ఇంతగా గింజుకుంటావు దేనికి? నేనేదో అన్నాను. నీవూ నన్ను అనొచ్చుగా- ఏమిటండీ సేల్స్ గరల్స్ చూపంతా మీమీదేవుంది. ఆ షాపుకి మీకువున్న సంబంధం ఏమిటి? అని అడగవచ్చుగదా! భార్యా భర్తలు కలిసి బయటకు వెళ్ళినపుడు సినిమా హోర్డింగ్స్ మీదవున్న అంచమయిన ఆడబొమ్మల వైపు, రోడ్డునపోయే ఆడపిల్లల వైపు ఆబగా చూసే మగవాణ్ణి ఉద్దేశించి ఏ ఇల్లాలు అయినా 'ఆ అమ్మాయి బాగుంది కదండీ' అంటే ఆ మగవాడు మరోమాట అలా చూస్తాడా? అందులో తప్పేముంది? నా బుక్‌రాక్ చూడు అన్నీ డెబొనాయిర్ మ్యాగజైన్స్! అన్నిటినిండా న్యూడ్ ఫోటోలే. అంతమాత్రాన నేను సెక్స్ మానియాక్‌ని కాదుగదా... నేను మన ఆఫీసులో చాలా మందితో చొరవగా వుంటాను. అంతెందుకు, మన పెళ్ళికి ముందు నా ట్రైనీస్‌ని ఓకే చేసేవారు- అంత అంచమయిన లేడీ అసిస్టెంట్‌ని సంపా

దించావు; వ్యవహరిస్తున్నావా? అని. నాకు నీవంటే ప్రాణం, నీకు నేనంటే ఇష్టం. కాని పెళ్ళికిముందు మన ఇద్దరి మధ్య ఏదైనా సంబంధం వుందా? తెల్లవారితే ఒకచోట కలసి పనిచేసేవాళ్ళం– ఒకరంటే ఒకరు ఇష్టపడే వాళ్ళం. అటువంటి మన ఇద్దరిమధ్యే ఏ సంబంధం లేనప్పుడు ఓ క్లాత్ స్టోర్స్ సేల్స్‌బోయ్‌కి నీకు ఆ సంబంధం వుందని ఎలా నమ్ముతాను? టీజింగ్‌కి రాగింగ్‌కి, జోక్‌కి రియాలిటీకి తేడా వుంది డియర్: ఆ మాత్రం అర్థం చేసుకోలేవా?

బైదిబై. హాలులో వున్నది మీ నాన్నగారు, మీ అమ్మగారు, మీ బామ్మగారు. నిన్నుచిన్న తనంనుంచీ పెంచి పెద్దచేసినవారు. వారికి నీవేమిటో తెలియదు అంటావా? జస్ట్ ఫర్ ఫన్ ఐ ప్లేచే... చట్సాల్ ఎంజాయ్ ది గేమ్. డియర్, నీకు ఓపికవుంటే నన్నూ టీజ్ చెయ్యి సరిపోతుంది" అని ఒక్క నిమిషం ఆగి, "బాత్రూంలోకి వెళ్ళి ముఖం కడుక్కో... ఫేస్ వాష్ చేసుకునే ముందు అద్దంలో ఓసారి నీ ముఖం చూసుకో" అని ఓ ఉచిత సలహా పారేశాడు. బెడ్‌రూమ్ తలుపు తెరుచుకుని హాలులోకి వెళ్ళాడు.

బాత్రూమ్‌లోకి వెళ్ళిన గాయత్రి సోప్‌తో ఫేస్ వాష్ చేసుకోబోతూ అప్రయత్నంగా అద్దంలోకి చూసుకుంది. తన ముఖం తనకే కొత్తగా కనిపించింది:

నిజమే, ఆఫీసులో జయంత్ ఎంచరితోనో చనువుగా వుంటాడు. నవ్వుతూ, నవ్విస్తూ కబుర్లుచెబుతాడు. తాను అనవసరంగా మానసిక వేదనకు గురయిందా?

జయంత్‌కి నిజంగా అటువంటి అనుమానం లేదా?

అయినా జయంత్ ఒక సేల్స్‌బోయ్‌తో తనకి సంబంధం అంట గట్టవచ్చా జోక్‌గా అయినా:

ఒకదానికొకటి పొంతనలేని ఆలోచనలు గాయత్రిని చుట్టుముట్టాయి.

సారాంశం అసలు జయంత్ ఏమిటి అన్నది ఆమెకి అర్థంకాలేదు.

* * *

ఆఫీసుకి వేళవుతోంది.

బ్రెడ్ చేసుకుని తయారయిన ఆంజనేయులు భార్యకోసంచూశాడు. సరసి తన పనిలో తానుంది. అంతకుమించి మంచి చికాకులో వుంది. ఆమెను ఆ సమయంలో కదిలిస్తే ఏమంటుందో అని భయపడ్డాడు. కొద్ది సేపు మౌనముద్ర దాల్చాడు కాని వాల్‌క్లాక్ తన వేగాన్ని తగ్గించలేదు. దానితో తన టు వీలర్ బయటకు తీశాడు. ఇంజను స్టార్ చేసి హారను కొట్టాడు. అప్పుడయినా సరసికి ఆఫీసు గుర్తొస్తుందేమోనని అతగాడిఆశ. అయినా ప్రయోజనం లేకపోయింది.

అప్పటికి పైసు పదిన్నర దాటి పది నిమిషాలయింది.

ఈపూట లేట్ పెట్టవలసిందే అని అనుకొన్న ఆంజనేయుల్ని ఎన్నో ప్రశ్నలు కుమ్మరి పురుగుల్లా తొలచసాగాయి.

సరసి ఈమధ్య మహా మూడీగా వుంటోంది.

అయినదానికి కానిదానికి చిరాకుపడుతోంది. ఆమెచికాకుకి కారణం ఏదైనా వుందా?

పెళ్ళికిముందు తమని బ్లాక్‌మెయిల్ చేసిన ఆ ఆకాశరామన్న మళ్ళీ కొత్తగా ఏదైనా ప్రారంభించాడా?

ఇలా ఆలోచిస్తున్న ఆంజనేయులుకి అప్పుడు గుర్తొచ్చింది ఆరోజు అమావాస్య అని.

అమావాస్యకి సరసి ప్రవర్తనకి ఎక్కడైనా ఏదైనా లింక్ వుందా? అన్న కొత్త అనుమానం ఒకటి అతడ్ని తొలచసాగింది.

అలా పలురకాల ఆలోచనలతో పరాకుగా వున్న ఆంజనేయులు, "కదిగో నిన్నే..." అన్న కేకలో ఈ లోకానికి వచ్చాడు.

ఆది ఓ ఆడదాని కేకలా వినిపించలేదు అతడికి. ఉరుము ఉరిమినట్టుంది. అలవాటు ప్రకారం కళ్ళు మూసుకుని, "అర్జునా... ఫల్గుణా" అనుకున్నాడు ఆంజనేయులు.

"ఆ... ఇలాగే కళ్ళుమూసుకుని జపం చేయండి. నేను ఆటోలో

ఆఫీసుకి వెడతాను" అని రుసరుసలాడుతున్న భార్యామణిని, "అసలు ఆలస్యం నీదేకదా" అనే ధైర్యంలేక, ఒకే ఒక కిక్‌తో కసిగా టు వీలర్ స్టార్ట్ చేశాడు.

* * *

కాళ్ళ క్రింద ఇసుక– సముద్రపు అలల తాకిడికి చిత్రంగా జారి పోతోంది.

జారిపోతున్న ఇసుకపీఠ నిలబడడం పులకింతగా వుంది; అంతకు మించి ఒకదానివెంట మరొకటిగా తీరంపీఠ విరుచుకుపడుతున్న అలల తాకిడికి పడిపోకుండా నిలబడడం పులకింతగా వుంది. అలలతో పాటు సముద్రం మీద నుంచి వస్తున్న గాలి ఒళ్ళంతా తడుముతోంది; దానికి తోడు అలలపీఠ నుంచి చిరుజల్లులా చినుకులు ఒళ్ళంతా తడుపు తున్నాయి.

-ఇవి కాదు సరసి ఆలోచిస్తున్నది.

వెలుగుని పొర్రోలి చీకటి చోటుచేసుకుంటోంది. సముద్రంలో లంగరు వేసిన విదేశీ ఓడ ఆ చీకట్లో విద్యుత్ గుచ్ఛంలా మెరిసిపోతోంది.

పది అడుగుల దూరానవున్న వ్యక్తిని గుర్తించడం కష్టంగావుంది. ఆ చీకట్లో– తాపాన్ని రేపే తేమ గాలిలో తడుస్తున్న సరసి, అంజనేయులు గురించే ఆలోచిస్తోంది. ఆమెకి రెండు బడగుల దూరంలో నడుస్తున్నాడు అంజనేయులు– చేతులు రెండూ ప్యాంటు జేబులో పెట్టుకుని క్రింది చూపులు చూస్తూ నడుస్తున్నాడు. సముద్రపు అలలకి తడిసి పోకుండా ప్యాంటుని పైకి మడిచాడు. అయినా తడవలసింది తడిసి పోయింది అంజనేయులు జేబుల్లో చేతులు పెట్టుకుని బీచ్ ఒడ్డున పరాకుగా నడుస్తున్నాడు గాని, సరసిని చూడలేదు. చూస్తే పరిస్థితి ఎలావుండేదో... చీర తడిసిపోకుండా కుచ్చెళ్లను పైకి ఎగబెట్టుకుని నడుస్తోంది సరసి. సాధారణంగా లెనుగింటి ఆడపిల్లలు తొక్కుడుబిళ్ల ఆడుకునేటప్పుడు, ఇంటిముందు ముగ్గులు పెట్టేటప్పుడు అలా కుచ్చెళ్లను పైకిఎగదోపుతారు.

ఆమెని అలా చూస్తే మగవాడయిన మగడికి కోర్కెల కవ్వం చిలకవలసిందే. కాని అలా జరగకపోవటానికి కారణం– ఆంజనేయులు ఏదో ఆలోచిస్తూ మొక్కుబడిగా ఆమె సరసన నడవడమే:

భర్తలోని పతాకుని గుర్తించింది సరసి.

భర్త అలక్ష్యం చేస్తే కొత్తగా పెళ్ళయిన ఏ ఆడపిల్ల అయినా ఎలా బాధపడుతుందో అలాగే బాధపడింది.

ఆంజనేయులు తనని పెళ్ళి చేసుకున్నందుకు బాధపడుతున్నాడా? ఆకాశరామన్న బ్లాక్ మెయిలింగ్‌కి భయపడి తనని పెళ్ళిచేసుకున్నాడా?

ఇదే విషయాన్ని ముఖాముఖీ తేల్చుకుంటే– అన్న ఆలోచనదగ్గర ఆగిపోయింది.

అతని నుంచి 'అవును' అన్న సమాధానం వస్తే, తన పరిస్థితి ఏమిటి? అన్న అనుమానం కూడా వచ్చిం దామెకు.

దీనితో ఆ ప్రయత్నం మానుకుంది. ఈ విషయాన్ని గమనించ నట్టే– అతనితో చనువుగా మెలగాలి; చొరవ తీసుకోవాలి అని కూడా అనుకున్నది.

అప్పటివరకు చిర్రుబుర్రు లాడుతున్న సరసి ప్రవర్తనకి మరో అర్థం చెప్పుకుని– చొరవ తీసుకుంటే ఆమె మరెంతగా రెచ్చిపోతుందోనని భయపడి దూరంగా, దూరం దూరంగా వున్న ఆంజనేయులు హఠాత్తుగా చేరువయిన సరసిని చూసి ఆశ్చర్యపోయాడు ముందుగా; అనక చాలా ఆనందించాడు. ఆమెకు అమెగా తనని దగ్గరకు తీసుకుని– తన కుడిచేతిని నడుంచుట్టూ వేసి పదంల దగ్గరగా లాక్కోవడంతో పిల్లిలాంటి వాడల్లా పులిలా రెచ్చిపోయాడు. చీకటి పరదా చాటున ఇనుక బెడ్‌మీద మురిసి పోయాడు.

* * *

డ్రెస్సింగ్ మిర్రర్ ముందు నిల్చుని హెయిర్‌డ్రెస్‌చేసుకుంటున్న గాయత్రి భర్త మాటలకు దృష్టిని మరల్చింది.

ఆ సమయంలో జయంత్ మాట్లాడుతున్నది గాయత్రితో కాదు- ఫోనులో మాట్లాడుతున్నాడు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే హోటలుకి ఫోనుచేసి టేబుల్ రిజర్వు చేస్తున్నాడు. అప్పుడు అర్థమయింది– భర్త తనని ఎందుకు తొందరగా ముస్తాబుకమ్మని చెప్పాడో!

"గాయత్రీ, హోటల్ దసపల్లాలో నా ఫ్రెండు ఒకడికి టీ పార్టీ ఇస్తున్నాను. వాడు ఈ ఊళ్ళోనే వుంటున్నాడు. కాని మన పెళ్ళికి రాలేదు. క్యాంపులో వున్నాడు... అంటే ఒకరకంగా ఇది మన మ్యారేజ్ పార్టీ అన్నమాట" అన్నాడు ఫోను క్రెడిల్ చేసి టై కట్టుకుంటూ.

"ఇంట్లోనే ఇస్తే సరిపోతుంది గదా, హోటలుకి దేనికి–"

"ఇవ్వవచ్చు, కాని అది మంచి పద్ధతి కాదు. ఈ నాగరిక ప్రపంచంలో ఫ్రెండ్స్-పారీలు-పరిచయాలు వ్యాపారంలో భాగమయ్యాయి. ఫ్రెండ్స్ అంతా నిజమైన ఫ్రెండ్స్ కారు, బిజినెస్ ఫ్రెండ్స్ మాత్రమే. వారందర్నీ ఇంటికి పిలిచి ఇల్లాల్ని చికాకుపర్చడం సభ్యతకాదు. అందుకే హోటల్స్– ఓ అందమయిన సాయంత్రం అలా గడిచిపోతుంది. లేకుంటే ఇల్లాలు చెమట్లు కక్కుతూ పంట ఇంట్లో కుస్తీ పట్టవలసి వస్తుంది. అది నాకు ఇష్టం వుండదు. పైపెచ్చు మన ఇంట్లో పేషెంట్ వున్నాడు. ఆయన ఆ స్థితిలో వుండగా మనం పార్టీ ఇవ్వడం ఏం బాగుంటుంది?"

గాయత్రికి తన భర్త జయంత్ పక్కా వ్యాపారస్తుడుగా కాక మగువ మనసెరిగిన భర్తగా అగుపించాడు. భర్త పట్ల ప్రేమ, అంతకు మించిన భావమేదో ఆమెలో చోటుచేసుకుంది. కాని మాటలలో వ్యక్తం చేయలేదు. ప్రేమగా భర్త చేతిని తన చేతుల్లోకి తీసుకుంది. ప్రతిస్పందనగా ఆమె చేతిపైద ముద్దుపెట్టాడు జయంత్.

గాయత్రిలో ఎక్కడో కదరిక మొదలయింది-

ఇద్దరూ కార్లో బయల్దేరారు.

జయంత్ కుడిచేయి స్టీరింగ్‌మీద వుంది. ఎడమచేయి గాయత్రి చేతిలో లాక్ అయివుంది.

మరో ఇరవై నిమిషాలలో హోటలుకి చేరుకున్నారు.

వారు హోటలుకి వెళ్ళిన పావుగంటకి అరిథి దేవుడు వచ్చాడు.

రెస్టారెంట్- ఎ.సి. కావడంతో చీకటిగా వుంది. బయట నుంచి వచ్చిన వారికి లోపల ఎవరున్నదీ వెంటనే కనిపించడంలేదు. అతడి కళ్ళు చీకటి చూడడానికి అలవాటు పడేలోపునే- వాడు కూర్చున్న కార్నర్ సీటు దగ్గర్నుంచి లేచి ఎదురు వెళ్ళాడు జయంత్.

అతడిని సాదరంగా తీసుకొచ్చి "నా మిసెస్ గాయత్రి..." అని గాయత్రిని పరిచయం చేశాడు జయంత్.

"నమస్తే..." అంటూ విష్ చేసింది గాయత్రి.

"నా పేరు ఆనంద్- సి ఎ. చేశాను- ఇన్‌కమ్‌టాక్స్ ప్రాక్టీసు చేస్తున్నాను" అంటూ తనగురించి తాను పరిచయం చేసుకున్నాడు ఆనంద్.

అంతలో స్టివర్డ్ వచ్చి మెనూ కార్డు వారి ముందుంచాడు.

"నో ఫార్మాలిటీస్... ఎవరికి కావలసింది వారు ఆర్డర్ ఇవ్వవచ్చు" అన్నాడు జయంత్.

"ఈమధ్య 'బఫే' ఫ్యాషనుకన్నా ఎకానమీ అయింది. అలాగే వుంది నీ ధోరణి..." నవ్వుతూ అన్నాడు ఆనంద్.

"థ్యాంక్..." అంటూ మెనూకార్డు చూసి ముగ్గురికీ ఆర్డరుచేశాడు.

అప్పుడు వచ్చాడొక వ్యక్తి. మూలనున్న ఆ చేయిల్ దగ్గరకి- "ఎక్స్‌కూజ్‌మీ, ఇక్కడ జయంత్‌గారని ఎవరైనా వున్నారా?" అంటూ.

"ఎస్... మైసెల్ఫ్" అతడు ఎంత నమ్రతగా అడిగాడో, అంతే నమ్రతగా సమాధాన మిచ్చాడు జయంత్.

"మీకు ఫోను..."

"ఎక్స్‌కూజ్‌మీ..." అని గాయత్రి, ఆనంద్‌ల నుద్దేశించి అని, ఫోను మాట్లాడటానికి వెళ్ళాడు జయంత్.

జయంత్ వెనుకే మెసెంజర్... స్టివర్డ్:

భర్త లేకుండా... పరాయివ్యక్తితో హోటలులో!

ఆ పరిస్థితి బెటుకుగా వున్నా, భర్త వెంటనే తిరిగివస్తాడు- అన్న భావంతో కూర్చుని వున్నది గాయత్రి.

కాలం గడిచిపోతోంది, కాని ఫోను మాట్లాడడానికి వెళ్ళిన జయంత్ తిరిగి వస్తున్న జాడ కనిపించలేదు.

గాయత్రికి ఏంచేయాలో తోచని స్థితి..ఆనంద్‌కి కాలం గడవనిస్థితి.

"నేను రెండుసార్లు మీ ఆఫీసుకి వచ్చాను జయంత్ కోసం. మిమ్మల్ని చూశాను- మీతో నే చూట్లాడాను. గుర్తుందా?" నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ అన్నాడు ఆనంద్.

ఎదురుగా కూర్చునివున్న గాయత్రి ఈ మాటలకు ఉలిక్కిపడింది. ఆమె ఉలికిపాటుకి అప్రయత్నంగా నవ్వుకున్నాడు ఆనంద్.

అంతలోనే బేరర్ ట్రాలీలో ఫుడ్‌స్టఫ్ తీసుకొచ్చి వారిముందుంచాడు.

ఇక్కడ పరిస్థితి ఇలా వుంటే-

ఇప్పుడే జరగరానిది జరిగింది:

ఆడిటర్ ఆనంద్ భార్య ఆ హోటలుకి ఆ 'రెస్టారెంట్'కి వచ్చింది, ఒంటరిగా- యాక్సిడెంటల్‌గా కాదు; ఇంటెన్షనల్‌గా:

ఆమె రాక వెనుక కారణం లేకపోలేదు.

ఆమెకు ఆ ఫోనుచేసిన వ్యక్తిఎవరో తెలియదు; ఆమె భర్త పరాయి స్త్రీతో హోటలులో వున్నాడని ఇన్‌ఫర్‌మేషన్ ఇచ్చాడు. ముందుగా ఆ మెసేజ్‌ని నమ్మలేదు. ఆఫీసుకి ఫోను చేయకుండా వుండలేకపోయింది. ఆనంద్ ఆఫీసులో లేకపోవడంతో తననితాను సంబాళించుకోలేకపోయింది. తాను విన్నది అబద్దం కావాలని కోరుకుంటూ తిన్నగా అదే హోటలుకి- అదే రెస్టారెంట్‌కి వచ్చింది.

ఆ అగంతకుడు చెప్పినట్లుగానే కార్నర్ టేబుల్ దగ్గర అపరిచితురాలితో ఆనంద్:

ఆ ఇద్దర్నీ ఆమె చూసింది- ఆ ఇద్దరిలో ఏ ఒక్కరూ ఆమెను చూడలేదు.

అ ఇద్దర్నీ చూసిన ఆమె అక్కడ మరోక్షణం వుండలేదు. రివ్వున వెనుదిరిగి వెళ్ళింది.

ఆ తర్వాత సంఘటనలు చాలా డ్రమటిక్‌గా జరిగాయి- ఆమె అలా వెళ్ళడం; జయంత్ ఇటు రావడం జరిగింది.

"సారీ ఫ్రెండ్, చాలా ముఖ్యమయిన మెసేజ్ వచ్చింది. హెల్డ్ అప్ అయ్యాను" అపాలజిటిక్‌గా అన్నాడు జయంత్.

ఆ తర్వాత వారు చాలా సేపు చాలా ... చాలా విషయాలు మాట్లాడుకున్నారు. వారు అలా మాట్లాడుకున్న విషయాలలో కేంద్ర ఆర్థిక మంత్రి మన్‌మోహన్‌సింగ్ ఆర్థిక విధానాలు, షేర్ కుంభకోణం వగైరా వగైరా వున్నాయి... అయితే ఆ విషయాతేమీ గాయత్రి పట్టించుకోలేదు; గాయత్రికి అర్థం కావు కూడా!

మరో గంటకుగాని అక్కడ్నించి వారు బయల్దేరలేదు.

ఇంటికి వచ్చేసరికి పరిస్థితి పూర్తిగా భిన్నంగా వుంది.

గాయత్రి తల్లిదండ్రులు, బామ్మ తమ ఇంటికి వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నారు.

వారి హఠాత్పరిణామానికి ఆందోళన వ్యక్తం చేశాడు జయంత్.

జీవితంలో సెటిలవడం చేతకాని- అందునా తల్లిదండ్రుల ఎదుట- గాయత్రి ఒకే ఒక మాట అన్నది "ఇంకొంత కాలం వుండండి నాన్నా" అని!

"ఆడపిల్ల దగ్గర ఎంతకాలం వుంటామమ్మా ... అయినా మన ఇంట దేవారాధన, నైవేద్యం లేకుండా ఎప్పుడైనా ఆ భగవానుడు వున్నాడా?" అన్న తండ్రి మాటలు కూడా సబబుగానే కనిపించాయి గాయత్రికి. అందుకే పరిస్థితిగా అభ్యంతర పెట్టలేదు. కాని జయంత్ వారి సమాధానంతో సంతృప్తి చెందని వానిలా ఏదో ఏదేదో మాట్లాడాడు. అందర్నీ వచ్చి తన ఇంట్లోనే వుండమని బలవంతపెట్టాడు; కన్నీరు కూడా పెట్టుకున్నాడు.

కూతురు పెళ్లం కొట్టిన రాయిలా నిలబడి వుంటే అల్లుడు అంతగా ఆరాటపడుతున్నందుకు వాడికి బాధగా వుంది; అంతకు మించి ఆనందంగా వుంది.

ఎంత చెప్పినా వినకుండా బయల్దేరిన వాడిని తానే స్వయంగా తన కార్లోనే తీసికెళ్ళి దింపడానికి బయల్దేరిన జయంత్ కారు తాళాల కోసం జేబులో చేయి పెట్టాడు. తన కారు తాళాలతో పాటు మరో తాళాల గుత్తి కూడా బయటకు వచ్చింది. "ఈ తాళాలు ఎవరివబ్బా..." అని సాలోచనగా చూసిన జయంత్‌కి అప్పుడు గుర్తొచ్చింది– ఆ తాళాలు ఎవరివో!

ఆ తాళాలు - ఆనంద్‌వి.

"గాయత్రి, ఇవి ఆనంద్ ఆఫీసు తాళాలు కాబోలు ... రేపు ఇబ్బంది పడతాడు. తాళాలు మన దగ్గరే వున్నాయి అని ఫోను చేసి చెప్పు..." అంటూ ఆనంద్ ఫోను నెంబరు చెప్పాడు జయంత్.

చెప్పి, కారులో అస్త్రమామిల్ని, బామ్మని తీసుకుని బయల్దేరాడు.

అయితే, జయంత్ చెప్పిన ఆ ఫోను నెంబరు– ఆనంద్ ఆఫీసు ఫోను నెంబరు కాదు; ఆనంద్ ఇంటి ఫోను నెంబరు. ఇక్కడే పెద్ద పొరపాటు జరిగింది.

ఆనంద్‌ని హోటలులో ఓ అమ్మాయితో చూసిన ఆనంద్ భార్యకు తెలియలేదు ఆనంద్‌తో వున్న ఆమె ఎవరన్నది. ఆ సమయంలో గాయత్రి ఫోను– ఆనంద్‌గారు హోటలులో తాళాలు మర్చిపోయారని!

ఆమెకి అర్థమయింది– హోటలులో భర్తతో వున్న వ్యక్తి ఎవరో!

"జయంత్‌గారు లేరా?" - ఆనంద్ భార్య ప్రశ్న.

నిజం చెప్పింది గాయత్రి.

జయంద్ ఇంట్లో లేని సమయంలో– తాళాల మిషతో జయంత్ భార్య నుంచి ఆనంద్ ఆహ్వానం!

అనుమానపు పొరలు పూర్తిగా కమ్మేశాయి. ఆమె ఎదురుగా వున్న ఫోను బద్దలయింది.

ఐపతల రిసీవర్ చెవి దగ్గర పట్టకుని కూర్చున్న గాయత్రికి అర్థ మయింది. ఆనంద్ భార్యకి కోపం వచ్చిందని. కాని అర్థం కానిది ఒక్కటే– ఆమెకి అంతగా కోపం ఎందుకు వచ్చింది? అని.

అయితే, ఆ ఆవేశంలో ఆనంద్ భార్య ఆలోచించనిది ఒక్కటే.

ఆనంద్, జయంత్ భార్య గాయత్రి హోటలులో వున్నారని తనకు ప్రత్యేకంగా ఫోను చేసి చెప్పిన ఆ శ్రేయోభిలాషి ఎవరు? అన్నది.

ఆనంద్– జయంత్ భార్య గాయత్రి చాటు మాటుగా కలుసుకుంటు న్నారని ఆమె నమ్మింది.

అత్తామామల్ని వారి ఇంటి వద్ద విడిచి, తిరుగు ప్రయాణంలో ఆనంద్ ఇంటికి వెళ్ళాడు జయంత్– "ఏమ్మా, ఆనంద్ ఇంకా ఆఫీసు నుంచి తిరిగి రాలేదా..." అంటూ:

సందిగ్ధంలో పడింది ఆనంద్ భార్య–

విషయం జయంత్ చెవిన వేయాలా? వద్దా?

పెళ్ళయి ఎంతో కాలం కాలేదు– అప్పుడే ఈమెకు బయట సావాసాలు:

అప్పుడు వచ్చిందో అనుమానం – ఆనంద్‌కి ఆమెతో స్నేహం జయంత్ పెళ్ళికి ముందే వుందా?

అంటే తాను ఇంత కాలం కళ్ళు మూసుకుని బ్రతికిందా?

ఈ సమస్యని రెండు విధాలుగా పరిష్కరించవచ్చు.

ఒకటి – తాను ఆనంద్‌ని అదుపులో పెట్టడం వలన:

రెండు – జయంత్ తన భార్యని అదుపు తప్పకుండా చూడడం వలన:

కాని జయంత్ తన భార్య చెడు సావాసాన్ని నమ్ముతాడా?

జయంత్‌కి ఈ విషయం చెప్పడం ఎలా?

— అన్నవి ప్రశ్నలుగానే మిగిలిపోయాయి.

"ఓకే మేడమ్ – మళ్ళీ కలుస్తానని ఆనంద్‌కి చెప్పండి; సారీ.

మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్లున్నాను" అంటూ సమాధానం కోసమయినా ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు.

జయంత్ మాట తీరుకి, మనిషి ప్రవర్తనకి ముచ్చపడిన ఆమె అనుకున్నది- 'ఇటువంటి మంచి మనిషికి అటువంటిది భార్యగా దొరకడ మేమిటి?' అని.

ఇంట్లోకి అడుగుపెడుతున్న భర్తని ఆగిగిందామె.

"ఇంత ఆలస్యమయింది- ఎక్కడికి వెళ్ళారు?" అని; చేతిలోని బ్రీఫ్ కేసు పక్కనే పెట్టి సోఫాలో కూర్చోబోతున్న ఆనంద్ భార్య వైపు నిశితంగా చూశాడు. "ఆఫీసులో పని వుంది..." కోల్డ్‌గా వుంది అతడి సమాధానం.

జయంత్ భార్య గాయత్రిని, ఆనంద్‌ని హోటలులో చూసిన ఆమెకి- జయంత్ భార్య ఫోనుని స్వయంగా రిసీవ్ చేసుకున్న ఆమెకి—

— ఆ సమాధానం చిర్రెత్తించింది. అయినా సంబాళించుకుంది. "గాయత్రి అట, జయంత్‌గారి భార్యని అని చెప్పింది. మీ కోసం ఫోను చేసింది" జయంత్ ముఖంలోని భావాల్ని జాగ్రత్తగా గమనిస్తూ అన్నది.

"ఎందుకట..." కారికి వున్న బూట్లని తీసేస్తూ అడిగాడు.

"మీ ఆఫీసు తాళాలు మరచిపోయి వెళ్ళారట... ఆమె దగ్గర ఉన్నాయట. వచ్చి తీసికెళ్ళమని ఫోను చేసింది"

భార్యమాటలకు సమాధానంగా ప్యాంటు జేబులో చేయి పెట్టాడు ఆనంద్. కాని ఆఫీసు తాళాలు దొరకలేదు. అప్పుడు తేరిచాడు సూట్‌కేసు.

సరిగ్గా అదే సమయంలో-

ఆనంద్ వస్తే ఇద్దామని తాళాల గుత్తి పట్టుకుని డ్రాయింగు రూములో కూర్చుని కాలక్షేపానికి టి. వి. చూస్తున్న గాయత్రికి విసుగు వేసినట్లుంది టి.వి. ఆఫ్ చేసింది. చేతిలోని తాళాన్ని తిప్పుతూ కూర్చున్న ఆమె అప్పుడు చూసింది పరీక్షగా— ఆ తాళాల్ని. అవి ఆనంద్ తాళాలు కావు; జయంత్ ఆఫీసు తాళాలే!

'ఇదేమిటి, తన తాళాలు ఇచ్చి- ఆనంద్ ఇంటికి ఫోను చేయమన్నాడు?' అనుకున్నది. అలా అనుకున్న అయిదు నిమిషాలకి జయంత్ తిరిగి రానే వచ్చాడు. తిరిగి రాగానే అదే ప్రశ్న అడిగింది. ఆమె ప్రశ్నకి తడబడలేదు జయంత్. "అవును గదా, నేనూ అదే అనుకున్నాను. కాపలో వెళ్తూ గమనించాను ఈ విషయాన్ని. వెంటనే వాళ్ళ ఆఫీసుకి వెళ్ళాను. ఆనంద్ స్టెనోకి తాళాలు ఇచ్చి వచ్చాను. పొరపాటున నీ దగ్గర్నించి ఆనంద్ నా తాళాలు తీసికెళ్ళలేదు గదా... అదే జరిగితే ఇప్పుడు నేను ఆనంద్ వగ్గరకి వెళ్ళాలి" నవ్వుతూ అన్నాడు జయంత్.

"అబ్బ...మీకు మరీ పరాకు ఎక్కువయిందండీ- అని, "అయితే ఆనంద్‌గారికి ఫోను చేసి ఈ విషయం చెప్పండి. లేకుంటే ఆయన శ్రమపడుతూ మళ్ళీ మన ఇంటి వరకూ వస్తారు" అన్నది గాయత్రి.

"వెల్ సెడ్ మై బెటరీ హాఫ్... ఇప్పుడే మాట్లాడతాను, ఫోను డయల్ చెయ్" అంటూ ఫేస్ వాష్ చేసుకోవడానికి వెళ్ళినట్లు వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళాడు జయంత్.

ఆ సమయంలోనే గాయత్రి ఫోనుకి "హలో—" అంటూ ఆవలి వైపున అన్సర్ చేసింది ఆనంద్ భార్య.

"నమస్కారమండీ— నేను జయంత్‌గారి భార్యని- గాయత్రిని" అని అనగానే, ఆనంద్ భార్య ప్రశ్న- "జయంత్‌గారు ఇంట్లోలేరా?"

"ఉన్నారండీ— ఇప్పుడే వచ్చారు" అంటూ భర్త వైపు చూసిన గాయత్రి, జయంత్ ముఖంనిండా సోపు పట్టించి కనిపించడంతో ఓ నిర్ణయానికి వచ్చింది. తానే సమాధానం చెప్పింది- "చిన్న పొరపాటు జరిగిందండీ. ఆనంద్‌గారి ఆఫీసు తాళాలు మా దగ్గర మార్చిపోయారని చెప్పాను గదా- అవి మా వారి తాళాలే—"

గాయత్రి సమాధానం పూర్తయ్యేలోపునే ఆనంద్ భార్య నవ్వినట్లు నవ్వు- వెటకారంగా ధ్వనించింది. "కొత్తగా పెళ్ళయిన దానివి, అప్పుడే చిన్న పొరపాట్లు చేయడం ప్రారంభించావా?" అంటూ రిసీవర్ క్రెడిల్ చేసింది.

ఆ నవ్వులోని వెటకారం- అర్థాంతరంగా ఓసీవర్ క్రెడిట్ చేసిన విధానం గాయత్రిని కోడికత్తితో నిలువునా చీల్చినట్లయింది. అప్రయత్నంగా కళ్ళలో నీరు చిప్పిల్లింది. అయితే జయంత్ ముఖానికి సోప్ పట్టించడం వలన గాయత్రిని గమనించే స్థితిలో లేడు. భర్త కంటపడకుండా కన్నీళ్ళు తుడుచుకుంది గాయత్రి.

కాని అక్కడ-

ఆనంద్ భార్య మాటల ధోరణికి విస్తుబోయాడు. "ఏమిటి నీవు మాట్లాడేది—" అని అడిగాడు.

"ఉన్నమాటే అన్నాను—" ఉక్రోషంగా అన్నదామె.

ఆనంద్ భృకుటి ముడివడింది-ప్రశ్నార్థకంగా.

"ఏమిటి— ఏమిటా చూపు, మీరూ ఆవిడ ఈరోజు సాయంత్రం హోటలుకి వెళ్ళింది అబద్ధమా? మీరు ఆఫీసు తాళాలు మర్చిపోయారన్న వంకతో జయంతిగారు లేని సమయం చూసి మీకు ఫోను చేయడం అబద్ధమా? జయంత్‌గారు రావడంతో చిన్నపొరపాటు జరిగింది- అంటూ ఫోన్ చేయడం వాస్తవం కాదా? అయినా, హోటలుకి- పరాయివాడి పెళ్ళాంతో వెళ్ళి ఆఫీసులో ఆలస్యమయిందని చెప్పవలసిన అవసరం ఏమొచ్చింది మీకు?"

ఆమె వాక్ప్రవాహానికి దిగ్భ్రమకు చెందినవాడిలా చూస్తున్న ఆనంద్ "ఏమిటి— ఏమిటి నీవు మాట్లాడేది? నాకు ఆమెకి అక్రమ సంబంధం అంటగడుతున్నావా- పెళ్ళికి రాలేదని ఆ భార్యా భర్తలు ఇద్దరూ నాకు టీ పార్టీ ఇచ్చారు. ఈ లోపు జయంత్‌కి ఫోను రావడంతో వెళ్ళారు. అంతకు మించి మా మధ్య ఏ సంబంధమూ లేదు." అన్నాడు.

"అని మీరు చెబితే నేను నమ్మాలి. అంతేనా? కొత్తగా పెళ్లయిన జంట మీకు పార్టీ ఇచ్చారు- అప్పుడు మిమ్మల్ని ఒక్కడ్నే పిలవడమేమిటి? మీతోపాటు నన్నూ పిలవాలి గదా-"

ఆమె ఆర్గ్యుమెంటులో లాజిక్ కనిపించినా, తన భార్య తనని అలా

నిలదీసి అసలగతం అతడికి చిరాకు అనిపించింది. అందుకే– "అయితే ఏమంటావు? నీ ప్రశ్నకి సమాధానం చెప్పవలసింది నేను కాదు–జయంత్. అయినా ఎవడో నన్ను పార్టీకి పిలిస్తే, నాతోపాటు మా ఆవిడ్ని కూడా పార్టీకి పిలవండి అని రిక్వెస్టు చేయమంటావా?" అంటూ రెట్టించాడు ఆనంద్.

"వద్దు— మా ఆవిడ వస్తే మనం ఆడే భాగోతానికి అడ్డమొస్తుంది. రాళాలు పారేసుకున్న వంకతో మరో మారు మీ ఇంటికొచ్చి మంచ మెక్కుతాను అని మాత్రం చెప్పండి. చాలు" అతడెంతగా రెట్టించాడో ఆమె కూడా అంతగా పంతానికి పోయి రెచ్చిపోయింది.

"అయితే ఇంతకీ ఏమంటావ్– నాకూ జయంత్ భార్య గాయత్రికీ అక్రమ సంబంధం వుందంటావు. అయితే నేను చెప్పేది కూడా విను– నేనూ. గాయత్రి ఆ హోటలు రెస్టారెంట్‌లో ఓ మూలగా కూర్చుని ఉన్నాం. మమ్మల్ని నీ వెలా చూడగలిగావు? ఆ సమయంలో, నీవు ఆ హోటలుకివావలసిన అవసరం ఏమొచ్చింది? నేను ఆఫీసుకి వెళ్ళిన తర్వాత నీవు వెలగబెడుతున్న భాగోతం ఇదా?" ఎదురు చూడని కోణం నుంచి భర్త విమర్శల వాన కురిపించడంతో దిమ్మెరబోయింది దామె.

"మీరు— మీరు— మీరు— నాకు రంకు అంటగడుతున్నారా?" పలవరిస్తున్నట్టుగా అన్నది.

"నాకూ గాయత్రికి మధ్య అటువంటి సంబంధమే వుండి వుంటే నీవూ ఎవరితోనో అటువంటి సంబంధం వుండి వుండాలి. అతడ్ని కలుసుకోవడానికే నీవు ఆ హోటలుకి వచ్చావు అంటున్నాను. నా వాదనని నీవు కాదనగలవా?"– భార్యా భర్తల మధ్య మాటలకి కూడా ఓ సరిహద్దు వుంది.

ఆనంద్, అతడి భార్య ఆ హద్దుని అతిక్రమించారు. వారేం మాట్లాడుతున్నారో వారికే తెలియని స్థితి—

"ఛీ. నీవు— నీవూ ఓ మగాడివేనా? అసలు నాకు, మొగుడివేనా.

ఏ మొగుడయినా తన పెళ్ళానికి రంకు అంటగడతాడా? ఛూ—" అంటూ అతడి మొహాన ఉమ్మేసింది.

దానితో ఆనంద్ రెచ్చిపోయాడు. "నా కష్టం... నాకు గాయత్రి ఒక్కదానితోనే కాదు, వంద మందితో అక్రమ సంబంధం వుంది- ఏం చేసుకుంటావో చేసుకోవే... అయినా ఏమిటే నీ అహం... ఏం చూసుకుని రెచ్చిపోతున్నావే... నా మొహాన ఉమ్మేస్తావా" అంటూ ఆమె జుత్తుని పొరకబుచ్చుకుని వంగదీసి నట్టువకొడ్డి పిడిగుద్దులు గుద్దాడు.

అయిపోయింది.

భార్యాభర్తల మధ్య ఏ చర్చ జరగకూడదో ఆ చర్చ జరిగిపోయింది.

భార్యాభర్తలు ఒకర్నొకరు ఏ మాట అనుకోకూడదో అదే అనుకున్నారు. చేతులుకూడా కలుపుకున్నారు.

ఆ ఇద్దరిలో ఏ ఒక్కరు సంయమనం పాటించినా... 'ఆనంద్ ఓ అమ్మాయితో హోటలులో వున్నాడని ఫోనుచేసి చెప్పిన వ్యక్తి ఎవరయి వుంటారు, అని ఇద్దరిలో ఏ ఒక్కరు ఆలోచించినా- అతగాడికి ఫోనుచేసి చెప్పవలసిన అవసరం ఏమొచ్చింది అని పరిశీలించినా ఈ విషయమై వారు ఇంతగా గొడవపడేవారు కాదు.

ఏది జరగకూడదో అది జరిగిపోయింది.

ఎంత చదువుకున్నా కొంచెం జీవితాలంతే!

ఇక్కడ పరిస్థితి ఇలా వుంటే, జయంత్ పడకగదిలో పరిస్థితి మరోలా వుంది.

సాధారణంగా ఎవరైనా పడుకోబోయేముందు గదిలో లైటుతీసేసి, బెడ్‌లైటు వేసుకుంటారు. మరికొందరు ప్రత్యేకించి స్త్రీలు ఆ బెడ్‌లైటుని కూడా ఒప్పుకోరు. కాని జయంత్ తన పడకగదిలోని లైటు తీయనివ్వడు. ఆ పడక గదిలో డ్రస్సింగ్ టేబుల్‌కి ఎదురుగా గోడ పొడవునా నిలువెత్తు అద్ద

ముంది. గాయత్రి కొన్ని సందర్భాలలో అలిగి, మొరాయించి సిగ్గుని అభినయించి లైటు తీసేస్తుంది. అయితే అది కొద్దిసేపే. ఆమెని పూర్తిగా తన వశం చేసుకున్న తర్వాత గదంతా లైటుతో నింపేస్తాడు.

కాని అతడు పడుకోబోయే ముందు విధిగా టెలిఫోన్ ప్లగ్ తీసేస్తాడు.

"అదేమిటి— అర్జంటుగా ఎవరికయినా అవసరమయితే ఎలా?" అని అడిగిన గాయత్రికి జయంత్ ఇచ్చిన సమాధానం—

"ఈ ఫోను మన కోసం మన అవసరాలకోసం పెట్టించుకున్నాం. మనకు అవసరమొచ్చినప్పుడు ప్లగ్ పెట్టుకుంటాం. మాట్లాడుకుంటాం. మన అవసరాలు తీర్చుకుంటాం. లేకుంటే అనవసరమయిన వాళ్ళంతా మనకి ఫోను చేస్తారు. వాళ్ళ అవసరాలకి వారు మనల్ని వాడుకుంటారు. విషయం తెలిసిన తర్వాత మనం అటెండ్ కాకపోతే బాగుండదు. అలాగని కోరి కోరి డిస్టర్బెన్సుని కొనితెచ్చుకోలేం. ఒకరికి సర్వీసు చేయడానికి కాదు మనం బ్రతుకుతున్నది... మన కోసం, మన సుఖాలకోసం మనం బ్రతుకుతున్నాం."

గాయత్రి అతడి వాచనతో ఏకీభవించలేదు. అలాగని విభేదించినట్టు కాదు. ఆమెకి జయంత్ మరో కోణంనుంచి కనిపిస్తున్నాడు. తనకి తెలియని జయంత్‌ని చూస్తోందామె.

అంతే!!

* * *

పైపు మిషన్‌మీద చకచకా కదులుతున్నాయి వేళ్ళు—

ఆమె చూపులు కీ బోర్డుమీద లేవు; పక్కనున్న షార్ట్‌హ్యాండ్ నోట్‌బుక్ మీద వున్నాయి.

ఠీవిగా టిక్‌గా కదులుతున్న ఆమె చేతివేళ్ళు ఆగిపోవడం ఆమె చూపులు పక్కకు తిరగడం దాదాపుగా ఒకేసారి జరిగాయి. అప్పుడు గోడ గడియారం ఆరు గంటలు కొట్టింది. అయితే ఆమె టైపింగ్ ఆగిపోవ

డానికి కారణం టైమ్‌కాదు– ప్యూను తీసుకొచ్చిన లెటరు; ఆ లెటర్ని కూడా ఆమె టైపుచేసి ఇవ్వాలి– అదీ సారాంశం. అయితే ఆమె ఆఫీసుపనివేళలు పదిగంటలనుంచి సాయంత్రం అయిదున్నర వరకే; అరగంట అదనంగా పనిచేసింది. అయినా ఇంకో లెటరు. అదీ ఆమె కోపానికి కారణం.

"ఈవేళ కుదరదు– రేపు చేస్తానని చెప్పు" ప్యూను నుద్దేశించి అన్నది రోలర్ తిప్పి టైప్ పేపర్స్ చేతిలోకి తీసుకుంటూ.

ఆమె ఆ కాగితాల్ని స్లాప్టర్‌తో పిన్ చేస్తుండగా తిరిగి వచ్చాడు ప్యూను.

"ఈ లెటరు అర్జంటుఅట–వెంటనేకావాలంటున్నారు అయ్యగారు"

"ఎవరికి అర్జంటు– ఆయనకా? నీకా? అంత అర్జంటు అయితే ఓ గంట ముందివ్వలేకపోయాడా? ఆఫీసు అవర్స్‌లో బాతాఖానీ... సాయంత్రం వేళల్లో పని... ఆఖరి నిమిషంలో మా ప్రాణాలుతీయకపోతే రాసేదేదో ఓ గంట ముందు రాయవచ్చుగా..." అంటూ ఆ లెటర్ని ప్యూను ముఖాన విసిరేసి తన టేబుల్ సర్దుకోసాగింది.

ఆమెని పికప్ చేసుకోవడానికి వచ్చిన ఆంజనేయులు ఇదంతా గమనిస్తూనే వున్నాడు– గుమ్మం దగ్గర వరండాలో నిల్చొని, ఆమె టేబుల్ సర్దుకుని సీటులోనుంచి లేస్తుండగా ప్యూను తిరిగి వచ్చాడు; "లేదమ్మా– అయ్యగారు ఈ లెటరు చాలా అర్జంటు అని చెప్పమన్నారు" అంటూ లెటర్ని ఆమె టేబుల్‌మీద వుంచాడు.

ఆ సమాధానం వింటూనే సరసికి ఎంత కోపంవచ్చిందో– అదురుతున్న ఆమె ముక్కుపుటాల్ని చూస్తే అర్థమవుతుంది.

"అర్జంటుగా కావాలన్నారా..." అంటూ టైపు మిషన్ కవరు తీసి దబ్బనుని పుటుక్కున తెంపింది. "ఇప్పుడు వెళ్ళి నీ బాస్‌కి చెప్పుకో– టైపు మిషన్ దబ్బను తెగిపోయింది. స్పేర్‌లేదు– రేపు స్టోర్స్‌కి ఇండెంట్ పెట్టి వచ్చినతర్వాతగాని టైపుచేసి ఇవ్వలేను. ఇప్పుడు టైము ఆరుగంటల అయిదు నిముషాలయింది. నేను ఇంటికి వెడుతున్నాను" అంటూ చరచరా

బయటకు వచ్చిన సరసిని పలకరించడానికి సాహసించలేకపోయాడు అంజనేయులు. నెమ్మదిగా ఆమెని అనుసరించాడు.

హోటల్‌కో దగ్గరకు వెళ్ళగానే "ఒక్క నిమిషం ఆగు... వెహికల్ తీసుకొస్తాను" అంటూ స్టాండువైపు వెళ్ళబోతున్నవాడల్లా, "ఆగు..." అన్న ఆమె గద్దింపుతో ఆగిపోయాడు. "నీవు ఇంటికి రమ్మంటే రావాలి. వెహికల్ ఎక్కడమంటే ఎక్కాలి. అంతేనా? నీకు నేనేమైనా కట్టుబానిసనా? నేను ఇప్పుడు ఇంటికి రాను. నీవు పో...నేను క్యాంటీన్‌కి వెడుతున్నాను. ఓ గంట తర్వాత వస్తాను... పో. అయినా ప్రతిదీ నీకు చెప్పాలా" అంటూ విసవిస వెడుతున్న ఆమెవైపు భ్రమ్నపడి చూస్తుండిపోయాడు-

ఆమెని పలకరించే ధైర్యం లేక:

* * *

భళ్ళున బద్దలయింది నిలువుటద్దం.

ఆ శబ్దానికి ఉలికిపడ్డాడు కాళ్ళకు మేరోళ్ళు వేసుకుంటున్న ఆంజనేయులు.

పేపరు చదువుకున్న ఆంజనేయులు తండ్రికూడా ఆ శబ్దానికి కంగారుపడ్డాడుగాని, ఆ శబ్దం కొడుకు పడక గదినుంచి రావడంతో కూర్చున్న చోటునుంచి లేచే ప్రయత్నం చేయలేదు. పరిస్థితిని ఆకళింపు చేసుకున్న ఆంజనేయులు హుటాహుటిన తమ పడక గదివైపు వెళ్ళాడు.

సరసి ఆఫీసుకి వెళ్ళడానికి కాబోలు తల దువ్వుకుని ముస్తాబవుతుంది. ఒంటిపైన ఇస్త్రీ మడత విప్పిన రవికె. చీర కట్టుకోవడానికి వీలుగా అటుగు లంగామీద అక్కడక్కడా గుండెల్ని కప్పుతూ తువ్వాలు:

గుమ్మం దగ్గర నిల్చునివున్న తోటి ఆంజనేయుల్ని చూస్తూనే పక్కటు రప్పుకుంది.

దిక్కుదిక్కుమంటూ చూస్తున్న తోటిని, నీలం విరిగి ఎరుపురంగు తిరిగినకళ్లతో కోపంగాచూస్తున్న సరసిని ఒకేఒకచూపులో చదివేశాడు. చీర చెంగున అర్థరూపాయిబిళ్ళంతకాలింది-ఇస్త్రీచేస్తున్నప్పుడు. అదీఈరాద్ధాం

తానికి కారణం. ఆ దృశ్యాన్ని చూసిన ఆంజనేయులు ఉసూరుమన్నాడు. అయితే అతడి బాధకు కారణం కాలిన చీరకాదు – భళ్ళున బద్దలయిన అద్దం: చీర ఖరీదు నూటపైబైరూపాయలు. కాని బద్దలయిన అద్దం ఖరీదు అయిదొందలు. ఒకప్పుడు మరొకప్పుడు అయితే అంత ఖరీదయిన అద్దాన్ని కావాలని పగల గొట్టినందుకు కస్సు బుస్సులాడే వాడే. కాని భార్య వాలకాన్ని చూసి ఆగిపోయాడు. ఆ మాటకొస్తే అంతకు క్రితం రోజు నుంచే సరసి అగ్గిమీద గుగ్గిలంలా కనిపిస్తోంది.

తనని తాను కంట్రోల్ చేసుకుంటూ "ఏం జరిగింది..." అన్నాడు ఆంజనేయులు.

"కనబడటంలా..."

కాలిన చీరని చూసి బాధపడాలో ... బద్దలయిన అద్దం చూసి ఏడ్వాలో అర్థం కాలేదు. అప్రయత్నంగా పక్కకు చూశాడు.

"బాబుగారు...కాలి చెప్పు అరగకుండా వుండదు; ఇస్త్రీ చీరమీద నిప్పురవ్వ పడకుండా వుండదు" కళ్ళ నీళ్ళు ఒత్తుకుంటూ అన్నది.

దోసి—ఇప్పటిది కాదు, గత పదేళ్ళుగా పనిచేస్తున్నది. అటువంటి ఆమె కంట నీరు చూడగానే కదిలిపోయాడు. "వెళ్ళమ్మా... వెళ్ళు, అయిపోయిందేదో అయిపోయింది..." అంటూ ఆమెను సమాధాన పరిచాడు.

కొత్త చీర కాల్చినందుకు తాను కూకలు పెడుతుంటే, భర్త ఆర్ధం తరంగా వచ్చి మాట్లాడడం సరసకి నచ్చలేదు. రెచ్చిపోయింది.

"ఏమిటి... ఏమిటి మీరనేది, నా కొత్త చీర కాల్చేస్తే, నేను నోరు తెరిచి అడగడం నేరమా? పని వాళ్ళముందు నన్నింతగా అవమాన పరుస్తారా? నామీద మీ పెత్తనమేమిటి – బోడి పెత్తనం?"

— అవి మాటలు కావు; రంకెలు:

భార్య ప్రవర్తనకు విస్తుపోయాడు ఆంజనేయులు. అతడి తండ్రి, తల్లి అయితే నడేసరి: ఎక్కడి వారక్కడ బిక్కచచ్చిపోయి వుండిపోయారు.

"అది కాదు సరసీ ... ఆఫీసుకి వేళయిందని—"

"...అయితే ఏమిటట? ఈ రోజు ఆఫీసుకు వెళ్ళకపోతే కొంపలేం మునిగిపోవు. పెళ్ళికి ముందు ఆఫీసుకు సెలవు పెట్టి హోటళ్ళ చుట్టూ మనం తిరిగిన రోజులు చాలా వున్నాయి..."

ఆమె మొహంలోకి చూసిన ఆంజనేయులు గుండె ఆగినంత పనయింది. ఈ మాటలు ఆమె పరాచికానికి అనడంలేదు, కోపంతో అంటోంది. ఆమెకి ఆ సమయంలో ఎంతకోపం వచ్చిందన్నది, నెత్తురు గడ్డలా మారిన ఆమె ముఖం చూస్తే అర్థమయింది.

ఆ సమయంలో తానేం మాట్లాడినా మరింత రెచ్చిపోతుందని భయపడి బయటకు నడిచాడు ఆంజనేయులు. తాను అక్కడ్నించి కదిలితే వెనక్కి పిలిచి ఏం తిడుతుందోనని భయపడి అలాగే నిల్చుండిపోయింది దోవి. ఆమెకీ అర్థం కావడంలేదు- సరసి ఇంత చిన్న విషయానికి అంత రాద్ధాంతం ఎందుకు చేసిందో! అలాగే గుడ్లప్పగించి చూస్తుండిపోయింది.

పడక గది నుంచి బయటపడిన ఆంజనేయులు తండ్రి ముఖంలోకి చూసే ధైర్యం లేక కొద్దిసేపు షూ వేసుకుంటూ గడిపాడు; మరికొద్ది సేపు వెహికల్ శుభ్రం చేస్తూ గడిపాడు. చివరకు ఆఫీసుకు టైమ్ కావడంతో మెల్లగా లోపలికి వెళ్ళాడు. పరో చీర సింగారించుకుంటూ కనిపించింది సరసి.

"సరసీ! నేను ఆఫీసుకు వెళ్తున్నాను. లీవ్ లెటరు ఇస్తావా?" అని అడిగాడు.

"లీవ్ లెటరా-ఎందుకివ్వాలి? ఇవ్వకపోతేనేం? ఒక రోజు అబ్సెంట్ పడుతుంది. దానివలన ఓ వంచరూపాయలు నా జీతంలో కట్ అవుతాయి. అంతేనా? భార్య తెచ్చే మూడు వేల రూపాయల జీతంలో ఓ వంద రూపాయలు 'లాస్' అవుతాయని ఎంతగా దిగులుపడుతున్నారండీ!

మీరే కాదు, మగజాతి అంతా ఇంతే. భార్య అంటే మీ దృష్టిలో గ్లోరిఫైడ్ సర్వెంట్ ... మీ ఇంటి పని, వంట పని చేయడానికి నెలకు

అయిదు వందలు లేనిదే పని మనిషి రాదు. కాని భార్య పైసా జీతం లేకుండా ఇంట్లోని పని చేయడమే గాక నీకు అవసరమొచ్చినప్పుడల్లా మంచం ఎక్కాలి. అదీ గాక ఉదయం పది నుంచి సాయంత్రం వరకు ఆఫీసులో పనిచేయాలి. నెలాఖరుకి జీతమంతా తీసుకొచ్చి నీ దోసిట్లో పోయాలి; అంతేనా? ఏమిటండీ – మీ మగవాళ్ళ గొప్ప? మాలానే మీరు ఉద్యోగం చేస్తున్నారు. అంతేనా? అంతకన్నా ఇంకేమైనా వుందా? చెప్పండి..."

ఆంజనేయులితో పాటు సుమ్మానికి ఆవల నిల్చున్న దోబీ కూడా కంగారుపడింది. చీర మీద నిప్పు రవ్వ పడడంతో మొదలయిన గొడవ చివరకు ఎక్కడికి పోతోంది? భార్యభర్తల మధ్య హక్కుల పోరాటంగా పరిణమిస్తోందా? సరసి ఎందుకిలా చిన్నచిన్న విషయాలకి రాద్ధాంతం చేస్తూంది? అన్నది అక్కడ వున్న ఏ ఒక్కరికీ అర్థం కాలేదు.

"సారీ... నాకు ఆఫీసుకి వేళయింది, వెడుతున్నాను..." అని మరో మాటకు కూడా అవకాశం ఇవ్వకుండా వడివడిగా తన వెహికల్ వైపు నడచిన వాడల్లా చప్పుచున్న శబ్దంతో వెనక్కి తిరిగాడు.

సరసి చేతి సప్తపదికొద్ది విసరడంతో లంచ్ బాక్సు నేలపాలయింది. దోబీ, ఆంజనేయులుతో పాటు అతడి తల్లిదండ్రులు కూడా కళ్ళప్పగించి చూస్తుండిపోయారే గానీ ఏ ఒక్కరూ పెదవి విప్పలేదు. దానితో మరింత ఉక్రోషం ముంచుకొచ్చింది సరసికి. ఒక్క ఉదుటున తన హేండ్ బ్యాగ్ తీసుకుని ఆంజనేయుల్ని సమీపించింది. "పదండి... నేనూ ఆఫీసుకొస్తాను; మీ వెధవ్వేషాలు నా దగ్గర సాగవు..." అంటూ వెనక సీటు మీద కూర్చుంది.

ఆమె ఏం మాట్లాడుతున్నదో మొదట ఆంజనేయులకి అర్థంకాలేదు. అందుకే క్వేశ్చన్ మార్కు ముఖం పెట్టాడు. అర్థమయిన తర్వాత మారుమాటాడకుండా తన వెహికల్ స్టార్టు చేశాడు.

ఆఫీసుకి వెళుతున్న భార్యా భర్తలతోపాటు దోబీ కూడా తన

ఇంటి ముఖం పట్టింది. అప్పుడు అన్నది ఆంజనేయులు తల్లి భర్తతో "అమ్మాయికి ఏదో గాలి సోకినట్టుంచండీ" అని.

వీధివైపే చూస్తున్న అతడు భార్య మాటలకి సమాధానంగా అన్నాడు "గాలా? పత్తి కట్టా?" అని.

"లేవండీ...మా అన్నచ్యుగారు కోడలికి ఈ మధ్య ఇలాగే లంబాడీ చయ్యం పట్టుకుంచె. మంత్రగాడిని పిలిపించి వదిలించారు" అని చెబుతున్న భార్య ముఖంలోకి సాలోచనగా చూశా డాయన.

* * *

"హాయ్ మనూ... వాట్ ఎ సర్‌ప్రైజ్ ఇన్ సీయూ" తన చాంబర్‌లోకి వచ్చిన మిత్రుడ్ని ఆహ్వానించుంగా రిసీవ్ చేసుకున్నాడు జయంత్.

ఫార్మాలిటీగా కరచాలనం చేసి, జయంత్ టేబుల్‌కి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు 'మనూ' అనబడే మనోహర్.

"ఏమిటి అలా డల్‌గా వున్నావు..." స్నేహితుడి ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అడిగాడు జయంత్.

"మన ఫ్రెంచ్ ఆనంద్—ఆడిటర్‌గా పనిచేస్తున్నాడు; గుర్తుందా?"

"వాడు నాకు గుర్తు లేకపోవడమేమిటి — నా పెళ్ళికి రాకుండా ఎగ్గొట్టాడు. ఈ మధ్యనే పట్టుకొన్నాను. ఏమిటి విశేషం?"

"భార్యాభర్తలు ఇద్దరూ విడాకులు తీసుకుంటున్నారు—మ్యూచువల్‌గా"

"ఈజిట్..." జయంత్ కంఠంలో ఆశ్చర్యం కన్నా ఆనందం తొంగిచూసింది.

"ఎస్...ఆమెకి వీడి కేరెక్టర్ మీద డౌట్. మన వాడికి ఈగో ఎక్కువ గదా. వ్యవహారం కోర్టుకు వెళ్ళింది. ఇద్దరిలో ఏ ఒక్కరూ రాజీపడడం లేదు."

"అదే మంచిది గూడా. భార్యాభర్తలలో ఒకరి మీద మరొకరికి

నమ్మకం లేక మాటలతో చేతలతో— మాటలతో హింసించుకునే కన్నా ఇలా విడిపోవడమే బాగుంటుంది" అని కాలింగ్ బెల్ కొట్టాడు.

మరు నిమిషం ఆఫీస్ బోయ్ వచ్చాడు.

"ఇది ఆఫీసు... లేకుంటే ఇంతకాలానికి వచ్చిన మిత్రుడ్ని షాంపేన్‌తో రిసీవ్ చేసుకునే వాడ్ని. కాని ఇది ఆఫీసు అయినందువల్ల కూల్ డ్రింక్‌తో సరిపెడుతున్నాను. నీం కావాలి? థమ్స్ అప్... స్ప్రింట్... సెవెన్ అప్... హాట్"

"నేను అంత విషాదకర వార్త చెబుతుంటే నీవు కూల్‌డ్రింక్‌తో సెలబ్రేటు చేస్తున్నట్టు కనిపిస్తోంది... ఏమిటిది?"

"సెలబ్రేషన్... అదీ కూల్ డ్రింకుతో? నో... నా మిత్రుడ్ని అవమానిస్తున్నావ్..." అని "రెండు స్ప్రింట్ తీసుకురా..." ఆఫీసు బోయ్‌ని ఉద్దేశించి అన్నాడు జయంత్.

ఆఫీసు బోయ్ వెళ్ళగానే మనోహర్ మాట్లాడడం ప్రారంభించాడు.

"జయంత్— పెళ్ళి, విడాకులు అనేది మాటలకు పరిమితయింది కాదు. మానసికగా అది వార్ని ఎంతగా గాయపరుస్తుందో నీకు అర్థంకాదు. అందుకే ఇంత లైటర్‌గా తీసుకుంటున్నావు—"

"మనోహర్, నీవు ఇక్కడ ఓ విషయం మరబడుతున్నావు. నేను ఈ విషయాన్ని నీవంత సిరియస్‌గా తీసుకోలేదు. నీవనుకుంటున్నట్టు లైటర్‌గానూ తీసుకోవడంలేదు. వివాహ సంబంధం అనేది భార్యాభర్తలు అనబడే ఆ ఇద్దరికీ సంబంధించినది. అది రెండు శరీరాల కలయిక కాదు. రెండు మనసుల పులకింత.

ఒకరి పట్ల మరొకరికి నమ్మకం లేకుండా అనుక్షణం ఒకర్నొకరు ద్వేషిస్తూ అనుమానిస్తూ ఒకే డైనింగ్ దగ్గర తింటూ, ఒకే మంచంమీద దొర్లుతూ ఆత్మవంచన చేసుకునేకంటే విడిపోవడమే మేలు కదా—"

"జయంత్— ఏమిటి నీవు మాట్లాడేది?" విస్మయంగా చూస్తూ

ఆడిగాడు మనోహర్.

"ఎస్— జయంత్‌ని, నేనే మాట్లాడుతున్నాను. ఎందుకంటే— నా విషయంలో ఇదె జరిగితే నేను ఆత్మహత్య చేసుకుంటాను. కారణం— నా ప్రాణం కన్నా ఎక్కువగా నా భార్యని నేను ప్రేమించాను.

తాను బాధపడుతుంటే నేను భరించలేను. ఆమె ఆనందం కోసం నేను ఏదైనా చేస్తాను- ఆఖరికి విడాకులయినా ఇస్తాను. కాని ఆమె లేకుండా మాత్రం నేను బ్రతకలేను. మూడో వ్యక్తికి ఈ కబుర్లు వినడం హాస్యాస్పదంగా కనిపించవచ్చు. కాని అనుభవించే వ్యక్తికే ప్రేమలోని మాధుర్యం- కన్నీటి రుచి తెలుస్తాయి-" అంటూ ఇంకా ఏదో చెప్పబోతుండగా ఆఫీస్ బోయ్ డోరు తెరచుకుని వచ్చాడు కూల్ డ్రింక్స్‌తో.

ఒక క్షణం కదిలిపోయాడు మనోహర్— జయంత్ గొంతులో ధ్వనించిన సిన్సియారిటీకి తన ఫీలింగ్స్ బయట పడకుండా జాగ్రత్త పడుతూ అన్నాడు— "నిన్ను చూస్తే నాకు చాలా ఆనందగా వుంది; మీ అన్యోన్య దాంపత్యాన్ని చూడాలన్న కోరికను చంపుకోలేకపోతున్నాను. మీ ఇద్దర్ని చూసైనా ఆనంద్— వాడి భార్య ఆఖరి నిముషంలోనయినా మార్చుకుంటే బాగుణ్ణు" అంటూ కూల్ డ్రింక్ అందుకున్నాడు.

"జీవితానికి పునర్ముద్రణ లేదని అన్నాడొక కవి— బహుశా అతడికి పెళ్ళయి వుండదు— అందుకే అలా అని ఉంటాడు. పెళ్ళితో ప్రారంభమవుతుంది ద్వితీయ ముద్రణ. జీవితం—పరిచయాలు, స్నేహాలు— రూపాయి మరో కోణం నుంచి కనిపిస్తాయి" అని అన్నాడు జయంత్.

అతడి మాటలు మనోహర్‌కి అర్థం కాలేదు. అందుకే చర్చ ప్రారంభించలేదు. మరి కొద్దిసేపు కాలక్షేపం చేసి బయల్దేరాడు.

మనోహర్ చాంబర్ బయటకు వెళ్ళిన మరుక్షణమే టెలిఫోన్ అందుకున్నాడు జయంత్ తన ఇంటికి ఫోన్ చేశాడు.

"హలో..." అవతలి వైపు నుంచి గాయత్రి స్వరం వినిపించింది.

గాయత్రీ... నేనే మాట్లాడేది. మనం ఈ రోజున బయటకు వెళ్ళ

న్నాం. నా ఆరాధ్య దేవత ఈ రోజున నా కళ్ళకు కొత్తగా కనిపించాలి. ఎలా ముస్తాబవుతావో నీ ఇష్టం..." అని చెప్పి ఆమె సమాధానం ఇవ్వడానికి కూడా అవకాశం ఇవ్వకుండా రిసీవర్ క్రెడిల్ చేశాడు.

మరో పావుగంట తర్వాత జయంత్ కాదు జయంత్ ఇంటి ముందు ఆగింది. అయితే వచ్చింది జయంత్‌కాదు, ఆఫీసు డ్రైవర్ని పంపాడు.

"అయ్యగారు రాలేదా..." డ్రైవర్ని గాయత్రి అడిగిన మొదటి ప్రశ్న ఇదిः

"రాలేదమ్మా. మిమ్మల్ని ఓసారి ఆఫీసుకి ఫోను చెయ్యమన్నారు." అంటూనే అతడు అప్రయత్నంగా గాయత్రిని తేరిపార జూశాడు.

ఆఫీసులో తనకి సుపరిచితుడయిన అతడి చూపుల్ని పసిగట్టిన ఆమె- అతడ్ని పరామర్శించే ప్రయత్నం మానుకుంది. చివాలున వెనుదిరిగి వెళ్ళింది. భర్తకు ఫోను చేయడానికి వెళ్ళేలోపునే ఫోన్ మోగింది. "హాయ్ మై స్వీటీ... అర్జంటుగా టెలెక్స్ మెసేజెస్ వచ్చాయి. రిప్లై ఇచ్చి వస్తాను. ఈలోపు నీవు కార్లో వచ్చెయ్... డ్రైవర్‌కి ప్రోగ్రామ్ చెప్పాను. అలస్యం చేయకు" అంటూ రిసీవర్ పెట్టేశాడు.

భర్తకోసం అలంకరించుకుంది. కాని తన అలంకరణ తన భర్త కన్నా ముందుగా డ్రైవరు కంట్లోపడింది— అన్న బాధ ఆమెను చెదలా తినేయడం ప్రారంభించింది. తప్పనిసరయి కారులో బయల్దేరింది. తాను కారులో ఆఫీసుకి వెళ్తున్నాను అనుకున్నది. కాని కారు ఆగింది ఆఫీసు ఆవరణలో కాదు, ఆనంద్ ఇంటి ముందు.

"మిమ్మల్ని ఇక్కడ దింపి సార్‌ని పికప్ చేసుకోవడానికి రమ్మన్నారు... ఇది సార్‌గారి ఇల్లేనట..." అంటూ కారు స్టార్ట్ చేశాడు డ్రైవర్.

జయంత్ భార్యగా తనపట్ల ఆ డ్రైవరు గౌరవాన్ని నటిస్తున్నా, ఒక నాటి క్లాస్‌మేట్‌కి ఇంత వైభవమా?, అన్న ఈర్ష్య అతడి కళ్ళలో చూడగలిగిందామె. అందుకే అతడితో మరోమాట మాట్లాడలేదు.

డైరెక్షన్ గురించి ఆలోచించడం మానేసింది. నెమ్మదిగా ఆ ఇంటి వైపు నడించింది. కాలింగ్ బెల్ నొక్కవలసిన అవసరం లేకుండానే ఇంటి యజమానురాలు ఎదురయింది. చెమట ముద్దలా మొహం; చింపిరి జుత్తు; నలిగిన చీర; చింపరవంచరగా వున్న ఇల్లు.

"ఎవరు మీరు..." అన్నట్టుగా కళ్ళతోనే ప్రశ్నించిందామె.

"నమస్తే..." అంటూ చేతులు జోడించి "నా పేరు గాయత్రి-జయంత్‌గారి భార్యని" తనని తాను పరిచయం చేసుకుంది.

అప్పటివరకూ చీకిన ఈతాకు చాపలా ఉన్న ఆమె తోక తెగిన తాచులా చూసింది. అదురుతున్న ఆమె ముక్కుపుటాల్ని చూస్తే అర్థమవుతుంది. ఆమెకి గాయత్రిని చూడగానే ఎంత కోపం వచ్చిందీ.

"ఓహో మీరేనన్నమాట...హోటల్‌లో ఈ అడ్డగాడితో కనిపించిన దరిద్రపు మొహానివి..." ఒక్కొక్కమాట బుల్లెట్‌లా దూసుకొచ్చింది ఆమె నోటి నుంచి.

ఆ మాటలు వింటూనే గాయత్రి ఎంతగా డీప్ షాక్‌కి గురయిందంటే, నోటి మాట రాక కళ్ళు అప్పగించి చూస్తుండిపోయింది.

"ఆ తిరుగుబోతు వెధవకి ఇంటివద్ద కాపలా కుక్కలా పడివుండే కన్నా రోజువారీ కూలీగా స్వతంత్రంగా బతకడంలో గౌరవం వుందని నమ్ముతున్నాను. అందుకే ఆ వెధవకి విడాకులిస్తున్నాను. కాని ఇంకా సెటిల్‌మెంట్ కాలేదు. నేను ఈ ఇంటి మెట్లు దిగేలోపునే- వేశ్యలా అలంకరించుకుని వాడి మంచం ఎక్కడానికి తయారయ్యావా? నీవూ ఓ ఆడదానివేనా? ఆడది అనిపించుకోవడానికి నీకు సిగ్గులేదా? నీ మొగుడు అందగాడు-కాని మగవాడు కాదు గనకే పీథిన పడ్డావా? పెళ్ళయిన మొదట్లోనే చిరుతిళ్ళకు అలవాటు పడ్డ నిన్ను ఏమనాలి?"

—అప్పుడు అర్థమయింది ఆమె ఏం మాట్లాడుతున్నదో. పెల్లుబుకుతున్న దుఃఖాన్ని అణచుకోలేకపోయింది. అంతలో లోపల్నించి బయటకు వచ్చాడు ఆనంద్-అతడు ఈ సంభాషణ అంతా వినివుంటాడు.

అందుకే కాబోలు "క్షమించండి గాయత్రిగారూ..." అంటూ గాయత్రిని సమీపించబోయాడు. కాని అతడికి ఆ అవకాశం ఇవ్వకుండా "నో... నథింగ్ డూయింగ్, నేను ఈ ఇంటి గడప దిగేవరకు వీధి కుక్కల్ని లోపలికి రానివ్వను. చట్టపరంగా విడిపోయేవరకు నా కళ్లముందు ఈ ఘోరం జరగడానికి వీల్లేదు" అంటూ రెండు చేతులూ చాచి వారిద్దరి మధ్య నిలిచింది.

"నో... అబ్సల్యూట్లీ దిసిజ్ ఎ ఫాల్స్ ఎలిగేషన్..." గొంతు పగిలేలా అరిచాడు ఆనంద్.

"అన్ని మీరు చెబితే నేను నమ్మను. దీని వాలకం-దీని అలంకరణ చూస్తే అర్థమవుతుంది ఇది ఏ తరహా వేశ్యో"

అంతే!!

ఆనంద్ నిగ్రహం సడలింది. వేగంగా గాలిలోకి అతడి చేయి బలంగా ఆమె చెంపను తాకింది.

అయితే గాయత్రి ఇదేమీ గమనించే స్థితిలో లేదు. ఏడుస్తూ పిచ్చిదానిలా వీధిలోకి వచుగెత్తింది. ముందు వెనుకలూ చూసుకోకుండా రోడ్డుకి అడ్డంగా పచుగెత్తుతున్నది. అంతలో కీచుమంటూ శబ్దం చేస్తూ కారొకటి ఆగింది. గాయత్రికి తృటిలో ప్రాణాపాయం తొలగిపోయింది. ఆ కారు డ్రైవింగ్ సీట్లో వచ్చుని వున్న జయంత్, "గాయత్రీ..." అంటూ కారు నుంచి దిగాడు.

జయంత్‌ని చూస్తూనే హిస్టీరిక్‌గా ఏడుస్తూ నడిరోడ్డుమీదే జయంత్‌ని పెనవేసుకుంది. పసిపిల్లలా ఏడ్వడం ప్రారంభించింది. ట్లక్ రోడ్డుమీద కనిపిస్తున్న ఆ దృశ్యాన్ని చూస్తూనే ఎక్కడి వారక్కడ నిలిచిపోయారు. వాహనాలు సయితం ఎక్కడివక్కడ ఆగిపోయాయి. గాయత్రికి కాలం స్తంభించిపోయింది. ఆ రోడ్డుమీద ట్రాఫిక్ జామ్ అయింది.

అంతమంది మధ్య-అన్ని వాహనాల నడుమ తామిద్దరూ!

ఈ పరిస్థితి జయంత్‌కి ఎంబ్రాసింగ్‌గా వుంది; ఎంజాయ్‌మెంట్‌గా

కూడా వుంది. మరికొద్దిసేపు అక్కడే అలాగే వుంటే జనం తమని గుర్తిస్తారని గ్రహించాడు; వెంటనే జాగ్రత్తపడ్డాడు.

"రా గాయత్రీ...రా" అంటూ నెమ్మదిగా నడిపించుకుంటూ కారు దగ్గరికి తీసుకెళ్ళాడు. డోరు తెరచి కూర్చోబెట్టాడు. తన సీటులోకి వచ్చి కూర్చున్నాడు. తమని ఎవరూ గుర్తించకుండా డోరు గ్లాసులు ఎత్తాడు. మరో పదినిమిషాలకుగాని ట్రాఫిక్ క్లియరెన్స్ కాలేదు.

ఇంటికి వెళ్ళిన పావుగంటకుగాని గాయత్రి తేరుకోలేదు. అప్పుడు అడిగాడు— "అసలేం జరిగింది గాయత్రీ" అని:

జరిగింది జరిగినట్టు చెప్పింది గాయత్రి

"లేదు గాయత్రి, ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది. ఆమె నిన్ను చూసి పొరపడి వుంటుంది. ఎవరో అనుకుని వుంటుంది..."

"లేదండీ, నా పేరు గాయత్రి అని...జయంత్‌గారి భార్యనని స్పష్టంగా చెప్పాను"

"నీవు నా భార్యవి అని తెలిసినా ఆమె నీ కేరక్టర్ డౌట్ చేసిందా?"

"అవును..." అన్నట్టుగా తలూపింది.

ఆలోచనల్లో పడ్డాడు జయంత్.

ఆ ఆలోచనల్లో నుంచి తేరుకోవడానికి అతడికి అయిదు నిమిషాలు పట్టింది. "అవును గాయత్రీ... ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది. ఆ రోజున మనం ఇచ్చిన పార్టీకి ఆనంద్ ఒక్కడే వచ్చాడు; భార్యని తన వెంట తీసుకుని రాలేదు. అంటే భార్యాభర్తల మధ్య అప్పటికే స్పర్థలు ఉండి ఉండాలి. నేను కొన్ని విషయాలు అడుగుతాను. నా నుంచి ఏమీ దాచకుండా చెబుతావా?" అని అడిగాడు.

"నా కళ్లలోకి చూసి నిజమే చెబుతావా?"

జయంత్ తన కళ్లలోకి చూస్తూ అడిగినట్టుగా లేదా ప్రశ్న; కాచేయబోతున్న తామపాములా వుందతని ముఖం.

గాయత్రి వెన్నులో సన్నటి జలదరింపు:

"గాయత్రీ: ప్రతి బిడ్డకూ తల్లి ఎవరన్నది నిజం— తండ్రి ఎవరన్నది నమ్మకం. ఈ ప్రపంచంలో నేను ప్రేమించేది; నమ్మేది ఒకే ఒక వ్యక్తిని. ఆ వ్యక్తి నీవు. స్త్రీ పురుషుల కలయిక కొందరికి వ్యాపార బంధం: మరికొందరికి ఒకరిపట్ల మరొకరికి ఉన్న ఇష్టానికి— ప్రేమకు— నమ్మకానికి—ఆరాధనకి— ఆర్ద్రతకి పరాకాష్ట; తనువులు ముద్దాడుకోవడమంటే ఒకరిలో ఒకరు ఐక్యమయిపోవడమే. ప్రతీ వ్యక్తి తనను తాను ప్రేమించినంతగా మరొకడానిని ప్రేమించడు. కాని నేను— నీకు నీ ప్రాణం కావాలా? గాయత్రి కావాలా? అంటే గాయత్రి కావాలని చెబుతాను. నీకు తెలియదు గాయత్రీ— నేను నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో, ఆరాధిస్తున్నానో:

నాకు నీ శరీరం అవసరం లేదు— కాని నీ సమక్షం కావాలి. నీవు నా దానివి అన్న భావన నాకు కావాలి. 'నీవు నా దానివి-నాకు నిజమే చెబుతావు; అబద్ధం చెప్పడం నీకు చేతకాదు' అన్న ఉద్దేశంతో కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. సమాధానం చెప్పు గాయత్రీ..."

మౌనంగా తలెత్తింది గాయత్రి.

ధైర్యం గూడుకట్టుకుని వున్న ఆమె ముఖంలోకి ఆ క్షణాన బండరాయి తొంగిజూసినా భళ్లున బద్దలయ్యేది. కాని జయంత్ టింటెడ్ గ్లాస్ విండో నుంచి వీధిలోకి చూస్తూ మాట్లాడడం ప్రారంభించాడు.

"గాయత్రీ...

ఆ రోజున హోటల్‌లో నీవు, నేను, ఆనంద్ కలుసుకున్నప్పుడు- నాకు అర్జంట్ మెసేజ్ వస్తే మాట్లాడడానికి ఫోన్ దగ్గిరికి వెళ్లాను. అలా వెళ్ళిన నేను ఏభై రెండు నిముషాలకు గాని తిరిగిరాలేదు. అంటే ఆ ఏభై రెండు నిముషాలూ మీరిద్దరూ ఒకరి కెదురుగా మరొకరు కూర్చుని వున్నారు.

"ఆ సమయంలో మీరేం మాట్లాడుకున్నారు?"

"ఏమీ మాట్లాడుకోలేదు..." అన్నట్లుగా తలూపింది.

"వెల్ సెడ్ గాయత్రీ... సైకాలజిస్టులందరూ రీసెర్చి చేయవల

సిన కొత్త విషయాన్ని ఇప్పుడు నీపు చెప్పావు. నాకు తెలిసినంతవరకూ పార్టీకి హాజరైన హోస్ట్, గెస్ట్ మాట్లాడుకోకుండా వుండరు.

వారు హోస్ట్, గెస్ట్ కాకపోయినా ముఖ పరిచయం వుంటే చాలు. మీ పేరు, వూరు, ఏం చదువుకున్నారు, ఎక్కడ చదువుకున్నారు— వగైరా వగైరా ప్రశ్నలు వెలువడతాయి. అలాటి ప్రశ్నలు వెలువడలేదంటే ఒకర్ని గురించి మరొకరు తెలుసుకోవలసిందంటూ ఏమీ లేదు; ఒకరిలో మరొకరు చూడవలసిందంటూ ఏదీ మిగలలేదు అని అర్థం- యామ్ ఐ రైట్?" అంటూ మధ్యలో ఆపేశాడు.

జయంత్ మాట్లాడుతున్నదేమిటి ?

తన గురించేనా అతడు అలా మాట్లాడుతున్నది?

—నమ్మశక్యం కానట్టు చూస్తుండిపోయింది.

"గాయత్రీ— ఒకరితో రొమాన్స్ చేసి మరొకర్ని పెళ్ళాడినవారు యాక్సిడెంటల్‌గా తారస పడతారు. ఆ మీటింగులో ఏకాంతం దొరికితే చాలు- నన్నెందుకు మోసం చేశావ్? అని కొందరు అడిగితే, బాగున్నావా? అని మరికొందరు అడుగుతారు. గతాన్ని గుర్తుచేసుకోవద్దు- అని గతాన్ని సమాధి చేసి ఏం మాట్లాడుకోవాలో తెలియక మౌనంగా మిగిలిపోయేవారు వున్నారు. ఈ జాబితాలో మీ ఇద్దర్నీ చేర్చవచ్చా గాయత్రీ!"

—చెంప మీద ఫెళ్లున చరచినట్టు ఉలిక్కిపడింది.

"గాయత్రీ, యంగ్ లవర్స్- తొలిసారిగా కలుసుకున్నప్పుడు నీపు చెప్పినట్టే ఏమీ మాట్లాడకుండా వుండిపోతారు. ఎందుకో తెలుసా? ముందుగా ఎవరు మాట్లాడాలో, ఏం మాట్లాడాలో -ఏ మాట్లాడితే ఏం సమస్య వస్తుందో నన్న బిడియంతో! నేను కరెక్టుగా చెప్పానా?"—అప్పటివరకూ వీథిలోకి చూస్తున్నవాడల్లా ఒక్కమారుగా వెనక్కి తిరిగాడు. "ఈ జాబితాలోని వారే గాయత్రీ... ఎదురుగా నిలువెత్తు మనిషిని పెట్టుకుని ఇసుకలో పిచ్చి గీతలు గీస్తూ- పార్కులో పచ్చిక తెంపుతూ కాలాన్ని మేసేది. కాని

మీరు ఎ.సి. రెస్టారెంట్‌లో కూర్చుని ఏం చేశారు? గ్లాసు వాటర్‌లో టేబుల్ సాల్ట్‌వేస్తూ కూర్చున్నారా?"

—అని ప్రశ్నయిలా వేవు; కొత్త చెప్పుతో రెండు చెంపలూ వాయించినట్టు వున్నాయి.

"నేను నీనుంచి ఆశిస్తున్నది నీ మౌనం కాదు– నా ప్రశ్నలకి సమాధానాలు. గాయత్రీ: ఏభైరెండు నిమిషాలు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఏమీ మాట్లాడుకోకుండా కూర్చున్నారంటే నన్నెలా నమ్మమంటావ్? అలా చెప్పిన ఆ అమ్మాయి అబద్ధమయినా చెప్పి వుండాలి లేదా ఆమె మాటలు నమ్మిన ఆ అబ్బాయి పిచ్చివాడయినా అయి ఉండాలి. గాయత్రీ... నీవు అబద్ధం చెప్పావా? లేక పిచ్చివాణ్ణా? ఈ రెండిలో ఏది నిజం గాయత్రీ—" అతడి కంఠంలో ఆవేదన సుళ్ళు తిరుగుతున్న సవ్వడి :

తనకి ఆకండ్‌తో అక్రమ సంబంధమా ?

కాళ్ల క్రింద భూమి కంపించినట్లయింది.

నిలబడడమే కష్టమయినట్లు సోఫా పట్టుకుని నిలబడింది. అయితే జయంత్ ఆమె పరిస్థితి గమనించేలా లేడు. తన ధోరణిలో తాను చెప్పుకు పోతున్నాడు.

"గాయత్రీ: ఒంటి మీదున్న చీర, పవిట తొలగితేచాలు ప్రాణం– మానం పోయినట్లు కంగారుపడే ఆడపిల్ల భర్త దగ్గర, ఆ నాలుగు గోడల మధ్య అన్నీ విడిచి నిలబడుతూంది. అంటే ఆమె సిగ్గుని విడిచిందని కాదు; నీ నుంచి దాచవలసిందంటూ నాలో ఏమీలేదు– అని నర్మగర్భంగా చెబుతుందన్న మాట. ఆ యవ్వన పొంగులో, ముగ్ధ మాధుర్యంలో ఒకర్ని మరొకరు పూర్తిగా నమ్ముతారు. తమ జీవితాలలో తారసపడిన వ్యక్తులు– తమ ప్రేమలు విఫలమయిన పెళ్లి ప్రయత్నాలు అన్నీ సవివరంగా చెబుతారు. ఒకరి రహస్యాలను మరొకరు గుండెల్లో దాచుకుంటారని;

జీర్ణించుకుంటారని అపోహపడతారు. కాన అదే విషనాగై వారి వైవాహిక జీవితాల్ని బలి తీసుకుంటుంది. పొజెసివ్‌నెస్ అనేది మనిషికి కనిపించని ఆస్తి. తన భార్య తనకే సొంతం కావాలని మగవాడు ఎలా కోరుకుంటాడో తన భర్త తనకే చెందాలని భార్య కూడా కోరుకుంటుంది.

ఇందుకు భిన్నంగా జరిగితే దాంపత్యం చెదిరిపోతుంది; భార్యా భర్తలు విడిపోతారు; హత్యలు– ఆత్మహత్యలు సాధారణ మయిపోతాయి : ఆనంద్ విషయంలో ఇదే జరిగింది. మీ ఇద్దరి ప్రేమాయణం ఆనంద్ భార్య దృష్టికి వెళ్ళింది. ఫలితంగా భార్యాభర్తల మధ్య స్పర్ధలు– విడాకులు. నిజం చెప్పు గాయత్రీ, అసలేం జరిగిందో నాకైనా చెప్పు. ఆ అమ్మాయి కాళ్ళు పట్టుకొని నా భార్య చేసిన తప్పుని క్షమించమని ప్రాధేయపడతాను. వారి కాపురం నిలబడేలా చూస్తాను..."

ఆమె కళ్ళ వెంట దుఃఖం... లావాలా ఎగజిమ్మింది.

"వద్దు గాయత్రీ... వద్దు...నీ కంటి వెంట ఒక్క చుక్క జారినా ఈ జయంత్ ప్రతకలేడు. నీకూ ఆనంద్ మధ్య ఏ సంబంధమున్నా నేను తట్టుకోగలను– నీవు నాకు చూరం కానంతవరకు; కాని ఆ అమాయకురాలు భారీరకంగా తన భర్త మరో స్త్రీతో సుఖాన్ని పంచుకుంటున్నాడని తెలిసి భరించలేకపోయింది. వారికి ప్రేమాకీ, కామానికీ తేడా తెలియదు. నాకు నీవు కావాలి– నీ సాంగత్యం కావాలి–చల్లని నీ చిరునవ్వు కావాలి– ఐ లైక్ యూ... ఐ వర్షిప్ యూ... ఐ లివ్ ఫర్ యూ ఓన్లీ...

చెప్పు గాయత్రీ, నీకూ ఆనంద్‌కీ మధ్య వున్న సంబంధం మన పెళ్ళికి ముందుదా? మన పెళ్ళి తర్వాతదా? ఆనంద్ భార్యకి ఈ విషయం ఎలా తెలిసింది?"

–అయిపోయింది; అంతా అయిపోయింది.

హోటల్లో తానూ ఆనంద్ మాట్లాడుకోలేదు–అంటే జయంత్ వినిపించుకొనే స్థితిలో లేడు. ఏదో ఏదేదో చెబుతున్నాడు.

ఆనంద్, అతడి భార్య ఎందుకు విడిపోయారు ? అని అతడు

ప్రశ్నించడం లేదు.

ఆనంద్ అతడి భార్యవిడిపోవడానికి తానే కారణమని నిర్ధారించాడు. తామిద్దరి మధ్యనున్న ఈ సంబంధం ఏనాటిది అని నిగ్గదీస్తున్నాడు. ఏమని సమాధానం చెప్పాలి? ఎలా చెప్పాలి?

తనపట్ల నమ్మకం వున్న వ్యక్తికి అయితే ఏదైనా చెప్పవచ్చు... నమ్మించవచ్చు.

కాని తన పట్లే నమ్మకం లేని వ్యక్తికి ఏమని చెప్పగలదు? ఎలా నమ్మించగలదు?

భోజన ఏర్పాటు చేసింది గాయత్రి.

కొందరు మగవాళ్లు చేతులతో, చేతలతో ఇల్లాలిని హింసిస్తారు. వారు పెట్టే బాధ- చేసే గాయాలు ఆ ఇల్లాలి శరీరం మీద కనిపిస్తాయి; కొన్ని మచ్చల్ని మిగులుస్తాయి.

కాని, మరికొందరు మాటలతో రాచి రంపాన పెడతారు. భాషకు అందని బాధ అది. గుండె మాత్రమే తూట్లు పడుతుంది; శరీరం మీద మచ్చలు మచ్చుకయినా కనిపించవు.

"వద్దు గాయత్రి... ఏడ్వకు. ఏడిస్తే నీ కళ్ళు ఎర్రబడతాయి- వాచిపోతాయి. నీ బాధని నేను చూడలేను; భరించలేను" అని, "గాయత్రీ- నేను నిన్ను మాటలతో బాధపెడ్తే నన్ను క్షమించు.

నిన్ను బాధపెట్టాలని కాదు నా ఉద్దేశం. నిన్ను నేను ఎంతగా ప్రేమించానో నీకు తెలుసు. కాని నీ కారణంగా ఆ దంపతులు విడిపోయా రంటే- దంపతులు విడిపోయేంత పెద్ద కారణం నీకు, ఆనంద్‌కి మధ్య వుండి వుండాలి. ఆ కారణం ఏమిటి అన్నది నేను మూడో వ్యక్తిని అడగ దలచుకోలేదు.

నా భార్య గురించి మూడో వ్యక్తి ద్వారా తెలుసుకోవడం లేదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను;

అంతకుమించి నమ్ముతున్నాను; అన్నిటినీ మించి నీ సహచ

ర్యాన్ని కోరుకుంటున్నాను. అందుకే నిన్నే డైరెక్టగా అడుగుతున్నాను. చెప్పు గాయత్రీ, నిప్పు లేనిదే పొగరాదు. నీకు ఆనంద్‌కి ఉన్న సంబంధం ఎప్పట్నుంచి సాగుతోంది? ఆనంద్ ఆఫీసుకు వస్తే నన్ను కలవడానికి వచ్చాడు అనుకున్నాను. కాని నీ కోసం వచ్చేవాడని ఇప్పుడు అర్థమవుతోంది.

నిజం చెప్పు గాయత్రీ- ఆ నిజం ఎటువంటిదయినా నేను జీర్ణించుకోగలను. నీ తోటిదే నా ప్రపంచం. కనీసం ఈ విషయంలోనయినా నా గాయత్రి నన్ను మోసం చేయడం లేదు, నిజాయితీగా చెప్పింది అన్న తృప్తినయినా నాకు మిగుల్చు..."

గాయత్రి అతడి మాటలేవీ వినిపించుకునే స్థితిలో లేదు. పొగిలి పొగిలి ఏడుస్తోంది.

అటువంటి స్థితిలో వున్న గాయత్రిని భుజం తట్టి చెప్పాడు- "తప్పు చేస్తే నిర్భయంగా ఒప్పుకోవడం నా లక్షణం. నా దృష్టిలో నేనొకటి, నా భార్య వేరొకటి కాదు. ఈ వ్యవహారంలో నీవు తప్పు చేసి వుంటే ఆనంద్ భార్య కాళ్లు పట్టుకుని అయినాసరే వారి కాపురం నిలబెడతాను. అందుకు నీవు నాకు సహకరించాలి. ఇక్కడ వైట్ పేపర్స్ పాడ్, టేప్ రికార్డర్ పెడుతున్నాను. నా ముఖంలోకి చూస్తూ జరిగిందేమిటో చెప్పే సత్తా నీకు లేకపోతే నా పరోక్షంలో టేప్ చెయ్యి. లేదా ఈ తెల్ల కాగితం మీద పెట్టు. ఈ రెంటిలో నీవు ఏం చేసినా నేను సంతోషిస్తాను. భార్యగా నీవు నాకు ఇచ్చిన తొలి కానుకగా స్వీకరిస్తాను. బై..." అంటూ ఆమె ముఖంలోకయినా చూడకుండా వడివడిగా వెళ్ళిపోయాడు.

* * *

లంచ్ అవర్...

రోజూ ఆ సమయంలో భార్యాభర్తలు ఇద్దరూ ఒకేచోట కూర్చుని ఒకే క్యారేజీలో భోజనం చేసేవారు.

కాని ఉదయం సరసి క్యారియర్‌ని నేలకేసి కొట్టింది. దానితో ఏం

చేయాలో తోచక అలాగే కుర్చీకి అత్కుకుపోయాడు ఆంజనేయులు. అప్పుడు వచ్చాడు ఆ ఆఫీస్‌లో ఫ్యూనుగా పనిచేస్తున్న వ్యక్తి. వస్తూనే "ఏం సార్... ఈ పూట భోజనం చేయరా?" అని అడిగాడు.

గతుక్కుమన్నాడు ఆ ప్రశ్నలో... ఎదురుచూడని ప్రశ్న అది. అంతలోనే సర్దుకుని "ఆకలిగా లేదు..." అన్నాడు.

"మీకు ఆకలిగా లేకపోతే అమ్మగారికి ఆకలేయదా?" మరో ప్రశ్న వదిలాడు.

"తను తినేస్తుందిలే..."

"భలేవారండీ, మన ఆడవాళ్ళు మొగుడు తినకుండా ఎక్కడయినా తింటారా... వెళ్ళండి. వెళ్ళి ఎదురుగా కబుర్లు చెబుతూ కూర్చోనయినా కూర్చోండి..." అన్నాడు వన్‌వే ట్రాఫిక్‌లో.

మరికొద్దిసేపు అక్కడే వుంటే ఇంకేం ప్రశ్నలు అడుగుతాడో అన్న భయంతో సీటులో నుంచి లేచాడు. కాని సరసి సెక్షన్‌కి వెళ్ళాలంటే గుండెచడ మొదలయింది. ఉదయాన అకారణంగా నిలుపుబద్దాన్ని బద్దలు చేయడమే కాక, మేల్స్ క్యారియర్‌ని నేలపాలు చేసింది.

అది ఇల్లు...

ఇది ఆఫీసు...

ఇప్పుడు ఎలా రియాక్టు అవుతుందో!

స్టాఫ్ తనని చూసి ఏమనుకుంటారో...

సరసి దగ్గరికి వెళ్ళకుండా క్యాంటీన్‌కి వెడితే అన్న ఆలోచనకూడా వచ్చింది. కాని సరసి తన కోసం తన డిపార్ట్‌మెంట్‌కి వస్తే? అన్న పున రాలోచన రావడంతో మొదటి ఆలోచనని విరమించుకున్నాడు. నెమ్మదిగా సరసి డిపార్ట్‌మెంట్ వైపు నడిచాడు.

సరసి సీటులోనే వుంది.

కాకపోతే ఆమె ముఖంలో చికాకు కనిపిస్తోంది. పొట్టం కట్టిన కాగి తంలా వుందామె!

రెక్కలు రాలిన రోజాలా వుంది.

ఆమెలోని అసహనం-చికాకు ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఆ స్థితిలో వున్న ఆమెని సమీపించడం దుస్సాహసమవుతుంది- అనుకున్నాడు. అప్రయత్నంగా ఆగిపోయాడు. నెమ్మదిగా వెనుదిరిగి పోదామనుకుంటూ వుండగా ఆమె చూడనే చూసింది.

"ఇప్పటివరకూ ఎక్కడున్నావ్?"

ఆమె ఆ ప్రశ్న అడిగిన తీరుకి, ఏకవచన ప్రయోగానికి గతుక్కుమన్నాడు. తమని ఎవరైనా గమనించారేమోనని చకచకా నలువైపులా చూశాడు. అటువంటి ప్రమాదమేదీ కనిపించకపోవడంతో "టేబుల్ దగ్గర పని ఎక్కువ వుంది" అన్నాడు. ఆ తర్వాత "ఏమైనా క్యాంటీన్‌లో తిందామా?" అని అడిగాడు.

"ఏమిటి నీవు తినేది-గడ్డా" ఉరుము ఉరిమినట్లుంది ఆమె స్వరం.

'ఈ రోజుతో నా పనువు ఖతమే...' అనుకున్నాడు.

"క్యాంటీన్‌లో పెట్టే అడ్డమైన గడ్డి తినవలసిన అవసరం నాకు లేదు. మూడువేలు సంపాదిస్తున్నాను. దస్‌పల్లాకి వెళ్దాం పద..." ఆర్డర్ జారీ చేసినట్లుంది ఆమె స్వరం.

"ఇప్పుడా... అక్కడికా?" అని అతడు అడగలేదు. కాని ఆమె ఆ ప్రశ్నలకి సమాధానం చెప్పింది- "ఆఫీసుకి మధ్యాహ్నం ఓ గంట లేటవుతుంది. కనుక నేను లేట్ పర్మిషన్ పెట్టివస్తాను. నీవూ పర్మిషన్ పెట్టేశా..." అని!

ఆమెని కాదనే సాహసం అతడికి లేదు. అందుకే "అలాగే..." అంటూ అక్కడ్నించి బయల్దేరాడు. వెళ్తూ వెళ్తూ అనుకున్నాడు- "ఇదేం పెళ్ళాంరా బాబు, ఇలా చెండుకుతింటోంది. ఉద్యోగం చేసే వారంతా ఇలాగే వుంటారా?" ఆమె నోటికి జడిసిన ఆ సగటు జీవి వాపోయాడు!

* * *

కారు షెడ్‌లో పార్క్‌చేసి వచ్చిన జయంత్ దృష్టి గేటువద్దనున్న గూర్ఖాపై పడింది. అతడు డ్యూటీ మారి అప్పటికి గంటసేపయింది. ముసుగుకుంటున్న చీకట్లలో విద్యుద్దీపాలు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి.

"ఇలారా..." అని గూర్ఖాని దగ్గరకు పిలిచాడు. "ఈ రాత్రికి నువ్వు డ్యూటీ చేయవద్దులే...వెళ్ళు" అన్నాడు.

"వెళ్ళాలా? వద్దా?" అన్నట్టు సంశయంగా చూశాడు గూర్ఖా.

అతడి భావాలతో సంబంధం లేనట్టు, "గేటుకి తాళంవేసి వెళ్లు..." అన్నాడు.

ఆ స్వరం ఎదుటి వ్యక్తిని శాసిస్తున్నట్లుంది.

"జీ సాబ్..." అంటూ సుశిక్షితుడైన సిపాయిలా గేటుకి తాళం వేసి, లోపల వున్న జయంత్‌కి తాళంచెవి అందించాడు.

రాత్రి భోజనానికి తెచ్చుకున్న క్యారియర్ విప్పకుండానే తీసుకుని వెనుదిరిగాడు.

అప్పుడు విజృంభించాడు జయంత్- కారులోని గ్రీన్ లేబుల్ స్కాచ్ తీసుకున్నాడు. నెమ్మదిగా పైకి నడిచాడు.

డ్రాయింగ్ రూములో కనిపించలేదు గాయత్రి. కాని చింపి, నలిపి గుట్టగా పడేసిన లెటరు పాడ్ కాగితాలు కనిపించాయి. ఆ లెటరుపాడ్ కాగితాలు- ఒక్కొక్కటిగా చింపింది గాయత్రి; ఏదో రాయాలని ప్రయత్నించింది. కాని రాయలేకపోయింది. అలా లెటరుపాడులోని కాగితాలన్నీ చింపి పోగుపెట్టింది కాని ఒక్కటి, ఒక్కటిగా నొక్కటికూడా పూర్తి చేయలేకపోయింది. విషయం అర్థమయిన జయంత్ నవ్వుకున్నాడు. నెమ్మదిగా సోఫా దగ్గరికి వెళ్ళాడు. టీపాయ్‌మీద టేప్‌రికార్డర్ దర్శనమిచ్చింది.

"గాయత్రి... తన మనసులోని మాటని కాగితంమీద పెట్టలేక టేప్ చేసి వుంటుంది" అనుకున్నాడు.

కొత్తగా పెళ్ళయినవారు తమ విరహాన్ని అందమైన అక్షరాల రూపంలో తెల్లకాగితాన్ని నలుపు చేస్తారు. తమ హృదయంవిప్పి కాగితం మీద పరుస్తారు. భావజలధిలో పగడాల్లా మిగిలిపోయే లేఖలవి... కాని ఈ కాగితాలు? అన్ని కాగితాలూ ప్రేమలేఖలకి పనికిరావు కాబోలు...

చేతిలోని బాటిల్‌ని టీపాయ్ మీదుంచాడు. అక్కడ్నించి ఫ్రిజ్ వైపు కదిలాడు. డీప్ ఫ్రీజర్‌లోని అయిసు తీసుకున్నాడు... వాటర్ బాటిల్ సరేసరి... గ్లాసులు అందుకుని డ్రాయింగురూములోకి వచ్చాడు. బాటిల్ ఓపెన్ చేశాడు. అయిసు వేసుకొని కొద్దిగా వంపుకున్నాడు.

"ఈ గ్లాసుని గాజుల చేతులు అందిస్తే..." అన్న ఊహ అలవికి రాలేదు. అలా రాకపోవడానికి కారణం లేకపోలేదు. ఇప్పుడు అతడి ధ్యాసంతా టేప్‌రికార్డర్‌మీదే వుంది. ఆ టేపు ఆన్‌చేస్తే గాయత్రి స్వగతం బయటపడుతుంది.

నిజా నిజాలేమిటో తనకి తెలుసు, కాని తనకి తెలియనిది ఒక్కటే ఈ అభియోగానికి ఆమె ఇచ్చే సమాధానం ఎలా వుంటుంది? అని.

అందుకే అతడు అంత క్యూరియస్‌గా వుంది.

గుక్కెడు స్కాచ్ తాగాడు.

గొంతు భగ్గుమంది.

ఆ గరళాన్ని భరించలేకపోయాడు. అప్రయత్నంగా వాంతి అయింది.

కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి- నీళ్ళలోపాటు కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రబారాయి. గొప గుండెల్లోంచి పెల్లుబికడం ప్రారంభించింది. ఆ బాధని అతి కష్టంమీద అణచుకుంటూ కొద్దిగా గ్లాసులోని ద్రవాన్ని తాగాడు. ఆ చేమ- ఆ పుంటకూడా ఒక రకమైన ఆనందంగా వుంది.

నరాలు మెలితిరిగి పోతున్నట్లుంది.

ఏదో తెలియరాని ఉన్మాదం మనిషిని కమ్మేస్తున్నట్టుంది.

ఆ తిమ్మిరిలోనే మరో గుక్క తాగాడు.

తలంతా నాదుగా-మొద్దుబారినట్టుగా వుంది.

ఏదో లెరియరాని అనుభూతి ఆవరించింది.

అయితే, అతడికి తెలియదు—గాయత్రి తన రాకని గుర్తించిందని, తన ప్రతి కదలికని చూస్తోందని, తాను బాటిల్ ఓపెన్ చేయడంతో తల్లడిల్లి పోయిందని, తాను వాంతి చేసుకోవడం చూసి ముందుకు రాబోయిన దల్లా ఎవరో పట్టి ఆపినట్టు ఆగిపోయిందనీ!

అప్పుడు జేబ్‌కార్డర్ తీసుకున్నాడు జయంత్.

రీ వైండ్ చేసిన టేపు కొండ చిలువలా నెమ్మదిగా ముందుకు కదుల్తోంది.

ఫుల్‌వాల్యూమ్ పెట్టిన స్టీరియోలో మాటలు వినిపించడం లేదు. ఓ స్త్రీ ఏడుస్తున్న శబ్దం - ఆ రోదన సన్నగా మొదలయి ఫుల్ పిచ్ అందుకుంది.

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దం స్టీరియో ఫోనిక్ సౌండ్‌లో వింటున్న జయంత్‌లో నరనరాన ఉత్తేజం పెల్లుబికింది.

ఆనకట్ట తెగిన వరద గోదారిలా అతడిలో ఆనందం నర్తించ సాగింది.

చిన్నపిల్ల వానిలా లేచాడు. "యా..." అని అరుస్తూ గ్లాసులోని ద్రవాన్ని గటగటా తాగేశాడు.

చేదుగా... పెచ్చగా గొంతు పొడవునా దిగుతున్న ఆ ఖరీదైన ద్రవం అతడ్ని కాల్చేయడం ప్రారంభించింది. కదిలించసాగింది!

మరో గ్లాసు... ఆమె ఏడుపు తారస్థాయిని అందుకుంటున్న కొద్దీ అతడిలో ఆరాటం పోరాటంగా పరిణమించింది. ఉత్సాహం ఉరకలు వేయ సాగింది.

కళ్ళు తేలిపోతున్నట్టున్నాయి.

కాళ్ళు తడబడుతున్నాయి.

మాట పెగలనంటున్నది...

ఆ ఆనంద సమయంలో, అప్పుడు గుర్తొచ్చిందతనికి-గాయత్రి అనబడే జీవి కూడా ఆ ఇంట్లోనే వుందని:

"హే... గాయ్... గాయ్..." అంటూ కేకలు పెట్టడం ప్రారంభించాడు.

జయంత్-

తాను అభిమానించి ఆరాధించి పెళ్ళి చేసుకున్న వ్యక్తి-

శ్రీరామచంద్రుడు అనేవాడు ఈ ఇరవయ్యో శతాబ్దంలో వుంటే ఎలా వుంటారు? అని ప్రశ్నిస్తే జయంత్‌లా వుంటాడు అని ఏ వ్యక్తిని చూపించేదో, ఆ వ్యక్తి-

తన జయంత్ తాగుబోతా ?

తాను చూస్తున్నది నిజమా ?- నమ్మశక్యం కానట్టు చూస్తున్న గాయత్రి ఇంక తట్టుకోలేకపోయింది. జయంత్‌కి కనిపించకుండా కర్టెను చాటునున్న ఆమె వడివడిగా బయటకు వచ్చింది. అప్పటికే జరగవలసింది జరిగిపోయింది.

కాళ్ళకు వున్న బూట్లే కాదు, ఒంటిమీదున్న దుస్తులు కూడా అతడికి అదనపు భారమనిపించాయి కాబోలు - మొత్తం ఒలిచి నేలమీద విసిరేశాడు.

నగ్నంగా జయంత్ — స్కాచ్‌బాటిల్ చేతిలో పట్టుకుని:

ఆ స్థితిలో — తానేమిటో, తానేం చేస్తున్నాడో కూడా తెలుసుకోలేని స్థితిలో వున్న జయంత్ ఎదుటికి హఠాత్తుగా వచ్చింది గాయత్రి.

భర్తని ఆ స్థితిలో చూసిన ఆమెకి దుఃఖం ఆగలేదు. భోరున ఏడుస్తూ కూలబడింది.

అసలే కాడిస్ట్... అందునా తాగి వున్నాడు. పైపెచ్చు టేపు రికార్డరులో గాయత్రి ఏడుపు విని ఆనందంతో రెచ్చిపోతున్నాడు... ఆ స్థితిలో గాయత్రి ఎదురుపడింది - అదీ కన్నీరు మున్నీరుగా కారుస్తూ:

అలా ఏడుస్తున్న ఆమె పవిట జారిపోయిన విషయమే గమనించ లేదు. వెక్కి వెక్కి ఏడ్వడంతో ఆమె గుండెలు అదురుతున్నాయి. దానికి తోడు కాళ్ళమీద చీర కూడా స్థానభ్రంశం చెందింది...

ఆ దృశ్యాన్ని చూసిన జయంత్‌లో పైశాచికానందం పడగ విప్పింది.

అతడిలోని కాముకుడు... పశువు బయటకొచ్చాడు.

"గాయత్రీ... నేను నిన్ను ప్రేమించాను. నీవు లేనిదే నేను బ్రతకలేను. కాని నీవు ఇప్పుడు ఓ ఆర్డనరీ క్లర్క్‌వి కాదు... ఓ అకౌంట్స్ జనరల్ భార్యవి. నీవు ఎవడితోనో అక్రమ సంబంధం పెట్టుకొని, ఎక్కడెక్కడో తిరిగితే ఈ జయంత్‌కి సొసైటీలో పరువు వుంటుందా ?

నీవు లేకుండా ఈ జయంత్ బతగ్గలడా ?

నో గాయత్రీ... నెవర్. గాయత్రి లేని జయంత్ బతకడు, బతకబోడు. చెప్పు గాయత్రీ, నోరు తెరిచి అదంతా అబద్ధమని ఒక్క మాట చెప్పు... ఆ ఆనంద్‌గాడితో తిరగనని ఒక్క మాట చెప్పు. లేకుంటే ఈ బాటిల్ పగలగొట్టేసి పొట్టలో పొడిచేసుకుంటాను..."

ఈ మాటలతో స్థాణువయింది గాయత్రి...

తనకీ ఆనంద్‌కీ శారీరక సంబంధం వున్నదని జయంత్ మనసా వాచా కర్మణా నమ్ముతున్నాడని ఆమెకి అర్థమయింది.

తాను లేకపోతే, తాను నోరు తెరవకపోతే జయంత్ ఆత్మహత్య చేసుకుంటాడని కూడా అర్థమయింది.

"నో... నో... అలా జరగడానికి వీల్లేదు" అనుకుంటూ లేచింది.

"మీరు... మీరు కూడా ఆ విషయం నమ్ముతున్నారా? మీరు నన్ను అనుమానించిన తర్వాత నేను బ్రతకడం అనవసరం. మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడంతోనే నా జీవిత ధ్యేయం నెరవేరింది. అప్పట్నుంచి నేను బతికి వున్నా పోయినా ఒక్కటే. కాని మీ కోసం... మీ సుఖం

కోసం... మీ ఆనందం కోసం బ్రతుకుతున్నాను. మీరేం చేయమంటే అది చేస్తాను. రామాయణంలోని సీతలా అగ్నిప్రవేశం చేయమంటారా? చెప్పండి..."

"నిజమా... నిజమా గాయత్రి... నేను ఏం చేయమంటే అది చేస్తావా? నేను ఎలా వుంటే అలా వుంటావా? అయితే నా ఒంటి మీద నూలుపోగు లేదు. నీ ఒంటి మీద ఆ డ్రెస్ ఎందుకు... తీసెయ్-"

అంత వీడుపులోనూ బిత్తరపోయి చూసింది గాయత్రి.

పకపకా నవ్వుతూ "ఇక్కడ వున్నది నీవూ నేనే... నేను ఏం చేయమంటే అది చేస్తానన్నావు గదా. కమాన్... ఒంటి మీదున్న చీర తీసెయ్యలేని నీవు అగ్నిప్రవేశం చేస్తానంటే నేను నమ్మాలి. అంతేనా?" అని అడిగాడు.

ఈ ప్రశ్నతో ఆమె ముఖంలోని భావాలన్నీ ఇంకిపోయాయి. ఘనీభవించిన కన్నీటి చుక్కలా మారింది. "నేను ఆడదాన్ని... నా చేతులతో నాకుగా నేను ఆ పని చేయలేను. మీ ఇష్టం" అంటూ చేతులెత్తింది.

వెంటనే చేతిలోని బాటిల్ కింద పెట్టి ఆమె ఒంటిమీదున్న వస్త్రాల్ని ఒలిచేశాడు.

నిల్చోవడమే కష్టంగా వుండి, అతి కష్టంమీద నిలదొక్కుకుంటున్న వ్యక్తి అంత ఓపిగ్గా తన ఒంటి మీదున్న దుస్తుల్ని వొలిచేయడం చూసి మరోసారి ఇంకోసారి అయితే ఆశ్చర్యపోయేది. కాని ఇప్పుడు ఆ భావాలకు అతీతంగా వుంది.

నగ్నంగా జయంత్ - గాయత్రి:

"థాంక్యూ గాయత్రీ... థాంక్యూ వెరీమచ్" అని అంటున్న జయంత్ గొంతు బొంగురుపోవడమే కాదు, మాట కూడా సరిగ్గా పలకడం లేదు.

ఈ వేపథ్యంలో అతడికి ఓ దుర్మార్గపు ఆలోచన వచ్చింది...

తాను తాగాడు. గాయత్రి ఎందుకు తాగదు?

ఇదే మాట అన్నాడు...

మొదట అతడు అన్నదేమిటో అర్థంకాలేదు. అర్థమయిన తర్వాత చరి ణ్వరం వచ్చిన దానిలా వణికిపోయింది.

"వద్దు... వద్దు..." హిస్టరియా వచ్చిన దానిలా వలవరించింది.

దానితో జయంత్‌లోని రాక్షసుడు, ఉన్మాది మరింతగా పంతానికి పోయాడు. అతడిలో ఆలోచనా శక్తి, విచక్షణా జ్ఞానం పూర్తిగా నశించాయి.

"అవున్లే... నేను మందు ఇస్తే ఎందుకు తాగుతావు, ఆ ఆనంద్ గాడు ఇస్తే తాగుతావు..."

ఆమె పీక్‌పాయింట్‌మీద గురిచూసి దెబ్బకొట్టాడు.

"ఏమండీ..." అంటూ ఒక్కసారిగా అతడి కాళ్ళమీద పడింది. "ఆ ఆనంద్ ఎవరో నాకు తెలియదు... మీరే నన్ను హోటల్‌కి తీసుకెళ్ళారు. మీరే ఫోను వచ్చిందని వెళ్ళారు. మీరే ఆయన ఆఫీసు తాళాలు మర్చిపోయారని ఫోనుచేసి చెప్పమన్నారు. ఇంతకుమించిన పాపం నాకేం తెలియదండీ..." అంటూ ఏడ్వడం ప్రారంభించింది.

"ఓ.కే... ఓ.కే... నీవు చెప్పినదంతా నమ్ముతాను. అన్నీ నేను చెబితేనే నీవు చేశావు. అయితే ఇప్పుడూ ఒక మాట చెబుతున్నాను. చెయ్యి."

ఏడుస్తూనే "ఏమిటి..." అన్నట్టుగా చూసింది.

"నాకోసం... నా తృప్తికోసం ఒక్క గుక్క ఈ మందు తాగు" అంటూ స్కాచ్ బాటిల్ అందుకున్నాడు.

అంతే!! ఆ గదిలోని గాలి- కాలం స్తంభించాయి. ఆమె కనురెప్పలు మూతపడడమే మర్చిపోయాయి. ఆమె ఊపిరి పీల్చడమే మర్చిపోయినట్టు చూస్తుండిపోయింది.

తిరిగి ఆమె మామూలుస్థితికి రావడానికి అయిదునిమిషాలు పట్టింది.

ఆమె మామూలు స్థితికి రాగానే అడిగిన ప్రశ్న- "ఏమిటండీ, ఏమిటి మీరన్నది?" అని.

"నాకోసం ఎన్నో చేసిన నీవు ఈ ఒక్కపని చేయమన్నాను..." ఒక్కొక్క అక్షరం కూడబలుక్కున్నాడు.

ఇప్పుడామె ఏడ్పే స్థితిలో లేదు.

ఏడ్చి ఏడ్చి ఆమె కళ్ళలో నీళ్లు ఇంకిపోయినట్లున్నాయి.

"ఆఖరికి... నన్ను... మందు తాగమన్నారా?" అంత జరిగినా జయంత్ తనని అంతమాట అన్నాడు అంటే నమ్మలేనట్టుగా అడిగింది.

"ఎస్... నా పేరు జయంత్. నేనూ ఎన్నడూ తాగలేదు. కాని ఈరోజున నీ కోసం తాగుతున్నాను. నా కోసం నీవు తాగాలి...నామీద ప్రేమవుంటే ఒక్క గుక్కతాగు చాలు..."

"ఈ వాసనని నేను భరించలేకున్నానండీ... కడుపులో తెమ్ముల్తోంది..."

"ఈజిట్... ఈ వాసనకి నీకు కడుపులో తేములుతోందా? ఆశ్చర్యంగా వుండే- నాకు గొంతు మండుతోంది" కొత్త విషయాన్ని కనిపెట్టిన వాడిలా చెప్పాడు.

"మీకు దణ్ణం పెడతాను... మీరు తాగకండి, ఆ బాటిల్ పారేయండి..." అన్నది.

ప్రిదిలిపోయిన రెల్లు పువ్వులా గాయత్రి.

కన్నీటి చుక్క... ఒక్కొక్కటిగా... ధారకట్టి చెక్కిలిమీదుగా జారి, చుబుకంమించి రారి నేలపైదపడి చిట్లిపోతోంది; చెల్లాచెదురై పోతోంది.

నిస్సహాయత ఏడుపుగా మారి ఉధృతం అయి ఉబికివస్తోంది.

గాయత్రి పొగిలి పొగిలి ఏడుస్తోంది—గుండెవాచు తెగి కంటివెంట ప్రవహిస్తోంది.

నాభి దగ్గర ప్రారంభమయిన ఏడుపు పాతాళగంగలా పైకి తన్ను

కొస్తుంటే ఆమె గుండెలు అదిరిపడుతున్నాయి.

పాలిష్ పెట్టిన పాలరాతి బొమ్మలా ఆమె—నగ్నంగా—అదురుతున్న గుండెలతో.

ఆమె ఏడుస్తున్నకొద్దీ అతడిలోని పైశాచికత్వం పడగవిప్పసాగింది.

అంతవరకూ జీవితంలో అంత అపురూపమూ, అద్భుతమూ అయిన సంఘటన సంభవించనట్లు కళ్లు పత్తికాయల్లా చేసుకుని చూడసాగాడు.

అలా ఓ ఆడది నగ్నంగా ఏడుస్తూ నిలబడగా చూడటం కొత్త—ఆ అనుభవమే కొత్త—వింతప్రపంచంలోకి అడుగు పెట్టినట్టుంది అతని మనస్థితి. అలాగే వింతగా చూస్తోన్నాడామెను—అప్పుడే కొత్తగా చూస్తోన్నట్టు—తొలిసారిగా చూస్తోన్నట్టు: హృదయపు అంచుల్ని తాకి అతడిలో తుళ్ళుతోంది ఆనందం:

గుండె గదిలో ఒక్కసారి పది తంత్రుల సితారమోత—ఒక్కసారి విశృంఖలంగా విజృంభించి అతని హృదయాన్ని ఉన్మత్తం చేస్తోంది.

ఆమె అలా ఏడుస్తూ నిల్చునివుంటే, ఆమెని చూస్తోంటే— అతని గుండెల్నిండా గొప్ప తృప్తిపరచుకుంటోంది; ఏ లోకాల తీరాలకో కొట్టుకు పోతున్నట్లుంది.

ఆమె కళ్ళకాదు ముక్కుచివరా, చెంపలూ ఎర్రబడ్డాయి—ఏడ్చి ఏడ్చి:

ఓసారి పైనుంచి కిందిదాకా తన్మయత్వంతో చూశాడు. నున్నగా మెరిసే సన్నటి మెడా— గుండ్రటి భుజాలూ—ఎత్తయిన గుండెలు—గుండెలక్రింద సన్నబడిన నడుము—అరటిబోదెల్లాంటి తొడలు; ఇవికాదు జయంత్ ఆమెలో చూస్తున్నది—వుబ్బిన ఆమె కళ్ళని చూస్తున్నాడు—కనురెప్పల్ని చూస్తున్నాడు—ఊడిపోయిన ఆమె తలకట్టుని చూస్తున్నాడు.

తన నగ్న శరీరాన్ని తాను చూసుకోవడానికి సిగ్గుపడే గాయత్రి ఆలా నగ్నంగా, నగ్నంగా వున్న భర్తకి ఎదురుగా నిలబడి వున్నానన్న

సంగతే మర్చిపోయింది. తనకూ ఆనంద్‌కీ అక్రమ సంబంధం వుందని భర్త నమ్మినందుకు ఏడుస్తుందో-భర్త తనపట్ల తాగుతున్నాడని బాధతో ఏడుస్తుందో - భర్త తనని కూడా తాగమని బలవంతపెడుతున్నందుకు ఏడుస్తుందో ఆమెకే తెలియడంలేదు. కాని ఏడుస్తోంది.

"కమాన్ గాయత్రీ... నీపై నాకు ఒక్కడికే అధికారం వుంది. ఆ ఆనంద్‌గాడికి నీపై ఏ అధికారమూ లేదు... నీవు నా సొంతం. నేను ఎలా వుంటే అలా, ఎక్కడవుంటే అక్కడ వుంటావు. అందుకే నీవంటే నాకు ఇష్టం... ప్రాణం. నేను తాగుతున్నాను. ఎందుకో తెలుసా? నా గాయత్రికి, ఆ ఆనంద్‌గాడికి అక్రమ సంబంధం వుంచని తెలిసి తట్టుకోలేక తాగుతున్నాను. నాతోపాటే నా గాయత్రి— చావయినా, బ్రతుకయినా. కమాన్ గాయత్రీ .. కమాన్. నాతోపాటు నీవూ తాగాలి" అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

అప్పుడుగాని ఆమె ఆ ఏడుపునుంచి బయటకురాలేదు— "వద్దండీ. మీరు తాగుతుంటేనే ఈ వాసన భరించలేకపోతున్నాను" అన్నది గొంతు పెగల్చుకొని.

"వాసనేస్తోందా... ఏది ఒక్కసారి ముక్కుమూసుకో— వాసనేస్తుందేమో తెలుస్తుంది" అంటూ ఎడమచేతితో ఆమె ముక్కుమూశాడు.

అప్రయత్నంగా నోరు తెరిచింది. కుడి చేతిలోని విస్కీని ఆమె నోట్లోకి వొంపాడు. ఆమె గొంతు భగ్గుమంది. కెవ్‌మన్న కేక గొంతులోంచి రాలేక గొంతులోనే ఆగిపోయింది.

ఒక పూజారి కూతురు—

పవిటతప్పితే ఘోరంజరిగిపోయిందని వణికిపోయే ఓ అమాయకురాలు—

ఇల్లు—ఆఫీసు—తాజాగా భర్తమినహా మరో ప్రపంచం తెలియని చిన్న ప్రపంచంలో బతుకుతున్న సగటు ఆడపిల్ల—

నిత్యం స్నానంచేసి పూజచేస్తేగాని పచ్చిగంగ నయినా ముట్టుకోని నిష్టాగరిష్టురాలు—

ఆ రోజున ఒంటిపిచ్చ మూలుపోగలుసా లేకుండా నిలబడి వుంది.

తమ కన్నవారి వంశంలో పుండుతాగడమేకాదు మందుసీసా ముట్టుకున్న వారంటూ లేదు. కాని తాను తాగింది—

గాయత్రి దీప్ షాక్‌కి గురయింది. ఆమె ఎంతటి షాక్‌కి లోనయిందంటే ఒంటి నిండా చెమట్లు పోసి చల్లగా తయారయింది; సన్నగా ఒణుకు మొదలయింది.

ఆమె ఒంట్లో ఒణుకు చూసిన అతడి పెదవుల చివర్న మెరుస్తోన్న సంతోషం.

అతడి కళ్ళ ముందు రంగు రంగుల స్వప్నాలు—శరీరం చూడటంకే తేల్గా అయి తేలిపోతున్న భావన:

అవ్యక్తమూ, అలౌకికమూ, అసామాన్యమూ అయిన ఒకానొక అద్భుత స్థితికి చేరుకున్నాడు.

ఒకలాంటి ఉన్మాదం ఆవరించివుడ్డి.

ఆమె కళ్ళు తేలిపోతున్నాయి. మెదడు మొద్దుబారిపోయింది. గొంతులోంచి మాట వెలికిరావడం లేదు. ఏదో అందామని ప్రయత్నిస్తోంది. అన్లేకపోతోంది...

తల దిమ్మెత్తి పోయింది— సుత్తితో కొట్టినట్టుగా: కనురెప్పలు బరువెక్కాయి— భారంగా మూసుకు పోతున్నాయి. అంతా చిమ్మచీకటి. తానెక్కడ వున్నదో, తనకేమవుతుందో తెలియని విచిత్రమైన స్థితి.

కడుపులోంచి లోపల్లోపలి నుంచి తెరలు తెరలుగా, సముద్రపు నురగలా, అన్ కంట్రోలబుల్‌గా పొంగుకొస్తోంది. అదేమిటో ఆమెకే తెలియదు— మెలికలు తిరిగిపోతోంది. దబ్బున కిందపడిపోయింది.

* * *

"బాబూ..." అన్న పిలుపుతో లోపలికి వెళ్ళబోతున్న ఆంజనేయులు ఆగిపోయాడు.

పెరట్లో ఓ మూలగా అరుగులా కట్టిన సిమెంటు చప్టా మీద తండ్రి కూర్చుని వున్నాడు. చుట్ట తాగేటప్పుడు ఆయన అక్కడే కూర్చుంటాడు. ఇంట్లో వాళ్ళకి పొగాకు వాసన పడదని కొంత—ఉమ్మివేసుకోవడానికి అనువుగా వుంటుందని మరికొంత— చుట్ట తాగుతున్నప్పుడే కొన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందాయనకి. ఆ విషయం మిగిలిన వాళ్ళకి కూడా తెలుసు.

"ఏమిటి నాన్నా..." అనలేదు ఆంజనేయులు; 'చెప్పండి...' అన్నట్టుగా చూశాడు, అరుగు మీద ఓ వారగా కూర్చుంటూ.

తండ్రి మాట్లాడబోతున్నదేమిటో అతడికి తెలుసు. దానికి మెంటలేగా ప్రిపేర్ అయ్యొచ్చాడు.

"కొమ్మాయి ఈ పథ్నా అదోలా వుంటోంది... ఆఫీసులో ఏదైనా గొడవ జరిగిందా?" అంటూ సూటిగా పాయింటుకొచ్చాడు.

"లేదు..." అన్నట్టుగా తలూపాడు.

"పోనీ నీవేమైనా అన్నావా?"

మళ్ళీ అదే ఊహించాడు.

"గారి సోకిన వాడు ఇలాగే పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తాడు... తాడు కట్టిస్తే బాగుంటుందేమో."

ఇటువంటి కబుర్లు తానూ విన్నాడు... కాని తన భార్యకి గాలి సోకింది... తాడు వేయిస్తున్నాడు—ఈ భావన ఇరుకుగా వుంది; భరించరానిదిగానూ వుంది; వికారంగానూ వుంది. కాని తండ్రి మాటను కాదనడమెలా?

సరసి ప్రవర్తన అతిగా వుంది. ఇంకా చెప్పాలంటే ఉన్మాదంగా వుంది.

'తన భార్యకి గారి సోకింది'—అన్న భావనను డైజెస్ట్ చేసుకోలేకున్నాడు.

కోపం— జుగుప్స— అసహాయత: అంతకు మించి తండ్రి

ముఖంలోకి చూడటానికి బెరుకు:

తండ్రి తనవాడిలా కాక పరాయివాడిలా కనిపిస్తున్నాడు.

నేలచూపులు చూస్తూ కూర్చున్నాడు.

ఆంజనేయులు మనోభావాల్ని చూపుల్తోనే చదివేసిన తండ్రి అన్నాడు: "బాధ పడకు బాబూ... తీరని కోరికలతో చనిపోయినవాళ్ళు దెయ్యాలై వచ్చి పట్టుకుంటారు— తమ కోర్కెల్ని ఈ విధంగా, పీరి ద్వారా తీర్చుకుంటారు."

...ఇద్దరి మధ్య కొద్ది సేపు మౌనం. చివరకు ఆ సైకెక్సుని బ్రేక్ చేస్తూ అన్నాడు- "దయ్యాలు... గాలి సోకడం... ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడా నమ్మమంటారా నాన్నగారూ..."

కొడుకు సమాధానాన్ని వెంటనే అవ్వనలేదు. అలాగని కావన లేదు కూడా... ఇద్దరి మధ్యా మాటలే కరువయినట్టు కూర్చుండిపోయారు. తండ్రికి ఎదురుగా అలా కూర్చోవడం ఆంజనేయులుకి ఇబ్బందిగా వుంది. కాని ఏదో మాట్లాడటానికి ఆయన పిలిస్తే, తాను అర్ధంతరంగా లేచిపోవడం బాగుండదు...అన్న ఆలోచనతో అలాగే కాలాన్ని మేస్తూ కూర్చున్నాడు కొడుకు.

మిడిమిడి జ్ఞానంతో ఏదేదో మాట్లాడుతున్న కొడుకుని అలాగే వది లేస్తే దేవు కోడలు జుత్తు విరబోసుకుని రోడ్డున పడుతుంది. నయినాకో నవ్వుల పాలవుతాం. ఎలాగోలా వీడికి నచ్చచెప్పాలి— అనుకున్నాడు. ఆ ప్రయత్నంలో ఆఖరి మాటగా అన్నాడు- "సాధారణంగా దెయ్యాలు- ఆడవాళ్ళు బతికున్నప్పుడే ఆవహిస్తాయి అంటారు. గాలి సోకింది అని నేను చెప్పింది తప్పు కావచ్చు; నీవు చెప్పిందే రైటు కావచ్చు. చివరగా నేను చెప్పింది కూడా చెవికి ఎక్కించుకో. నేను చెప్పింది కూడా అవునవడానికి ఆస్కారం వుందేమో ఆలోచించి చూడు..." అని చెప్పి, "నాకు కొద్దిగా బజార్లో పని వుంది. వెళ్లొస్తాను" అంటూ లేచి వెళ్ళాడు.

అంత రాత్రివేళ తండ్రికి బజార్లో పనేమిటి ? అని ఆంజనేయులు

ఆలోచించలేదు. ఆంజనేయులు ఆలోచిస్తున్నది మరొకటి :

* * *

కాలింగ్‌బెల్ మోతకు కాబోలు మెలకువ వచ్చింది. కళ్ళు తెరవ బోయాడు జయంత్. కాని రెప్పలు బరువెక్కినట్టు వెంటనే విచ్చుకోలేదు. తలంతా నాదుగా వుంది. మెదడులో సూదులు గుచ్చుతున్న బాధ.

మళ్ళీ కాలింగ్ బెల్ మోత వినిపించడంతో తప్పనిసరై కళ్ళు తెరిచాడు.

ఏం జరగకూడదో అక్కడ అది జరిగింది... ఏక చూడకూడదో అది అతడి కంట పడింది...

కార్పెట్ మీద కాళ్ళు చేతులు అస్తవ్యస్తంగా విసిరేసినట్టు పడి వుంది గాయత్రి– పూర్తి మగతతో మత్తుగా వుంది.

అంధకారంలా జుత్తు ఆమె మొహంమీద– ఏదో వాసన, స్టింకింగ్ స్మెల్–

కళ్ళను కమ్మిన కావరం ఒక్కసారిగా తొలగినట్టయింది– మొహం బొగ్గుపొడి చల్లినట్టయింది.

తన కలల అలల మీద తేలిపోయే గాయత్రి–

ఈ రోజున తాగి, వాంతి చేసుకుని– అక్కడే పడివుంది. అదీ సగ్నంగా :

జయంత్ వెన్ను వెంట సన్నటి జలదరింపు.

తన గాయత్రి–

ఎవరి కోసం తాను తపస్సు చేశాడో ఆ గాయత్రి–

వంటి మీద నూలుపోగయినా లేకుండా తాగి, వాంతి చేసుకుని, స్పృహ తప్పి పడివుంది–

ఆమె ఆ స్థితికి రావడానికి కారకులు ఎవరు?

తానే–

శవంలా పడి వున్న ఆమెను చూస్తూ తట్టుకోలేకపోయాడు. బావురు మన్నాడు.

మోకాళ్ళ మీదకు వంగాడు.

ఆమె పాదాల్ని తన రెండు చేతులతోనూ తాకాడు. అప్పటికీ ఆమెలో చలనం లేదు. ఆమె పాదాల మీద తల వాల్చాడు. అతడి మనసులోని మాలిన్యం కొద్దిగా కరిగి కన్నీరై ఆమె పాదాల్ని కడగనారంభించింది.

ఆ చల్లని స్పర్శకు– అతడు చెక్కుతున్న శిల్పానికి సుషుప్తావస్థలో నున్న ఆమె కొద్దిగా తేరుకుంది. కనుబొమ్మలు వణికిపడ్డాయి. కనురెప్పలు లేవడానికి ప్రయత్నిస్తూంది...

ఈ నేపథ్యంలో మరొక్కమారు బజర్ మ్రోగింది.

ఆమె పాదాల్ని చుట్టుకుని పడుకుని వున్న అభ్రష్టయోగి తపస్సు చెదిరిపోయింది. అసహనంగా కళ్ళు తెరిచాడు. ఆ సమయంలో వచ్చేది పాలవాడేనని తెలుసు. అందుకే తప్పనిసరై కౌగిలిని సడలించాడు. నెమ్మదిగా లేచాడు. గాయత్రి కళ్ళు తెరిచే ప్రయత్నం చేస్తూందని అర్థమవుతోంది. ఆ సమయంలో ఆమెని విడిచి వెళ్ళడానికి మనస్కరించకున్నా బజర్ మోత ఆపు చేయడానికయినా విధిగా లేవక తప్పలేదు.

తలుపు తెరిచే ప్రయత్నంలో నున్న అతడికి అప్పుడు హఠాత్తుగా స్ఫురణకొచ్చింది– తన ఒంటి మీద నూలుపోగయినా లేదని. వెంటనే తన తప్పు సరిదిద్దుకున్నాడు. టర్కీ టవలు చుట్టుకుని తలుపు తీశాడు. బయట గేటు తాళం వేసి వుండడంతో, గేటుబయటే నిల్చుని వున్నాడు పాలప్యాకెట్లు తెచ్చే వ్యక్తి. సాధారణంగా గూర్ఖా పాలప్యాకెట్లు తీసుకుంటాడు. ఆ సమయానికి గాయత్రి కూడా నిద్రలేస్తుంది. కాని ఈ రోజున పూర్తి భిన్నంగా జరిగింది.

జయంత్ ఒంటి మీదున్న టవలు చూసి మిశ్రివస్‌గా నవ్వుకున్నాడు పాలవాడు. కాని జయంత్ అతడ్ని పట్టించుకునే స్థితిలో లేడు.

పాల ప్యాకెట్లు తీసుకుని వెనుదిరిగాడు.

మెట్ల మీదగా హాలులోకి అడుగుపెట్టబోతున్న జయంత్– హాలు

మధ్య శిలా ప్రతిమలా నిలబడివున్న గాయత్రిని చూసి అప్రయత్నంగా ఆగిపోయాడు.

మునుపటి గాయత్రికి ఈ గాయత్రికి పోలిక లేదు.

ఈ గాయత్రి ముఖంలో జీవకళ లేదు. కళ్లు గాజు గోళీల్లా వున్నాయి. నాలుగు రోడ్ల కూడలిలో దుమ్ముకొట్టుకుపోయిన శిలా విగ్రహంలా వుంది. సగం కాలిన ఈత చెట్టులా ఆమె శరీరం మీద నుంచి పొగ స్మెల్ వస్తోంది

మాటలే మరచిపోయినట్టు– ఆలోచనా శక్తి కోల్పోయినట్టు– నిలవడానికి కూడా సత్తువ లేనట్టు నిలబడి వుందామె.

ఆమె ముఖంలో దైన్యం గూడు కట్టుకుని వుంది.

ఆ స్థితిలో ఆమెని చూడగానే తట్టుకోలేక పోయాడు జయంత్. 'గాయత్రీ' అంటూ రెండు అంగల్లో ఆమెను సమీపించాడు.

రాత్రంతా ఆమె ఏడుస్తుంటే అతడు ఆనందించాడు. ఇప్పుడు అతడు ఏడుస్తుంటే ఆమె కళ్ళప్పగించి చూస్తోంది.

ఆమె చూపుల్లో ఆనందం లేదు– విషాదం అంతకన్నా లేదు. రెంటికీ అతీతమైన భావమేదో వుంది.

"గాయత్రీ... నేను నిన్ను ఆరాధించాను. ప్రేమించాను. నీవు లేనిదే నేను బ్రతకలేను ఆ ఆనంద్ గాకి భార్య మాటలు నమ్మి అనవసరంగా నా మనసు పాడు చేసుకున్నాను. ఎప్పుడూ లేనిది రాత్రి తాగాను నీకూ తాగించాను. నావంటి పెధవలు ఈ భూమ్మీద వుంటారు. నిన్ను క్షమించమని అడిగే అర్హత కూడా నాకు లేదు గాయత్రీ..." అంటూ పక్కకు చూసినవాడికి సగం ఖాళీ అయిన స్కాచ్ బాటిల్ కనిపించింది.

"నో... నో... ఈ ఇల్లు ఒక దేవాలయం. ఈ పంటి ఇల్లాలు ఓ దేవత. నా వంటి రాక్షసులకు, ఇటువంటి విషానికి ఇక్కడ చోటు లేదు" అంటూ ఆ సీసాని తీసుకుని చేతి బలం కొద్దీ నేలకేసి కొట్టాడు. బాటిల్ భళ్ళున బద్దలయింది. అంతటితో ఆగలేదు. ఉన్మాదిలా, జారి

పోతున్న తువ్వాలుని ఎగదోపుకుంటూ వడివడిగా బయటకు నడిచాడు.

ఇంత జరుగుతున్నా గాయత్రి ఉలకనూ లేదు; పలకనూ లేదు. అసలికి ఆమె నిల్చున్న పొజిషన్‌లో కూడా తేడా లేదు. ఓ రబ్బరు బొమ్మలా నిలబడి వుంది.

కాని, ఎక్కుబెట్టి విడిచిన బాణంలా బయటకు చూసుకుపోయిన జయంత్ నేలకు కొట్టిన బంతిలా వెనుదిరిగి వచ్చాడు. ఈ తడవ జయంత్ భుజాన ఓ అట్టపెట్టె వుంది. దాని నిండా స్కాచ్ బాటిల్స్ వున్నాయి.

హాలులోకి వస్తూనే భుజాన వున్న అట్టపెట్టెని క్రిందకు విసిరేశాడు. ఆ పెట్టెలోని ఒక్కొక్క బాటిల్‌ని తీసి నేలకేసి పగులగొట్టాడు.

ఆ హాలంతా గాజు పెంకులతో నిండిపోయింది. హాలు కడిగితే తూము ద్వారా నీళ్ళు వచ్చినట్టు ఆ ఇంట్లో నుంచి స్కాచ్ బయటకు పారుతోంది.

సీసాలు ఫెటేలుమని పేలుతున్నా, విస్కీ చుక్కలు మీదకు చిందుతున్నా నిర్వికారంగా, అయోమయంగా చూస్తుండిపోయింది గాయత్రి.

అంత చిన్న వయసులోనే అకౌంట్సు జనరల్ స్థాయికి ఎదిగిన జయంత్-

ప్రాణం కంటే మిన్నగా తనని ప్రేమించిన జయంత్-

తాను పొగ తాగడు. తన గదిలో ఎవర్నీ పొగ తాగనివ్వడు. చివరకు తన గదిలో యాష్‌ట్రే కూడా వుంచని జయంత్-

ఈ రోజున తాగాడు. తాను తాగడమే కాదు. బలవంతాన భార్యతో కూడా తాగించాడు.

తాను నగ్నంగా నిలబడి ఆమెనూ నగ్నంగా నిలబెట్టాడు.

ఇదెలా జరిగింది?

ఇదంతా చేసింది జయంతా?

-అని గాయత్రి ఆలోచించడం లేదు. ఆమె ఆలోచించే స్థాయి ఎన్నడో దాటిపోయింది.

కళ్ళప్పగించి చూస్తోంది.

ఆమె ఏడ్చినా, తిట్టినా, తిరగబడినా, మరొకటి చేసినా అతడి పరిస్థితి పరోలా వుండేది. కాని ఆమె ఏమీ చేయడం లేదు. ఆమె మౌనం అతడ్ని పంచు కత్తిలా కోస్తోంది. కత్తి లేకుండా, రక్తం చిందకుండా అతడి గుండెను చిదుముతోంది.

ఆమె మౌనం అతడ్ని రంపంలా కోస్తోంది.

ఆ మౌనాన్ని- ఆ రంపపు కోతని భరించలేక పోయాడు. 'గాయత్రీ...' అంటూ ఆమెను రెండు చేతులతోనూ పెనవేసుకున్నాడు.

"పరమ పవిత్రమైన నీ శరీరాన్ని విస్కీతో అపవిత్రం చేశాను. ఏ చేతులతో నీ శరీరాన్ని అపవిత్రం చేశానో, నీ శరీరాన్ని శుద్ధి చేసిన తర్వాత ఆ చేతుల్ని విరగ్గొట్టుకుంటాను. పాలతో నీకు స్నానం చేయిస్తాను -తర్వాత తేనెతో స్నానం చేయిస్తాను రా గాయత్రీ, రా..." అంటూ ఆమె చేయి పట్టుకుని బాత్రూమ్ వైపు తీసుకెళ్ళబోయాడు. కాని ఆమె నిల్చున్నచోట నుంచి కదలకపోవడంతో ఆమెను రెండు చేతులతోనూ లేవనెత్తాడు. ఫిజికల్‌గా ఆమెని బాత్రూమ్‌లోకి మోసుకెళ్ళాడు.

అప్పటికీ గాయత్రి మౌన ముద్ర వీడలేదు. ట్రాన్స్‌లో వున్నట్టు వుంది. హాలులోకీ బాత్రూమ్‌లోకీ ఆమె పొజిషన్‌లో ఒకే ఒక మార్పు వచ్చింది. హాలులో నిలబడలేక నిల్చుని వున్న ఆమె బాత్రూమ్‌లో మార్బుల్ ఫ్లోరింగ్ మీద చతికిలబడింది. అంతే తేడా!

గాయత్రిని బాత్రూమ్‌లో కూర్చోబెట్టిన జయంత్ హాలులోకి వెళ్ళాడు. అతడు కొద్ది నిమిషాల క్రితమే పాలవాడి దగ్గర తీసుకున్న మిల్క్ ప్యాకెట్స్ తీసుకొచ్చాడు. చించి ఆమె నెత్తిన పోశాడు. ఆ తర్వాత తేనె తీసుకొచ్చాడు. ఆమె నెత్తిమీద వొలకపోయబోయాడు. కాని తేనె జుత్తుకి తగిలితే జుత్తు రంగు మారిపోతుందన్నభయంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. అప్పుడు అతడి దృష్టి బాత్రూమ్‌లోని చందనం మీద పడింది. బక్కెట్ నీళ్ళలో చందనపు పొడరు కలిపాడు. బక్కెట్

ఎత్తి ఆమె మీద పోశాడు. ఆ తర్వాత బాత్ టబ్ నిండా గోరువెచ్చని నీళ్ళు నింపి దానిలో పెర్‌ఫ్యూమ్ చల్లాడు. ఆమె తలకు షాంపూ పట్టించి బాత్ టబ్‌లో స్నానం చేయించాడు. చివరగా చంటి పిల్లను నీళ్ళ తొట్టిలో నుంచి బయటకు తీసినట్టు ఆమెను బయటకు తీశాడు. ఇస్త్రీ టవలుతో ఆమె వొంటి మీదున్న తడి అద్దాడు. ఆ తర్వాత ఆమె వొంటికి తువ్వాలు చుట్టి బయటకు తీసుకొచ్చాడు.

ఇంత జరుగుతున్నా గాయత్రి పెదవి కదపలేదు. మాటలతో గాని, చేతలతో గాని తన ఇష్టాఇష్టాలను తెలియజేయలేదు.

ఆమెలోని ఫీలింగ్స్ అన్నీ ఘనీభవించినట్టు– జరుగుతున్నదానికి ఓ సాక్షిలా మాత్రమే నిలబడి వుంది.

"గాయత్రీ... ప్లీజ్...నన్ను తిట్టు...కొట్టు, రక్కు. నీ ఇష్టం. ఏం చేసినా నాకు అంగీకారమే. కాని నీ మౌనాన్ని భరించలేను గాయత్రీ" అంటూ తటాలున వంగి ఆమె కాళ్ళు పట్టుకున్నాడు.

అప్పుడు గాని ఆమెలో కదలిక రాలేదు...

మాట్లాడలేదు. కాని వున్నచోట నుంచి కదిలింది. వార్డ్ రోబ్‌లోని డ్రెస్ తీసి వేసుకుంది.

ఆమెలో ఆ చిన్న కదలిక చాలు– అతడ్ని పులకింప చేయడానికి:

"గాయత్రీ... ఆనంద్ పట్ల అతడి భార్య పట్ల నాకు అసహ్యమేస్తూంది. ఈ మనుషుల్ని, ఈ పరిసరాల్ని భరించలేకున్నాను. ఓ నెల రోజులు ఆఫీసుకి శెలవు పెట్టి ఎక్కడికయినా వెళ్ళిపోదాం. లేకుంటే నాపై నాకే అహస్యమేసేలా వుంది. ఇప్పుడే ఆఫీసుకు వెళ్ళి శెలవు పెట్టి వస్తాను..."అంటూ ఆమె సమాధానం కోసమయినా ఎదురు చూడకుండా వడి వడిగా డ్రెస్ చేసుకుని బయల్దేరాడు.

జయంత్ కారు గేటు దాటిన చప్పుడు వినిపించిన తర్వాత గాని గాయత్రి ఈ లోకంలోకి రాలేదు.

హాలంతా కలియజూసింది. తాగిన నిషాలో కార్పెట్ పాడు చేసి వుంది. హాలంతా సీసా పెంకులు. కాలవ కట్టిన విస్కీ, చూడడానికి ఆ వాతవరణమంతా భయానకంగా వుంది. అక్కడ్నించి కదిలింది- నెమ్మదిగా బాత్రూమ్ వైపు వెళ్ళింది. ప్లాస్టిక్ మిల్క్ ప్యాకెట్స్... ఖాళీవి కనిపించాయి. చందనం సుద్దలు సుద్దలుగా బాత్రూమ్ అంతా పడి వుంది.

రాత్రంతా తామిద్దరూ నగ్నంగా... మృగాల్లా!

-ఇహ ఆపైన భరించలేకపోయింది.

తండ్రి గుర్తొచ్చాడు- తల్లి గుర్తొచ్చింది. బామ్మ గుర్తొచ్చింది.

అంతే :

కడలి తరంగం చెలియలి కట్టని దాటినట్టు మరొక్కమారు ఆమెలోని ఏడుపు పెల్లుబికింది. ఆ ఏడుపులోనే కన్నవారిని చూడాలన్న కోరిక పురుడు పోసుకుంది.

"నాన్నా... నేను మలినమయిపోయాను నాన్నా... నీ కూతురు బజారుదానిలా మందు కూడా తాగింది నాన్నా... అని ఏడ్చింది. అలా ఏడుస్తున్న కొద్దీ పొదరింటి వంటి తన కన్నవారింటికి వెళ్ళాలన్న కోరిక ఉధృతమయింది. ఆ కోరికను నిగ్రహించుకో లేకపోయింది. ఇంటికి తాళం వేసి అలాగే పుట్టింటికి బయల్దేరింది.

ఈలోపు మరో విచిత్రం జరిగింది-

ఆఫీసుకి వెళ్ళి శెలవు పెట్టి వద్దామని బయల్దేరిన జయంత్ తిన్నగా ఆఫీసుకి వెళ్ళలేదు; మామగారి ఆరోగ్యం గుర్తుకు రావడంతో రూటు మారింది. అత్తవారింటికి వెళ్ళాడు. మామగార్ని పరామర్శించాడు. ఈ మధ్య కాలంలో చాక్లెట్ దగ్గరకి వెళ్ళలేదని తెలుసుకుని తెగ బాధ పడిపోయాడు. బలవంతాన బయల్దేరదీశాడు. ఆఫీసు ఎగ్గొట్టి, తాను దగ్గర వుండి మామగారికి బ్లడ్ షుగర్- యూరిన్ షుగర్- బి.పి. వగైరా టెస్టులన్నీ చేయించాడు. డాక్టరు ప్రిస్క్రైబ్ చేసిన మందులతోపాటు డాక్టర్

చెప్పకుండానే ఫ్రూట్స్-బ్రెడ్ వగైరా కొనుగోలు చేశాడు. తానే స్వయంగా డ్రైవ్ చేస్తూ సొంత కార్లో మామగార్ని వారి ఇంటికి తీసికెళ్ళాడు.

సొంత కొడుకు కన్నా ఎంతో ప్రేమగా- ఆర్తిగా దగ్గర వుండి అన్ని జాగ్రత్తలూ తీసుకున్న అల్లుడ్ని చూసి అత్తగారు, మావగారే కాదు- బామ్మగారు కూడా కళ్ళొత్తుకుంది. అటువంటివాడు గాయత్రికి భర్తగా దొరకడం తమ అదృష్టం అనుకున్నారు.

అదిగో ఇంటిల్లపాదీ అటువంటి హేపీ మూడ్‌లో వుండగా ఇంటి ముందు కిషా దిగింది గాయత్రి.

కిషా దిగిన గాయత్రిని చూడగానే కూర్చున్న చోటు నుంచి ఒక్క ఉదుటున లేచాడు జయంత్. "గాయత్రీ... నీవు కిషాలో వచ్చావా?" ఇదీ అతడు అడిగిన తొలి ప్రశ్న.

ఈ ప్రశ్నకు గాయత్రి నుంచి సమాధానం రాలేదు గాని జయంత్ నోటి నుంచి రెండవ ప్రశ్న బుల్లెట్‌లా దూసుకొచ్చింది. "నీవు కిషాలో రావడం ఎవరైన చూశారా?" అని.

అప్పటికీ ఆమె జవాబు ఇవ్వలేదు. అతడి మాటలు వినిపించుకోనట్టు ఇంట్లోకి దారి తీసింది.

"గాయత్రీ- ఈయన నీకు జన్మనిచ్చిన తండ్రి కావచ్చు. కాని నాకు పిల్లనిచ్చిన మావగారు. అంతకు మించి ద్విజుడు. నిత్యం గాయత్రీ మంత్ర జపంతో జన్మను పునీతం చేసుకున్న ఈ మహానుభావుడి కాళ్ళు కడిగిన నీళ్ళని తాగినా మనకి మరో జన్మ వుండదు. ఇంతటి గొప్ప వ్యక్తికి ఒక్కసారి ప్రదక్షిణం చేస్తే నవగ్రహాలకు ప్రదక్షిణం చేసినట్టే లెక్క. ఇటువంటి వేద వేదాంగ పండితుడ్ని నిద్ర లేవగానే చూసే అవకాశం ఏ కొందరికో దక్కుతుంది. అందుకే రెండు చేతులూ జోడించి ఈ మహానుభావుడ్ని ప్రార్థిస్తున్నాను- నా ఇంట వుండి నా జన్మను పావనం చేయమని. ఇందుకు నీకేమైనా అభ్యంతరమా గాయత్రీ..." కొరడాతో కొట్టినట్టు చివ్వున వెనుదిరిగి చూసింది గాయత్రి...

ఆ చూపుకే శక్తి వుంటే అక్కడ వున్న జయంత్‌తో పాటు ఆ ఇల్లు కూడా భగ్గున మండి పోయేది.

ఏమిటి... ఏమిటి ఈ మనిషి మార్లాడేది? ఇంటి దగ్గర అంత హడావుడి చేసి- వీడ్చిన వ్యక్తి ఇక్కడ ఇడేమిటి? తన తండ్రిని తన ఇంట్లో పెట్టుకోవడానికి తనకి అభ్యంతరమేమిటి? మానసికంగా కృంగి పోయి ప్రశాంతత కోసం తాను ఇక్కడికి వస్తే- ఇక్కడ జరుగుతున్న డేమిటి? నిజమే- తల్లీ తండ్రీ బామ్మ తన దగ్గరే వుంటే, రాత్రి అంత గొడవ జరగకపోను గదా! అన్న ఆలోచన వచ్చింది. అంతలో 'పొర పాటున ఈయన వారి ముందు కూడా అంత గొడవ చేస్తే? తన తండ్రి బతుకుతాడా? తన బామ్మ తట్టుకోగలదా?' అన్న అనుమానమూ వచ్చింది.

దానితో వెంటనే మొదటి అభిప్రాయాన్ని తుంచేసుకుంది. జయంత్ ముఖంలోకి చూడలేని దానిలా గది తలుపుల్ని భళ్ళున మూసేసింది.

ఆ మాత్రం అవకాశం చాలు - జయంత్‌కి!

"గాయత్రీ, ప్లీజ్... తలుపులు తెరువు-" అంటూ హడావుడి చేశాడు.

అతడి కంగారు చూసి మిగిలినవారు కూడా కంగారు పడ్డారు.

"ఏమండీ... మీరైనా చెప్పండి- గాయత్రిని ఏ అఘాయిత్యం చేసుకోవద్దని చెప్పండి. అన్నీ ఆమె ఇష్ట ప్రకారమే జరుగు తాయని చెప్పండి... మీకు దణ్ణం పెడతాను. తొందరగా చెప్పండి. లేకుంటే నా గాయత్రి నాకు దక్కదు సార్..." చిన్న పిల్లవానిలా విలవిలలాడ సాగాడు జయంత్.

ఆ ఇంట్లోని ముగ్గురూ ముఖాముఖాలు చూసుకున్నారు.

చూపుల్తోనే వారు ఓ నిర్ణయానికి వచ్చారు. ఆ ముగ్గురిలో ముందుగా తేరుకున్నది గాయత్రి తండ్రి మాత్రమే. అతడు గొంతెత్తి అన్నాడు. "అమ్మా గాయత్రీ! ఈ ముసలి తండ్రి ఇంకా ఎక్కువ కాలం బ్రత

కడమ్మా. బతికిన నాలుగు రోజులూ ఈ ఇంటిని అంటి పెట్టుకుని ఉంటాడే గాని సొంత గడప దిగి పరాయి గడప ఎక్కడమ్మా... నీ ఆనందానికి నేను అడ్డురానమ్మా... నీ బ్యవ్వార్యాన్ని నేను భగ్నచేయనమ్మా"

-అలా అంటున్నప్పుడు ఆయన కంఠం వణికింది; ఎంతో గాంభీర్యంగా వుండే ఆయన కనుకొలకుల నుంచి కన్నీరు జలజలజారింది.

* * *

"లెనిన్ విగ్రహం వైపుగా వెళ్దాం" అన్నది సరసి, స్కూటరు బ్యాక్‌సీటు మీద కూర్చుంటూ. అప్పటికే స్కూటరు స్టార్టు చేశాడు ఆంజనేయులు. 'ఎందుకు?' అని అడగలేదు. అడిగితే ఏం తంటా వస్తుందోనని భయం.

స్కూటరు ఆఫీసు ప్రెమిసెస్ దాటింది. వెనుక సీటు మీదున్న సరసి ముందుసీటు మీదున్న ఆంజనేయులుకి ఒరుసుకుని కూర్చుంది.

చూసేవాడికి చాలా మామూలుగా కనిపిస్తుంది ఆమె కూర్చున్నతీరు. కాని ముందుసీటు మీదున్న వ్యక్తికి అర్థమవుతుంది, వెనుకసీటు మీదున్న వ్యక్తి చిలిపితనం.

గత కొద్ది రోజులుగా భార్య సుఖానికి దూరమయిన ఆంజనేయులుకి ఆ స్పర్శ పులకింతగా వుంది, అంతకుమించి ప్రొవోకింగ్‌గా వుంది. ఒకప్పుడు మరొకప్పుడైతే సడెన్ బ్రేక్ వేస్తూ మరొకటి చేస్తూ ఆమెకి రెస్పాన్స్ ఇచ్చేవాడు, కాని ఈమధ్య తామిద్దరిలో రావు చేసుకున్న కొత్త వాతావరణంలో ఆ సాహసం చేయలేకపోయాడు.

స్కూటర్ లెనిన్ విగ్రహం దాటి వెళ్ళిన తర్వాతగానీ బ్రేక్ వేయలేకపోయాడు. భార్య తనను అక్కడికి ఎందుకు తీసుకువచ్చిందో అర్థం కాలేదు సాలోచనగా చూస్తూ ఓరగా స్కూటర్ స్టాండు వేశాడు.

ఆమె ఇదేమీ గమనించనిదానిలా పర్సుతీసి ఓ అయిదురూపాయలు అతడి చేతిలో పెట్టింది. మల్లెపూలు తీసుకురమ్మనమని చెప్పింది. "ఆ మాత్రం అయిదు రూపాయలు నాదగ్గర లేవా" అడిగాడు ఆమెను.

"మనుష్యుల దగ్గర డబ్బుండగానే సరిపోదు. భార్య మనసెరిగి ఎప్పుడు ఎలా ఖర్చుపెట్టాలో తెలుసుకోవాలి. మళ్ళీ చర్చ మొదలవు తుందని గ్రహించి నెమ్మదిగా మల్లెపూల కొట్టువైపు దారితీశాడు. అయిదు రూపాయలిచ్చి మల్లెపూలు ఇవ్వమని అడిగాడు. మాల లేక విడిపూలా అని కొట్టువాడు అడిగాడు. ఆ ప్రశ్నకు ఏమని చెప్పాలా అని ఆంజనేయులు ఆలోచించేలోపే అతని వెనకనుంచి వచ్చింది సమాధానం. రెండు రూపా యల దండ యిచ్చి మిగిలిన మూడు రూపాయలకు విడిపూలు ఇమ్మంది సరసి.

కొట్టువాడు చకచకా పూలు పొట్లాంకట్టి ఇచ్చాడు. అక్కడ్నించి నేరుగా డిపార్టుమెంటల్ స్టోర్స్‌వైపు దారితీస్తుండగా సరసిని గుడ్డిగా అనుస రించాడు ఆంజనేయులు. అగరొత్తులు, సాంబ్రాణి, వగైరా... వగైరా... ఎందుకు కొన్నదీ ఆ రాత్రికిగాని ఆంజనేయులుకి అర్థం కాలేదు. ఇస్త్రీ మడత విప్పిన బిన్నీ బ్లాంకెట్స్ మంచంమీద దర్శనమిచ్చాయి. మంచం మీద విడిపూలు మామూలే. తలారా స్నానంచేసి సాంబ్రాణి పొగ వేసి నట్టుంది. ఓ మధురమైన పరిమళం ఆమె తలలోంచి ఆమె వొంటిమీద నుంచి వీస్తోంది. జడలో తురిమిన రెండు మూరల మల్లెల మాల ఆంజ నేయులు వైపు మత్తుగా జారుతోంది. అగరొత్తులు కొద్దిగా కరిగిపోయి ఇక ఆలస్యం ఎందుకు అన్నట్టుగా చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో గది తలుపు గడియ పెట్టాడు ఆంజనేయులు. అంతే గోదావరి పొంగినట్టుగా ఆమె చీరచెంగు అతనిని కప్పేసింది.

ఫౌంటెన్‌లా రక్తం విరజిమ్మినట్టు గుండెలోని రక్తం ఒక్కమారుగా చెక్కిలిపై ప్రవేశించింది. తమకాన్ని ఆపుకోవటం తనవల్ల కానట్టు ఒక్క సారిగా మొదలు నరికిన చెట్టులా ఆమె సరసన ఒరిగిపోయాడు. మగ్గిన ద్రాక్ష గుత్తిని అందుకున్నట్టు ఆర్తిగా అతని పెదవులను అందుకుంది సరసి.

అతడిలో ఆమె– ఆమెలో అతడు కరిగి మరిగి ఆవిరై చివరకు

తాదాత్మ్యం చెందారు. ఇద్దరూ ఓడిపోయిన సైనికుల్లా చెరో వైపుకి విడిపోయారు.

అలా విడిపోయిన ఇద్దరిలో ముందుగా తేరుకున్నది ఆంజనేయులు. మూసిన కళ్ళ వెనుక ఎన్నో బాసలు గుర్తుకుతెచ్చుకుంటున్నట్టు పడుకుని వున్న ఆమె ఆ క్షణాన– దేని గురించి ఆలోచించడం లేదని అతడికి తెలియదు. అయితే ఆంజనేయులు ఆలోచిస్తున్నది వేరొకటి. ఇంతగా తనకు సహకరించిన ఈమె ఇంతకాలం డెప్యూం పట్టినట్టు– ఉన్మాదిగా ఎందుకు ప్రవర్తించింది" అని మాత్రమే.

* * *

ఆడదాన్ని అర్థం చేసుకోలేకపోతే మగవాడి తప్పు. సరసి వలె చాలామంది స్త్రీలు వున్మాదినుల్లా ప్రవర్తించటానికి కారణం ప్రిమెన్ స్ట్రువల్ సిండ్రోమ్, మాతృత్వాన్ని వరంగా పొందిని స్త్రీ ఈ శాపాన్ని కూడా మౌనంగా భరిస్తూంది.

* * *

శరీరం మాంసపు కండరాల ముద్ద కాదు;

అది ఒక శత తంత్రుల వీణ.

ఒక చూపు చాలు; ఓ స్పర్శ చాలు, మనిషిని ఓ కుదుపు కుదిపేయడానికి—మనసులో ప్రకంపనాలు ప్రారంభమవటానికి.

ఆఫీసుకి బయల్దేరింది–సరసి–కనకాంబరం రంగు దేవతాంబరంలో.

స్కూటరు స్టార్టు చేసి ఆమె కోసమే ఎదురుచూస్తున్న ఆంజనేయుల్ని ఆమె చనుకట్టు, పవిట కప్పని పొట్టా, బొడ్డూ ఉక్కిరిబిక్కిరి చేశాయి. తమకంతో కసురెప్పలు బరువెక్కాయి. అయినా తననితాను కంట్రోలు చేసుకుంటూ స్కూటరు గేరు మార్చాడు. అతడి వెనుకసీటు మీద ఆమె.

ఆమె చేయి అతడి భుజంమీద—ఆమె గుండెలు అతడి వీపుని ఒరుసుకుంటూ, రాసుకుంటూ!

అతడి కండచాలలో ఒణుకుడు ఆరంభమయింది; నరాలు మెలికలు తిరగడం ప్రారంభించాయి.

గాలికి ఆమె ముంగురులు చెదిరి అతడ్ని సుతారంగా తాకుతున్నాయి.

ఆమె చూపులు కనిపించడంలేదు; మాటలు వినిపించడం లేదు; చేష్టలు ఆగిపోయాయి... కాని గతరాత్రి తాలూకు ఆమె కావలింతలు, ముద్దుల కితకితలు అతడ్ని మండిస్తున్నాయి.

ఎలా ఆఫీసుకి చేరాడో అతడికే తెలియదు.

సరసి దిగటానికిగాను స్కూటరు ఆపుచేయకుండానే న్యూట్రల్ లోకి తీసుకొచ్చాడు.

"సాయంత్రం ఓ గంట పర్మిషన్ తీసుకుంటాను...మీరూ తొందరగా పని పూర్తిచేసుకోండి" అతడికి మాత్రమే వినిపించేలా అన్నది సరసి. అలా అంటున్నప్పుడు ఆమె మాటల్లో వింత విద్యుత్తులాంటి ప్రసార కంపన. ఏదో విద్యుత్తరంగాల సముద్ర కెరటం తనని తనలోకి గుంజేసినట్లు అనిపిస్తోంది.

"అలాగే..." అన్నట్లుగా పెదాలతో, కళ్ళతో సూచించాడు—సన్నగా, సవ్వడిలేని నవ్వులోంచి.

ఆమె కళ్ళనిండా తృప్తి—కొత్త తృప్తి!

స్కూటరు స్టాండులో పార్కుచేసి తిరిగివస్తున్న ఆంజనేయులు అనుకున్నాడు— 'ఏమిటో ఈ మనిషి, ప్రతి నెలా ఓ వారంరోజులు కాల్చుకుతింటుంది. మిగిలిన మూడు వారాలు స్వర్గం చూపిస్తోంది' అని!

అలా తనలో తాను మాట్లాడుకుంటూ వెళ్తున్నవాడల్లా, "ఆంజనేయులుగారూ..." అన్న పిలుపుతో ఉలికిపడి చూశాడు. ఎదురుగా రజిత... రెండేసి మెట్లు ఒకటిగా ఎక్కుతూ!

"నిన్న మీకోసం కబురుపంపాను...పెందరాడే వెళ్ళినట్లున్నారు"

పరుగులాంటి నడకతో ఆమెను అందుకోవడానికి ప్రయత్నిస్తూ "అవునండీ, మా మిసెస్ షాపింగ్‌పని పెట్టుకుంది. మీ పర్మిషన్ తీసుకుని వెళ్దామనుకున్నాను. కాని కుదరలేదండీ... ఉదయం రాగానే చెబుదామనుకుంటూ వుండగా మీరే అడిగారు" అపాలజిటిక్‌గా అన్నాడు.

"పని వుండి వెళ్తే తప్పు లేదు. కాని పని తొందరలో స్టేట్‌మెంట్స్ తప్పుగా తయారు చేయగూడదు కదా!"

తన వల్ల విషయమై తొలి దిమ్మ్... గమనిస్తూనే వున్నాడు. అప్పటికే వారు మెల్లెక్కి ఫస్ట్ ఫ్లోర్ చేరుకున్నారు.

"సీటులోకి వెళ్ళిన తర్వాత నిన్నటి స్టేట్‌మెంట్స్ మరోసారి వెరిఫై చేయండి" అంటూ తన రూమ్ వైపు దారితీసింది.

'సరసి వున్నచోట వుండదు... సాయంత్రం నాలుగయిందో లేదో మల్లెపూలు— ఘోమ్ బెడ్ రంధి పట్టుకుంది. ఆ గొడవలో ఏ స్టేట్‌మెంట్ చూసి ఏమనుకున్నానో ఏమో...' ఆఫీసు పనిలో జరిగిన పొరపాటుకి పెళ్ళాన్ని తిట్టుకుంటూ వెళ్ళి ముందుగా అటెండెన్సు రిజిస్టరులో సంతకం చేశాడు. ఆ తర్వాత ప్రాయను తెరిచాడు— హ్యాసుని పిలిచి క్రితం రోజు స్టేట్‌మెంట్స్ తెప్పించాడు.

రజిత రెడ్ పెన్‌తో కొన్ని స్టేట్‌మెంట్స్ మీద క్వొశ్చను మార్కులు పెట్టింది.ఆస్టేట్‌మెంట్స్ చూడగానే ఆంజనేయులి గుండెలు కుమటపడ్డాయి- ఆనందంతో ముఖం విప్పారింది.

అతడు అంతగా రిలీఫ్ పొందడానికి కారణం—ఆ స్టేట్‌మెంట్స్ జయంత్ నుంచి వచ్చినవి. సాధారణంగా తన డిపార్ట్‌మెంట్ నుంచి డిస్పాచ్ అయ్యే ప్రతి కాగితాన్ని జయంత్ వ్యక్తి గతంగా చూస్తాడు. తాను చూసినట్టుగా సంతకం చేయవలసిన అవసరం లేకున్నా పొట్టి సంతం పెడతాడు. అలా జయంత్ సంతకంతో ఓ కాగితం బయటకు వస్తే మిగిలిన ఏ డిపార్ట్‌మెంట్‌లోను, ఏ ఒక్కరూ క్రాస్ చెక్ చేయరు.

గుడ్డిగా సంతకం చేసి ఫార్వర్డ్ చేస్తారు. అటువంటిది ఈ రోజున ఇలా...

"గురూ, జయంత్‌గారు పంపిన స్టేట్‌మెంట్స్ పేద రజితగారు ఎర్ర సిరా గుర్తు పెట్టారు. ఏం చేయమంటావ్?" అని పక్క సీటులో వున్న సుబ్బారావు సలహా అడిగాడు ఆంజనేయులు.

"కంప్యూటరయినా అప్పుడప్పుడూ ఎర్రర్ చూపిస్తుందేమోగాని జయంత్‌గారి దగ్గర ఆ పొరపాటు రాదని ఆమె రిమార్క్ క్రింద గ్రీన్ పెన్‌తో అడ్డంగా రాసేసి సంతకం పెట్టియ్యి."

'ఇప్పుడు మొగుడూ, పెళ్ళాం ఒకచోట పనిచేస్తున్నాం; అప్పుడు చెరోచోట ఉద్యోగం చేయాల్సి వస్తుంది' అంటూ ఆ స్టేట్‌మెంట్స్ తీసుకుని రజిత దగ్గరకు బయల్దేరాడు. ఆంజనేయులు వెళ్ళిన సమయానికి కల్చరల్ సెక్రటరీ కూడా అయిన రజిత చాలా బిజీగా వుంది. కల్చరల్ యాక్టివిటీస్ విషయమై డిస్కషన్‌లో వుంది.

ఆమె పరిస్థితినిగ్గమనించకుండా స్టేట్‌మెంట్స్ ఆమె ముందుంచాడు ఆంజనేయులు.

ఆ సమయంలో అందరి ముందూ ఆ విషయం డిస్కస్ చేయడం ఇష్టం లేనిదానిలా "ఒక్క రెండు నిమిషాలు వెయిట్ చేయగలరా..." అని అడిగింది.

ఆ అడగడంలో అభ్యర్థింపు లేదు; ఒబ్లయిజింగ్‌గా మాట్లాడినా, వాయిస్ మాడ్యులేషన్ డిక్టేటింగ్‌గా వుంది.

"అలాగే మేడమ్..." అంటూ వినయంగా ఓ వారగా నిల్చున్నాడు.

మరో అయిదు నిమిషాలలో మిగతావార్ని పంపించేసి డ్రాయరు సొరుగులోంచి కాలిక్యులేటర్ బయటకు తీసింది. విషయం అర్థం చేసుకున్న ఆంజనేయులు స్టేట్‌మెంట్స్ తీసికెళ్ళి ఆమె ముందుంచాడు.

ఫిగర్స్ వెరిఫై చేసుకున్న రజిత ఒకే ఒక మాట అన్నది— "ఓల్డ్ స్టేట్‌మెంట్స్ కూడా ఓసారి తీసుకురండి" అని.

హుటాహుటిన గత పది రోజుల తాలూకు స్టేట్‌మెంట్స్ ఆమె టేబుల్ మీదకు వెళ్ళాయి.

అన్ని స్టేట్‌మెంట్స్‌ని ఆమె మరోమారు చెక్ చేసింది.

ఆమె గుర్తించింది ఒక్కటే— గత వారం రోజులుగా వస్తున్న స్టేట్‌మెంట్స్‌లో ఫిగర్స్ మేలీ కావడం లేదు. అంతకు మించి, జయంత్ పెడుతున్న ఇనీషియల్స్ అన్నీ ఒకేలా వుండటం లేదు.

'సమ్‌థింగ్ రాంగ్...' అనుకున్నది.

ఫేక్ట్స్‌కి... ఫిగర్స్‌కి ఏ వ్యక్తి అథెంటిక్ అనుకున్నారో, ఆ వ్యక్తే చిన్న చిన్న పొరపాట్లు కూడా చేస్తున్నాడు.

ఇటీజ్ ది మేటర్ ఆఫ్ క్రెడిబిలిటీ ఆఫ్ యూన్ ఆఫీసర్...

అందుకే ఆంజనేయులుతో వివరాలేమీ మాట్లాడలేదు.

"మళ్ళీ కబురంపుతాను..." అని చెప్పి పంపింది.

ఆంజనేయులు వెళ్ళిపోగానే, ఇంటర్ కమ్‌లో జయంత్‌ని కాంటాక్ట్ చేసింది— రెండు నిమిషాల అపాయింట్‌మెంట్ కోసం. వెంటనే అనుమతి లభించింది. స్టేట్‌మెంట్స్ తీస్కుని చొరవగా అతడి చాంబర్‌లోకి వెళ్ళిన రజిత దిగ్భ్రాంతిగా చూస్తుండిపోయింది.

జయంత్ గదిలో యాష్ ట్రే అనేది కనిపించదు— గోడకి THANK YOU FOR NOT SMOKING అన్న స్టిక్కర్ మాత్రమే దర్శనమిస్తుంది. అటువంటి జయంత్ చాంబర్ ఇప్పుడు పొగతో నిండి వుంది.

జయంత్ అయితే సరేసరి...

అతడి బుగ్గల్లోని పాల మెరుపు విచిత్రంగా అదృశ్యమయింది.

కాంతులీనే ఆ కళ్ళు గాజు గోళీల్లా జీవం లేకుండా చూస్తున్నాయి.

అతడి తల, జుత్తు, ఒంటి మీదున్న షర్టునలగగా చూసినవారెవరూ ఇప్పటి వరకూ ఆ ఆఫీసులో లేరు. కాని ఈ రోజున అతడ్ని ఆ స్థితిలో చూస్తోంది రజిత.

మనిషి కూడా బాగా చిక్కినట్లున్నాడు.

అతడి చూపుల్లో... నవ్వులో స్ఫురించే మమత, ప్రేమలాలిత్యం, ఆత్మీయత, ఆదరణ ఇప్పుడు మచ్చుకయినా కనిపించడం లేదు.

అతడి పెదవులు ప్రకంపనలా వొణుకుతున్నాయి.

అతడ్ని ఆ స్థితిలో చూసి—

తాను చూస్తున్నది జయంత్ అవునా అన్న అనుమానం రాగా—

సుషుప్తిలాంటి స్థితిలో రజిత—

ఆ ఆలోచనల అల్లికలో చేష్టలుడిగిన రజిత–

"యస్ మేడమ్..." ఆమె ముఖంలోకి చూపు గుచ్చి మరీ ప్రశ్నించాడు జయంత్.

"ఈ స్టేట్‌మెంట్స్ మీరు చూసే సంతకం పెట్టారా?" తన చేతిలోని స్టేట్‌మెంట్స్ అతడి ముందున్న టేబుల్ మీద పరుస్తూ అడిగింది.

"ఇప్పుడెందుకు వచ్చింది వీటి అవసరం?"

"ఈ స్టేట్‌మెంట్స్‌లో తప్పులున్నాయి. మీ సంతకం చూసి ఎవరికి వారు వెరిఫై చేయకుండా పాస్ చేస్తున్నారు..."

ఆ మాటలు వింటూనే అతడి కళ్ళనీలం విరగడం ప్రారంభించింది యెర్రగా.

రజిత ఏదో అనబోయి ఆగింది, కనురెప్పలు వాల్చి.

"నా స్టేట్‌మెంట్‌లో తప్పులు..." తనలో తాను అనుకుంటున్నట్టే పైకి అన్నాడు.

"సీ మేడమ్... అయామ్ ది అకౌంట్స్ జనరల్ ఇన్ దిస్ ప్రెమిసెస్... స్టేట్‌మెంట్స్ తయారు చేయడం, సంతకాలు పెట్టడం క్లార్క్‌ల డ్యూటీ. నేను ఓ పెట్టీ క్లార్క్‌ని పెట్టుకోవడి వుండవచ్చు. అంత మాత్రాన..." గడ్డకట్టిన కోపం రెప్పల కింద కరగడం ప్రారంభించింది.

తటాలున తలెత్తింది రజిత— ఏదో మహా కెరటం వువ్వెత్తుగా లేచి మీద పడుతున్నట్లు గానూ, దాని నుంచి తప్పుకోవాలనిపించినట్లు

గానూ తలెత్తినట్లుంది— ఆమె తలెత్తిన తీరు :

"నువు అకౌంట్సు జనరల్‌వే...అయితే ఇంతకాలం ఓ క్లార్క్‌లా ఎందుకు సంతకాలు పెట్టావ్?" అని అడగవచ్చు. కాని అడగడం లేదు- ఇది ఆఫీసు; తాను ఆఫీసు వ్యవహారాలు మాట్లాడుతోంది. కాని జయంత్:

తన పెళ్ళి విషయం మాట్లాడుతున్నాడు— ఓ క్లార్క్‌ని పెళ్ళాడిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాడు.

సమ్ వేర్ సమ్‌థింగ్ ఈజ్ రాంగ్...

ఇప్పుడు ఏం మాట్లాడినా మనిషిని రెచ్చగొట్టడమే అవుతుంది.

— ఆమెలోని వివేకం, సంస్కారం, సమయస్ఫూర్తి మిళిత మయ్యాయి.

"అయామ్ సారీ..." అని చెప్పి తటాలున వెనుదిరిగి దివ్యాన బయటకు దూసుకొచ్చింది.

ఆ సమయంలో ఆ విషయాన్ని అంతకన్నా పొడిగిస్తే వ్యవహారం బెడిసికొడుతుందని గ్రహించిం దామె. అప్రయత్నంగా గాయత్రి ఆమె స్మృతి పథంలో మెదిలింది. 'గాయ్... ఏం చేస్తుందో ఏమో, చూసి చాలా రోజులయింది' అనుకున్నది.

—రజిత ఏ గాయత్రి గురించి ఆలోచిస్తూ వెళ్తున్నదో ఆ గాయత్రి ఆ సమయంలో చాలా చిత్రాతి చిత్రమయిన పరిస్థితిలో వుంది, తన ఇంట్లోనే:

కనురెప్పలు విప్పింది — అతి కష్టం మీద:

కళ్ళ రెప్పలు అంటుకుపోయిన ఫీలింగ్. అంతకు మించి తల మీద సమ్మెట పోటు. తలంతా నాదుగా వుంది. పూర్తిగా ఎదిగిన అవయవాల చుట్టూ చుట్టుకున్న చర్మం ఇంకా జ్ఞానాన్ని కోల్పోలేదు. కాని అవయవాలు స్వాధీనం తప్పాయి. మొహం మంచు ముద్దలా మారింది. బ్రాసియర లేని బ్లౌజు నుంచి తొణికే స్తనాలు, చెదిరిన చీర, విడిపోయిన జుత్తు, ఏమీ తోచకుండా చేస్తున్న నిశ్శబ్దం:

తానెక్కడ వున్నదీ తెలుసుకోవడానికి— ఆ చీకటిలో పరిసరాల్ని పోల్చుకోడానికి అయిదు నిమిషాలు పట్టింది.

తాను తన ఇంట్లోనే— కార్పెట్ మీద పడి వుంది.

తాను కార్పెట్ మీదకు ఎలా వచ్చింది? — అని ఆలోచించడం ప్రారంభించింది. అప్పుడు గుర్తొచ్చిందామెకు. ఉదయం తాను, జయంత్ బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నారు. అలవాటు ప్రకారం ఇద్దరికీ ఫ్రూట్ జ్యూస్ టేబుల్ మీద వుంచింది. కాని జయంత్ తనకి బోర్న్‌విటా కావాలని ఆడగడంతో తాను బోర్న్‌విటా కలిపి తీసుకొచ్చింది.

జయంత్ బోర్న్‌విటా తీసుకున్నాడు; తాను ఫ్రూట్ జ్యూస్ తీసుకున్నది.

'ఫ్రూట్ జ్యూస్‌లో ఏదో కలిసి వుంటుంది. అందుకే కళ్ళు తిరిగి పడిపోయాను. ఇంకా నయం — ఆయన కూడా ఫ్రూట్ జ్యూస్ తాగి వుంటే ఆయనా పడిపోయి వుండేవారు' అనుకున్నది.

అంతేగాని, ఫ్రూట్ జ్యూస్ తాగిన ఎంతసేపటికి నేను పడిపోయాను — నేను పడిపోయిన తర్వాత జయంత్ ఆఫీసుకి వెళ్ళాడా? లేక ఆఫీసుకి వెళ్ళిన తర్వాత తాను పడిపోయిందా? — అని ఆలోచించలేదామె. అంత మాత్రం కూడా ఆలోచించలేని చిన్న ప్రపంచం ఆమెది.

నెమ్మదిగా లేచింది. ముందుగా రైటేసింది. ఆ తర్వాత చీర సర్దుకుంది — ఆపైన జుత్తు సవరించుకుంది. అప్పుడు వెళ్ళి తలుపు తీయబోయింది.

తలుపు బయట తాళం వేసి వుండటంతో తలుపులు తెరచుకోలేదు.

'ఈయన బయట తాళం వేసుకుని వెళ్ళినట్లున్నారు ... అదే మంచిదయిందిలే. లేకుంటే నేను ఒళ్ళు తెలియకుండా పడివున్నప్పుడు ఏ కొంగన్నా పడి ఇల్లంతా ఖాళీ చేసేవాడు...' అనుకున్నది.

వేడివేడి కాఫీ తాగాలనిపించింది. అప్రయత్నంగా వాల్‌క్లాక్ వైపు చూసింది. జయంత్ ఆఫీసునుంచి తిరిగొచ్చే వేళయింది. 'ఇద్దరికీ ఒకే

సారి పెడతాను' అనుకుంటూ సోఫాలో జారగిలబడి కూర్చుంది. మళ్ళీ మగతలోకి జారిపోయింది.

ఇప్పుడే విచిత్రమయిన సంఘటన ఒకటి జరిగింది.

ఆఫీసులో జయంత్ విపరీత ధోరణికి కొంత ... గాయత్రిని చూడాలన్న కోరికతో మరికొంత రజిత వచ్చింది. ఇంటి బయట తాళం వేసి వుండటంతో గాయత్రి పుట్టింటికి వెళ్ళి వుంటుంది — అన్న ఉడ్డేశంతో వెనుదిరిగింది. అంతకు మించి రజిత కూడా ఆలోచించలేదు. తెకుంటే గాయత్రిని తప్పక కలిసి వుండేది.

గాయత్రి జీవితం అందమయిన మలుపు తిరిగి వుంటేది.

అలా ఎంతసేపుందో ఆమెకే తెలియదు. తలుపు తాళం తీసిన చప్పుడు — గుమ్మం తలుపులు తెరుచుకున్న శబ్దానికి ఈ లోకానికి వచ్చింది.

ఎదురుగా ద్వారం ఫ్రేము కట్టినట్టు జయంత్ — చేతిలో బ్రీఫ్ కేసుతో!

అతడి ముఖం చూస్తే అర్థమవుతుంది—ఆమెను ఆ స్థితిలో చూసి ఎంతటి షాక్‌కి లోనయింది!

"గాయత్రీ... నువు...నువ్వు ఇంట్లోనే వున్నావా?" నమ్మశక్యం కానట్టు చూస్తూ అడిగాడు "నీవు లోపల వుండగానే బయట తాళం... ఇదెలా సాధ్యం?" మళ్ళీ తానే అడిగాడు.

అతడి మాటలు వింటూనే ముఖాన చన్నీళ్ళు చల్లినట్లు ఉలిక్కి పడింది గాయత్రి.

ముఖద్వారం నుంచి నెమ్మదిగా లోపలికి వస్తున్న జయంత్ నడక మర్చిపోయినవానిలా ఆగిపోయి చూస్తుండిపోయాడు. అతడి చూపులు ఎక్కడ ఆగిపోయాయో అక్కడికే వెళ్ళి గుచ్చుకున్నాయి గాయత్రి చూపులు.

సోఫాకి ప్రక్కన వున్న యాష్‌ట్రేలో మోర్ సిగరెట్ ఒకటి

కొసకంటా కాలుతూనే వుంది.

ఆ సిగరెట్ పీకని చేతిలోకి తీసుకున్నాడు. పరీక్షగా చూసి యాష్‌ట్రేలో పడేశాడు. కాని పెదవి కదిపి ఒక్క మాట కూడా మాట్లాడ లేదు.

కాలుతున్న సిగరెట్ పీకను చూడగానే గాయత్రి నుదుట చిరు చెమట్లు చోటుచేసుకున్నాయి. ఆమె గడ్డం మీద నుంచి చెమట చుక్క ఒకటి గుండె గుహలోకి జారిపడింది.

నిశ్శబ్దం గడ్డగట్టుకున్న ఆ ఇంట్లో గోడ గడియారం మాత్రం శబ్దీకరిస్తూంది. ఈ నేపథ్యంలో టెలిఫోను మోగింది. అనాలోచితంగా రిసీవర్ అందుకున్న జయంత్, అలవాటు ప్రకారం 'హలో...'అన్నాడు.

అవతలివైపు నుంచి రెస్పాన్స్ లేదు. కాని రిసీవర్ క్రెడిల్ చేసిన శబ్దం మాత్రం వినిపించింది.

మౌనంగా వెళ్ళి ఫోను దగ్గరగా సోఫాలో కూర్చున్నాడు. అదే సోఫాలో రెండవ కొసన గాయత్రి కూర్చునున్నది.

మరొక్కమారు ఫోను మోగడం...జయంత్ రిసీవ్ చేసుకోవడం, 'హలో' అనడం ఒకదాని వెంట మరొకటిగా చకచకా జరిగిపోయాయి.

మళ్ళీ మామూలే... అవతలి వ్యక్తి రెస్పాన్స్ ఇవ్వలేదు; ఫోను పెట్టేశాడు.

అప్పటికీ జయంత్ నోరు తెరచి ఒక్కమాటకూడా అనలేదు...

జరుగుతున్నదంతా ప్రేక్షకురాలిగా చూస్తుండిపోయింది గాయత్రి.

మరొక్కమారు ఫోన్ మోగింది.

ఈ పర్యాయం జయంత్ ఫోను తీయలేదు. "గాయత్రీ ఫోను చూడు..." అన్నాడు.

ఇది గాయత్రికి ఊహించని పరిణామం.

జయంత్ వుండగా తాను ఫోను మాట్లాడటమేమిటి? అన్నట్టుగా కూర్చున్నచోటే వుండిపోయింది.

"గాయత్రీ ఫోను చూడు..." జయంత్ గొంతుతో ఈ పర్యాయం కమాండ్ ప్రతిధ్వనించింది.

తత్తరపాటుగా లేచి వచ్చిన గాయత్రి ఫోను అందుకున్నది. "హలో ..." అన్నది.

ఆ సంభాషణని వినడానికి ప్రయత్నిస్తున్నాడు జయంత్.

"మీకు ఎవరు కావాలి?" — గాయత్రి గొంతు వణుకుతోంది. అవతరి వ్యక్తి ఏం సమాధానమిచ్చాడో జయంత్‌కి వినిపించలేదు. కాని గాయత్రి ఇచ్చిన సమాధానం మాత్రం వినిపించింది.

గాయత్రి ఇచ్చిన సమాధానం — "సారీ" రాంగ్ నెంబర్".

రాంగ్ నెంబరు అని చెప్పింది గాని రిసీవర్ క్రెడిల్ చేయలేదు గాయత్రి. అలాగే రిసీవర్ పట్టుకుని భర్తవైపు చూస్తోంది. ఏం చేయాలో తోచనప్పుడు — మెంటల్ బ్లైండ్‌నెస్ ఏర్పడినప్పుడు చూసే చూపులు అవే!

ఆమెకి నోటితో జవాబివ్వలేదు జయంత్. నెమ్మదిగా ఆమె చేతిలోని రిసీవర్ తీసుకుని హుక్ చేశాడు. కాని పెదవి కదివి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

ఆమె ఇంట్లో వుంది. కాని గుమ్మం బయట తాళం వేసి వుంది. ఎవరి పని ఇది? ఎలా సాధ్యం ఇది ?

తన ఇంట్లో కాలుతున్న సిగరెట్ పీక...

ఎవరు కాల్చారు ఆ సిగరెట్?

తన ఇంటికి ఫోను... రిసీవర్ ఎత్తితే టోన్‌కనెక్టు చేస్తున్నారు. కాని గాయత్రితో మాట్లాడారు.

రాంగ్ నెంబర్ — అని చెప్పి గాయత్రి ఫోను పెట్టేసింది.

తన ఇంట్లో... తనకి తెలియకుండా ఏదో జరుగుతున్నది. ఏం జరుగుతున్నది?

ఆ ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ వున్నా, ఇద్దరిలో ఏ ఒక్కరూ మాట్లాడటం లేదు. గోడ గడియారం శబ్దం మినహా మరేశబ్దమూ వినిపించడం లేదు.

తుఫాను రాబోయే ముందు సముద్రం కూడా ప్రశాంతంగా వుంటుంది.

తన గుండె చేస్తున్న శబ్దం తనకే వినివిస్తున్న నేపథ్యంలో జయంత్ ఏదో ఒకటి మాట్లాడితే బాగుణ్ణు అన్నట్టుగా చూసింది గాయత్రి.

తాను ఇంట్లో వుండగానే బయట తాళం పెట్టారు.

తాను ఇంట్లో వుండగానే ఎవరో పరాయి వ్యక్తి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. సిగరెట్ కూడా కాల్చాడు.

తన భర్త ఇంట్లో వుండగానే ఎవరో ఫోను చేస్తున్నారు. ఎవరు చేస్తున్నారు ఇదంతా? -అని ఆలోచించడం లేదు గాయత్రి. ఏమీ మాట్లాడకుండా కూర్చున్న భర్త మౌనం ఆమెని భిద్రం చేస్తోంది. భర్త ఏదయినా మాట్లాడితే బాగుణ్ణు- అని ఆరాటపడుతోంది.

అప్పుడు తలెత్తాడు జయంత్.

గాయత్రి గుండెలు గుభిల్లుమన్నాయి- చింత నిప్పుల్లా జయంత్ కళ్ళు.

ఆమె ముఖంలోకి చూడడం ఇష్టంలేని వాడిలా కిటికీ దగ్గరకు వెళ్ళి పీపైపు చూస్తుండిపోయాడు.

ఈ హఠాత్పరిణామానికి గాయత్రి గొంతు, నాలుక పిడచకట్టుకు పోయాయి. మొహంలోని రక్తమంతా ఇంకిపోయి తెల్లగా పాలిపోయినట్టయింది.

తెరలు తెరలుగా - కడుపులోంచి లోపల్లోపలి నుంచి సముద్రపు నురగలా పొంగి పొరలుతున్న కోపాన్ని అదుపు చేసుకోవడానికి అతడెంతగా ప్రయత్నిస్తున్నదీ బిగిసిన అతడి దవడ ఎముకని చూస్తే అర్థమవుతుంది.

హృదయపథ లోతుల్లో నుంచి తన్నుకొస్తున్న దుఃఖానికి నిస్సహాయపు శారీరక రోదనకి కనుదెప్పలు అడ్డుపెట్టి ఓడిపోయింది. కన్నీటి బిందువులు ఒకటి కొకటి ధారగా కనుదెప్ప కొననుంచి జారి నేల మీద పడి చిట్లిపోతున్నాయి. ఆ కన్నీటికే నోరుంటే– ఆ కన్నీరే మాట్లాడగలిగితే– మళ్ళీ జన్మంటూ వుంటే ఆడదాని కంట్లో మాత్రం వుండనని మొరపెట్టుకునేది.

అప్పుడు చికాలున వెనుదిరిగాడు. ఆమె దగ్గరగా వచ్చాడు. ఆమె కళ్ళలోకి గుచ్చి గుచ్చి చూస్తూ అడిగాడు– "ఈ సిగరెట్ నేనే తాగావు కదూ" అని.

మొదట్లో అతడు అడిగిన ప్రశ్న ఆమెకి అర్థంకాలేదు. అర్థమయిన తర్వాత ఆమె మొహంలో మారిన రంగు మారకుండా రకరకాల రంగులు మారాయి.

అదురుతున్న ముక్కు పుటాలు అతడి ఆవేశాన్ని తెలియజేస్తే మండుతున్న కళ్ళు అతని క్రోధాన్ని తెలియజేస్తున్నాయి.

"చెప్పు గాయత్రీ... ఒక్క మాట చెప్పు..." అంటూ ఆవేశంగా కుడి చేతితో ఆమె పీక పట్టుకున్నాడు.

నోట్లో సీళ్ళు పోస్తే గొంతులో దిగనిస్తాయా– అన్నట్టు పచ్చగా మెరిసిపోతున్న ఆమె గొంతు చుట్టూ అగ్నిని చిమ్ముతున్న వేయి నాల్కల సర్పంలా అతడి చేతి వేళ్ళు గాయత్రికి ఊపిరాడకుండా వుంది.

హాహాకరిస్తూనే చీత్కరించుకుంటూ అంతలోనే ఆమె పీక విడిచి పెట్టాడు– అతడు పట్టుకున్న మేర చేతివేళ్ళ గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఆమె ఏడ్చి ఏడ్చి వుండటాన కళ్ళు ఉబ్బి ఎర్రబారి అనారు పూలకి మల్లే తోస్తున్నాయి.

అతడి ఆవేశం అంతలోనే నిస్సహాయతగా దుఃఖమయి–ఏడుపుగా మారి ఉధృతం అయి ఉబికి ఉబికి వచ్చింది. ఏడుపు గొంతుతోనే

అన్నాడు. "చెప్పు గాయత్రీ, ఒక్క మాట చెప్పు. నేనే ఆ సిగరెట్ తాగానని ఒక్కమాట చెప్పు..." అని:

తాను సిగరెట్ తాగిందా?— అంత ఏడుపులోనూ ఆమెకి నవ్వొచ్చింది.

కాని నవ్వు పెదవి దాటి రాలేదు.

"గాయత్రీ, నీవు సిగరెట్ తాగానని చెబితే ఈ భూమిమీద నా కన్నా సంతోషించే వ్యక్తి మరొకరు వుండరు. ఎందుకంటే— ఈ సిగరెట్ నీవు తాగని పక్షంలో ఎవరో పరాయి వ్యక్తి నేను లేనప్పుడు నాభార్య ఒంటరిగా వుండడం చూసినా ఇంట్లోకి అతడు ప్రవేశించాడు. నా ఇంట్లో చాలా సేపు వున్నాడు. ఎంతసేపు వున్నాడంటే— కూర్చుని కూర్చుని అలసిపోయి రిలాక్సేషన్ కొరకు ఓ సిగరెట్ కొసకంటా కాల్చి మరీ వెళ్ళాడు. అతడు నా ఇంట్లోకి రావడం గాని, సిగరెట్ తాగడంగాని నా భార్యకు తెలియదు. ఆమె స్పృహ లేకుండా పడి వుంది. అతడేం చేశాడో తెలియని స్థితిలో వుంది. ఓ అపరి చితుడు—అందంగా పసిడి బొమ్మలా వున్న నిన్ను ఏమీ చేయలేదంటే నేనెలా నమ్మగలను? ఏదో జరిగింది. దానిని నీవు నాకు చెప్పడానికి సందేహిస్తున్నావు- అని నేను అనుమానించేలా వుంది ఇక్కడి వాతావరణం. ఇంకా చెప్పాలంటే—నీ శీలం మంట గరిసిపోయిందని నేను అనుకునేలా వుంది ఇక్కడి పరిస్థితి. చెప్పు గాయత్రీ—సిగరెట్ నేనే తాగానని ఒక్క మాట చెప్పు. ఎవడో వచ్చి నీ శీలాన్ని దోచుకోలేదన్న ఆశ నాలో చిగురింప జెయ్యి. ప్లీజ్ గాయత్రీ... నీ మౌనంతో నన్ను చిత్రవధ చేయకు గాయత్రీ..."

'నేనే సిగరెట్ తాగాను...'అని ఒక్కమాట అంటే, తన ఇంట్లోకి ఏ మగాడూ రాలేదు, తాను శీలం కోల్పోలేదు అని తన భర్త నమ్మేస్తాడు. కాకపోతే నిన్న రాత్రి విస్కీ తాగిన తను ఈ రోజున మరో కొత్త అలవాటు చేసుకుంది. ఈ రెంటిలో ఏది తక్కువ ప్రమాదకరమయింది?' అని ఆలోచించసాగింది.

శీలం పోగొట్టుకోవడం కన్నా, సిగరెట్ తాగాననడమే తక్కువ ప్రమాదకరంగా కనపడింది. భక్తీరకు సమాధానం చెప్పే విషయమై దాదాపుగా ఓ నిర్ణయానికి వచ్చింది. అప్పుడు... అప్పుడు ఆమెలోని వివేకం మేల్కొంది.

తాను చేస్తున్నదేమిటి ?

జయంత్ ఏదో అనుకుంటాడని భయపడి అతడ్ని మభ్యపెట్టటానికి ప్రయత్నిస్తోంది... తాను ఏది చెబితే అతడు అది నమ్ముతాడన్న అతడి బలహీనతతో తాను ఆడుకోబోతోంది... ఇంకా చెప్పాలంటే అతడ్ని మోసం చేస్తోంది.

నో... నో... తాను కంఠంలో ప్రాణం వుండగా తెలిసి తెలిసి అతడ్ని మోసం చేయతేదు... చేయని తప్పుని నెత్తిన వేసుకోలేదు.

— ఓ నిర్ణయానికి వచ్చింది గాయత్రి.

ఆమె నిర్ణయాన్ని ఆమె కళ్ళలోనే చదివేశాడు జయంత్.

"నో... గాయత్రీ...ఇంకేం చెప్పకు. నీవు చెప్పేది నేను వినలేను. విని భరించలేను" అంటూ ఒక్కసారిగా బావురుమన్నాడు.

జయంత్-తన భర్త

అంతకు మించి తన బాపి.

వీటన్నిటినీ మించి అతడు తన ఆరాధ్య దైవం...

ప్రతి వ్యక్తి తన ప్రాణాన్ని ప్రేమించినంతగా మరొకదానిని ప్రేమించలేరు; కాని తనకి తన ప్రాణం కన్నా జయంత్ ఎక్కువ.

అటువంటి జయంత్ ఏడుస్తున్నాడు...

అతడి కన్నీటిని చూసి చిగురుటాకులా కంపించిపోయింది.

ఆ క్షణాన అతడు బలవంతంగా తన ముక్కు మూసి నోట్లో విస్కీపోసిన విషయాన్ని మర్చి పోయింది-తనని బాత్రూమ్‌లో కూర్చో బెట్టి తన నెత్తిన పాలు, చందనం గుమ్మరించిన విషయం మర్చిపోయింది. ఆనంద్‌కి తనకి అక్రమ సంబంధం వుందన్న అనుమానంతో ప్రశ్నలతో

వేధించిన సంగతి మర్చిపోయింది- కొద్ది క్షణాల క్రితం ఈ సిగరెట్ తాగింది సీవేకటూ అని గుచ్చిగుచ్చి అడిగిన విషయాన్ని కూడా మర్చి పోయింది.

కర్మ సిద్ధాంతం నరనరాన జీర్ణించుకుపోయిన ఈ దేశపు ఆడదాని బలహీనత అది.

ఆమె బలహీనత మీద గురి చూసి దెబ్బ కొట్టాడు జయంత్.

"ఏమండీ..." అంటూ ఒక్క అడుగు ముందుకేసింది. రెండో అడుగు తీసి వేసేంతలో "నో...నో... రాకు" అంటూ సుడిగాలిలా గుమ్మం దగ్గరకు పరుగెత్తాడు. ఉన్మాదిలా ముఖ ద్వారం మూసేశాడు. కిటికీలన్ని గడియపెట్టి ఇంట్లోని లైట్లన్నీ వేశాడు. అప్పుడు ఆమె దగ్గరి కొచ్చాడు. వస్తూనే ఒంటిమీదున్న షర్టుతీసి చేతి సత్తువకొద్దీ ఓ మూలకి విసిరేశాడు.

ట్యూబులైటు కాంతిలో పాలిష్ పెట్టిన ఎర్రచందనంలా మెరిసి పోతున్నాడు జయంత్. పల్చటి ట్రాన్స్ పెరెంట్ చర్మమా అనిపించేలా వున్న ఆ చర్మం క్రింద నీలం రంగులో నరాలు! వయసులో వున్న ఏ ఆడపిల్లనయినా సమ్మోహనపరిచే శరీర సౌష్టవం.

అయితే గాయత్రి ఇవేమీ గమనించే స్థితిలో లేదు. ఆ కోపంలో ఏ అమాయిశ్యం చేసుకుంటాడోనని అతడి గురించే ఆలోచిస్తోందిగాని తన గురించి ఆలోచించడం లేదు. ఈ దేశపు సగటు స్త్రీ మనస్తత్వం అంతే!! తనతో దెబ్బలాడి ఇంట్లో నుంచి వెళ్ళిన భర్త భోజనం వేళకు తిరిగి రాక పోతే ఎక్కడున్నాడో- ఏమన్నా తిన్నాడో లేదోనని ఆలోచిస్తుందేగాని అకారణంగా తనతో తగవు పెంచుకొన్న విషయాన్ని, అనరాని మాటలు అన్నాడని మర్చిపోతుంది. ఈ దేశంలోని కోట్లాది సగటు ఆడ వాళ్ళలో గాయత్రి ఒకతి అంతే!!

"గాయత్రీ..." అంటూ ప్యాంటుకి వున్న బెల్టు బయటకు తీశాడు. టూరు మీద జపాన్ వెళ్ళినప్పుడు కొన్న బెల్టు అది ..ఆ బెల్టుకి మధ్యలో

అక్కడక్కడ మెటల్ రింగ్స్ వున్నాయి.

అంతటితో ఆగిపోలేదు జయంత్. తన ఒంటి మీదున్న ప్యాంటు కూడా తీసేశాడు. కేవలం అండర్ వేర్‌తో మిగిలిపోయాడు.

"గాయత్రీ... బలహీనతలున్న వ్యక్తిని క్షమించగూడదంటారు. నా బలహీనతకు నాకు నేనే ప్రాయశ్చితం చేసుకోదలిచాను..." అన్నాడు.

గాయత్రికి అర్థమయింది- ఇప్పుడు ఆ బెల్టుతో తనని సత్కరించ బోతున్నాడని!

గుడ్లప్పగించి చూస్తుండిపోయింది.

"గాయత్రీ...ఐ లవ్ యూ గాయత్రీ.. నీవు నా దానివి కాదు అన్న భావనని నేను భరించలేను గాయత్రీ... నీవు లేనిదే ఒక్క క్షణం కూడా బ్రతకలేను గాయాత్రీ... నాకు అన్యాయం చేయకు..." అని వెక్కి వెక్కి ఏడుస్తున్నవాడల్లా హఠత్తుగా ఆగిపోయాడు. మళ్ళీ మాట్లాడడం ప్రారంభించాడు.

"చూశావా గాయత్రీ...నీ జయంత్ ఎంత బలహీను... చూశావాడో అకౌంట్సు జనరల్ జయంత్ మానసికంగా ఎంతటి దుర్బలుడో చూశావా? ఓ ఆడదానికి ఎంతగా బాపిసో చూశావా...మిలటరీలో అయితే ఇటువంటి దుర్బలుడ్ని కాల్చి చంపుతారు. కానీ నేను సివిలియన్‌ని...అయినా నాకూ శిక్ష పడవలసిందే...తీసుకో ఈ బెల్టు తీసుకో...నా బలహీనతకు నన్ను శిక్షించు. ఆ తృప్తినయినా నాకు మిగుల్చు" అంటూ బెల్టు ఆమె చేతికి ఇవ్వబోయాడు.

ఈ హఠాత్పరిణామానికి గాయత్రి ఎంతటి షాక్‌కి లోనయిందంటే, అతడు చెబుతున్న దేమీ ఆమెకి వినిపించడం లేదు. నిద్రలో నడిచే మనిషిలా అలాగే గుడ్లప్పగించి చూస్తుండిపోయింది.

"అవున్లే గాయత్రీ... మీ నాన్న పెద్ద పూజారి... మీ అమ్మ నిత్యం తులసిపూజ చేసిగాని పచ్చినీళ్ళనా ముట్టదు. మీ అమ్మగారు నెలకు ఇరవై రోజులు ఉపవాసం వుంటారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన

నీవు భర్తని బెల్టుతో కొట్టగలవా? రంకు నేర్చిన నీవు నన్ను బెల్టుతో కొట్టగలవు. కాని ఆ పని చేయవు. ఎందుకంటే– ఇంకా పాపం మూట గట్టుకోవడం నీకు ఇష్టం వుండదు. అందుకని" అని ఆమె ముఖంలోకి చూశాడు– ఆమె సమాధానం కోసం!

తన కళ్ళ ముందు ఇంత జరుగుతున్నా, అతడంతగా గొంతు చించుకుంటున్నా నిర్వికారలగా చూస్తుండిపోయింది గాయత్రి.

"సరే... నా బలహీనతకి నాకు నేనే శిక్ష విధించుకుంటాను" అంటూ బెల్టుతో తనని తానే కొట్టుకోవడం ప్రారంభించాడు.

జడ అల్లినట్లు లెదర్‌తో అల్లిన బెల్టు–పై పెచ్చు మధ్య మధ్య మెటల్ రింగ్స్!

బెల్టు దెబ్బ తగిలిన మేరకు ఎరుపు రంగుతో గీత గీసినట్టు చారికలు. మెటల్ రింగ్ చర్మాన్ని తాకినచోట చర్మం లేచిపోయి రక్తం చిమ్ముతోంది.

భర్త ఒంటిమీద బెల్టు మోత; చర్మం మీద రక్తపు చారికలు– అప్పుడు గాని ఆమె తేరుకోలేదు. "ఏమండీ..." అని గావుకేక పెడుతూ చూకుడుగా ముందు కెళ్ళింది. అలా హఠాత్తుగా వెళ్ళడంతో అతడి ఒంటి మీద పడవలసిన బెల్టుదెబ్బ ఆమె మీద పడింది. ఆ దెబ్బ తగిలిన మేరకు జాకెట్ ఎరుపురంగులోకి మారింది. ఆమె నవనాడులూ కృంగిపోయాయి. అప్రయత్నంగా 'అమ్మా...' అన్నది. కళ్ళ వెంట నీళ్ళు బొటబొటా కారాయి.

జయంత్ చేతిలోని బెల్టు మరోమారు గాలిలోకి లేవలేదు. అతడి కళ్ళేకాదు ఒళ్ళు కూడా రక్తపు గడ్డలా మారింది.

"గాయత్రీ... నేను జీవితంలో చాలా పెద్ద పొరపాటు చేశాను. నేను నిన్ను నా ప్రాణం కన్నా మిన్నగా ప్రేమించాను. కాని నీవు నాకు ద్రోహం చేశావు. ఆ ద్రోహానికి నేను నిన్ను శిక్షించలేను. అందుకే నన్ను నేను శిక్షించుకుంటాను. అలా గయినా నాకు మనశ్శాంతి మిగులుతుంది. దయచేసి నన్ను ఆపకు" అంటూ మరో మారు బెల్టు పైకెత్తాడు.

గాలిలోకి లేచిన బెల్టు అతడి శరీరాన్ని తాకేలోపునే వేగంగా చేయి అడ్డం పెట్టింది గాయత్రి. ఆ లోలు బెల్టు అంతకు రెట్టింపు వేగంగా ఆమె చేతిని చుట్టుకుంది. కాలిన ఇనుప చువ్వసి పెళ్ళ మీద పెట్టినట్టు బెల్టు దెబ్బ నరాల్ని తోడేస్తున్నా ఛాతరు చేయనట్టు అన్నది గాయత్రి— "నా కళ్ళలోకి చూసి చెప్పండి. నిజంగా నేను చెడిపోయానని మీరు నమ్ముతున్నారా?" అని.

ఆమె ప్రశ్నకి జయంత్ సమాధానం ఇవ్వకపోవడంలో "నా వేలం మీద మీకు అనుమానం వుంటే ఒకే ఒకమాట చెప్పండి చాలు- ఈ క్షణమే నేను మా పుట్టింటికి వెళ్ళిపోతాను" అన్నది.

అప్పుడు నోరు విప్పాడు జయంత్- "ఎస్ గాయత్రీ, నీవు పది మందితో నా కళ్ళముందే తిరుగుతున్నా నిన్ను వదులుకోలేని దుర్బలుడ్ని. నా పిక్‌నెస్ ఏమిటో నాకు తెలుసుగనక నిన్ను నేను శిక్షించుకుంటున్నాను" అని.

అతడి సమాధానంతో కుప్పలా కూలిపోయింది గాయత్రి- భోరున ఏడుస్తూ. అతడి రెండు కాళ్ళనూ తన రెండు చేతులతో పెనవేస్తూ అన్నది "నన్ను నమ్మండి- నేను ఏ పాపమూ ఎరుగను. నా కోసం మీరు తాగుబోతుగా మారారు; పిచ్చివానిలా బెల్టుతో కొట్టుకుంటున్నారు. మిమ్మల్ని ఇలా నేను చూడలేనండీ... నన్ను నమ్మండి, అంతా పీడకలలా మర్చిపోండి"

"ఆ బాధ నీకు తెలియదు గాయత్రీ- ప్రేమించిన వాడికి తెలుస్తుంది- తన ప్రేయసి జీవితంలో మరో మగవాడున్నాడని తెలిసిన క్షణాన ఆ క్షోభ భరించలేక, ఆమెను మర్చిపోలేక అతడు అనుభవించే చిత్రవధని మాటలలో పెట్టలేను; అక్షరాలలో పొదగలేను."

"మీదంతా భ్రమ."

"అంటే నా ఎదురుగా ఎవరో అజ్ఞాత వ్యక్తి చేసిన ఫోను భ్రమా?

యాష్ ట్రేలో కనిపించిన సిగరెట్ భ్రమా? ఈ రెండూ భ్రమలయితే చెప్పు- నేను భ్రమలో బతుకుతున్నానని ఒప్పుకుంటాను. నీవు భ్రమ- నీ ప్రేమ భ్రమ- నీతో నా పెళ్ళి ఓ భ్రమ అని అంగీకరిస్తాను."

"ప్లీజ్ అలా అనకండి- నేను వినలేను. మీరు ఇలాగే మాట్లాడుతుంటే విన్నవాళ్ళు ఏమనుకుంటారు? మీరు ఎంతగా మారిపోయారో ఒక్కసారి అద్దంలోకి చూసుకోండి- ఎలా వున్నారో"

"ఎలా వున్నాను? పిచ్చోడిలా వున్నానా?"

"..."

"అవును గాయత్రీ! నేను ప్రేమ పిచ్చోడ్ని. పిచ్చివాళ్ళని ఏం చేస్తారో తెలుసా? కాళ్ళు చేతులూ కట్టేస్తారు... అప్పటికీ గొడవ చేస్తే కొడతారు" అని అంటున్న వాడల్లా అంతలోనే ఏదో గుర్తు కొచ్చిన వాడిలా "నేను ప్రేమ పిచ్చివాణ్ణి. నన్ను కట్టేసి కొట్టాలి. అప్పుడు గాని ప్రేమ, దోమ అని ఊరేగే నాలాటి వాళ్ళకి బుద్ధి రాదు..." అని అంటూ వెళ్ళి బయట తడి దుస్తులు ఆరేయడానికి కట్టిన ప్లాస్టిక్ వైరు తీసుకొచ్చాడు. "కట్టు... నన్ను ఈ వైరుతో కట్టిపడెయ్" అని గాయత్రిని ఆజ్ఞాపించాడు. కాని ఆమె ఏడ్వటం మినహా, వున్న చోటు నుంచి కదలకపోవడంతో ఇలా అన్నాడు- "గాయత్రీ! నీవు నన్ను ఇప్పుడు ఈ వైరుతో కట్టెయ్యకపోతే నేను వంట గదిలోకి వెళ్ళి తలుపేసుకుంటాను. ఆ పైన గ్యాస్ అంతా వదులుతాను. ఆ తర్వాత ఓ అగ్గిపుల్ల వెలిగిస్తాను. నీకు అంగీకారమేనా?"

అంత ఏడుపులోనూ అతడి మాటలు ఆమెను మరింత కలవర పెట్టాయి. తాను శీలవతిని కానని అతను నమ్ముతున్నాడు. ఆ కోపంలో ఏదైనా చేయవచ్చు- అన్న అనుమానం కలిగింది. కాళ్ళతో కట్టేస్తే బెల్టుతో కొట్టుకోకుండానయినా వుంటాడన్న ఆశ ఒకటి చిగురించింది. అందుకే తటాలున లేచి అతడి కాళ్ళని, చేతుల్ని ప్లాస్టిక్ వైరుతో కట్టేసింది.

అతడి కళ్ళు ఆనందంతో మెరిశాయి- ఆ ఆనందం కూడా పైశాచి

కానందం! అప్పుడు అన్నాడు "గాయత్రీ, నా బెల్టు అందుకో..." అని!

అతడు తనని ఏమి అడగబోతున్నాడో– తర్వాత ఏం జరగ బోతుందో ఆమెకి అర్థమయింది. అందుకే "నో...నో... నా వల్లకాదు. నేను చావనయినా చస్తానుగాని బెల్టుతో మిమ్మల్ని కొట్టలేను" అని కన్నీరు మున్నీరుగా ఏడ్వసాగింది.

ఆమె ఏడుస్తుంటే నవ్వుకున్నాడు జయంత్– మనసారా నవ్వు కున్నాడు.

"రా గాయత్రీ... నా కట్లు విప్పు" అన్నాడు.

అతడి గొంతులోని మార్దవానికి ఆమె కళ్ళలో ఆనందం తొంగి జూసింది. అతడి మాటల్ని నమ్మింది– అతడ్ని నమ్మింది. అందుకే అతడి కట్లు ఊడదీసింది.

పులి వుంటే అడవిలో వుండాలి, లేదా బోనులో వుండాలి. మను షుల మధ్య విడిచిపెడితే ఎలా?

ఆ పొరపాటే జరిగింది.

గాయత్రి కట్లు విప్పిందో లేదో ఉన్మాదిలా ఒక్కసారి లేచి నేల మీదున్న బెల్టుని తీసుకున్నాడు. ఆ బెల్టుతో కొట్టుకోవడం ప్రారంభించాడు.

క్షణకాలం పాటు ఈ హఠాత్పరిణామానికి దిమ్మెరపోయిన గాయత్రి అంతలోనే తేరుకుంది. ఒక్క ఉదుటున వెళ్ళి జయంత్‌ని కౌగిలించుకుంది.

జయంత్ చేతిలోని బెల్టు ఆగలేదు.

గాయత్రికి నిలువెల్లా బెల్టు దెబ్బలే !!

ఆ దెబ్బలు భరించలేక అలాగే కుప్పలా కూలిపోయింది.

ఆ తర్వాత ఏం జరిగిందో ఆమెకి తెలియదు.

ఆ తర్వాత జరిగిన అతి ముఖ్యమయిన పరిణామం– క్యాలెండరులో డేటు మారింది!

అంతేగాక తాను సోఫాలో పడుకుని వున్నట్టు గమనించింది.

ఒళ్ళంతా ఒకచే తీపులు. జాకెట్ రక్తపు కంపు కొడుతోంది. జ్వరం వచ్చిందని ఆమెకి అర్థమయింది. అలాగే నెమ్మదిగా లేచి కూర్చుంది. అప్రయత్నంగా తలతిప్పిన గాయత్రి అదిరిపడింది. యాష్‌ట్రేలో పొగలు గక్కుతున్న సిగరెట్ పీక.

అప్పుడు వినిపించిందామెకు టప్‌మన్న శబ్దం- టేప్ రికార్డరు నుంచి.

ఆమెకి అర్థమయింది– టేప్ అగిపోయిందని.

వణుకుతున్న చేతితో టేప్‌ని రివైండ్ చేసి 'ప్లే' నొక్కింది. టేప్ తిరుగుతోంది నిశ్శబ్దంగా. ఆ నిశ్శబ్దంలోంచి కొద్దిసేపటికి శబ్దం వినిపించింది. భూకంపం వచ్చినట్టు– కాళ్ళ క్రింద వున్న భూమి కంపించినట్టు– గాయత్రి కుప్పలా కూలిపోయింది. ఆ టేప్ ఇంకా తిరుగుతూనే వుంది.

* * *

"ఏమిటి శుభవార్త చెబుతానన్నావ్" నవసిని అడిగాడు ఆంజనేయులు.

"మీకు తెలిసిన గైనకాలజిస్ట్ ఎవరన్నా వున్నారా?"

"ఇప్పుడు గైనకాలజిస్ట్ అవసరం ఏమొచ్చింది?"

"ఇవాళ్టినుంచి గైనకాలజిస్ట్‌తో చాలా అవసరముంది."

విషయం అర్థమయింది– ఆనందంతో ఆంజనేయులు పొంగిపోయాడు. "నిజమా?" అని అడిగాడు తమకంతో.

'అవును' అన్నట్టుగా తలూపింది.

"మా నాన్న తాతయ్య కాబోతున్నాడు" పలవరించినట్టుగా అనుకున్నాడు ఆంజనేయులు.

* * *

మనసుకి వాకిలి కళ్ళే అయితే ఆ క్షణాన టపటపా కొట్టుకున్న కనురెప్పల కదలికల్ని బట్టి ఆ టేప్ రికార్డర్‌లోని క్యాసెట్ ఆమెలో ఎంతటి సంచలనాన్ని రేపిందీ గ్రహించవచ్చు.

ఆమె ముఖంలో హఠాత్తుగా రక్తప్రసరణ ఆగిపోయినట్టు ముఖం తంగేడు వనంలా మారింది.

భయంకరమయిన నిశ్శబ్దం. దానికి తోడు ఒంటరితనం–ఉక్కిరి బిక్కిరి అవుతూంది.

అమె గుండె చప్పుడు అమెకే వినిపిస్తోంది.

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఆమెనే భయపెడుతున్నాయి.

తెగిన మర్లై చెండు పగుపడినట్లుగా సోఫాలో కుప్పకూలిపోయింది.

తెల్లని నుదుటి మీద చల్లని ముంగురులు–ఫ్యాను గాలికి ఊగుతూ.

పెదవులు భయం వల్లనో, బలహీనత వల్లనో సన్నగా అదురుతున్నాయి.

కంటి మీదికి వాలిపోతున్న ఆల్బిప్పల్లాంటి రెప్పల్ని తెరచి చూడడానికి విఫలయత్నం చేస్తోంది.

ఆ రెప్పల వెనుక పేలిపోతున్న అగ్ని పర్వతాలు – ఉరకలు వేస్తున్న లావానదులు – మృత్యు భీకరమైన మృదంగాలు.

ఆవేశాన్ని మించిన ఉద్వేగం – ఉద్వేగాన్ని మించిన దుఃఖం.

ఆమె మనసులోని భావం మొహంలో ప్రతిబింబిస్తోంది. ఫ్యానుగాలి సానుభూతితో ఆమెని పలకరిస్తున్నట్టు శబ్దం చేస్తోంది.

ఆ క్షణంలో ఆమె అనుభవించిన కలవరపాటు మున్నెన్నడూ అనుభవించలేదు.

ఆ నిండు కుండ తొణికి కన్నీరవుతోంది. కాని రగులుతున్న కళ్ళలో పడి ఆ నీరు ఆవిరవుతోంది.

మనసు కల్లోల సాగరమే అయింది.

ఆంతర్యం వ్యధా క్షుభితమైపోయింది.

కాళ్ళ కింద భూమి బద్దలైపోతున్నట్టు పై నుంచి ఆకాశం ఛిన్నాభిన్నమై మీద పడుతున్నట్లే తోచింది.

క్రమక్రమంగా ఆమె హృదయం శూన్యమయింది.

ఒక్క దుఃఖం మాత్రమే మిగిలింది.

జీవితమంతా ఏడ్చినా, కళ్లు పోయేవరకు ఖేదించినా ఈ దుఃఖం చల్లారుతుందా?

శూన్య హృదయంతో అలాగే కూర్చుండిపోయింది.

సరిగ్గా అప్పుడే ఆమెకి మరొక విషయం గుర్తొచ్చింది– తమ ఇంటి దగ్గర కాపలా వుండవలసిన గూర్కా డ్యూటీకి రావడం లేదని, అంతేకాదు– ఇంట్లోని పనివాళ్ళు కూడా రావడం లేదని!

అంటే– ఈ ఇంట్లో ఏం జరిగినా ఆఖరికి మర్డర్ జరిగినా బయట ప్రపంచానికి తెలియదు!

ఈ ఆలోచన వచ్చిందే తడవు గుండె గొంతులోకి వచ్చింది. సోఫాలోనే స్పృహ తప్పి పడిపోయింది.

అలా ఎంతసేపు పడి వుందో ఆమెకే తెలియదు.

కళ్లు మేలుకునే కలలు కంటున్నట్టున్నాయి.

ఒకలాంటి మత్తు ఆవరించింది.

ఎవరో ఊయల ఊపుతున్నట్టు... జోలపాట పాడుతున్నట్టు...

మూసిన కనురెప్పల మీద ఎవరో ముద్దాడినట్టు మొహానికి మొహం దగ్గరగా చేర్చి, సన్నని ఎర్రని ఆ పెదవుల్ని గాఢంగా ముద్దాడుతున్నారు.

బలమైన రెండు చేతుల మధ్య ఆమె మొహం–

ఆ వ్యక్తి శ్వాస ఏదో తియ్యని వింత పరిమళంలా ఆమె మెదడుని మత్తిల చేస్తోంది...

ఆమె మెత్తటి గుండెల మీద మొఖాన్ని ఆర్తిగా– కాంక్షగా హత్తుకుంటూ, గుండె లోతులో కాంక్షగా– కోరికతో చుంబించాడు.

ఆమె నడుం ఒంపులో మొఖాన్ని గాఢంగా ఆనించి ఆ సౌందర్య పరిమళ ప్రవాహంలో ఆమెను ముంచి, మత్తురాలై – ఉన్మత్తురాలైపోయేలా చేశాడు.

ఆమె శరీరంలోని అణువణువూ విపరీతంగా చలించింది.

శరీరం మొత్తం ఒళ్ళు విరుచుకోబోతున్న మళ్లీ వలె మారింది.

ఆమె ఓ గొప్ప ట్రాన్స్‌లోకి మారింది.

ప్రేమ లోకాన్ని చుట్టి చుట్టి అలసి, సొలసి సొమ్మసిల్లింది.

పెన్నెల అద్దుకున్న పూరేకులా ఆ వ్యక్తి చేతులు ఆమెను అణువణువునా నిమురుతున్నాయి. పెదవులు తడి ముద్దులు పెడుతున్నాయి.

మనసు పొరల్లోంచి భావ పరంపర పెల్లుబుకుతోంది.

అరమోడ్పు కళ్ళతో జీవితాన్ని మొత్తాన్ని కలగంటోంది.

ఆ చేతులు తన వీపుని తాకినప్పుడు– గాయాల్ని స్పర్శించినప్పుడు కంట్లో నలక పడ్డట్టు, గాయం మీద కారం చల్లినట్టు బాధ పెడుతోంది. ఆ బాధతో కదిలితే ఎక్కడ ఆ కల చెదిరిపోతుందో అన్నట్టుగా అలాగే రెప్పలయినా తెరవకుండా పడుకుని వుంది. ఆ చేతులు తన ఒంటి మీద గాయాలకు బర్నాల్ రాస్తున్నట్టు... ఆ స్పర్శ ఓ పరిమళ ప్రవాహంలా చేతివేళ్ళ చివర కొసల్లోనించి పాకి ఆమె ఒంటిని శ్వాసింపించి– నిలువెల్లా కంపించి, ఒణికించి, మైమరపించి, సప్త స్వరాల్ని పలికిస్తూంది. శరీరం మొత్తాన్ని కదిపి, కుదిపి మైమరపులో ముంచేస్తూంది. మనసు సంద్రమై పొంగి ఆకాశాన్ని అంటుకుంటోంది.

గుండె గొంతులో కొట్టుకుంటోంది.

రీజనింగ్‌ని మనసు ముంగిటకు రానివ్వని మోహం, ఆవేశం మైకం. ఆమెను పూర్తిగా కమ్మేసింది.

ఆమె ఇంకా తాను కలగంటున్నాననే అనుకుంటోంది.

ఒకప్పుడు మరొకప్పుడు అయితే కలలో కూడా జయంత్‌నే ఊహించుకునేది. కాని– ఇప్పుడు కలలో కూడా అతడ్ని ఊహించుకోలేక పోతోంది.

అంతటి జుగుప్స, ఏహ్యభావం అతడంటే ఆమెకి.

అలాగని ఒకర్ని, వేరొకర్ని ఆ స్థానంలో ఊహించుకోలేక పోతోంది.

కళ్ళు మూసుకుంటే కమ్మని కల కంటోంది.

టప్ మని ఓ పెచ్చని నీటి చుక్క జారి ఆమె చెక్కిలి మీద పడి చిట్లింది.

అలా ఒకటికి రెండు... రెండుకి మూడు...

టప్ టప్ మని జారిపడుతున్న ఆ కన్నీటి బొట్లకు ఆమెను ఇప్పటి వరకూ ఆవరించి వున్న మైకం పూర్తిగా తొలగిపోయింది.

హృదయపు అంచుల్ని తాకి తుళ్ళుతోన్న ఆనందం తొణికింది.

కాని కళ్ళు తెరవలేదు.

ఎవరో వంగి తన పాదాలను ముద్దాడుతున్నారు- కన్నీటితో తన పాదాలను కడుగుతున్నారు.

నెమ్మదిగా కళ్ళు తెరిచింది.

నేలమీద-తన కాళ్ళ దగ్గర-తన కాళ్ళు ఒడిలో పెట్టుకుని కూర్చుని వున్నాడు జయంత్.

ఏడుస్తున్నాడు జయంత్.

ఇంతవరకూ తనని లాలించి, ముద్దులలో ముంచెత్తింది కూడా జయంత్ అని గుర్తించింది.

ఆమె గుండె వాగుకి గండిపడింది.

ఆమె గుండెల్లో పూర్వం లేని ఒక స్పందన...

ఆమె గుండె గుమ్మాల గాజు పూసల చాందినీలు సన్నగా కదుల్తున్న భావన...

"గాయత్రీ... ఐ లవ్ యూ" అంటున్నాడు జయంత్, ఆమె కాళ్ళ దగ్గర కూర్చుని పలవరిస్తున్నట్లుగా.

అతడి మాటలు మెత్తగా ఆమె గుండెల్లోకి జారాయి.

అతడు ఏడుస్తున్నాడు... వెక్కి వెక్కి... పశ్చాత్తాపపడ్తున్నట్లుగా.

మెల్ట్ అయిపోయింది గాయత్రి...

అప్పటివరకూ కలల అలల మీద తేలిపోయిన ఆమె మనసు మూలల్లో అతడి పట్ల జాలి, ప్రేమ, కరుణ చోటు చేసుకుంది.

అతడి మొహంలోకి చూసింది- అతడి మొహం మ్లానమై, చిన్న బోయి గుడ్డి దీపంలా వుంది.

ఆమెలోని విచక్షణ నశించింది. స్త్రీ సహజమైన ప్రేమ, కరుణ మేల్కొన్నాయి.

స్వచ్ఛమైన నీలినీరి తేటనీటి సరసులాంటి ఆమె కళ్ళల్లో సన్నని నీటిపొర తొంగిచూసింది; విచ్చుకోబోయే ఎర్ర గులాబీల్లా ముడుచుకున్న పెదవులతో అతడ్నే చూస్తోంది.

ఈ దేశంలో స్త్రీ సమస్యలకు చాలావరకు స్త్రీనే కారణం.

భర్త తాగుబోతు-తిరుగుబోతు-జూదరి అయి తనని హింసిస్తున్నా రాచి రంపాన పెడుతున్నా ఓర్పుగా భరిస్తుంది. ఎదురు తిరగడం ఆమెకి చేతకాదు. తన బ్రతుకు తాను బ్రతకగలనన్న నమ్మకం ఆమెకు లేదు. సమాజం అంటే ఆమెకు భయం. నలుగురూ తన గురించి ఏదో అనుకుంటారని ఆమెలో అలజడి... అందుకే భర్త తిట్టినా, తన శీలాన్ని శంకించినా, గుద్దులు గుద్దినా, తన ఒంటిపైదున్న నగలు ఒలుచుకు పోయినా 'కర్మ' అని సర్ది చెప్పుకుంటుంది.

అతడికి అవసరమొచ్చి నాలుగు కల్లబొల్లి కబుర్లు చెబితే చాలు- అన్నీ మర్చిపోతుంది- అతడ్నే నమ్మేస్తుంది. దగ్గరకు రానిస్తుంది; దాచుకున్నవన్నీ దోచుకుపోనిస్తుంది.

గాయత్రి ఈ విషయంలో అతీతురాలుకాదు- గంగిగోవులాంటిదే. తెల్లనివన్నీ పాలు .. నల్లనివన్నీ నీళ్ళు అని నమ్మే సగటు ఇల్లాలు. అంతే!!

ఇప్పుడు ఆమెకు భర్త తన శీలాన్ని శంకించిన విషయం గుర్తు రాలేదు.

బెల్టుతో కొట్టిన విషయంకూడా గుర్తులేదు.

క్యాసెట్ విషయం అసలే గుర్తులేదు.

ఒక్క ఉదుటున లేచింది.

"ఏమండీ... ఏమిటండీ ఇది" అంటూ అతడ్ని తన గుండెల మీదికి తీసుకుంది.

"లేదు గాయత్రీ... నేను చాలా దుర్మార్గుడ్ని... నీ ఒంటిమీద ఎన్ని దెబ్బలు వున్నాయో చూశావా..." అంటూ భోరున ఏడ్చేశాడు.

చెట్టంత మనిషి పసిపిల్లవానిలా ఏడుస్తుంటే విలవిల్లాడిపోయింది గాయత్రి.

పసివాణ్ణి ఏమార్చినట్టు జయంత్‌ని ఓదార్చసాగింది.

"లేదు గాయత్రీ... ఈ రెండు చేతులతోనే నా గాయత్రిని హింసించాను. ఈ చేతుల్ని నరికేయాలి గాయత్రీ..." ఉద్వేగంగా అన్నాడు జయంత్.

అతడి ఆవేశాన్ని-ఉన్మాదాన్ని చవిచూసిన ఆమె ఆ మాటలకు ఉలిక్కిపడింది; అంతపని చేస్తాడేమోనని, అందుకే సంభాషణని పక్కకు మళ్ళించే ఉద్దేశ్యంతో, "నా గురించే ఆలోచిస్తున్నారు గాని మీ ఒళ్ళు చూసుకున్నారా... ఎన్ని దెబ్బలు తగిలాయో" అంటూ బొరవగా అతడి ఒంటిమీదున్న షర్టు తీసేసింది.

బంగారు బిస్కట్‌మీద గోల్డ్‌స్మిత్ గీతలు పెట్టినట్టు అతడి ఒళ్ళంతా బెల్టు దెబ్బలే!

అతడి ఒళ్ళు చూసిన గాయత్రి కళ్ళలోపాతాళగంగ పెల్లుబికింది.

"ఏమిటండీ ఇదంతా-" అంటూ ప్యాంటు బెల్టు, బటన్స్‌కూడా తప్పించింది.

భార్యాభర్తలు ఇద్దరూ ఈ సీనులో వుండగా ఐయట గేటుచప్పుడు వినిపించింది.

లోపలికి వస్తున్న రజిత కనిపించింది.

ఆమె రాకను గమనించిన జయంత్ హడావిడిగా షర్టు వేసుకుని, ప్యాంటు బొత్తాలు పెట్టుకునే ప్రయత్నంలో వుండగా, గాయత్రి భుజాల

నిండా పవిట చుట్టుకుంది– ఆమె ఒంటిమీదున్న డెబ్బలకు బర్నాల్ పూయడానికి జాకెట్ హుక్స్ తప్పించాడు జయంత్.

జయంత్ ప్యాంటు, షర్టు సరిచేసుకోవడం, గాయత్రి పవిటని భుజాలనిండా తిప్పి కప్పుకోవడం చూసి మరోలా అర్థంచేసుకుంది రజిత. మిశ్చివస్‌గా నవ్వుకుంది.

"రండి... రండి... కూర్చోండి" అంటూ రజితని సావధానంగా ఆహ్వానించాడు జయంత్.

ఆఫీసులో అతడి విచిత్ర ప్రవర్తనని చూసిన రజిత గాయత్రిని హెచ్చరించడానికి వచ్చింది. కాని భార్యాభర్తల్ని ఆ విధంగా చూసిన తర్వాత– జయంత్ తనని అంత అభిమానంగా ఆహ్వానించడం చూసిన తర్వాత ఆ ప్రయత్నాన్ని మానుకుంది.

"వాట్ మేడమ్— ఏమిటి కబుర్లు, కాఫీ తీసుకుంటారా– కూల్ డ్రింకు తీసుకుంటారా?" అంటూ రజితపై ప్రశ్నల వర్షం కురిపించాడు జయంత్.

రజితకు స్నాక్స్, సాఫ్ట్ డ్రింకు తీసుకురావడానికి గాయత్రి లోపలికి వెళ్ళింది గాని జయంత్ కూర్చున్నచోటు నుంచి కదలలేదు.

అతడి భయం అతడిది.

తాను లోపలికి వెడితే గాయత్రి రజితకు ఏం చెబుతుందో– అని అతడి అనుమానం. అందుకే ఆ కాపలా.

అతడి ఆంతర్యాన్ని రజితగాని, గాయత్రి గాని గమనించలేక పోయారు. కొద్దిసేపు పిచ్చాపాటీ సాగించి సెలవు తీసుకుంది రజిత.

ఇక్కడే గాయత్రి జీవితం మరో మలుపు తిరిగింది.

జయంత్‌కన్నా రజిత ముందుగా ఆ ఇంటికి వచ్చివుండే, జీవితం మీద అభద్రతతో భార్యాభర్తల మధ్య జరుగుతున్న గొడవని రజిత ముందుంచేది. టేపు రికార్డర్‌లో ఆ క్యాసెట్ వినిపించి వుండేది. గాయత్రికి రజిత తన శక్తిమేరకు సాయపడి వుండేది, కాని ఇవేమీ జరగలేదు.

ఆఫీసులో జయంత్ ప్రవర్తనని అనుమానించిన రజిత కూడా ఇంట్లో అతడి ప్రవర్తన చూసి సంతృప్తి చెందింది.

గాయత్రి కూడా భర్త కన్నీటిని చూసి మోసపోయింది.

ఈ దేశంలో చాలామంది ఆడవాళ్ళ జీవితాలు ఇంతే!

రజిత గేటు దాటిందని నిర్ధారించుకున్న తర్వాత అన్నాడు జయంత్...

"గాయత్రీ! రజిత మన ఇంటికి ఎందుకు వచ్చింది?" అని.

భర్త నుంచి ఈ ప్రశ్న ఆశించని గాయత్రి బిత్తరపోయింది.

"ఆహా... రాకూడదని కాదు నా ఉద్దేశం. ఆఫీసులో చాలక ఇంటికి కూడా వచ్చిందేమిటి అని మాత్రమే..."

విషయం అర్థం కాలేదని గాయత్రి మొహంచూస్తే తెలుస్తోంది.

"రజిత వచ్చింది నీ కోసం అని నీవు అనుకుంటున్నావు. అది నిజంకాదు. ఆమె నీ కోసమే వస్తే నీతో మాట్లాడిందా!"

అతడి ప్రశ్నకు సమాధానంగా ఆలోచనలతో పడింది గాయత్రీ.

ఆమెకి ఆలోచించే వ్యవధి ఇవ్వకుండా అన్నాడు- "ఆమె వచ్చిన దగ్గర్నుంచి నా ఎదురుగానే కూర్చుంది; నాతోనే మాట్లాడింది. నీతో మాట్లాడాలి అనుకుంటే నీవు స్నాక్స్, సాఫ్ట్ డ్రింక్స్ తీసుకురావటానికి లోనికి వెళ్ళినప్పుడు తనూ నీకూడా లోపలికి రావచ్చుగదా— నేను తేచి లోపలికి వెడితే పెద్ద ఆఫీసరు అని పోజుకొట్టాడు అంటారు. అందుకే ఓపిగ్గా కూర్చున్నాను. ఆఫీసు అవర్స్ పూర్తిచేసుకుని ఇంటికి వచ్చిన తర్వాత భార్యతో పిచ్చాపాటీ మాట్లాడితే బాగుంటుంది. కాని ఇంటిదగ్గర కూడా ఆఫీస్ స్టాఫ్ అయితే ఎలా?" అన్నాడు ఆమె ముఖంలోనిభావాల్ని జాగ్రత్తగా గమనిస్తూ.

జయంత్ మాటలలో నిజం వుందని గ్రహించింది.

జయంత్ మనసు కులికింది.

"నీకు తెలియదు గాయత్రీ- ఈ మధ్య రజిత అయినదానికీ కాని

దానికి నా చాంబర్‌కు వస్తూంది. నీకు తెలుసుగదా- నేను అకౌంట్స్‌దగ్గర ఎంత పెర్‌ఫెక్ట్‌గా వుంటానో... కంప్యూటర్ అయినా కొన్ని సందర్భాలలో పొరపడవచ్చు. కాని నేను పొరపడను. రజిత నా అకౌంట్సులో తేడాలు వున్నాయని, కొన్ని అర్థం కాలేదని- ఏదో ఒక వంకతో నా దగ్గరకు వస్తూంది. ఆమె అంతర్యం మేమిటో నాకు తెలుసు. ఓ గుమస్తా- గాయత్రికి ఇంత అదృష్టమా అన్న అసూయతో అలా చేస్తోంది. ఎలాగయినా నా జీవితంలో స్థానం లభించాలని అర్రులు చాస్తోంది. అందుకే నేను ఆఫీసులో వుంటే ఆఫీసులో, ఇంట్లోవుంటే ఇంటికి వస్తోంది.కాని ఆమెకి తెలియదు- గాయత్రి నా ప్రాణమని. గాయత్రి లేనిదే నేను బ్రతకలేనని. గాయత్రి ముందు నాకు ఈ ఆస్తులు, అంతస్తులు ధూళితో సమానమని!"

పొగడ్తని మించిన ఆయుధం లేదు. ఆ ఆయుధాన్ని గురి చూసి ప్రయోగించాడు; దిగ్విజయం సాధించాడు

జయంత్‌ని నమ్మింది గాయత్రి. కాని రజితని అనుమానించలేక పోతోంది. కారణం— డాక్టర్ అభినయ్-ఆమెకి కాబోయే భర్త!

"గాయత్రీ... మన ఇద్దరికీ ఎడబాటు కల్పించాలని చాలామంది చాలా రకాలుగా ప్రయత్నించవచ్చు. కానీ నీవు నమ్మకు... నీకు ఏదైనా అనుమానం వుంటే నన్ను నిర్మొహమాటంగా, నిర్భయంగా అడుగు..."

అప్పుడు గుర్తొచ్చింది గాయత్రికి- యాష్‌ట్రేలో సగం కాలిన సిగరెట్; ఆడియో క్యాసెట్.

"మీరు ఈవేళ మధ్యాహ్నం మన ఇంటికి వచ్చారు. మీరే ఈ సిగరెట్ కాల్చారు. అవునా?"

"నేనా... మధ్యాహ్నమా?...నో... నెవర్"

"యాష్‌ట్రేలోని ఆ సిగరెట్ పీకని పక్షంలో, ఈ టేపులోని వాయిస్ ఎవరిదో చెప్పండి..." అంటూ ఆడియో క్యాసెట్ ఆన్ చేసింది.

కొద్దిసేపు విశ్శబ్దం... ఆ తర్వాత తనలో తానే మాట్లాడుకుంటున్నట్టు జయంత్ స్వరం వినిపించింది

"ఎవరో వస్తున్నాడు... నేను లేనప్పుడు నా భార్య దగ్గరికి వస్తున్నాడు... వాడ్ని రెడ్‌హాండెడ్‌గా పట్టుకోవాలి. వాణ్ణి కాల్చి చంపాలి... నా గాయత్రి నాకు కావాలి... నా గాయత్రి లేనిదే నేను బ్రతక లేను..."

– అలా వినిపిస్తోంది జయంత్ స్వరం.

"మీరు మధ్యాహ్నం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చారు. నేను నిద్ర పోతున్నప్పుడు మీరే సిగరెట్ తాగారు. నా మీద అనుమానంతో మీరే ఆడియో క్యాసెట్టు రికార్డర్‌లో ఆన్ చేశారు. ఆ విషయం మర్చిపోయి ఏలో మీరే మాట్లాడుకుంటున్నట్టు బయటకు మాట్లాడేశారు. అవునా?"

ఈ పరిస్థితిని కూడా తనకు అనుకూలంగా మార్చుకున్నాడు జయంత్.

"అవును గాయత్రీ– ఇందులో కొంత నిజం వుంది, కొంత అబద్దం వుంది. నాకు గాయత్రి కావాలి అన్నది నిజం... గాయత్రి లేనిదే నేను బ్రతకలేను అన్నది కూడా పచ్చి నిజం. కాని నేను సిగరెట్ తాగాను అనడం, ఆడియో క్యాసెట్ ఆన్‌చేశాను అనడం అబద్దం... నీకు తెలియదు గాయత్రీ, మన ఇద్దరి మధ్యా అపోహలు సృష్టించడానికి ఎవరో ఆడిన నాటకం ఇది. మిమిక్రీ కళ గురించి నీవు ఎప్పుడయినా విన్నావా? ఒకరి వాయిస్‌ని మరొకరు ఇమిటేట్ చేస్తారు. సినిమా స్టార్స్‌ని కొందరు అనుకరిస్తే, సింగర్స్‌ని మరి కొందరు అనుకరిస్తారు. కొందరు ఘంటసాల వలేపాటలుపాడతారు. కాని కొత్త పాట ఇస్తే ఫ్లాప్ అవుతారు. అలాగే ఎవరో మన మధ్య అభిప్రాయ భేదాలు రావడానికి; నీ స్థానాన్ని వశం చేసుకోవడానికే పన్నిన కుట్రలో భాగమే ఇది, కాని వారు ఏం చేసినా, ఎన్ని చేసినా నేను నమ్మను. నా గాయత్రిని దూరం చేసుకోలేను. నా గాయత్రి లేనిదే నేను బ్రతకలేను..." బేలగా పలికాడు.

అతడి మాటలు మత్తులా పనిచేశాయి. అతడు చెప్పిన వాదన కూడా సబబుగానే కనిపించింది. వాదనను పెంచలేదు.

జయంత్ కూడా ఆ సంభాషణని అంతటితో త్రుంచే ప్రయత్నంగా

అన్నాడు- "గాయత్రి... అందమయిన ఈ సాయంకాలాన్ని నీతో ఆనందంగా గడపాలని వుంది. ఇక్కడే ఇంట్లో వుంటే ఇలాగే ఎవరో ఒకరు వస్తారు. బయటకు వెళ్దామా?" అని.

భర్త మాటను కాదనలేదు; అలాగని అవుననీ అనలేదు. అతడు స్నానానికి సిద్ధమయితే, అతడి అభిరుచి తెలిసిన ఆమె కూడా స్నానానికి సిద్ధమయింది.

ఓ గంట తర్వాత ఇద్దరూ స్నానం, సింగారం ముగించుకుని కారులో బయల్దేరారు.

అప్పుడు సమయం ఏడున్నర అయింది.

డిన్నర్‌కి ఓ స్టార్ హోటల్‌కి తీసికెళ్ళాడు.

ఫారినర్స్ కాబోలు కొందరు స్విమ్మింగ్ పూల్ అంచున కూర్చుని వున్నారు. అప్పటి వరకూ స్విమ్ చేసినట్లున్నారు. వారి శరీరం మీద నీటి బిందువులు ఫ్లడ్‌లైట్స్ కాంతిలో ముత్యాల్లా మెరుస్తున్నాయి. వారి చేతుల్లో విస్కీ గ్లాసులు. వారి తాలూకు వారే కాబోలు, మరి కొందరు స్విమ్ చేస్తున్నారు.

జయంత్‌తోపాటు నడుస్తున్న గాయత్రిఅప్రయత్నంగా స్విమ్మింగ్ పూల్‌వైపు చూసింది. అది గమనించిన జయంత్ అన్నాడు లోస్వరంతో "స్విమ్మింగ్ డ్రెస్‌లో వున్న ఆ ఫారినర్స్‌కన్నా నీవు, నేను చాలా అందంగా వుంటాం" అని.

ఉలికిపాటుతో జయంత్ ముఖంలోకి చూసింది. అతడి ముఖంలో ఏ భావమూ కనిపించలేదు- చాలా కూల్‌గా వున్నాడు.

తలొంచుకుని అతడ్ని అనుసరించింది.

రెస్టారెంట్ చేరారు- ఓ టేబుల్ దగ్గరకు వెళ్తూ గాయత్రికి మాత్రమే వినిపించేలా అన్నాడు. "రెండో టేబుల్ దగ్గర వున్న అమ్మాయి నా వైపు ఎలా చూస్తోందో" అని.

ఆమె వైపు గుచ్చి గుచ్చి చూసినట్టుగా కాక కాజువల్‌గా చూసినట్టు చూసింది.

ఆ అమ్మాయి పక్కన వున్న వ్యక్తితో ఏదో మాట్లాడుతోంది. జయంత్ అలా ఎందుకు చెప్పాడో అర్థం కాకపోయినా పెదవి కదపలేదు.

ఓ టేబుల్ దగ్గర కూర్చున్నారు.

స్టీవర్డ్ రావడానికి– ఆర్డర్ ఇచ్చిన మెనూ రావడానికి దాదాపుగా ఓ అరగంట పట్టింది. ఆ అరగంటలో– ఆ రెస్టారెంట్‌లోని వారు ఎవరెవరు తన వైపు ఆబగా చూస్తున్నదీ జయంత్ రన్నింగ్ కామెంటరీ ఇస్తూనే వున్నాడు. అసూయపడకుండా గాయత్రి వింటూనే వుంది. రెస్టారెంట్ బయటకు వచ్చేసరికి సరిగ్గా తొమ్మిదిన్నర అయింది.

కారు స్టార్ట్ చేస్తూ అడిగాడు జయంత్. "గాయత్రి, ఆ రెస్టారెంట్‌లోని వాడు అలా నావైపు తినేసేలా చూస్తుంటే నీ కేమీ అనిపించలేదా?" అని.

ఈ ప్రశ్నకు గాయత్రి ఇచ్చిన సమాధానం. "నా అదృష్టానికి నేను మురిసిపోయాను".

ఆమె సమాధానం వింటూనే పగలబడి నవ్వాడు జయంత్– అతడి మేల్ ఇగో అప్పుడు శాటిస్‌ఫై అయింది!

మరో అరగంటలో కారు బంగ్లా చేరుకుంది.

ఆ రోజున భర్త మూడ్ బాగా వుండడం గమనించిన గాయత్రి, జయంత్ డ్రెస్ మార్చుకునే లోపునే టబుల్ కాట్ బెడ్ కవరు, పిల్లో కవర్లు మార్చింది. రూమ్ ఫ్రెష్ చేసింది.

పట్టు లుంగీ, లాల్చీ ధరించి బెడ్‌రూములోకి వచ్చాడు జయంత్.

మరో అయిదు నిమిషాలలో గాయత్రి నైటీలోకి మారిపోయింది.

-ఆమెకీ తెలుసు ఓ అయిదు నిమిషాలలో నైటీ తన వంటి మీద వుండదని !

అక్షరాలా అదే జరిగింది.

సృష్టి విలాసం– కామ క్రీడ– కేళీ వినోదం !

కాముకునికి ప్రపంచమే వేరే విధంగా కనిపిస్తుంది.

చందమామలోని వెన్నెలంతా కరిగి కుదపకడితే ఎలా వుంటుందో అలా వుంది గాయత్రి- శరీరం మీద నూలు పోగయినా లేకుండా :

బయట ఒక ప్రపంచం వుందన్న ధ్యాసే లేదు.

ఆమె హృదయం అపారమైన అనురాగంతో కొట్టుకోసాగింది.

మాటల్లో ఇమడ్చలేని భావాల్ని చూపులతోనే వ్యక్తపరిచింది.

అతడు వైణికుడు అయితే, అతడి చేతిలోని వీణ అయింది.

సిగ్గు పొరలు ఒక్కొక్కటిగా విడిపోయాయి.

జయంత్ మొహంలో చిరిపిలనం, సవాలు, పొంగులూరే యవ్వనం తొంగిజూశాయి.

వయసూ, వలపూ పోటీ పడ్డాయి.

రసికత వర్షించింది.

జయంత్ ఎంత అందగాడో, ఆరోగ్యవంతుడో కామకేళిలో అంత నిపుణుడు. అతడి ముందు ఆమె పిపీలిక.

గాయత్రి శరీరం వెడెక్కి వుంది- మూర్ఛపోతున్న విధంగా అర మోడ్పు కన్నులతో అతడి ఒళ్ళో వాలిపోయింది.

ఆమెకి అది రెండు శరీరాల కలయిక కాదు. రెండు ఆత్మల అనుసంధానం.

అతడు ఆమెలో ఐక్యమయిపోతూ ఆమె ముఖంలోకి చూశాడు. యోగినిలా కళ్ళు మూసుకుని వుంది. ఆ నిశ్శబ్దాన్ని బద్దలు చేస్తూ, కళ్ళు మూసుకుని తదాత్మ్యం చెందుతున్న ఆమెతో అన్నాడతడు "కళ్ళు మూసుకున్నావు- ఎవర్ని ఊహించుకుంటున్నావు? ఆనంద్‌నా? హోటల్ స్విమ్మింగ్ పూల్ వద్ద కనిపించిన ఫారినర్‌నా?"

మొదట అతడి మాటలు అర్థం కాలేదు. అర్థమయిన తర్వాత నివ్వెరబోయింది— ఆ సమయంలో కూడా అంత అసహ్యంగా మాట్లాడ తాడని తెలుసుకుని.

ఆమె ముఖంలోని కల్లోలాన్ని చూసి అతడు రెట్టింపు ఉత్సాహంతో అన్నాడు– "వ్యభిచారం రెండు రకాలు. ఒకటి– శారీరకం. రెండు– మానసికం. ఒకడి కౌగిట్లో వుండి మరొకడ్ని మనసు నిండా నింపు కోవడం మానసిక వ్యభిచారమవుతుంది. నీ విప్పుడు అదే చేస్తున్నావ్"

ప్రణయామృతాన్ని ఆస్వాదిస్తున్న ఆమెకు అతడు ఇచ్చిన దీవెనలు అవి.

ఆ మాటలు వింటూనే కన్నీరు మున్నీరై గడ్డగట్టి–శిలలా మారింది.

"చీ, కులటా... పో, నా కళ్ళ ముందు నుంచి బయటకు పో" అతడి కంఠస్వరంలో అగ్నికణాలు రేగాయి,

అప్పుడు గాని ఆమె ఈ లోకంలోకి రాలేదు. పంగి, క్రింద పడి వున్న నైటీ అందుకోబోయింది.

"నో... ఇది నీ బాబుగాడి సొమ్ము అనుకున్నావా..." అంటూ ఆమె చేతిలోని నైటీ లాగేసుకుని, "పో... బయటకు పో" అంటూ తన పడక గదిలో నుంచి బయటకు నెట్టేశాడు.

ఒంటి మీద నూలుపోగయినా లేకుండా హాల్లో గాయత్రి...

అలాగే వెళ్ళి సోఫాలో పడుకుంది.

చల్లటి గాలి మంచు కత్తిలా శరీరాన్ని కోస్తూంది.

ఆమె ఏడుస్తూంది... పొగిలి పొగిలి.

కడుపులోని బాధ కన్నీటి రూపంలో తన్నుకొస్తూంది.

చల్లటి చెక్కిళ్ళపై వెచ్చని కన్నీరు... ఎంతో హాయిగా!

* * *

"మీకు అబ్బాయి కావాలా – అమ్మాయి కావాలా?" భర్త ముఖంలోకి ముఠాపెంగా చూస్తూ అడిగింది సరసి.

"తండ్రికి ఆడపిల్ల – తల్లికి మగపిల్లవాడు అట" అని.

"అయినా అది మన చేతులలో ఏముంది?" అన్నాడు.

"ఆడపిల్లా– వద్దు బాబూ. నావలె నల్ల బంగారం పుట్టుకొస్తే ఖర్చు చేయడం కష్టం..."

"నావంటి అదృష్టవంతుడెవరో కాచుక్కూర్చుని వుంటాడులే..." భార్య కళ్ళలోకి రొమాంటిక్‌గా చూస్తూ అన్నాడు

"వద్దు బాబూ... నాకు బాడీ కావాలి?"

"మన ఇద్దరికీ ఈ సస్పెన్స్ ఎందుకు... స్కానింగ్ చేయిస్తే సరిపోతుంది" అన్నాడు ఆంజనేయులు.

"వద్దు... వద్దు... గర్భవతులు ఎక్స్‌రే తీయించుకోగూడదట. సూర్యగ్రహణం- చంద్రగ్రహణం పట్టినప్పుడు ఇంట్లో నుంచి బయటకు వస్తే ఏ దుష్పరిణామాలు కనబడతాయో ఎక్స్‌రే తీయించుకున్నా ఆ దుష్పరిణామాలే కనబడతాయట. స్కానింగ్ కూడా అంతేగదా."

భార్య మాటలలో లాజిక్ కనిపించింది ఆంజనేయులుకి.

"మనం ఈవేళ డాక్టర్ దగ్గరకి వెళ్ళేముందు కొద్దిగా పనుంది బజారులో"

"ఏమిటది" అన్నట్టుగా చూశాడు ఆంజనేయులు.

"గర్భవతులు ఎవర్ని- ఏ తరహా పిల్లల్ని చూస్తే ఆ తరహా పిల్లలే పుడతారట... అందుకే ప్రసూతి కేంద్రాల వద్ద పిల్లల హాస్పిటల్స్‌లో అందమయిన, ఆరోగ్యవంతమయిన పసిపిల్లల ఫోటోలు గోడలకి పెడతారు."

కొత్త విషయాన్ని తెలుసుకుంటున్నట్టు చూశాడు ఆంజనేయులు.

భర్త అలా ముఖంలోకి ఆసక్తిగా చూడడం సరసికి ఆనందంగా వుంది; థ్రిల్లింగ్‌గానూ వుంది.

"సుభద్ర గర్భవతిగా వున్నప్పుడు అర్జునుడు పద్మవ్యూహం గురించి చెప్పడం... సుభద్ర నిద్రపోతుంటే గర్భంలోని అభిమన్యుడు 'ఊ' కొట్టడం మీకు తెలిసించేగదా..."

అదేదో తన కళ్ళముందే జరిగినట్టు అవునవునని అర్థంటుగా ఒప్పేసుకున్నాడు ఆంజనేయులు.

"అందువల్ల డెలివరీ అయ్యేవరకు నేను చక్కని మ్యూజిక్ వినా

లనుకుంటున్నాను. కనుక మార్కెట్‌కి వెళ్ళినప్పుడు చక్కటి ఆడియో క్యాసెట్స్ కొనుక్కుందాం..."

పాపాయి పోస్టర్స్‌తో పాటు ఆడియో క్యాసెట్స్ కౌంట్ పడినా ఆనందంగానే అంగీకరించాడు ఆంజనేయులు.

"నెల తప్పిన ఇల్లాలు కుంకుమ పువ్వు తిండే పుట్టబోయే బిడ్డ పచ్చగా బంగారంలా మెరిసిపోతాడట... గర్భవతులు బాదం పప్పు తింటే పుట్టబోయే బిడ్డ మెదడు బాగా వృద్ధి చెంది తెలివిగల వారవుతారట..." ఒక్కొక్కటే చెబుతోంది సరసి.

తనకు తెలియని విషయాన్ని ఆమె అంత ఇదిగా చెబుతున్నందుకు జోలెడంత ఆనందించాడు ఆంజనేయులు.

బజారుకి వెళ్ళినప్పుడు ఆమె ముచ్చటపడిన పసిపిల్లల పోస్టర్లు దండిగా కొన్నాడు. కుంకుమ పువ్వు, బాదంపప్పు డబ్బుకి వెనుకాడకుండా పర్చేజ్ చేశాడు.

భర్త కూడా రావడం- ఆడిగినదల్లా ఎందుకు, ఏమిటి అని అడుగకుండా కొనివ్వడం ఆమెకి ఎంతో ఆనందంగా వుంది. ఆ ఆనంద సమయంలోనే మరో కోరికను కూడా బయటపెట్టింది.

"భార్య గర్భవతిగా వున్నప్పుడు ఆమెని కష్ట పెట్టకుండా ఆమె ఆనందంగా వుండేలా భర్తలు చూస్తే పుట్టబోయే బిడ్డలు కూడా అంత ఉల్లాసంగా వుంటారటండీ" అన్నది.

'కష్ట పెట్టకుండా' అని సరసి ఒక అర్థంతో మాట్లాడితే, ఆంజనేయులుకి మరో విధంగా అర్థమయింది. ఏది ఏమయినా భర్త వద్ద అన్ని విధాలా సాగించుకుంది సరసి.

షాపింగ్ పూర్తి చేసుకుని లేడీ డాక్టర్ని సంప్రదించాడు.

బి.పి, వెయిట్, పి.వి. వంటి రొటీన్ చెకప్ పూర్తయిన తర్వాత "రేపు వచ్చినప్పుడు వీ బ్లడ్ గ్రూప్ చూద్దాం... అలాగే మీ ఇద్దరి బ్లడ్ టెస్ట్ చేద్దాం" అన్నది - ఆ సమయంలో ఆంజనేయులు కూడా డాక్టర్‌కి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుని వున్నాడు.

సరసిని పక్కనున్న స్క్రీన్ వెనుకకి తీసుకెళ్ళి బేబుల్ మీద పడుకోబెట్టి పి.వి. చేయడం; బేబీ హార్ట్‌బీట్ సరిగా వుందో లేదోనని చూడడం అతడికి తెలియదు. హాస్పిటల్ నుంచి బయటకు వెళ్ళిన తర్వాత అన్ని విషయాలూ భార్యని అడిగి తెలుసుకోవడం అతడికి ఆనందంగా వుండేది.

"మీ బేబీ గ్రోత్ నార్మల్‌గా వుందండీ..." సరసికి పి.వి. చేసి వచ్చిన గైనకాలజిస్టు ఆంజనేయుల్ని ఉద్దేశించి అన్నది.

అప్పుడు గుర్తొచ్చింది– స్కానింగ్ విషయం.

"డాక్టర్‌గారూ, మా మిసెస్‌కి స్కానింగ్ చేయించమంటారా?" డాక్టర్ ఇచ్చిన చనువుతో అడిగాడు.

"చేయించండి... తప్పులేదు" అని చెప్పిన డాక్టర్‌కి అంతలోనే ఓ అనుమానం వచ్చింది.

పుట్టబోయేది ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్ చేయిస్తారేమోనని. అందుకే, "స్కానింగ్ ఎందుకు చేయించాలని అనుకుంటున్నారు?" అని అడిగింది.

ఈ విషయంలో భార్యాభర్తల ఉద్దేశంవేరు. బాబా? పాపా? అన్న సస్పెన్స్ భరించలేక వారు స్కానింగ్ చేయించాలి అనుకున్నారు. కాని ఆ విషయం డాక్టర్‌కి చెప్పడానికి సిగ్గుపడి మరోలా చెప్పారు.

"తొలిబిడ్డ కదండీ... ముందుగానే పుట్టబోయే బిడ్డ ఆడా? మగా? అన్నది తెలిస్తే కుట్టించే దుస్తులు, చేయించే నగలు బిడ్డకు అనుగుణంగా చేయిస్తాం."

డాక్టర్‌కి కొత్త సమాధానం దొరికింది. చిన్నగా నవ్వుకుంటూ అన్నది. "స్కానింగ్ అసలు ఉద్దేశం వేరు. బిడ్డ తల్లి గర్భంలోనే వుండగా స్కానింగ్ చేయిస్తే, పుట్టబోయే బిడ్డలో ఏదైనా వైకల్యంవుంటే కొన్ని వైకల్యాలను బిడ్డ తల్లిగర్భంలో వుండగానే సరిజేయవచ్చు. దాని కోసం స్కానింగ్ చేయిస్తారు, విదేశాలలో" అని.

డాక్టర్ చెప్పిన విషయం వింటూనే భార్యాభర్తలు ఇద్దరూ అప్రయత్నంగా ముఖాముఖాలు చూసుకున్నారు. వెంటనే స్కానింగ్ చేయించాలన్న అభిప్రాయానికి వచ్చారు. అంతలోనే ఓ సంశయం : "డాక్టర్ గారూ, గ్రహణం పట్టినప్పుడు గర్భవతుల్ని బయటకు రావద్దని- ఎక్స్‌రే తీయించవద్దని అంటారు. స్కానింగ్ చేయించినప్పుడు అటువంటి ప్రమాదం లేదా?" అని:

డాక్టర్ సమాధానం- "ఎర్లీ ప్రెగ్నెన్సీలో ఎక్స్‌రే తీయవద్దుఅని చెబుతాం. కాని సూర్యగ్రహణం, చంద్రగ్రహణం పట్టినప్పుడు నిండు చూలాలు కూడా నిర్భయంగా బయట తిరగవచ్చు. ఏ ప్రమాదమూ లేదు. అలాగే స్కానింగ్ వలన కూడా ఏ దుష్ఫలితమూ కలగదు"

"అలా అయితే ఎక్స్‌రే..." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయింది సరసి.

"లేదమ్మా... గర్భిణీ స్త్రీలు ఎక్స్‌రే తీయించుకోకూడదు. మొదటి పన్నెండు వారాలు- బిడ్డ శరీరంలోని వివిధ భాగాలు ఏర్పడుతుంటాయి. ఎక్స్‌రే వలన ఆ భాగాలు దెబ్బతినే ప్రమాదం వుంది. అందువలన మొదటి పన్నెండు వారాలే గాక డెలివరీ అయ్యేవరకు గర్భిణీ స్త్రీలను ఎక్స్‌రేకి అనుమతించం. అంతేకాదు- బి కాంప్లెక్సు మినహా గర్భిణీస్త్రీలు డాక్టరు సలహా లేకుండా ఏ మందూ తీసుకోకూడదు. కొంతమంది డాక్టర్లు బి కాంప్లెక్సు కూడా ఒప్పుకోరు. కాని మన కుటుంబాలలో చాలామంది ఈ విషయం తెలియక తలనొప్పి, కడుపునొప్పి వచ్చినా తమకు తోచిన టాబ్లెట్లు తెప్పించి మింగుతారు. అది చాలా ప్రమాదం. గర్భంలోని బిడ్డ సౌండ్‌కి, లైట్‌కి రియాక్టు అవుతుంది. కనుక రణగొణ ధ్వని ఎక్కువగా వుండే ప్రదేశాలకు గర్భిణీ స్త్రీలు వెళ్ళకపోవడం మంచిది. కడుపులోని బిడ్డకి వినిపించేది తల్లి గొంతుక, తండ్రి మాటలే. కనుక పుట్టగానే తల్లిదండ్రుల్ని వారి గొంతునుబట్టి గుర్తిస్తుంది... గర్భిణీ సమయంలో ఇల్లాలు ఆరోగ్యంగా, చురుగ్గా, ఆహ్లాదకరంగావుంటే

గర్భంలోని బిడ్డకూడా అలాగే వుంటుంది. నెలలు నిండిన తర్వాత తల్లి పడక, మూర్ఛన్నతీపు కడుపులోని బిడ్డకు అసౌకర్యంగా వున్నా – బిడ్డ ఆహ్లాదకరంగా వున్నా తల్లి కడుపులో తిరుగుతూ తన్నుతూ తల్లినిచాలా బాధపెడుతుంది. అలాగే గర్భవతి స్త్రీ సినిమాకివెళ్ళవచ్చు. కాని హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ఆడే థియేటర్లకి– ప్రత్యేకించి నాన్ ఏ.సి. థియేటర్లకి మాత్రం కూడదు. ఎందుకంటే బిడ్డకు ఆక్సిజన్ ప్రాబ్లమ్ ఎదురవుతుంది. కనుక స్వచ్ఛమైన గాలి ధారాళంగా వీచేచోట గర్భవతి స్త్రీవుండడం చాలామంచిది" అని చెబుతున్న లేడీ డాక్టరు "నీకు సిగరెట్ తాగే అలవాటు వుందా?" అని ఆంజనేయుల్ని ఉద్దేశించి అడిగింది.

ఆంజనేయులు సిగరెట్ తాగుతాడు. కాని ఆమె ఎందుకడిగిందో అర్థంకాక సమాధానం చెప్పకుండా చూశాడు. ఆంజనేయుడు చూపుల్ని ఆమె చదివేసింది.

"మీరు సిగరెట్ తాగితే మీ ఆరోగ్యానికి ఏభైశాతం నష్టం అనుకోండి. అలా మీరు పీల్చి వదిలిన పొగని పీల్చినవారికి వంద శాతం నష్టం. ఆ పొగ పీల్చింది గర్భవతి అయితే నూటయాభై శాతం నష్టం. ఎందుకంటే గర్భంలోని బిడ్డకూడా మీరు పీల్చి వదిలిన సిగరెట్ పొగనే పీలుస్తుంది. దీనివలన ఫీటల్ గ్రోత్ అరెస్టు కావచ్చు. బిడ్డ పెరుగుదల ఆగిపోవచ్చు. ఫ్రీ మెచ్యూర్డ్ బేబీ పుట్టవచ్చు..." అంటూ ఆంజనేయులు ముఖంలోకి పరీలనగా చూస్తూ అర్థోక్తిలో ఆగిపోయింది లేడీ డాక్టరు.

ఆంజనేయులి వెన్నులో సన్నటి జలదరింపు ఆరంభమయింది. సరసి ఆంజనేయులు వైపు కౌరకౌరా చూడటం గమనించి "బెటర్ లేట్.. దేన్ నెవర్. మీకు అలవాటు ఉంటే ఇప్పుడయినా మానండి" అన్నది.

"అలాగే" అన్నట్లుగా తలూపిన ఆంజనేయులు ఆ సంభాషణని మార్చే ఉద్దేశంతో అడిగాడు–

"మా మిసెస్ కుంకుమపువ్వు తింటోంది. దానిని పాలలో కలుపుకుని తాగాలా? లేక..."

"కుంకుమపువ్వు ఎందుకు?" అతడి ప్రశ్న పూర్తికాక మునుపే ఎదురుప్రశ్న వేసింది లేడీ డాక్టరు.

"కుంకుమపువ్వు తింటే పుట్టబోయే బిడ్డకి చక్కని రంగొస్తుందని చెప్తారు"

"అదంతా పెద్ద బూష్... అటువంటి పిచ్చి నమ్మకాలతో చేతికి అందినదల్లా తింటే ఇన్‌ఫెక్షన్ చేరుతుంది. అయినా నా దొక ప్రశ్న. పుట్టబోయే బిడ్డ వుంటే మీలా వుంటాడు. లేదా మీ శ్రీమతిలా వుంటుంది. అలాగాక మీ ఇద్దరికే లేని రంగు మీ బిడ్డకు వస్తే– ప్రతిదానినీ వక్రంగా చూసేవారు ఏమనుకుంటారు? మీ బిడ్డ మీవలె వుండాలిగాని మరొకలా వుండాలని ఎందుకు కోరుకుంటున్నారు? అటువంటి బిడ్డని పెంటబెట్టుకొని ఎక్కడికయినా పెడితే 'ఎవరబ్బాయి' అని అడిగితే మీ భావాలెలా వుంటాయి? చర్మం పచ్చగా వుంటే గొప్ప– నల్లగా వుంటే తక్కువ అన్న కలుషమానియా మీకు ఎందుకు?" అని డాక్టరు అడుగుతుంటే బిక్కచచ్చిపోయాడు ఆంజనేయులు.

అతడ్ని ఆ పరిస్థితి నుంచి రక్షించడానికా అన్నట్టు సరసి డాక్టరుతో అన్నది- "బాదంపప్పు తింటే పుట్టబోయే పిల్లలకి మెదడు వృద్ధి చెందుతుందట గదా... అందుకని తింటున్నాను" అని.

"బాదంపప్పు తింటే పుట్టబోయే బిడ్డ మెదడు పెరుగుతుందను కోవడం అపోహ. మీరు వేరుశెనగకాయలు తింటే అందులో ఏ ఏ ప్రోటీన్లు, మాంసకృత్తులు వుంటాయో జీడిపప్పు తిన్నా అవే ప్రోటీన్లు, మాంసకృత్తులు వుంటాయి; బాదంపప్పులోనూ అవే వుంటాయి. కాకపోతే రేటు తేడా– అంతే"

ఇహ ఆ సంభాషణని పొడిగిస్తే ఆ డాక్టరమ్మ ఇంకేంచెబుతుందో, భర్త దగ్గర తన తెలివితక్కువతనం ఎక్కడ బయటపడుతుందోనని నెమ్మదిగా బయల్దేరదీసింది సరసి.

బయటకు వచ్చిన తర్వాత ఆంజనేయులు అన్నాడు నెమ్మదిగా-

"డాక్టరుగారు కుంకుమపువ్వు- బాదంపప్పు అనవసరం అంటున్నారు" అని.

"సింగినాదం- ఈ డాక్టర్లు అలాగే చెబుతారు. మా వదినె పిన మామ కూతురు కుంకుమపువ్వు తిన్నదట. పండులాంటి కొడుకు పుట్టాడు"

ఆమె సమాధానానికి నోరెత్తలేదు ఆంజనేయులు.

* * *

నిద్ర నుంచి మేల్కొన్న జయంత్ పక్కకి చూశాడు- గాయత్రి కనిపించలేదు. అప్పుడు దృష్టిని మరల్చాడు.

నేలమీద గాయత్రి నైటీ!

జయంత్ గుండెలు గుభిల్లుమన్నాయి.

"గాయత్రీ..." అనుకొంటూ ఒక్క ఉదుటున తలుపు తెరుచుకుని వెళ్ళాడు...

లివింగ్ రూములో... సోఫాలో... నగ్నంగా ముడుచుకుని పడుకుని వున్నది గాయత్రి.

ఆమెని అలా చూడగానే పాతాళ గంగ పెల్లుబికినట్టు అతడిలోని దుఃఖం తన్నుకొచ్చింది. వెంటనే తన పడక గదిలోకి వెళ్ళి రగ్గు తీసుకొచ్చాడు. ఆమెకి కప్పాడు.

కాని ఆమెకి మెలకువ రాలేదు.

షవరు క్రింద గోరు వెచ్చని నీటిలో తనతో స్నానించిన గాయత్రి.

ఎయిర్ కండిషన్డు రూములో కాశ్మీరు నుంచి తెప్పించిన రగ్గులో తనతో సగమై, తనలో సెగ రగిలించిన గాయత్రి.

ఎవరికీ ఏదీ కానట్టు చలికి ముడుచుకుని నగ్నంగా- నీరసంగా పడుకుని వుంది.

ఆమె పెదవులపై తన పెదవులు ఆన్చి మేలుకొలుపు పాడాలని

మీదకి వంగిన వాడల్లా ఆమె బుగ్గపైవున్న కన్నీటి చారికల్ని చూసి-ఎవరో చాచి చెంపమీద చరిచినట్టు గుభిల్లుమన్నాడు—

"నో... నో..." అదురుతున్న పెదవుల వెనుక తడారిపోతున్న నాలుక పలవరింత అది.

ఆమె తల దగ్గర కూర్చునే అర్హత తనకు లేదన్నట్టు ఆమె కాళ్ళ దగ్గరకు చేరాడు. ఆమె పాదాలపై తల ఆన్చి పసి పిల్లవానిలా ఏడవటం ప్రారంభించాడు.

పాదాలపై ఒత్తిడికి- అతడి ఏడుపుకి ఆమెకి నిద్రా భంగమయింది.

కాళ్ళ దగ్గర కూర్చుని పసివానిలా ఏడుస్తున్న భర్తని చూసి తటాలున తేవబోయింది. ఆమె కదలికకు ఈ లోకంలోకి వచ్చిన జయంత్ ఆమెని కాళ్ళు కింద పెట్టనివ్వలేదు. "నో... గాయత్రీ... నో..." అంటూ రెండు చేతులతో లేవనెత్తి పసిపిల్లని తీసికెళ్ళి మంచంమీద పడుకో బెట్టినట్టు పడుకోబెట్టాడు.

ఆమె కళ్ళు రెండూ తెరుచుకునే చూస్తోంది-ఇది నిజమా? కలా? అని.

"ఏమిటది గాయత్రీ... నీ ఇంట్లో నీవే... ఒంటి మీద నూలు పోగయినా లేకుండా చలిలో సోఫాలో పడుకున్నావా?"

జయంత్ ముఖంలోకి తదేకంగా చూసింది గాయత్రి.

ఈ మనిషికి రాత్రి జరిగిందేమీ గుర్తు లేదా ? తెలిసీ తనని ఫూల్ చేస్తున్నాడా ? అని...

కాని అతడి ముఖంలో- చూపుల్లో- మాటల్లో నిజాయితీ స్పష్టంగా తెలుస్తోంది.

"గాయత్రీ నేను బ్రతికి వుండగానే నీవిలా... నిన్ను అలా చూడలేను గాయత్రీ" అంటూ బావురు మన్న భర్తని చూడగానే ఆమె కూడా రాత్రి తాలూకు జ్ఞాపకాల్ని మర్చిపోయింది. ఆర్తిగా అతడ్ని గుండెలకు హత్తుకోబోయింది. అప్పుడు వినిపించింది బజర్ మోత. నేల మీద వున్న నైటీ అందుకుని తలుపు తీయడానికి ఉద్యుక్తురాలయింది. అది పసిగట్టిన

జయంత్, "నో..." అంటూ 'నీవు మంచం దిగడానికి వీలులేదు' అన్నట్టుగా తలూపి బయటకు నడిచాడు.

ఆ వచ్చింది పాలవాడు.

పాల ప్యాకెట్స్‌తో తిన్నగా కిచెన్‌లోకి వెళ్ళాడు.

వేడి వేడి కాఫీ కలిపి భార్య కోసం తీసుకొచ్చాడు,

"తీసుకో గాయత్రి..." అంటూ ఆమె చేతికి అందించాడు.

పొట్లం కట్టిన పూల చెండులా కాశ్మీరు రగ్గులో నగ్నంగా గాయత్రి... తట్టులేకపోయింది;

భర్త ప్రవర్తనకు.

"గాయత్రీ..." అంటూ ఆమెను అక్కున చేర్చుకున్నాడు. తల నిమురుతూ అన్నాడు "ఎందుకు గాయత్రి నన్ను ఇలా చిత్రవధ చేస్తున్నావ్... నేను నీకు ఏం తక్కువ చేశాను? నీవలా ఒంటి మీద నూలు పోగయినా లేకుండా సోఫాలో పడుకోవటమా— నేను డబుల్ కాట్ మీద రగ్గు కప్పుకుని పడుకుని వుండగా"

ఆమెకి అర్థమవుతూనే వుంది– కళ్ళ నుంచి పొంగుతున్న వెచ్చని కన్నీరేకాదు– అతడి మాటలు కూడా గుండె అడుగు నుంచి తన్నుకొస్తున్నాయని :

ప్రేమ మైకం పూర్తిగా కమ్మేసిం దామెను.

ఆ ఆనంద సమయంలో రాత్రి తాలూకు విషాదాన్ని గుర్తు చేయడమా?– అన్న సందిగ్ధంలో పడింది. అంతలోనే మరో విషయం గుర్తుకొచ్చింది– నేను పడగ్గదిలో వుంటే నీవు లివింగ్ రూములో ఎవడితో కులికావు? అని గొడవ పెట్టడుగదా :

ఓ నిర్ణయానికి వచ్చిన దానిలా అన్నది "రాత్రి ఏం జరిగిందో మీకు గుర్తు లేదా?" అని.

గుర్తు చేసుకోవడానికి విఫల యత్నం చేశాడు.

అతడి ప్రయత్నాన్ని ఆమె శంకించడం లేదు. మేధావి... అపర

కంప్యూటర్ బ్రెయిన్ అయిన జయంత్, రాత్రి జరిగిన విషయాన్ని మర్చి పోయినందుకే అబ్బుర పడుతోంది.

రాత్రి తాలూకు సంఘటనల్ని గుర్తు చేసుకోవడంలో విఫల మయ్యాడు.

అతడి సైకల్యాన్ని నమ్మిన ఆమె అన్నది- "రాత్రి మీరు నన్ను మీ గదిలో నుంచి బయటకు నెట్టేశారు" అతడి ముఖంలోకి పరీక్షగా చూస్తూ అన్నది.

"నేనా... నిన్నా ?"

"అవును... అదీ ఎప్పుడో తెలుసా?" అంటూ చెప్పింది.

స్త్రీ పురుష కలయికలో... మధ్యలో భర్త భార్యని మెడపట్టుకుని గెంటడమా? అంతకు మించిన సైశాచికత్వం మరొకటి వుంటుందా!

"నేను... నేను... అంత దుర్మార్గానికి ఒడిగట్టానా గాయత్రీ" అంత హేధవ పని చేసింది తానే అయితే, తాను మనిషిగా బ్రతకడం వృధా- అన్న భావన తొంగి జూసింది అతడి మాటలలో.

అతడి మాటల్లో నిజాయితీ కనిపించిం దామెకు.

"నిజం చెప్పండి... నిన్న మధ్యాహ్నం మన ఇంటికి ఎవరో వచ్చారని, సిగరెట్ కూడా కాల్చారని మీరు నాపై అభియోగం మోపు తున్నారు. కాని అది నిజం కాదు. ఆ వచ్చింది మీరేనని ఆడియో క్యాసెట్ చెబుతోంది. నిజం చెప్పండి... ఎందుకలా చేశారు ? ఇంకా నా క్యారెక్టర్ మీద మీకు అనుమానమా? అనుమానం వుంది- అని ఒక్క మాట మీ నోటితో చెప్పండి చాలు..." ఆ తర్వాత మాట్లాడలేక పోయింది; దుఃఖంతో గొంతు పూడుకుపోయింది.

"ఏమ్మకు గాయత్రీ... నీవు ఏడిస్తే నేను భరించలేను" జయంత్ గొంతు వణికింది.

"అదేనండీ నా ఖర్మ... ఒక్కొక్కప్పుడు చిన్న పిల్లవానిలా ప్రవర్తిస్తున్నారు. మరొకసారి రాక్షసుడిలా మాట్లాడుతున్నారు. కొగిట్లోని

ఇల్లాల్ని ఏ భర్త అయినా జుత్తు పట్టుకుని పడక గదిలో నుంచి బయటకు నెట్టి తలుపేసుకుంటాడా?అంతకు మించిన రాక్షసత్వం ఏదైనా వుంటుందా? ఆఫీసు మధ్యలో ఇంటికి రావడం... మీరు ఇంట్లో లేనప్పుడు ఎవరైనా వస్తున్నారేమోనని అనుమానంతో ఆడియో క్యాసెట్ రికార్డు చేయడం... ఏమిటండీ ఇదంతా"

ఏడుస్తూనే అడిగింది.

ఆమె ప్రశ్నలకు అతడు అవుననిగాని, కాదనిగాని అనలేదు.

"నేను అలా చేశానంటే నమ్మశక్యం కావడం లేదు గాయత్రీ... ఒకరు, మరొకరు ఈ విషయం చెప్పివుంటే నేను నమ్మేవాణ్ణి కాదు. కాని చెప్పింది గాయత్రి ... కనక నమ్ముతున్నాను. ఈ సమస్యకి నా కొక పరిష్కారం కనబడుతోంది. ఆఫీసు మధ్యలో నేను ఇంటికి వస్తున్నాను అంటున్నావు. అలాగే నాకు తెలియకుండా నేను ఇంట్లో లేనప్పుడు ఎవరో నా ఇంటికి వస్తున్నారని నాకు అనుమానం అని నీవు అంటున్నావు. గాయత్రీ– నాకు నిన్ను మించిన శ్రేయోభిలాషలు లేరు. నీ చేతితో విషం ఇచ్చినా అమృతంలాగా తీసుకుంటాను. కనుక నీవు ఏది చెప్పినా నేను కాదనను. అయితే ఒక్క విషయం. ఈ రోజు నుంచి నేను ఆఫీసుకి వెళ్ళగానే నీవు లోపల లాక్ చేసుకో. దానిపలన నేను ఆఫీసు మధ్యలో నీకు తెలియకుండా ఇంటికి వచ్చే ప్రసక్తే వుండదు. నేను లేనప్పుడు నా ఇంటికి పరాయివాడు వస్తున్నారని నాకు అనుమానం అన్నావు...ఓకే...నేను ఆఫీసుకి వెళ్ళేటప్పుడు బయట లాక్ చేసుకుని వెడతాను. దీనివలన నాకు, నీకు తెలియకుండా ఏ ఒక్కరూ మన ఇంట్లోకి రారు. దట్సాల్" అన్నాడు.

అనడమేకాదు తాను ఆఫీసుకి వెళ్ళేటప్పుడు గాయత్రి చేత లోపల తాళం వేయించి, తాను బయట తాళం వేసుకుని వెళ్ళిపోయాడు.

భార్యని ఇంట్లో పెట్టి భర్త బయట తాళం పెట్టడమేమిటి ?
భర్త బయటకు వెళ్ళగానే భార్య లోపల తాళం వేసుకోవడమేమిటి?

తన భర్త అకౌంట్స్ జనరల్.

తాము ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. కాని జరుగుతున్నదేమిటి?

రాత్రిపూట భర్త తనని జుత్తు పట్టుకుని బయటకు ఈడ్చడమేమిటి?

ఏడ్చింది. చిన్నపిల్లలా పిచ్చి పిల్లలా పొగిలి పొగిలి ఏడ్చింది.

అలా ఏడుస్తూనే డైనింగ్ టేబుల్ దగ్గర కార్పెట్ మీద కుప్ప కూలింది.

కడుపులోని విషాదం కన్నీటి రూపంలో బయటకు వచ్చింది- మనసుని తేలిక పరుస్తూ.

అదోలాంటి మైకం ఆవరించింది.

-సుషుప్తావస్థకు చేరుకుంది.

ఆ స్థితిలో ఆమె ఎంతసేపు వుందో ఆమెకే తెలియదు.

చివరకు ఫోను మోతతో ఈ లోకానికి వచ్చింది.

రాత్రి సరైన నిద్రలేదు. భోజనం కూడా పగలు మాత్రం?

నిద్ర వుంది- భోజనం లేదు. అప్పుడు ఫోన్‌కాల్: ఫోను ఆన్సర్ చేయాలా? వద్దా?

ఆన్సరు చేస్తే- ఏ అపరిచితుడో- ఎన్ని అవాకులు చవాకులు పేలతాడో-

ఆన్సరు చేయవద్దనే అనుకుంది.

అంతలోనే జయంత్ గుర్తొచ్చాడు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ కూడా తీసుకోలేదు. మనసు ఈసుకోమంది. ఫోనుమీద సంభాషణని పెంచలేదు రజిత. "గాయత్రీ... నేను వచ్చేస్తున్నాను... ఓ ముఖ్య విషయం మాట్లాడాలి"

తాను సమాధానం చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వకుండా రజిత ఫోను డ్రెడిల్ చేయడంతో ఇరకాటంలో పడింది గాయత్రి.

తలుపు లోపల తాళం...

ఏడ్చి ఏడ్చి తన మొహం ఛాచిపోయింది...

ఇప్పుడెలా? అని కాలయాపన చేయలేదు. బాత్రూమ్‌కి వెళ్ళి మొహం వాష్ చేసుకుంది. తల దువ్వి మొహానికి పౌడరు అద్దింది. చీర మార్చుకుంటూ వుండగా కనిపించాయి. ఒంటి మీద బెల్టు దెబ్బలు.

ఆ దెబ్బలు కనిపించకుండా భుజాల చుట్టూ కొంగు కప్పుకుంది. ఫ్లోరాన్ని భగవంతుడి మీద వేసి రజిత కోసం ఎదురు చూడసాగింది.

గాయత్రి లోపల తాళం తీసి వుంచింది. అదే ఆమె చేసిన పొర పాటు. ఈ పొర పాటుకి ఎంత మూల్యం చెల్లించవలసి వస్తుందో ఆ క్షణాన ఆమెకి తెలియలేదు.

తాను వస్తున్నానని చెప్పినా- అంతలోనే గాయత్రి తాళం పెట్టి వెళ్ళినందుకు కోపం వచ్చింది రజితకి. వెనువెంటనే ఓ సందేహం కూడా కలిగింది. గాయత్రిని లోపలపెట్టి ఈ ప్రబుద్ధుడు బయట తాళం పెట్టలేదు గదా అని. అనుమానంతోనే కిటికీ దగ్గరకు వెళ్ళి పిలిచింది.

ఆందోళనని, అలజడిని, ఉద్వేగాన్ని అణచి పెట్టుకుంటూ పెదవులపై నవ్వు పులుముకుని కిటికీ దగ్గరకు వచ్చింది గాయత్రి. వస్తూనే "చూశావా... మా వారి మేధా సంపత్తిని... నేను బాత్రూమ్‌లో వుండగా ఆయన నా విషయమే మర్చిపోయి లాక్ చేసుకుని ఆఫీసుకి వెళ్ళిపోయారు. నేను ఎప్పుడు గుర్తొస్తానో ఆయనకి... చూద్దాం అనుకుంటూ పెయింట్ చేస్తున్నాను" అన్నది.

కాని అసలు విషయాన్ని రజిత కనిపెట్టేసింది...

ఆ పెదవులపై నిర్జీవమైన నవ్వుని సరిగ్గానే అంచనా వేసింది.

ఇంట్లో ఎవరూ లేనప్పుడు కూడా భుజాల నిండా కప్పుకున్న పవిట రజిత అనుమానాన్ని బలపర్చింది.

"గాయత్రీ... నేను పసిపాపను కాను, నీవు చెప్పినదల్లా వినడానికి -నమ్మడానికి. జయంత్ సంతకం చేసిన ప్రతి కాగితం నా దగ్గరకు వస్తుంది; ప్రతి కాగితం ఆయన మానసిక స్థితిని తెలియజేస్తుంది. నన్ను వంచించడానికి ప్రయత్నించకు"

భళ్ళున బద్దలయింది.

గాయత్రి వెక్కి వెక్కి ఏడ్వటం ప్రారంభించింది.

ఆ తర్వాత మానసికంగా బలహీనురాలయిన గాయత్రి వంటి వ్యక్తి నుంచి రజితకు కావలసిన సమాచారం సేకరించడానికి ఎక్కువ సేపు పట్టలేదు.

చదువుకున్నది- ఉద్యోగస్తురాలు- ప్రేమించి పెళ్ళి జేసుకున్న వ్యక్తిని శంకించి భర్త తలుపు తాళం పెట్టి వెళ్ళాడు;

బెల్టుతో భార్యని గొడ్డుని బాదినట్టు బాదాడు.

- ఈ రెండు విషయాల్ని జీర్ణించుకోలేకపోయింది రజిత.

"ఛీ... రాస్కెల్... వీణ్ణి ఎట్టి పరిస్థితిలోనూ జైలుకి పంపాల్సిందే..." అన్నది ఆవేశంగా.

రజిత ఆవేశాన్ని చూసి నవ్వుకుంది గాయత్రి- "జైలుకి పంపి?" అని అడిగింది.

"మరొక మగాడు ఆ పని చేయకుండా బుద్ధి చెబుదాం"

"దానివలన నా కాపురం నిలబడుతుందా? మరొక మగవాడు తన భార్యని హింసించడం మానతాడా?"

తృళ్ళిపడింది రజిత గాయత్రి ప్రశ్నలకి.

"అంటే...అంటే పశువులా నిన్ను బాధించిన ఆ పశువుతో ఇంకా కాపురం చేయాలనే అనుకుంటున్నావా?"

"రజితా! చెయ్యి చేసుకున్న ప్రతి మగవాడికి అతడి ఇల్లాలు డైవోర్స్ ఇస్తే ఈ రోజున ఈ దేశంలో పెళ్ళయిన వారిలో సగం మంది కోర్టుకి వెళ్ళవలసి వుండేది-విడాకుల కోసం"

"అదే మంచిదేమో..."

"పొరబడుతున్నావు రజితా ... మన నుదుట మీద ఎలా రాసి వుంటే అలా జరుగుతుంది..."

"కర్మ సిద్ధాంతం...అమాయకులు, పిరికివారు, పలాయన వాదులు అనుసరించే మార్గం..."

"నేనూ వారిలో ఒకర్ని అనుకో..."

"అలా జరగడానికి వీల్లేదు. నీ వయసెంత? నీకు పెళ్ళయి ఎంతకాలమయింది? నీ జీవితంలో ఓ దుర్ఘటనగా జయంత్‌ని మర్చిపో."

"రజితా... నేను భారతీయురాల్ని... అందునా హైందవ స్త్రీని. ఒంటి మీద చీరని మార్చినట్టు తాళిబొట్టుని మార్చలేను..."

"లేదు గాయత్రీ...జయంత్ ఒక సైకో. అతని వద్ద నీకు రక్షణ లేదు. నీవు చదువుకున్నదానివి, ఉద్యోగం చేసిన దానివి. నీ బ్రతుకు నీవు బ్రతకగలవు, నీ వ్యక్తిత్వాన్ని నీవు నిలుపుకోగలవు..."

"కావచ్చు. కానీ నేనూ ఓ ఆడదాన్నే. భర్త నుంచి విడిపోయిన భార్యకు ఈ సమాజంలో రక్షణ లేదు. వాడు పిసిరే సూటిపోటి మాటల్ని నేను భరించలేను. చావయినా బ్రతుకయినా అతడితోటిదే నా జీవితం"

రజితకు అర్థమయింది-గాయత్రి మానసిక స్థితి.

తాను వత్తిడి చేసిన కొద్దీ గాయత్రి తన అభిప్రాయాలకు కట్టుబడి వుండటం మినహా ప్రయోజనం వుండదని కూడా అర్థమయింది. ఈ సమస్య పరిష్కారానికి మరో మార్గం ఎన్నుకుంది.

గాయత్రి బలహీనత మీద సవారీ చేయసాగింది. "గాయత్రీ... నీవు ఇంట్లో ఒంటరిగా వుండటం వలన జయంత్‌కి ఇన్ని అనుమానాలు వస్తున్నాయి. అదే ఆఫీసులో, నీ భర్తకి ఎదురుగా వుంటే నిన్ను అనుమానించడేమో"

ఈ ఆలోచన గాయత్రికి బాగా నచ్చింది. అంతలోనే మరో అనుమానం- జయంత్ పని చేస్తున్న ఆఫీసులోనే తాను క్లార్క్‌గా జయంత్ అందుకు అంగీకరిస్తాడా?

"జయంత్‌ని ఒప్పించే బాధ్యత నాది-ముందు ఉద్యోగం రానివ్వు... నీ సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు నాకు ఇవ్వు. ఉద్యోగం వస్తుందని తెలిసిన తర్వాత జయంత్‌కి చెబుదాం" అంటూ ఆమె ఆలోచించే వ్యవధి ఇవ్వకుండా

గాయత్రిచే ఔననిపించింది. అయితే గాయత్రికి జయంత్ ఒక్కడే సమస్య కాదు; సర్టిఫికెట్స్ మరో సమస్య.

జయంత్ గాయత్రి సర్టిఫికెట్స్‌ని తగల బెట్టిన వైవం రజితకు తెలియదు. గాయత్రి చెప్పదు.

రజిత వెళ్ళగానే తన సర్టిఫికెట్స్ తాలూకు జిరాక్స్ కాపీలు ఎక్కడైనా వున్నాయేమోనని వెదకసాగింది గాయత్రి.

ఆ ప్రయత్నంలో ఆమె ఇల్లంతా చుట్టబెట్టింది. అలా వెదుకుతూ వెదుకుతూ పొరపాటున జయంత్ బీరువా తెరిచింది. అక్కడ కనిపించిన దృశ్యం చూసి అవాక్కయింది.

వెన్నులోంచి చలి మొదలయింది. కాళ్ళు వణకడం ప్రారంభించాయి. జయంత్ నిజ స్వరూపం బయటపడింది.

మృత్యువు ముంచుకొస్తున్నట్లుంది.

ఆమెకి తెలియదు– ఆ సమయంలో జయంత్ బయట తాళం తీస్తున్నాడని :

బీరువా తెరిచిన గాయత్రిని అంతగా వణికించిన దృశ్యం– రజిత నేతృత్వంలో స్టాఫ్ అంతా పిక్నిక్‌కి వెళ్ళినప్పుడు– శృంగారం ఒలక బోస్తున్న విగ్రహాలతో స్టాఫ్ ఫోటోలు– నేపథ్యంలోని ఆ విగ్రహాలతో తీసిన ఫోటోలు అవి– ఫోటోగ్రఫీ ట్రిక్ వలన కొందరి ముఖాలు విగ్రహాల మర్మాంగాలవద్ద కనిపిస్తే, మరికొంచరు ఆ విగ్రహాల మర్మాంగాల మీద చేయివేసినట్లు కనిపిస్తున్నారు. అంతకుమించి– బస్‌లో కూర్చున్నప్పుడు తీసిన ఫోటోలు ఎవరో ఎవరో మొద్దు పెట్టుకుంటున్నట్లున్నాయి.

— ఈ ఫోటోలనే ఆఫీసు నోటీసు బోర్డులో డిస్‌ప్లే చేసింది.

— ఈ ఫోటోల వల్లనే ఆఫీసు వాతావరణమంతా అతలాకుతలమైంది.

— ఈ ఫోటోలవల్లనే చాలామంది లేడీ స్టాఫ్ తమ సంసారాలు కూలిపోతాయని ఏడ్చారు.

– ఈ ఫోటోల వల్లనే అంజనేయుల్ని స్టాఫ్ చితకబాదింది.

– ఈ ఫోటోలు సృష్టించిన సంక్షోభాన్ని పరిష్కరించడంలోనే జయంత్ సమయస్ఫూర్తిని ప్రదర్శించింది.

– ఈ ఫోటోల వల్లనే జయంత్ ఆఫీసు వర్గాలలో గొప్ప అడ్మిని స్ట్రేటర్‌గానే కాక మానిప్యులేటర్‌గా కూడా నిరూపించుకుంది.

అటువంటి ఫోటోలు జయంత్ బీరువాలో!

విచిత్రమేమంటే, నోటీసు బోర్డులో కూడా కనిపించని చాలా ఫోటోలు బీరువాలో కనిపించాయి.

అంటే ఈ ఫోటోలకి, జయంత్‌కి సంబంధం వుందా?

జయంత్ దగ్గర కూడా కెమెరా వుంది. ఈ ఫోటోలు తీసింది జయంత్ కాదుగదా!

— ఈ ఆలోచన వచ్చిందే ఆలస్యం గాయత్రి గుండెలవిసి పోయాయి.

ఆ గుండెల మీద వ్రేలాడుతున్న మంగళసూత్రం చేతికి తగిలింది– ఆలోచనలు మరో అడుగు ముందుకు కదిలాయి.

తన భర్తను అటువంటి వాడుగా అంగీకరించడానికి మనసు ఎదురు తిరిగింది.

ఆ విషయంలో ఈయన పెద్దమనిషిగా వ్యవహరించారు. ఆ ఫోటోలు బయటవుంటే గొడవ జరుగుతుందని తీసుకొచ్చి దాచి వుంటారు. అంతే!! – అని సమాధాన పర్చుకోవడానికని ప్రయత్నించింది.

కానీ ఎక్కడో మిణుక్కు మిణుక్కుమంటున్న అనుమానం ఆమెను వత్తిడి చేసింది; బీరువా దగ్గర్నుంచి వెనుదిరగకుండా చేసింది. బీరువా వెతకడం పునఃప్రారంభించింది

అలా వెదుకుతున్న ఆమెకి కనిపించిందొక ప్యాకెట్...

ఆ ప్యాకెట్‌లోవున్న వన్నీ తన ఫోటోలే...

షవర్ క్రింద స్నానం చేస్తున్నప్పుడు;

డ్రెస్ చేసుకుంటున్నప్పుడు;

ఆపమంచి నిద్రపోతున్నప్పుడు ఒకటనేమిటి భిన్న భంగిమంలో తాను- తనకి తెలియకుండానే తన ఫోటోలు.

— అనీ తన ఇంట్లో తీసిన ఫోటోలు

— తనకి తెలియకుండా తన ఇంట్లో తన ఫోటోలు తీసిన వ్యక్తి ఎవరు? అని ఆలోచించడం లేదామె ఇప్పుడు.

జయంత్‌గాక మరొకరికి అసాధ్యం అన్న నిర్ణయానికి వచ్చింది.

తన భర్త తన ఫోటోలు తీశాడ.- అదీ తాను నగ్నంగా, అర్ధ నగ్నంగా వున్నప్పుడు.

కాలం- ఆలోచనలు స్తంభించిపోయాయి. చేష్టలుడిగి అలాగే చూస్తుండిపోయింది.

ఫోటోలన్నీ ఆమె చేతిలో అలాగే వున్నాయి. అలా ఎంతసేపు వున్నదో ఆమెకే తెలియదు. ఆ షాక్ నుంచి తేరుకోవడానికి ఆమెకి ఎంత సేపు పట్టిందో గ్రహించే స్థితిలో లేదు.

ఆ షాక్ నుంచి తేరుకున్న ఆమె అప్రయత్నంగా పక్కకు చూసింది.

అంతే !!

డీప్ షాక్‌కి గురైంది.

ఆమె ఎంతటి షాక్‌కి గురైందంటే ఆమె చేతిలోని ఫోటోలన్నీ జారిపడడమేగాక ఆ పదేశమంతా తడిసిపోయింది.

ఆమె అంతగా పానిక్ అవడానికి కారణం- ద్వారంలో ఫ్రేముకట్టి నట్టు నిల్చుని వున్నాడు జయంత్.

అతడు ఎప్పుడు వచ్చాడో తెలియదు- కనీసం అడుగుల సవ్వడి కూడా వినిపించలేదు.

చేతిలోని బ్రీఫ్‌కేసు కూడా క్రింద పెట్టకుండా అలాగే ఆమెనే చూస్తూ నిలబడి వున్నాడు.

తన అనుమతి లేకుండా గాయత్రి తన బీరువా తెరిచినందుకు అతడి ముక్కుపుటాలు కోపంతో అదరడం లేదు.

తాను తీసిన ఫోటోలన్నీ గాయత్రి కళ్ళబడినందుకు అతడి కళ్ళు కోపంతో జేవురించలేదు.

కాటేయబోయే ముందు పాము పడగవిప్పి ఎలా చూస్తుందో అలా చూస్తున్నాడు.

—ఛార్జ్ చేయబోయేముందు మేనీజర్ ఎంత నిశ్శబ్దంగా, అప్రమత్తంగా వుంటుందో అలా నిల్చుని వున్నాడు-

—అతడు గుమ్మం దగ్గర; ఆమె బీరువా ముందు- అలాగే శిలా ప్రతిమల్లా నిలబడి వున్నారు. ఇద్దరిలో ఏ ఒక్కరూ నిల్చున్నచోటునుంచి కదలడం లేదు; పెదవి విప్పి మాట్లాడడం లేదు.

ఆ నిశ్శబ్దం నెమ్మదిగా కరిగిపోయింది- అతని గొంతు పెరిగింది.

"గాయత్రీ... నా అనుమానం నిజమయింది. నేను అనుమానిస్తూనే వున్నాను. నీకు మరొక మిండ మొగుడున్నాడని... ఆవిషయం నాకు తెలిసిందని నీకు తెలిసిన మరుక్షణాన నీవు ఇటువంటి ప్రయత్నం చేస్తావని నేను అనుకుంటూనే వున్నాను... చేతికి అందిన డబ్బు దస్కం, నగా నట్రా పట్టుకుపోతావని... చూశావా? నన్ను నీవు ఓ వాజమ్మలా జమకట్టావు. కానీ నీ రాసలీలల్ని నేను పసిగట్టాను. ఆఖరికి నీవు నా సంపాదన అంతా దోచుకుని పారిపోతున్న క్షణాన రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నాను. ఏమంటావు?"

అతడు మాట్లాడుతున్న దేమిటో మొదట అర్థంకాలేదామెకు. అందుకే పిచ్చిగా చూస్తుండిపోయింది.

"వెళ్ళు .. వెళ్ళిపో గాయత్రీ... నీ మిండమొగుడు నీవుదోచుకుని తెచ్చే లక్షలాది ఆస్తికోసం ఎదురుచూస్తూ వుంటాడు. వెళ్ళు... వెళ్ళకుంటే అతడు చాలా నిరాశ చెందుతాడు" అతడి పెదవులపై నవ్వు, కంఠంలో వ్యంగ్యం తొంగి చూసింది.

అప్పటికిగాని అతడు మాట్లాడుతున్నదేమిటో ఆమెకి అర్థంకాలేదు. భోరున ఏడ్చేసింది. ఆమె ఏడుస్తున్నకొద్దీ అతడి పెదవులపై చిరునవ్వు పైశాచికంగా పెరిగింది.

"ఒప్పుకో గాయత్రీ... నిజాన్ని నిర్భయంగా ఒప్పుకో...నిన్ను మనసా వాచా ప్రేమించి పెళ్ళిజేసుకున్నాను. అబద్ధంచెప్పి నన్ను వంచించకు. నాకు మింగుడుపడని విషయమయినా నిజం చెప్పావు- అన్న తృప్తి నాకు మిగులుతుంది" కత్తిపోటులా ఒక్కొక్కమాట అతడినోటి నుంచి స్పష్టంగా వెలువడుతోంది; అంతకుమించి ఆమె గుండెల్ని తూట్లు పొడుస్తోంది.

ఏమీ తోచనితనం కాదు— ఏమీ మాట్లాడలేని అయోమయం... పిచ్చిదానిలా కళ్ళప్పగించి చూస్తుండిపోయింది.

"ఏమిటి... ఏమిటో గొణుగుతున్నావ్... నాకు స్పష్టంగా వినిపించేలా చెప్పు" గద్దించాడతడు.

పెల్లుబుకుతున్న ఆవేశాన్ని పెదవులమాటున దాచాలని ప్రయత్నించడం లేదామె. మూర్తీభవించిన శోకదేవతలా నిల్చుండిపోయింది. ఆమె మాట్లాడడంలేదు. కాని ఆమె మాట్లాడుతున్నట్టు అతడు అభిప్రాయపడుతున్నాడు.

కొందరు అంతే!

ఎదుటివ్యక్తి ఏమీ మాట్లాడకపోయినా మాట్లాడుతున్నట్టు అనుభూతి చెందుతారు. వారికి వింతవింత శబ్దాలు, మాటలు వినిపిస్తుంటాయి.

మరికొందరు వున్నారు. వారికి అక్కడ ఎవరూ లేకపోయినా వున్నట్టు, తననే చూస్తున్నట్టు ఫీలవుతారు.

వీరికాక మరొక తెగవారున్నారు. వీరికి మనుషులు కనిపించరు. కాని వారి నీడలు కనిపిస్తుంటాయి. ఆ నీడలు వీరిని వెంబడిస్తున్నట్టు, వెంటాడుతున్నట్టు వీరు భయపడిపోతుంటారు.

ఈ స్థితిని హెలూసినేషన్ అంటారు.

ఇదొక మానసిక చుగ్మత.

వీరికి మనసులోని అభిప్రాయాలు, భయాందోళలు నిజాలుగా కనిపిస్తూంటాయి. వీరు వాటిని నిజమని నమ్ముతారు. ఎదుటివార్నికూడా నమ్మించడానికి ప్రయత్నిస్తుంటారు. సంఘంలో వీరికి వున్న హోదా-గౌరవం-స్థానం ఇతరులు వీరి మాటల్ని నమ్మేలా చేస్తుంది. ఫలితంగా ఎందరో అపవాదులకు, అపోహలకు గురవుతారు.

ఇప్పుడు జయంత్ విషయంలో జరుగుతుందీ ఇదే!

గాయత్రి పెదవి విప్పి ఏమీ మాట్లాడడంలేదు. కాని ఏదోమాట్లాడుతున్నట్టు అతడు నమ్ముతున్నాడు- ఆమె స్వరం అతడికి వినిపిస్తోంది.

ఈ సమాజంలో జయంత్ వంటి భర్తలు వేలల్లోకాదు లక్షల్లో వుంటారు. వారికి తమ భార్యలపట్ల నమ్మకం వుండదు.

వాడు భార్యల శీలాన్ని శంకిస్తుంటారు. తమ ఇంటికి స్నేహితులు వచ్చినా- పక్కింటికి ఆమె వెళ్ళినా-ఆఖరికి పాలవాడు, కూరగాయలవాడు, రిక్షావాడితో మాట్లాడినా 'రంకు' అంటగడతారు. చాటుమాటుగా ఆమె కదలికల్ని పసిగడుతుంటారు. మాటలతో, చేతలతో ఆమెని చిత్రవధ చేస్తుంటారు.

పనివాడితో- తన కొడుకు వయసున్న పాలవాడితో- ఆఖరికి భిక్షగాడితో కూడా తనకి అక్రమ సంబంధాన్ని అంటగడుతున్న భర్తని బుర్ర బద్దలుకొట్టి చంపేయాలన్న కోపం వస్తుం దామెకు. అతడ్ని మనిషిగా కాక ఓ పశువులా ఈసడించుకుంటుంది. తన దుస్థితికి కుమిలిపోతుంది. సరయిన తిండి, నిద్ర, మానసిక ప్రశాంతత లేక పీనుగులా మారుతుంది.

కొత్తచీర కట్టుకుంటే భర్తకి అనుమానం- తలలో పూలు పెట్టుకుంటే భర్తకి అనుమానం- సొంత బిడ్డలతో గాక బావమరుదులతో, మావగారితో మాట్లాడినా భర్తకి అనుమానం- నవ్వుతూ అతడి కళ్ళకు కనిపిస్తే అనుమానం!

అతడి అనుమానానికి సమిధ అయిన ఆమె నవ్వడమే మర్చి పోతుంది. బ్రతకడం కన్నా చావడానికి ఎక్కువ ధైర్యం, సాహసం కావాలి గనుక చావలేక, భర్తకి ఎదురు తిరగలేదు. భర్త తన శీలాన్ని శంకించి బయటకు నెడితే సంఘంలో తన పరిస్థితి ఏమిటి అని భయపడు తుంది. లేదు తన సొంత బిడ్డలే తనని అపార్థం చేసుకోవచ్చని అనుకుం టుంది. అందుకే అన్ని బాధలూ, చిత్రహింసలూ, హింసలూ, అవమానాలూ సహిస్తుంది.

—ఇదీ ఈ దేశంలో లక్షలాది గృహిణుల సమస్య.

కానీ దురదృష్టమేమంటే– అలా తన శీలాన్ని శంకించడం తన భర్త మానసిక దౌర్బల్యమని; అతడొక మానసిక రోగి అని; అతడ్ని వెంటనే సైకియాట్రిస్టు దగ్గరకు తీసికెళ్ళాలని ఆమెకి తెలియదు. అంతటి అమాయకురాలామె. అతడి పిచ్చి ముదిరి దుస్తులు చించుకుని రోడ్డునపడే వరకూ అలాగే మాటలు పడుతూ కన్నీళ్ళు కారుస్తూ బ్రతుకుతుంది. ఆ తరువాత పిచ్చోడి పెళ్ళాంగా సమాజం ఆమెకి ముద్రవేస్తుంది. తన పిల్లలకి కూడా ఆ పిచ్చి వస్తుందేమోనని భయపడి ఎవరూ తమతో వియ్యమంద డానికి ముందుకు రానప్పుడు మరోమారు వీడుస్తుంది.

ఇదీ ఈ దేశంలో లక్షలాది ఆడవాళ్ళ పరిస్థితి.

తమ భర్తల ప్రవర్తన విపరీతంగా వున్నప్పుడు వీరు అనుమా నించరు. 'అనుమానం' ఒక మానసిక రోగమని వీరికి తెలియదు అంత అమాయకులు వీరు.

అటువంటి లక్షలాది మందిలో గాయత్రి ఒకతి.

తానేం మాట్లాడకపోయినా ఏదోమాట్లాడినట్టు భర్త అపోహపడడం ఆమెకి అర్థమవుతూనే వుంది. కాని అర్థంకానిది ఒక్కటే– అతడికి ఏమని సమాధానం చెప్పాలి అనీ.

"ఏమిటే... నీకు ఏ పాపం తెలియదా?" రెట్టించాడు జయంత్.

తాను మనసులో అనుకుంటున్న మాట అతని నోటి వెంట విని

పించే సరికి ఆమె ముఖంలో అంత విచారంలోనూ రవంత ఆశ తొంగి చూసింది.

"గాయత్రీ... నేను అకౌంట్సు జనరల్‌ని... జయంత్‌ని. నా దగ్గర నీ కాకమ్మ కథలు పనికిరావు..." అని చెప్పడం ప్రారంభించాడు. "గాయత్రీ... నీవు సనాతన కుటుంబంలో జన్మించావు. సంధ్యావార్చనిదే మీ ఇంట్లో పచ్చినీళ్ళయినా ముట్టరు. మీకు మడి - తడి ఎక్కువ. అటువంటి కుటుంబంలో పుట్టిన నీవు వర్ణ సంకరానికి ఒడిగట్టావు నా కుల మేమిటో, గోత్రమేమిటో, వంశమేమిటో తెలుసుకోకుండా - తెలుసుకునే ప్రయత్నం చేయకుండా నన్ను ప్రేమించావు; మీ వారికి కల్లబొల్లి కబుర్లు చెప్పావు; నన్ను పెళ్ళి చేసుకున్నావు. రజిత నీ ఫ్రెండ్. ఆమెకీ ఏ ప్రేమాయణం తెలియకుండా చాలా జాగ్రత్తపడ్డావు; చాటుమాటుగా నన్ను ఎక్కడెక్కడో ఎన్నోసార్లు కలిశావు. కనిపెంచిన తల్లిదండ్రుల్ని - స్నేహితురాల్ని మోసం చేశావు. నా కోసం - నా పొందు కోసం. అటువంటి నీవు ఇప్పుడు నన్నుకూడా మోసం చేయడం లేదు అంటే ఎలా నమ్మమంటావు?" - సూటిగా ప్రశ్నించా డతడు.

స్పందించడం మానవ సహజం!

మనుషులే కాదు పశు పక్ష్యాదులూ స్పందిస్తాయి!

జీవితంలో ఎవరికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలో అంత ఇవ్వడం జరుగుతుంది. ఒక స్త్రీ జీవితంలో కన్నవారికి ఒక రకమైన ప్రాధాన్యత వుంటుంది - కట్టుకున్న వాడికి వేరొక ప్రాధాన్యత వుంటుంది - తాను కన్నవారికి మరొక ప్రాధాన్యత వుంటుంది.

తాను కన్నవారి కోసం తనని కన్నవార్ని, కట్టుకున్నవాడ్ని కూడా త్యాగం చేస్తుంది స్త్రీ. ప్రేమ వేరు, కామం వేరు. తాను ప్రేమించిన వాడి కోసం - తనని ప్రేమించిన వాడి కోసం ఆడపిల్ల ఆస్తిని, అంతస్తుని వదులుకోవడానికి దుస్సాహసం చేస్తుంది.

ఈ రోజున ప్రేమ వివాహాలలో నూటికి తొంభై శాతం ఆడవారు తమ ఇంట్లో తెలియకుండా – తెలియనివ్వకుండా జాగ్రత్తపడుతూ అత గాడ్ని చాటుమాటుగా కలుసుకునేవారే; లేఖల ద్వారా, ఫోనుల మీద స్వీట్ నథింగ్స్ ఎక్సేంజ్ చేసుకున్నవారే.

ఆ సమయంలో ఏ ఆడపిల్లా తన చర్యల్ని మరో కోణం నుంచి చూడదు. అతగాడిపట్ల ఆమెకు వుండే నమ్మకం అటువంటిది.

కాని ఈ రోజున జయంత్ అదే విషయాన్ని ఎత్తి చూపుతూ– "గతంలో నీ కన్నవారి కళ్ళుగప్పి నన్ను కలిశావు. ఈ రోజున నన్ను వీమార్చి మరొకడితో కులకడం లేదు అన్న నమ్మకం ఏమిటి?" – అని ప్రశ్నిస్తున్నాడు జయంత్.

అతడు అందగాడు

— చదువుకున్నవాడు

— గొప్ప హోదాలో వున్నవాడు.

సంస్కారం లేని ఆ చదువు ఎందుకోసం?

— జీవితంలో కొన్ని మధుర స్మృతులుగా మిగిలిపోతాయి. ఆ మధుర స్మృతుల్ని మంట గలిపేవాడూ ఓ మనిషేనా?

అటువంటి వాడికి భార్యగా ప్రతికితేనేం, లేకుంటేనేం?

అసలు అటువంటి వాణ్ణి మనిషిలా ఎందుకు చూడాలి?

— జుగుప్స, ఏహ్యం, తనపై తనకే కసి; అంతకుమించిన హేయ మైన భావన ఆమెను ఆవరించింది.

అటువంటి పశువుతో మాట్లాడడం అనవసరం – అటువంటి వాడి మొహంలోకి చూడాలంటేనే కలవరం – అన్నట్టుగా దృష్టిని పక్కకు మరల్చింది.

ఆమె మౌనం; ఆమె నేల చూపులు అతడి అనుమానానికి మరింత బలాన్ని ఇచ్చాయి.

నవ్వుకుంటూ నెమ్మదిగా రెండు అడుగులు ముందుకేశాడు. అలా

ముందుకు నడుస్తూనే కారితో తబుష్ మూకాడు. జేబులో నుంచి సిగరెట్ హ్యాకెట్ తీసి సిగరెట్ వెలిగించే ముందు చేతిలోని సూట్‌కేసు కింద పెట్టాడు.

"గాయత్రీ" అంటూ ఆమెని సమీపించాడు.

అతడి పిలుపుకి – అడుగుల సవ్వడికి అప్రయత్నంగా తలెత్తింది.

అతడి పెదవుల మధ్య సొగసుకక్కుతున్న సిగరెట్... అంతకు మునుపు యాష్ ట్రేలో కనిపించిన సిగరెట్... మోర్ సిగరెట్.

సిగరెట్ తాలూకు మిస్టరీ పూర్తిగా విడిపోయింది.

తమ ఇంట్లోకి తనకి తెలియకుండా సిగరెట్ ఎలా వచ్చిందో అర్థమయింది. ఆఫీసు గోడలపై అసభ్యరాతలు...

ఆఫీసు నోటీసు బోర్డులలో అభ్యంతరకరమైన ఫోటోలు...

తాను స్నానం చేస్తుండగా, ఆదమరచి నిద్రపోతుండగా తీసిన ఫోటోలు... ఒక్కొక్కటే గుర్తొచ్చాయి.

అంతటి గంచరగోళానికి అసలు కారకు డెవరో తెలిసింది.

నగ్న చిత్రాలు గీసే చిత్రకారులు వుండవచ్చు; ఫోటోలు తీసే ఫోటోగ్రాఫర్స్ వుండవచ్చు. కాని భార్య నగ్న – అర్ధనగ్న ఫోటోలు ఆమెకి తెలియకుండా తీసే భర్తలు వుంటారా?

— ఆమె ఆలోచించే శక్తిని కోల్పోయింది.

ఆ నిర్వికార నిరామయస్థితితో జయంత్ తనని సమీపించినట్లుగాని, బొమ్మకు చుట్టిన దుస్తుల్ని తొలగించినట్లు తన ఒంటిపై వున్న దుస్తులు తొలగిస్తున్న వైనాన్ని గాని గుర్తించలేదు.

స్పృహలోకొచ్చి తన ఒంటిమీద దుస్తులు లేవని గుర్తించేసరికి జరగవలసిందంతా జరిగిపోయింది.

జుత్తు పట్టుకుని ఆమెని డబుల్ కాట్‌వైపు లాక్కెళ్ళాడు.

ఆమె ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా డబుల్‌కాట్ మీదకు ఆమెని చేర్చాడు. ఆమె వలెనే తానూ తయారయి ఆమెని ఆక్రమించుకోసాగాడు.

అతడి ఉనికినే అసహ్యించుకుంటున్న ఆమె ప్రతిఘటించబోయింది.

ఆమె ప్రతిఘటిస్తున్న కొద్దీ అతడిలోని ఉత్సాహం ఉరకలు వేసింది. మరింత రెచ్చిపోయాడు.

ఆమె ఓ నిర్ణయానికి వచ్చింది – తన శక్తినంతా వొడ్డి అతడ్నుంచి విడిపోవడానికి ప్రయత్నించసాగింది. అప్పుడుగాని ఆమెకి తెలియలేదు– తానెంత శక్తిహీనురాలో; అతడి ముందు తానెంత అల్పురాలో!

కాళ్ళ కింద ఎండుటాకులు విరిగిపోయినట్టు–ప్రతిఘటించి ప్రతిఘటించి అతడి శరీరం కింద సెమ్మసిల్లిపోయింది గాయత్రి.

ఆమె వైఫల్యంతో అతడు విజయహాసం చేశాడు.

అమితోత్సాహంతో కదలసాగాడు.

అలా కదులుతున్న అతడి కో ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనను ఆచరణలో పెట్టడానికి కాబోలు, కదులుతున్న వాడల్లా ఆగిపోయాడు. అలాగే వున్న స్థితినుంచి విడిపోకుండా కాలుతున్న సిగరెట్‌ని ఆమె గుండెల కొసల మీద అంటించాడు.

తనపై ఆచ్ఛాదనగా వున్న వ్యక్తి అటువంటి హేయమైన పని చేస్తాడని ఊహించనయినా ఊహించని గాయత్రి కెవ్వుమన్నది.

ఆమె మథపడుతున్న కొద్దీ అతడిలోని పైశాచికత్వం పురివిప్పి నాట్యమాడసాగింది.

అంతటితో అతడు ఆగలేదు – ఆమె గుండెల మీద కాల్చడంతో తృప్తి పడలేదు ఆమె తొడల మీద కాల్చడానికి లేచాడు.

పరాయి వ్యక్తికి దుస్తులు తీసి చూపించలేని చోటల్లా సిగరెట్‌తో కాల్చడం ప్రారంభించాడు. ఆమె ఏడుస్తున్న కొద్దీ అతడు నవ్వుతున్నాడు

–ఆమె దణ్ణాలు పెట్టిన కొద్దీ రెచ్చిపోయాడు. అతడి చేతికి దొరక్కుండా ఆమె ఆ గదంతా తిరుగుతుంటే ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. ఆమెని ఆ చిన్న గదిలోనూ ఒక చోట ఉండనివ్వలేదు. గడంతా తిప్పాడు – రొప్పుతూ రోజుతూ గుండె లవిసేలా ఆమె ఏడుస్తుంటే అతడు ఆనందాన్ని అనుభవించసాగాడు.

అలా ఎంజాయ్ చేస్తూ చేస్తూ– విరగబడి నవ్వుతూ– నిల్చోలేక కూలబడ్డాడు. నేలమీదే పడిపడి నవ్వసాగాడు. అలా నవ్వుతూనే క్రమ క్రమంగా మగతలోకి జారిపోయాడు.

గంజాయి– మార్ఫిన్– హెరాయిన్ ఇవ్వలేని 'కిక్' తన చేతిలోని సిగరెట్ ఆమె శరీరం మీద మిగిల్చిన చురకలు ఇచ్చాయి.

ఆ మత్తులోనే హాయిగా పడుకున్నాడు.

నిద్రలో కూడా పైశాచికానందాన్ని అనుభవిస్తున్నట్లున్నాడు– నవ్వుకుంటున్నాడు.

అలా ఆదమరచి నిద్రపోతున్న ఆ పశువు బుర్ర బద్దలు కొట్టాలన్న ఆలోచన మాత్రం గాయత్రికి రాలేదు. ఆమెకు వచ్చిన ఆలోచన ఒక్కటే– ఈ ఇంట్లో, ఈ ఏ.సి. గదిలో— ఇంత గొడవ జరుగుతున్నా బయటి వారెవరికీ తెలియదు. రేపు ఇతడు నా ప్రాణాలు తీసినా ఇంతేగదా...

అక్కడే ఆగిపోయాయి ఆమె ఆలోచనలు.

ఈ ఇంట్లో అటువంటి హత్యలు ఇప్పటివరకు జరిగి వుండలేదన్న నమ్మక మేమిటి?

ఇంతటి పైశాచికత్వానికి పాల్పడిన వ్యక్తి అంత పని చేయలేడంటే నమ్మడమెలా ?

ఇక్కడే ఈ గదిలోనే ఎవరో ఒకర్ని చంపి ఈ గదిలోనే పాతేసి వుంటాడు. ఈ గది రాళ్ళు తీస్తే ఎన్ని శవాలు కనిపిస్తాయో...

ఈ అనుమానం రావడమే తరువాయి గజ గజ వణికిపోయింది.

గదిలో తానూ... అతడూ...

అతడు ఆదమరచి నిద్రపోతున్నాడు...

అక్కడ్నించి పారిపోవడానికి ఇదే తరుణం...

అంతలోనే ఓ అనుమానం– గది తలుపు తీస్తే, ఆ శబ్దానికి అతడు మేల్కొనవచ్చు; తన ప్రయత్నాన్ని పసిగట్టవచ్చు; ఎప్పుడో చేసే హత్య ఇప్పుడే చేయవచ్చు.

ఈ ఆలోచన బాగానే తలుపు తీయడానికి కూడా జంకింది. అతడు అలాగే నిద్రపోతూ వుంటే బాగుణ్ణు– అనుకున్నది.

ఈ రాత్రి ఎంత తొందరగా తెల్లవారుతుందా– అనుకున్నది.

శబ్దం చేయకుండా బితుకు బితుకు మంటూ అలాగే గోడకి చేరబడి కూర్చుంది.

ఆమె ఎంత తొందరగా తెల్లవారుతుందా– అని ఆమె తొందరపడిన కొద్దీ అంత ఆలస్యంగా తెల్లవారింది.

అతడు నిద్రలో కదలడం గమనించింది. ఇహ ఆలస్యం చేయకుండా చేతికి అందిన చీర తీసుకుని బాత్రూమ్‌లోకి పరుగెత్తింది. లోపల గడియ పెట్టుకున్న తరువాతగాని ఆమె గుండెలు కుదుట పడలేదు. ఈ ఆలోచన ముందే రానందుకు తననితాను తిట్టుకుంటూ ఎదురుగా ఉన్న అద్దంలో తన రూపాన్ని చూసుకుంది. గుండెల మీద సిగరెట్‌తో కాల్చిన చురకలు:

తానెవరు– తన కుటుంబం ఎటువంటిది– తాను జయంత్ గురించి తనకేం తెలుసని తానీ నిర్ణయం తీసుకున్నది?

– ఇలా ఆలోచిస్తున్న కొద్దీ ఆమెలో దుఃఖం సుడులు తిరిగింది. వెచ్చని కన్నీళ్ళు చెక్కిళ్ళ మీదుగా జలజల జారడం ప్రారంభించాయి.

అంత దుఃఖంలోనూ ఈ పర్యాయం ఆలోచించడం ప్రారంభించింది.

"నా ఈ సమస్యకి పరిష్కారం ఏమిటి!" అన్నదే ఆమె ముందున్న ప్రశ్న. "జయంత్‌ని విడిచి వెడితే..."

"ఎక్కడికి వెళ్ళాలి?"

"పుట్టింటికి..."

"అమ్మా, నాన్నా రాములవార్ని పూజిస్తారు. రాములవారు మానవ జన్మ ఎత్తితే ఎలా వుంటారు అని ప్రశ్నిస్తే, 'జయంత్‌లా వుంటారు' అని సమాధానమిస్తారు అటువంటి అమ్మా, నాన్నా జయంత్ నిజస్వరూపం తెలిస్తే తట్టుకోగలరా?" అని అనుకున్నది గాని, తాను చెప్పేది వాళ్ళు

నమ్ముతారా అని ఆలోచించలేదు ఆ అమాయకురాలు.

"లేదు... నాన్నగారు ఈ షాక్‌కి తట్టుకోలేరు..." తనకి తానే సమాధానం చెప్పుకొన్నది.

అప్పుడు వినిపించింది తలుపు చప్పుడు...

జయంత్ నిద్ర లేచాడన్నమాట!

"ఆ... తల స్నానం చేస్తున్నాను" అంటూ షవర్ తిప్పింది.

వీలయినంతసేపు బాత్రూమ్‌లో కాలక్షేపం చేయాలన్నదే ఆమె ధ్యేయం.

పూర్తిగా లెల్లవారిందని నిర్ధారించుకున్న తరువాతగాని తలుపు తెరవలేదు...

తలకు తువ్వాలు చుట్టుకుని, ఒంటి నిండా చీరతో వచ్చిన గాయత్రిని చూస్తూ "ఏమిటి ఇంతసేపు బాత్రూమ్‌లో వున్నావు- చూడు కాఫీ ఆరిపోయింది" అన్నాడు డైనింగ్ టేబుల్ మీదున్న కాఫీ కప్ చూపిస్తూ!

అంటే తన కోసం కాఫీ తయారు చేశాడన్న మాట!

- ఒక్క క్షణంపాటు మనసు గాడి తప్పింది. అంతలోనే తనని తాను సంబాళించుకుంది.

"ఏమిటి పొద్దున్నే స్నానం చేశావ్..." మళ్ళీ అడిగాడు జయంత్.

ఈ పర్యాయం సమాధానం కోసం తడుముకోలేదు. "ఆడవాళ్ళు పొద్దున్నే తలారా స్నానం చేయవలసిన రోజులు నెలకు మూడు వుంటాయి"- జీవితంలో తొలిసారిగా జయంత్‌కి అబద్దం చెప్పింది గాయత్రి.

"అలాగా..." అన్నట్టుగా తలూపాడు. అంతలోనే ఏదో గుర్తొచ్చిన వాడిలా అడిగాడు- "రాత్రి నేనేమైనా గొడవ చేశానా?" అని!

అతడి ప్రశ్నకు షార్ప్‌గా రియాక్టు అయింది గాయత్రి- అతడి ముఖంలోకి చూసింది.

నిజాయితీ, అమాయకత్వం కనిపించాయి. అంతలోనే ఆ ఇంటి ఆవరణలో శవాలు పాతిపెట్టబడ్డ అనుమానం మనసులో మెదిలింది.

జయంత్‌కి ఏ అనుమానమూ రాకుండా జాగ్రత్తపడింది గాయత్రి. జయంత్‌ని ఆఫీసుకి పంపి ముఖ్యమయిన తన వస్తువులన్నీ సూట్‌కేసులో సర్దుకుని బయటపడింది. అయితే ఆమె తిన్నగా తన కన్నవాళ్ళింటికి వెళ్ళలేదు. పబ్లిక్ టెలిఫోన్ నుంచి రజితకు ఫోను చేసింది– తాను వున్న ప్రదేశానికి వెంటనే రమ్మని.

* * *

"చిరంజీవీ..." అన్న పిలుపుతో, బయటకు వెళ్ళబోతున్న వాడల్లా ఆగి, "ఏమిటి నాన్నగారూ..." అని అడిగాడు.

ఆంజనేయుల్ని ఇంట్లో వారెవరూ పేరు పెట్టి పిలవరు. 'చిరంజీవీ' అనే పిలుస్తారు.

"కరెంటు కోతవలన పంపులు సరిగా రావడం లేదు. ఇంట్లో తాగే నీళ్ళకే ఇబ్బంగా వుంది. రోజూ ఉదయం రెండు డ్రమ్ములు నీళ్ళు పోసే వాడు వున్నారేమో చూడరాదూ..." అన్నాడు తండ్రి.

"అలాగే..." అన్నట్టుగా తలూపాడు.

తండ్రీ కొడుకులు ఇద్దరూ అలా ఇంటి ముందు మాట్లాడుకుంటుండగా లోపల జరగరానిది జరిగింది. గర్భిణీ అయిన సరసికి కడుపులో నొప్పి ప్రారంభమయింది. మంచం మీద నిలవలేకపోతోంది.

– ఎటూ కాని నెలలు. ఇదేమిటి? అని బెంబేలు పడిపోతోంది అత్తగారు.

ఏదైనా అరగనిది తిన్నదేమో– అన్న అనుమానం పటాపంచలయి, భయం ఆవహించిందామెను. వెంటనే కొడుకుని పిలిచి "లేడీ డాక్టరు దగ్గరికి వెళ్ళాలి" అని చెప్పింది.

భార్య పరిస్థితి చూశాడు ఆంజనేయులు.

ఆ స్థితిలో స్కూటర్‌మీద హాస్పిటల్‌కి వెళ్ళడం అసాధ్యం-అనుకున్నాడు. ఆటోరిక్షా తీసుకొచ్చాడు. భార్యతోపాటు తల్లిని కూడా వెంట బెట్టుకొని హాస్పిటల్‌కి వెళ్ళాడు.

అత్తగారి భయమే నిజమయింది.

సరసికి ప్లీడింగ్ ప్రారంభం అయింది.

హాస్పిటల్‌కి వెళ్ళగానే సరసిని చూసి పెదవి విరిచింది డాక్టరు.

గర్భం నిలవలేదు.

విషయం తెలుసుకున్న సరసి సీరియస్‌గా అయింది. పుట్టబోయే బిడ్డ గురించి తాము ఎన్ని కలలు గన్నారు?

అంత ఖర్చు పెట్టి కుంకుమ పువ్వా- బాదం పప్పు తిన్నది ఎందుకేనా?

—సరసికి ఏడుపు ఆగలేదు.

ఆమె ఏడుపు చూసిన మిడ్‌వైఫ్ యథాలాపంగా అన్నట్టు అన్నది "ఎందుకు ఏడుస్తావ్, చేయవలసిందంతా చేసి? నీ అపరిశుభ్రత వల్లనే పండంటి మగబిడ్డ పోయాడు"

అంతే!!

మగబిడ్డ పోయాడా?

అదీ తన అపరిశుభ్రత వలనా?

"నా అపరిశుభ్రత వలన నా బిడ్డ నాకు దక్కకుండాపోయాడు. నా బిడ్డని నేనే చేజేతులా పోగొట్టుకున్నాను"

స్వగతంగా అనుకుంటున్నట్టే పైకి అన్నది-పెరిమెట్రి చూపులు చూస్తున్న సరసి!

మిడ్‌వైఫ్ కుంకుమ పువ్వు తదితరములు తిన్నందున ఇన్‌ఫెక్షన్ చేరింది- అన్న ఉద్దేశంతో పైవిధంగా అంటే, సరసి మరోలా అర్థంచేసుకున్నది.

* * *

గాయత్రి ఫోను చేసింది- తనకు తానుగా!

గాయత్రి గొంతులోని తొట్రుపాటుని గమనించింది రజిత. ఇహ

ఆలస్యం చేయలేదు. "ఇప్పుడే వస్తాను– అర్జంటు పని వుంది" అని కొలీగ్స్‌కి చెప్పి హుటాహుటిన బయల్దేరింది; గాయత్రి చెప్పిన సంకేత స్థలానికి చేరుకుంది.

రజితను చూస్తూనే కావలించుకుని బావురుమన్నది. చిన్నపిల్లలా ఆమె అలా హఠాత్తుగా కావలించుకుని ఏడ్వడం చూసి బిత్తరబోయింది రజిత. అంతలోనే, "రజితా... నాకు బ్రతకాలని వుంది; నాకు చచ్చిపోవాలని లేదు" అని ఏడుస్తూనే గాయత్రి చెప్పడం విన్నది. చుట్టూ వున్నవారు తమవైపు గుచ్చిగుచ్చి చూడటం గమనించింది. ఇహ అక్కడ నిలబడి మాట్లాడుకోవడం భావ్యంకాదని గమనించి ఆటో పిలిచింది. రజిత వెంట అనాలోచితంగా ఆటోలో కూర్చుంది గాయత్రి.

గాయత్రి చెబుతున్నదేమిటో, తక్షణం చేయవలసిందేమిటో బోధపడని రజిత ఓ స్టార్‌హోటల్ అడ్రస్ చెప్పింది ఆటో డ్రైవర్‌కి.

ఆ ఆటోలో కూర్చున్నంతసేపు ఏడుస్తూనే వుంది గాయత్రి– ప్రశ్నలతో ఆమెనుంచి సమాధానం రాబట్టే ప్రయత్నం చేయలేదు రజిత.

ముందుగా స్టార్ హోటల్ రెస్టారెంట్‌కి వెళ్ళారు. గాయత్రిని చల్లటి నీళ్ళతో ఫేస్ వాష్ చేసుకోమని చెప్పి స్టీవర్డ్‌కి ఒక పాట్ టీ ఆర్డరు ఇచ్చింది.

గాయత్రి ఫేస్ వాష్ చేసుకుని రావడం– సప్లయర్ టీ పాట్ తీసుకురావడం దాదాపుగా ఒకే పర్యాయం జరిగింది.

గాయత్రి నుంచి ప్రశ్నలద్వారా తనకు కావలసిన సమాచారం రాబట్టడానికి ప్రయత్నించలేదు రజిత పాట్‌లోని టీ కప్పులలోకి సర్దుతూ చెప్పనాగింది— "గాయ్! వేసవికాలం అంటూ ఒకటి వుంటేనే చలికాలం విలువ, మాధుర్యం తెలిసేది. కష్టాలు వుంటేనే సుఖాల అనుభూతి అనుభవంలోకి వచ్చేది. ఆనందాన్ని ఎలా అనుభవిస్తామో విషాదాన్ని కూడా అలాగే అనుభవించగలగాలి. ఇటీజ్ నథింగ్ బట్ ఏ డిగ్రీ ఆఫ్ వేరి

యేషన్... ఆ అనుభవాన్ని అనుభూతిగా మార్చుకోలేక, మార్చుకునే మానసిక పరిపక్వత లేక చాలామంది ఆత్మహత్యకి ప్రయత్నం చేస్తారు. జీవితంలో సవాళ్ళకి ఎదురొడ్డి నిలబడాలి. ఇద్దరు మల్లయోధుల్లో ఒకరు గెలిస్తే రెండవవారు ఓడిపోవడం భాయం. కాని జీవితంలో అలా కాదు... ప్రతి జయమూ, ప్రతీ పరాజయమూ కొన్ని అనుభూతుల్ని మనసుపై ముద్ర వేస్తుంది వుయ్ మస్ట్ ఎంజాయ్ దోజ్ ఎక్స్‌పీరియన్సెస్; రాళ్ళు సయితం ఎండకి వేడెక్కి వర్షానికి చల్లబడతాయి. ఒక మనిషి మరో మనిషి సాంగత్యంలో ఆనంద విషాదాలు అనుభవించడం సహజం. ఇప్పుడు చెప్పు..."

రజిత మాటలకన్నా, గాయత్రి తాను చెప్పదలచుకున్నది చెప్పే ముందు రజిత సృష్టించిన వాతావరణం ఆమెను విపరీతంగా ప్రభావితం చేసింది.

దుఃఖంలో వున్న మనిషి ఆత్మీయుల్ని చూడగానే మరింత దుఃఖ పడతారు. ఆ దుఃఖంలో తాము చెప్పదలచుకున్నది ఏదీ సరిగ్గా చెప్పలేరు; చెప్పకుండా వుండలేరు. ఏదో చెప్పాలనుకొని మరే ఇంకెక్కడో ప్రారంభిస్తారు. ఆ పరిస్థితిని అధిగమించడానికే ఆటోలో ఏ సంభాషణా రానివ్వలేదు రజిత. హోటల్‌కి చేరుకున్న తర్వాత- చల్లటి నీళ్ళతో ఫేస్ వాష్ చేసుకుని రమ్మన్నది.

ఆ స్టార్ హోటల్ వాతావరణమంతా చల్లగా వుంది; ఆహ్లాదకరంగా వుంది. దానికితోడు రష్‌గా లేదు- తామిద్దరికీ ప్రైవసీ.

ఇంట్లో- జయంత్ సాంగత్యంలో బితుకుబితుకుమంటూ రాత్రంతా గడిపిన ఆమెకి రజిత సాంగత్యం- ఆ హోటల్ వాతావరణం రిలాక్సింగ్ మూడ్‌ని క్రియేట్ చేశాయి.

ఫేస్ వాష్ చేసుకుని ఫ్రెష్‌గా తయారయి వచ్చిన ఆమెకి వేడి వేడి టీ ఇచ్చింది. టీ ఇస్తూ ముందుగా తాను మాట్లాడింది- రజిత; గాయత్రికి ఆలోచించుకునే అవకాశం ఇస్తూ.

మారిన పరిసరాలు- మారిన వాతావరణంతోపాటు-ఆమె మానసిక స్థితి; ఆమె ఆలోచనలుకూడా మారాయి.

అంతకు పావుగంట క్రితం వెక్కిపడినట్లుగా ఇప్పుడు వీడ్వటం లేదు నింపాదిగా ఇంట్లో తాను ఎదుర్కొంటున్న పరిస్థితిని- రాత్రి అనుభవాల్ని పూసగుచ్చినట్టు చెప్పింది. నిండుకుండలా వున్న రజిత గాయత్రి చెబుతున్నది వింటూనే కలత చెందింది.

ఆఫీసు గోడలమీద కనిపించిన అసభ్య రాతలకు కారకుడు ఎవరో తెలిసింది- పిక్నిక్‌కి వెళ్ళినప్పుడు అసభ్య ఫోజులు తీసిన వ్యక్తి ఎవరో అర్థమయింది. తాను ఇంతకాలం- జయంత్ సృష్టించే స్టేట్‌మెంట్స్‌లో తప్పులు దొర్లుతుంటే మానసికంగా అతడు ఆరోగ్యంగాలేడని అనుకున్నది గాని ఇంతగా దిగజారిపోయాడని గ్రహించలేకపోయింది.

చేతి వాచీవైపు చూసుకున్న రజిత బిల్ పే చేస్తూనే, "లే... వెళ్దాం" అన్నది గాయత్రిని ఉద్దేశించి.

ఎక్కడికి వెళ్ళాలి? అన్నది తెలుసుకనే గాయత్రి రజితకు ఫోను చేసింది. ఎక్కడికి అన్నది నిర్ధారణ కాపుండా రజిత "వెళ్దాం...లే" అనడంతో అనాలోచితంగా ఎలా లేచిందో, అడ్డేషిధంగా "ఎక్కడికి"అని అడిగింది.

"మీ ఇంటికి.. అదే జయంత్ బంగ్లాకి" గాయత్రికి అర్థమయ్యేలా చెప్పింది.

విషయం వింటూనే కుర్చీలో కూలబడింది గాయత్రి.

"గాయత్రీ...ఇహ నీకువచ్చిన ప్రమాదం ఏమీలేదు నీకుఅండగా నేను వుంటాను కాని జయంత్‌వద్ద స్టాఫ్ పిక్నిక్ ఫోటోలు, నీ ఫోటోలు వున్నాయి అవి అతని వద్ద వున్నంతకాలం మనకి ప్రమాదం. ముందు ఆ ఫోటోలని, నెగిటివ్స్‌ని నాశనం చేయాలి. లేకుంటే అటువంటి సైకోపాత్ ఆ ఫోటోలని ప్రతి బస్ స్టాపులోను అతికించగలడు"

రజిత మాటలు వింటూనే వణికిపోయింది. గాయత్రి- ఆమె

కళ్ళముందు తన నగ్న ఫోటోలు బస్ స్టాప్పులో డిస్ప్లే చేసినట్టు కనిపించ సాగాయి.

"గాయత్రీ... ఈ క్షణాన మనం పోలీసులకి ఫిర్యాదు చేస్తే పోలీసులు రెయిడ్ చేసి ఫోటోలు, నెగిటివ్స్ స్వాధీనం చేసుకుంటారు. అతడిపై కేసు బుక్ చేస్తారు. అటువంటి మానసిక రోగికి ఇవ్వవలసింది పనిష్మెంట్ కాదు – షాక్ ట్రీట్‌మెంట్. అది రెండవ ఘట్టం. ముందు మనం – ఈ విషయమై అల్లరి పడకుండా – ఇంట్లోని నెగిటివ్స్‌ని, ఫోటోలని చేజిక్కించుకోవాలి; తగుల బెట్టాలి" – గాయత్రికి ఆలోచించుకునే వ్యవధి కూడా ఇవ్వకుండా బయల్దేర దీసింది. ఇద్దరూ బంగ్లాకి బయల్దేరారు.

తన ఇల్లు సమీపిస్తుంటే గాయత్రి కాళ్లు వణికాయి.

ఆమె భయానికి కారణం లేకపోలేదు తాను బీరువా తెరచి ఫోటోలు చూస్తుంటే ఆ ఫోటోలు అక్కడికి ఎలా వచ్చాయో సంజాయిషీ ఇచ్చుకోవలసినవాడు, తాను బీరువా తెరచినందుకు విపరీతార్థాలు తీశాడు. మిండ మొగుడు కోసం మాటా ముల్లె సర్దుకుంటున్నావని ఆరోపించాడు. అటువంటి వాడు ఇప్పుడు రజితని కూడా చూస్తే రజిత సంధాన కర్తగా వ్యవహరిస్తోందని ఆడిపోసుకుంటాడు. మూడో మనిషి తమ మధ్య వున్నదన్న సంగతే మర్చిపోయి తిడతాడు.

–అందుకే గాయత్రి భయపడుతోంది.

అలా తిట్టేది జయంత్ ఒక్కడే కాదు. ఈ సభ్య సమాజంలో అటువంటి జయంత్‌లు ఎందరో వున్నారు.

తమ తాగుడు వ్యసనాన్ని—

తమ జూదం వ్యసనాన్ని—

తమ వ్యభిచార వ్యసనాన్ని—

ఒక్క మాటలో చెప్పాలంటే తమ బలహీనతల్ని కప్పిపుచ్చుకోవ

దానికి; భార్య తప్ప వ్యసనాల్ని వేలెత్తి చూపకుండా వుండడానికి మగవాడు వుపయోగించే అస్త్రం- ఆమె శీలాన్ని వేలెత్తి చూపడం!

ఆమె ఫలానా వాడితో తిరుగుతుందని అతడు గొంతు చించుకుంటే ఆమె సిగ్గుతో చితికిపోయింది. పరాయివాళ్ళ మొహంలోకి చూడడానికి భయపడుతుంది. ఇంట్లో నుంచి బయటకు రావడమే మానేస్తుంది. భర్త ఎక్కడ నోరు తెరుస్తాడో, తనని ఎక్కడ వీధిలో పెడతాడోనని బితుకు బితుకుమంటుంది.

-గాయత్రి భయాందోళనలతో ప్రమేయం లేకుండా గాయత్రితో బీరువా తెరిపించిన రజిత ఆ ఫోటోలను, నెగిటివ్స్‌ని గ్యాస్ స్టౌ మీద తగులబెట్టింది.

ఆ పని పూర్తయిన తర్వాత అన్నది రజిత: "గాయత్రీ... నేను మొదట్నుంచీ అనుమానిస్తూనే వున్నాను. కాని నీవు కూడా నా నుంచి దాచావు పెళ్ళికి వరుని ఆస్తి, చదువు, ఉద్యోగం, అందం చూస్తారు మనవారు. జాతకాలు కరిస్తే శుభ ముహూర్తం చూసి పెళ్ళి చేస్తారు. కాని పెళ్ళికి ముందు- అతడికి వంశపారంపర్యంగా వచ్చే జబ్బులు ఏమైనా వున్నదీ లేనిదీ గమనించం సైకలాజికల్‌గా అతడి ప్రవర్తనని స్టడీ చేయం. పెళ్ళికి ముందు 'కౌన్సిలింగ్' అనేది ఒకటి వుంటుందని, కాబోయే భార్యా భర్తలు కౌన్సిరింగ్‌కి వెళ్ళడం మంచిదని మనకి తెలియదు. అందుకే మన వివాహాలు విఫలమయ్యేది. బెటర్ లేట్ దేన్ నెవర్... రా, ఇక్కడ ఇహ ఒక్క క్షణం కూడా వుండవద్దు.

"ఎక్కడికి...?"

"ఇంకెక్కడికి - మీ అమ్మా నాన్న దగ్గరికి"

"వద్దు రజితా... శ్రీరాముడు మళ్ళీ జన్మ ఎత్తితే జయంత్‌లా వుంటాడని మా వాళ్ళు అనుకుంటారు. జయంత్ విషయం వింటే మా వాళ్ళు తట్టుకోలేరు. పైపెచ్చు నాన్నగారి ఆరోగ్యం సరిగా లేదు..."

"డోన్ట్ బి ఫూలిష్... నిన్ను మీ వాళ్ళ దగ్గరికి కాకపోతే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో వుంచగలను. లేదా మా ఇంటికి తీసుకెళ్ళగలను. కాని నేను కోరుకుంటున్నది- నీ జీవితానికి శాశ్వత పరిష్కారాన్ని. ఈ రోజున కాకపోతే రేపయినా మీ వాడికి తెలియవలసిందే..."

"లేదు రజితా... భర్తని విడిచిన భార్యని మావాళ్ళు గౌరవించరు"

"గాయత్రీ... ఇది సతీ అనసూయల కాలం కాదు. ఇరవయ్యో శతాబ్దం. ప్రస్తుతం స్త్రీ ఎదుర్కొంటున్న సమస్య- వర్ణాంతర వివాహం కాదు; కట్న సమస్య కాదు. ఉద్యోగ సమస్య. ఉద్యోగం చేస్తున్న స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వుంటుంది ఆర్థిక స్వాతంత్ర్యంతో వ్యక్తిత్వం వస్తుంది. వ్యక్తిత్వంతో సామాజిక విలువ, గౌరవం, గుర్తింపు లభిస్తాయి. ఒక మానసిక రోగితో రోజూ తన్నులు తింటూ, ప్రతి రాత్రీ ఓ కాళరాత్రిలా గడపవలసిన అవసరం నీకు లేదు. పెళ్ళయి కొద్ది నెలలే అయింది. ఈ కొద్ది కాలాన్ని పీడకలలా మర్చిపో. నీ జీవితాన్ని నీవు సరిదిద్దుకో... ముందు ఈ కూపం నుంచి బయటపడు. తర్వాత ఏమిటి అన్నది ఆలోచిద్దాం..."

"అది నా వల్ల కాదు రజితా..."

"అని నీవు అనుకుంటున్నావు. కాని అది నీకు అసాధ్యం కాదు. అసాధ్యమే అయితే నీవు తెగించి సూట్‌కేసుతో ఈ ఇంటి నుంచి బయటకు వచ్చేదానివి కాదు... పద" అంటూ బలవంతాన బయల్దేరదీసింది.

తన ఇంటికి తీసుకెళ్ళింది.

"గాయత్రీ... జయంత్ మానసిక రోగి. అతడితో నేను మాట్లాడతాను. డాక్టర్ అభినయ్ దగ్గరకు తీసుకెళ్తాను. అతడి వ్యాధి తగ్గితే తిరిగి అతడితో నీవు కాపురం చేస్తావు. అతడి వ్యాధి తగ్గకపోయినా, అతడు డాక్టరు దగ్గరికి రావడానికి అంగీకరించకపోయినా- అతడి జీవితం అతడిది; నీ జీవితం నీది. సాధారణంగా ఈ మానసిక రోగులు తాము మానసిక రోగులమని అంగీకరించరు, డాక్టర్ని సంప్రదించరు..."

"కాని రజితా... మొగుడ్ని విడిచిన ఆడదాన్ని ఈ సమాజం" అంటూ ఇంకా ఏదో చెప్పబోతుండగా, "హోస్టెటాక్ రబ్బిష్... పెళ్ళి... ఏమిటి? కొందరికి అదొక బిజినెస్. మరి కొందరికి అదొక కాంట్రాక్టు. ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే ఆమె మెడలో తాళి కట్టేతాడు మగవాడు. అలాగే అబ్బాయి ఆస్తి, చదువు, ఉద్యోగం చూసి తాము పెట్టే కట్నపు డబ్బుకి సరిపోతేనే పెళ్ళిచేసుకుంటారు అమ్మాయిలు. ఇక్కడ అభిరుచులకు - అభిప్రాయాలకు విలువ, గుర్తింపు, గౌరవంలేదు. అంతా బిజినెస్. భార్య పోతే ఆరు నెలల్లో పెళ్ళి ప్రయత్నాలు ప్రారంభిస్తాడు మగవాడు- పిల్లలు వున్నా. కాని పిల్లలు వున్న ఆడది ఆ ప్రయత్నం చేయలేదు. కారణం- ఆడది లేకుండా మగవాడు బ్రతకలేడు; పిల్లల్ని విడిచి ఆడది తన సుఖం తాను చూసుకోలేదు- అనడంలో వాస్తవం తక్కువ; హిపోక్రసీ ఎక్కువ. స్త్రీ కోరుకునేది తన సుఖం- అంతకు మించి తన పిల్లలకి తనకి సాంఘిక భద్రత, కొత్తగా వచ్చేవాడి వలన తన పిల్లలకి భద్రత వుండదని అభిప్రాయపడినా- తాను మళ్ళీ పెళ్ళి చేసుకుంటే నలుగురూ నాలుగు రకాలుగా అనుకుంటారని భయపడినా ఆమె పెళ్ళి చేసుకోదు. స్త్రీ పునర్వివాహం చేసుకుంటే నలుగురూ నాలుగు రకాలుగా అనుకోవడం నిజం. ఇలా అనుకోవడానికి కారణం ఈర్ష్య! "ఎవరో ఈర్ష్యతోనీ గురించి ఏదో అనుకుంటారని నీ జీవితాన్ని నీవు నాశనం చేసుకుంటావా!" - అంటూ సూటిగా ప్రశ్నించింది రజిత.

"కాని అమ్మా, నాన్నా..." "- మొదట్లో బాధపడతారు. కాని ప్రతి తల్లిదండ్రికి తన బిడ్డ సుఖం ముఖ్యం. ఈ పిల్ల వలన మిగిలిన పిల్లల భవిష్యత్తు నాశనమయిపోతుంది- అనుకుంటే ఈ పిల్ల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తారు. లేకుంటే హర్షించకపోయినా, సమాజం కోసం బహిరంగంగా అంగీకరించకపోయినా లోలోన- 'ఎకడుడో ఓ చోట సుఖంగా వుంటే అదే చాలు' అని సర్దుకుంటారు. గాయత్రీ... కొద్ది రోజులు నీవు ఇక్కడే నా తగ్గర వుంటావు. ఈ రోజే నేను జయంత్‌తో మాట్లాడతాను.

అతను అభినయ్ దగ్గరకి రావడానికి అంగీకరిస్తే ఈ విషయం మీ ఇంట్లో తెలియవలసిన అవసరం వుండదు. లేకుంటే తప్పదు. నీకు నా పరిధిలో ఉద్యోగం చూడడానికి ప్రయత్నిస్తాను. సర్టిఫికెట్స్..." అంటూ ఆగిపోయింది.

జయంత్ తన సర్టిఫికెట్స్‌ని కాల్చిన వైనాన్ని విడమర్చి చెప్పింది గాయత్రి.

మరొక్కమారు జయంత్ విషయంలో తాను పొరబడలేదని నిర్ధారించుకుంది.

అదే రోజున ఆఫీసుకి వెళ్ళగానే ఇంటర్ కమ్‌లో జయంత్ అపాయింట్‌మెంట్ తీసుకుంది– ఆఫీసు అవర్స్ తర్వాత :

జయంత్ దగ్గర విషయాన్ని నాన్చలేదు రజిత.

తిన్నగా అసలు విషయానికి వచ్చింది–

"ఉదయం గాయత్రిని కలిశాను–" సంభాషణకు నాందిపలికింది.

జయంత్ భృకుటి ముడివడింది– ఉదయం అంటే? అన్న ప్రశ్న, కలిస్తే ఏమిటి? అన్న మరో ప్రశ్న అతడి ముఖంలో ప్రతిబింబించాయి.

"ఆమె ఒంటిమీద దెబ్బలు చూశాను..."

కోపంతో జేవురించింది అతడి ముఖం.

కాని అతడి రియక్షన్‌ని పట్టించుకోవడం లేదు రజిత.

"ఆమె ఒంటిమీది సిగరెట్ చురకల్ని కూడా చూశాను..."

అదురుతున్న అతడి ముక్కుపుటాలు, బిగిసిన పిడికిలి ఆమె దృష్టిని మరల్చలేకపోయాయి.

"మీరు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఇంత స్వల్ప కాలంలో మీ ఇద్దరి మధ్య ఇంతటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురయ్యాయి అంటే... ఎక్కడో ఏదో పొరబాటు జరుగుతోంది అనుకోవడం పెద్ద పొరపాటు. మీరు మానసికంగా సరిగా లేరు. మీ కోసం– మీరు ప్రేమించిన గాయత్రి

కోసం- మీ వైవాహిక జీవితం హాయిగా జరగడానికి- మీరు ఓ పర్యాయం సైకియాట్రిస్టుని కలవడం మంచిదని నేను అనుకొంటున్నాను."

భగ్గున బ్రద్దలయింది- అతడి టేబుల్ ప్రక్కనే వున్న టేబుల్ లైట్.

అత డిప్పుడు కుర్చీలో కూచ్చని లేడు. నిలబడి వున్నాడు.

"రజితా... నీవు ఇప్పుడు ఎక్కడ వున్నావో తెలుసా, అకౌంట్స్ జనరల్ ఛాంబర్‌లో. ఇదే మరోచోట, ఇంకోచోట అయితే ఏం చేసే వాడినో తెలుసా?"

"తెలుసు... కట్టుకున్న భార్యే స్నానం చేస్తుంటే చాటుగా ఆమె ఫోటోలు తీసిన వ్యక్తి- స్టాఫ్ పిక్నిక్‌కి వెడితే ఫోటోగ్రఫీ ట్రిక్ వలన నానా రకాల ఫోటోలు తీసిన వ్యక్తి- బాత్రూం గోడల మీద అవాకులు చెవాకులు రాసిన వ్యక్తి ఎంత హేయమైన స్థితికి దిగజారగలడో కళ్ళారా చూశాను. ఆ ఫోటోలను, నెగెటివ్స్‌ని అడ్డం పెట్టుకుని రేపు స్టాఫ్‌ని, గాయత్రిని బ్లాక్ మెయిల్ చేస్తావని కాచ్చి మరీ వచ్చాను... ఇదంతా ఎందుకు చేశానో తెలుసా ? సాటి ఉద్యోగివి అన్న సానుభూతితో... గాయత్రికి భర్తపట్ల అభిమానంతో... పోలీసులకి ఒకే ఒక ఫోను చేస్తే చాలు... ని ఇంట్లో, నీ బీరువాలో వున్న ఆ ఫోటోలు, నెగెటివ్స్ ఆధారంగా నిన్ను అరెస్ట్ చేసి కేసు పెట్టేవారు."

"యూ... యూ... ఇడియట్, నన్ను అరెస్ట్ చేయిస్తావా? ఇప్పుడు గది తాళం పెట్టి నిన్ను లేప్ చేస్తాను. అప్పుడు పెట్టుకో పోలీసు కేసు- అప్పుడు నన్ను అరెస్టు చేయించు" అంటూ ముందుకు కదలబోతున్న వాడల్లా, "జయంత్..." అంటూ ఒక్క ఉదుటున లేచిన రజితను చూసి ఆగిపోయాడు.

"నీ వంటి పశువులు వుంటారని నాకు తెలుసు... నన్ను నేను రక్షించుకోవడమెలాగో కూడా నాకు తెలుసు. చూస్తావా నా కరాటే దెబ్బ రుచి..." అంటూ అతడ్ని దెబ్బ తీయడానికి సిద్ధమయింది.

తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు జయంత్.

"జయంత్... ఆఖరిసారిగా చెబుతున్నాను. మానసికంగా నీవు కుళ్ళిపోయి ఓ పిచ్చోడిలా రోడ్డున పడక మునుపే ఓ సైకియాట్రిస్టుని సంప్రదించు. సరైన ట్రీట్‌మెంట్ తీసుకో... ఇంత చిన్న వయసులోనే ఇంత పెద్ద హోదాకి ఎదిగిన నీ జీవితాన్ని నాశనం చేసుకోకు... కొలీగ్‌గా నీకు ఇదే నా సలహా-"

"ఎవడి క్కావాలి నీ బోడి సలహా... నీ బోయ్ ఫ్రెండ్ డాక్టర్ అభినయ్‌కి ప్రాక్టీసు పెంచడానికి— నీ కళ్ళకు ప్రతివాడు మెంటల్ పేషెంటుగానే కనిపిస్తున్నాడు".

"జయంత్... ప్రతిదానినీ వక్రంగా ఆలోంచించడం, విపరీతార్థాలు తీయడం, ఎదుటి వ్యక్తిలో లోపాన్ని మాత్రమే చెవకడం, నలుగురికీ చెప్పడం ఓ మానసిక జబ్బు. తెలిసినవాడివి, ఉద్యోగస్తుడివి, బాగా చదువుకున్నవాడివి— ఒక్కసారి ఆలోచించు- నీకు తెలిసిన సైకియాట్రిస్టుని సంప్రదించు ప్లీజ్".

"గెటవ్ అండ్ గెటౌట్... ఐ సే యూ గెటౌట్— అదర్‌వైజ్ ఐ నెక్ యూ ఔట్..." అంటూ ఒక్క ఉదుటున వెళ్ళి ఛాంబర్ తలుపు తీశాడు.

"మిస్టర్ జయంత్... అకౌంట్స్ జనరల్ హోదాలో ఓ సైకో వుంటే కొన్ని లక్షలు, కోట్లు నష్టం రావచ్చు. అంతకుమించి నీ జీవితమే నాశనం కావచ్చు. నన్ను మెడపట్టి గెంటుతానన్నావు! ఇదే పరిస్థితి నీకు తొందరలోనే వస్తుంది. కాచుకో" అంటూ ఎక్కుపెట్టి విడిచిన బాణంలా బయటకు దూసుకుపోయింది.

"బ్లడీ ఫిబ్..." అంటూ కోపాన్ని అణచుకోలేక కాలిసత్తువ కొద్దీ తన్నాడు. ఎదురుగా వున్న కుర్చీ తలక్రిందులయింది. ఆ వెంటనే ఇంటికి ఫోను చేశాడు. రింగ్ అవుతోంది గాని, రెస్పాన్స్ లేదు. "వో... నో..." అంటూ టెలిఫోన్ సెట్‌ని నేలకేసి కొట్టాడు.

ఆ తర్వాత ఒక్క నిమిషం కూడా వృథా చేయలేదు వెంటనే ఇంటికి వెళ్ళాడు.

ఇంట్లో వస్తువులన్నీ ఎక్కడ వుండవలసినవి అక్కడే వున్నాయి- గాయత్రి మినహా.

ఆదుర్దాగా వెళ్ళి టీపువా తెరిచాడు. నెగిటివ్స్, ఫొటోలు వుండవలసిన చోట కనిపించలేదు. వెర్రి ఆవేశంతో కిచెన్‌లోకి వెళ్ళాడు. అక్కడ కనిపించాయి- ఫొటోలు, నెగెటివ్స్ తగులబెట్టిన ఆనవాళ్ళు.

రజిత... తనకన్నా ఆఫీసులో తక్కువ హోదాలో పనిచేసే రజిత... తన గురించి చాలా తెలుసుకుంది... తన ఇంటికి వచ్చి తాను తీసిన ఫొటోలు, నెగెటివ్స్ తగులబెట్టింది.

గాయత్రి... ఎస్. గాయత్రి సహకారం లేనిదే రజిత ఇదంతా చేయగలిగి వుండేది కాదు... అవునూ గాయత్రి ఎక్కడికి వెళ్ళింది?- ఆలోచనలు గాయత్రివైపు మళ్ళాయి.

పుట్టింటికి వెళ్ళి వుంటుంది- యస్, అంతకుమించి ఎక్కడికి వెళ్ళగలదు?

జయంత్ ఓ నిర్ణయానికి వచ్చాడు. హుటా హుటిన బయల్దేరాడు. మరో పావుగంటలో అత్తవారిల్లు చేరుకున్నాడు.

జయంత్ వెనుక గాయత్రి వస్తుందేమోనని చూసిన అవధాని, కూతురు కనిపించక పోవడంతో, "అమ్మాయి రాలేదా బాబూ..." అని అడిగాడు.

విషయాన్ని ఆకళింపు చేసుకున్నాడు జయంత్- గాయత్రి అక్కడికి రాలేదు. మరయితే ఎక్కడికి వెళ్ళి వుంటుంది? ఏం చేయబోతున్నది? ఎన్నో ప్రశ్నలు. కాని ఏ ఒక్క ప్రశ్నా ముఖంలో కనబడనీయకుండా జాగ్రత్తపడ్డాడు. కొందరు రంగస్థలంపైన, మరికొందరు ఫ్లడ్ లైట్స్ నుందు మాత్రమే నటించగలరు. కాని జయంత్ బోర్న్ యాక్టర్... జీవితంలో గొప్పగా నటించి మెప్పించగలుగుతున్నాడు.

"లేదండీ... ఇంటివద్దే వున్నది. నేను ఆఫీసు నుంచి ఇంటికి వెళ్తూ మధ్యలో ఇలా వచ్చాను. మిమ్మల్ని చూసి చాలా రోజులయింది. ఓసారి చూసి వెళ్దామని..."

ఆ మాటలకు పొంగిపోయాడు అవధాని. తన ఎదురుగా వున్నది అల్లుడుగా కాక కొడుకుగా కనిపించాడు. జయంత్‌ని దగ్గరకు తీసుకుని గుండెలకు హత్తుకోవాలన్న కోరికను బలవంతాన అణచుకున్నాడు.

అప్పుడు వచ్చింది అత్తగారు– కాఫీ గ్లాసుతో– "బాగున్నావా బాబూ" అంటూ.

"నా కిప్పుడు కాఫీ వద్దండీ..." అని, "ఇంటి దగ్గర గాయత్రి ఒక్కతే వుంది. నేను వెడితేగాని తాను కాఫీ తాగదు" అన్నాడు.

అతడి మాటల్లోని శ్లేషని అర్థంచేసుకున్న ఆ ఆడపిల్ల తల్లిదండ్రులకి కళ్ళు చెమర్చాయి. ఆ తర్వాత అతడ్ని మరికొద్దిసేపు వుండమనిగాని, కాఫీ తాగమనిగాని బలవంతం పెట్టలేదు.

అవధాని ఇంటినుంచి బయటపడ్డాడు జయంత్.

ఇప్పుడు అతడ్ని తొలుస్తున్న ప్రశ్న ఒక్కటే– గాయత్రి ఎక్కడికి వెళ్ళింది? అని.

తమకు తెలిసిన– పరిచయం వున్న ప్రతి ఇంటికీ వెళ్ళాడు. అయితే ఎవరికీ ఏ అనుమానమూ రాకుండా తన వాక్చాతుర్యంతో బయటపడ్డాడు.

కనిపించలేదు గాయత్రి ఎక్కడా!

ఎక్కడికి వెళ్ళింది గాయత్రి? అని ఆ రాత్రంతా సోఫాలోపడుకుని ఏడుస్తూనే వున్నాడు జయంత్.

* * *

'కరెంటు కోత– నీటి ఎద్దడి వలన తప్పనిసరై ఉదయం రెండు ద్రమ్ములు, సాయంత్రం రెండు ద్రమ్ములు సీళ్ళు కొంటున్నాడు అంజనేయులు.

ఈ ఏర్పాటు జరిగాక డబ్బు పోయినా నీటి సమస్య తీరినందుకు చాలా సంతోషించాడు.

ఉదయానే లేచిన సరసికి నెలలు నిండకుంచానే పోయిన తన బిడ్డ గుర్తొచ్చాడు.

"నా బిడ్డని నేనే చేజేతులా పోగొట్టుకున్నాను... నా అశ్రద్ధత వల్లే నా బిడ్డ పోయాడు" అని ఏడ్వటం ప్రారంభించింది. ఆమెను సముదాయించేసరికి ఆంజనేయులుకి తల ప్రాణం తోకకి వచ్చింది. ఆఫీసుకి వెళితే ఆ వ్యాపకంలోనయినా ఈ బాధని మర్చిపోతుందేమో! అనుకున్న ఆంజనేయులు ఆమెను ఆఫీసుకు రావడానికి ఒప్పించాడు.

కోడలు వెర్రిమొర్రి చూపులు– మాటలు విన్న అత్తగారికి ఓ అనుమానం వచ్చింది. "గారి సోకిండేమోరా– అందువల్లనే కడుపులోని బిడ్డ కళ్ళు తెరవకుండా పోయాడు" అని కొడుకు దగ్గర గొణిగింది.

ఆమె మాటల్లో ఎక్కడో నిజం వుందన్నట్టు అనిపించినా అలా నమ్మడానికి మనసు అంగీకరించలేదు. అందుకే కొట్టిపారేశాడు. కొడుకు తన మాటని పట్టించుకోకపోవడంతో ఆమె తన భర్త దగ్గరికి వెళ్ళింది– ఎల్.పి. రికార్డు పెట్టింది.

ఇక్కడ అత్తగారి పరిస్థితి ఇలావుంటే, స్నానాల గదిలోకి వెళ్ళిన సరసి పరిస్థితి మరోలా వుంది ఉదయానే లేచి నిత్యకృత్యాలు ముగించుకున్న సరసి సోఫాలో రెండుసార్లు చేతులు కడుక్కుంది. అంతటితో తృప్తి చెందలేదు మరోమారు స్నానానికి వెళ్ళింది.

ఆఫీసుకి తయారవడానికి స్నానానికి బయల్దేరిన ఆంజనేయులు స్నానాల గదిలో సరసి వుందని తెలుసుకున్నాడు. అతడికి తెలియనిది ఒక్కటే– అంతకు గంటక్రితమే స్నానం చేసిన సరసి మళ్ళీ ఎందుకు స్నానం చేస్తుందా! అని...

"ఏమో ఈ ఆడవాళ్ళు కొన్నిరోజులు నిద్రలేస్తూనే తలారాస్నానం

చేస్తారు. అలాగే ఇప్పుడు పూటకి రెండుసార్లు చేస్తారు కాబోలు..." అని సర్దిచెప్పుకున్నాడు.

సరసి స్నానం ముగించేవరకు ఎదురుచూశాడు.

ఆమె స్నానం పూర్తిచేసి రాగానే తాను స్నానానికి వెళ్ళాడు.

సరసి స్నానానికి వెళ్ళేముందే రెండు ద్రవ్యాల నీళ్ళు పోసింది. అప్పుడే ఒక ద్రవ్యం ఖాళీ అయింది. ఎలా?– అనుకొంటూ రెండుచేతులతో మొహం, కాళ్ళు, చేతులు కడుక్కొని బయటపడ్డాడు.

ఆఫీసుకి వెళ్ళడానికి డ్రెస్ మార్చుకుంటున్న సరసిని చూశాడు. "ఆఫీసు వేళయింది కాబోలు..." అనుకుంటూ వెళ్ళి చకచకా ముస్తాబు కాసాగాడు.

తన ముస్తాబు ముగించుకుని ఆఫీసుకి వెళ్ళడానికి బయటకువచ్చిన ఆంజనేయులు అక్కడ కనిపించిన దృశ్యాన్ని చూసి భ్రమ్మనపోయాడు సరసి మరోమారు స్నానానికి సిద్ధమయింది. "ఏమిటి... ఏమిటిది... ఇప్పుడేగా స్నానం చేశావ్?" తన మాటలు తల్లికి వినిపిస్తే సరసికి గాలి సోకిందని ఆమె ఎక్కడ కన్‌ఫర్మ్ చేస్తుందో– అన్న ఆందోళనతో గుస గుసలాడాడు ఆంజనేయులు.

"చూడండి... నా దగ్గర ఎంత చెమటవాసన వస్తుందో, నా అపవిత్రత వలనే నా బిడ్డ నాకు దక్కకుండాపోయాడు" అని కళ్ళొత్తుకుంటూ స్నానాల గదిలోకి వెళ్ళింది సరసి.

ఆ దృశ్యాన్ని చూసిన ఆంజనేయులు అర్జంటుగా ఓ నిర్ణయానికి వచ్చాడు– గర్భం పోవడంతో సరసికి మతిస్థిమితం తప్పి వుండాలి. లేదా అమ్మ చెప్పినట్లు 'గాలి' సోకి వుండాలి.

సరసికి మతిస్థిమితం తప్పిందా ?

లేక గాలి సోకిందా ?

—ఏదో ఒక నిర్ణయానికి వెంటనే రాలేకపోయాడు.

—సరిగ్గా అప్పుడే మరో విషయంకూడా గుర్తొచ్చింది ఆంజనేయులుకి.

గతంలోకూడా సరసి అకారణంగా చిర్రుబుర్రులాడేది; ఇంట్లోని అద్దం పగులగొట్టింది. తనని దగ్గరకి రానిచ్చేది కాదు. అంతలోనే ఏం జరిగేదో – వారం తిరగకముందే ప్రేమను కురిపించేది.

ఇప్పుడు ఇలా–

సరసిలో ఏదో లోపంవుందన్నది స్పష్టం. అయితే అది మానసిక మైన జబ్బా? లేక గాలి సోకిందా?

మానసికమైన జబ్బు అయితే వైద్యుడిని సంప్రదించాలి.

గాలి అయితే భూతవైద్యుడ్ని సంప్రదించాలి.

ఇద్దరూ వైద్యులే.

ఇద్దరిలో ఏ వైద్యుడ్ని సంప్రదించాలి?– అన్నదే ఇప్పుడు అతడి ముందున్న సమస్య.

ఈ విషయమై పెంటనే ఓ నిర్ణయానికి రాలేకపోయాడు. ఆఫీసులో కూర్చున్నప్పుడు సరసికి తెలియకుండా టాస్ వేసుకున్నాడు. టాస్ వేయ బోయేముందు దేవునికి దణ్ణం పెట్టుకున్నాడు– తక్కువ ఫీజులో పోయే వైద్యుడ్ని సంప్రదించేలా చేయమని.

హెడ్ పడితే– రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనరు.

టెయిల్ పడితే– భూతవైద్యుడు.

టాస్ వేశాడు. హెడ్ పడింది.

సాయంత్రం డాక్టర్ని చూడాలి– అనుకున్నాడు ఆంజనేయులు.

ఆఫీసులో కూడా గంటకి నాలుగుసార్లు బాత్రూమ్‌కి వెళ్ళి సోపుతో చేతులు వాష్ చేసుకుంటూనే వుంది సరసి.

ఆమె కుర్చీ, టేబుల్‌ని కూడా శుభ్రంగా వుంచుతోంది. ఒకటికి నాలుగుసార్లు దులుపుతోంది.

* * *

"గాయత్రీ— నేను నీ కొక ఉద్యోగం చూశాను. ప్రయివేటు ఫర్మ్‌లో... సర్టిఫికెట్స్ లేకుండా ఇంతకన్నా మంచి ఉద్యోగం సంపాదించలేమేమో..." అన్నది తజిత.

ఉద్యోగ వివరాలు తెలుసుకోవడానికి అంతగా ఆసక్తి చూపలేదు గాయత్రి. కాని జయంత్ గురించి చాలా వివరాలు అడిగింది.

గాయత్రిని ఇంకా కొన్ని సెంటిమెంట్స్ పట్టి పీడిస్తున్నాయని గ్రహించింది రజిత. అందుకే అతడి గురించి హాఫటిఫ్‌గా చెప్పలేదు; అలాగని నెగెటివ్‌గానూ లేనివి వున్నట్టు చెప్పలేదు. మానసిక రోగుల ప్రవర్తన ఎలా వుండేదీ– ఆ ఉన్మాదంలో వాడు ఎటువంటి ఘోరాలు చేయడానికి అవకాశమున్నదీ– గతంలో కొందరు మానసిక రోగులు చేసిన దుష్కృత్యాలు వీకరువు పెట్టింది.

తరతరాలుగా నరనరాన జీర్ణించుకుపోయిన ఛాందసభావాల్నుంచి ఆమె బయటపడడానికి చేసిన సూత నిష్ఫలమైంది.

భర్త మానసిక రోగి అయితే–

ఆ ఉన్మాదంలో అతడు కొట్టినా, తిట్టినా, రంకు అంటగట్టినా అదవాళ్ళు పడివుండవలసిందేనా ?

తాను మానసికంగా స్థిమితంగా లేనని గ్రహించిన మగవాడు డాక్టర్ని సంప్రదించడానికి అహం అడ్డొచ్చి భార్యను హింసిస్తుంటే ఆమె ఆ చిత్రవధని భరించవలసిందేనా ?

తాగుడు– జూదం– వ్యభిచారం మానసిక రుగ్మతలని తెలిసే మగవాడు ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి ఎందుకు ప్రయత్నించడు ?

భర్త భార్యాని దూషిస్తే– కొడితే– రంకు అంటగడితే చోద్యం చూసినట్టు చూస్తారు. వాడి భార్యను వాడు కొడుతున్నాడు– మన కెందుకులే అనుకుంటారు గాని ఓ రోగిష్టివాడి నుంచి ఆ ఇల్లాల్ని కాపాడడానికి ఎందుకు ప్రయత్నించరు ?

హాస్పిటల్‌కి రావడానికి తిరస్కరించిన జయంత్ నుంచి గాయత్రిని కాపాడడానికి తన వంతు కృషిని తాను చేస్తున్నది రజిత.

"రజితా... నీవు చెప్పినట్లు ఆయన మానసిక ఉన్మాది అని నమ్ము

తాను. నేను ఎదురుగా వుంటే అలా పిచ్చిగా ప్రవర్తించే మనిషి నేను లేక పోతే మరింత పిచ్చివాడయిపోడాడు. నాకు చాలా భయంగా వుంది రజితా" కన్నీళ్ళు పెట్టుకుంది గాయత్రి.

"మతి స్థిమితం తప్పినవాడు తనకు తానుగా డాక్టరు దగ్గరికి రావడానికి ఒప్పుకోడు. పిచ్చి ముదిరితేనే గాని చేతికిరాడు... ఆ ఉన్మాదంలో అతడు నీ ప్రాణాలు తీస్తే? నీవు ఎదురుగా లేకుంటే మరింత పిచ్చివాడయ్యే వాడు ఈ పనీ చేయడని నమ్మకం ఏమిటి? నీవు అతడి చేతిలో చనిపోవడానికి... అతడ్ని హంతకునిగా న్యాయస్థానంలో నిలబెట్టడానికి నీవు సిద్ధపడితే అలాగే వెళ్ళు .. అయితే ఒకటి గుర్తుంచుకో. ఒక హత్య చేసి తప్పించుకున్న మానసిక రోగి ఎన్ని హత్యలు- దారుణాలు చేస్తాడో వూహించలేం. మెంటల్లీ సౌండ్ పర్సన్ ఎవరూ సాటి మనిషిని చంపలేడు. అతడి ఆలోచనల్లో ఎక్కడో ఏదో పొరపాటు వుంటేనే అలా హత్యలు చేస్తాడు".

రజిత మాటలు వింటున్న గాయత్రి శరీరం జలదరించింది. తమ పడిక గది నేల మీద పరచిన రాళ్లు తొలగించుకుని భూమిలో నుంచి శవాలు లేచి వస్తున్న అనుభూతి- వారంతా జయంత్ చేతిలో హత్య చేయబడినవారే :

- గాయత్రిని ఆవరించిన అపోహలు తొలగిపోయాయి.
జయంత్ నిజస్వరూపం ఆమె కళ్ళముందు మెదిలింది.
- బలవంతాన తన నోట్లో విస్కీ పోసిన జయంత్;
- బెల్టుతో తనని చావమోదిన జయంత్;
- తన శీలాన్ని శంకించి టేప్ రికార్డర్ 'ప్లే' నొక్కిన జయంత్;
- ఇవి కాదు గాయత్రిని విపరీతంగా ప్రభావితం చేసింది- పడక మీద- మధ్యలో- ఏదో గుర్తొచ్చిన వాడిలా హఠాత్తుగా ఆగిపోయి తనని జుత్తు పట్టుకుని లేపి బయటకు గెంటి తలుపు గడియ పెట్టుకున్నాడు. ఒంటి మీద నూలు పోగయినా లేకుండా అలాగే- ఆ చలిలోనే- సోఫాలో

మునగదీసుకుని పడుకున్నది.

– ఈ జ్ఞాపకంతో నీటి బుడగలా చిట్లి పోయింది. ఓ నిర్ణయానికి వచ్చింది.

ఇహ వాదించలేదు గాయత్రి :

రజిత చూసిన ఉద్యోగంలో చేరడానికే నిశ్చయించుకుంది.

అయితే ముందున్న సమస్యలు రెండు–

తన తలిదండ్రులకి ఈ విషయం ఎలా చెప్పాలి? వారు ఈ విషయంలో తనతో ఏకీభవిస్తారా? జయంత్ ఒక మానసిక రోగి అని తెలిస్తే తట్టుకోగలరా?– తన వారి పక్షంగా ఇది మొదటి సమస్య.

జయంత్ వుంటున్న ఊళ్ళోనే– జయంత్‌కి దూరంగా– జయంత్‌కి కనిపించకుండా ఎంత కాలం వుండగలదు? తాను వుండగలిగినా అతడు వుంటాడా? ఇంతకీ అతడ్నించి తాను శాశ్వతంగా విడిపోవడానికే నిశ్చయించుకుందా ?

– గాయత్రి గుంజాటనని తెలుసుకున్న రజిత అన్నది: "గాయత్రీ! అతను ఓ మెంటల్ పేషెంట్. వాస్తవాన్ని గ్రహించి ట్రీట్‌మెంటు తీసుకోవడానికి అంగీకరిస్తే స్నేహితుల్లా సహకరిస్తాం. లేదా అతని ఉద్యోగం పోవడం ఖాయం. ఈ విషయంలో నా ఉద్యోగ ధర్మాన్ని నేను నిర్వహిస్తాను. ఓ భార్యగా అతడ్ని సైకియాట్రిస్టు దగ్గరకు తీసికెళ్ళి నీవు ట్రీట్‌మెంటు ఇప్పించగలిగితే అలాగే కానివ్వు. అతడు మామూలు మనిషవుతాడు. లేకుంటే అతడి అనుమానాల్ని కడుపులో దిగమ్రింగి... అతడు పెట్టేబాధల్ని భరిస్తూ... చస్తూ బ్రతికే కన్నా ఓ పీడకలలా అతడితో నీవు గడిపిన కొద్ది కాలాన్ని మర్చిపోవడం మంచిది. జీవితంలో చాలా దుర్ఘటనలు జరుగుతాయి. వాటిలో ఇదీ ఒకటి అనుకో... ఆడదానికి ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తేనే వ్యక్తిత్వం; గౌరవం! ముందు నీ బ్రతుకు నీవు బ్రతకడానికి ప్రయత్నించు. తరువాత నీ సమస్యలకి పరిష్కారం వెదుకుదాం..."

రజితతో నిశ్చయించింది గాయత్రి.

మరుసటి రోజే ఓ ప్రైవేటు కంపెనీలో స్టైనోగా చేరింది.

కొత్త ఆఫీసు... కొత్త వ్యక్తులు... కొత్త పరిసరాలు.

వెంటనే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో వుండే అవకాశం లభించినా, ఆ కొత్తవసానికి అలవాటు పడేవరకు తమ ఇంట్లోనే వుండమని రజిత బలవంత పెట్టడంతో వుండిపోయింది. కాని, ఈ విషయాన్ని తమ ఇంట్లో ఎలా చెప్పాలి- ఎప్పుడు చెప్పాలి? అన్న సమస్య సమస్యగానే మిగిలిపోయింది.

ఆ రాత్రి భోజనం చేస్తూ అన్నది రజిత: "ఈ విషయంలో మనం తొందరపడవద్దు. జయంత్ తనకు తానుగా చొరవ తీసుకునేలా చూద్దాం... అతను ఎంతోకాలం వేచి చూడడు. ఏదో ఒక రోజున మీ వాళ్ళ దగ్గరికి వెళ్తాడు. అతడి నోటి నుంచి మీ వాళ్ళు విషయం తెలుసుకుంటారు".

ఈ మాటలకు భయపడింది గాయత్రి. "ఆయన అసలే మంచి వారుకాదు... అమ్మా నాన్న దగ్గర లేనిపోనివి చెబితే!"

"మనకు కావలసింది అదే గాయత్రీ... తమ పిల్లలు ఎంత చెడ్డ వారయినా, నిజాన్ని అంగీకరించలేరు తల్లిదండ్రులు. తమ పిల్లల గురించి అవాకులు చవాకులు పేలేవార్ని అసహ్యించుకుంటారు. అప్పుడు మనం అతడేమిటో తెలియజెయ్యొచ్చు... లేకుంటే, ముందే మనం చెబితే- వారు అతడి పట్ల వున్న నమ్మకంతో మనల్ని అనుమానించవచ్చు... అంతకు మించి, భార్యా భర్తల మధ్య పొరపొచ్చాలు వున్నాయని మీ వాళ్ళకి తెలియవలసిన అవసరం వుంది. ఆ పనిని జయంత్ చేసుబోతున్నాడు" అని గాయత్రిని సమాధానపరచింది రజిత.

ఇక్కడే వాడు పొరబడ్డాడు- జయంత్‌ని తక్కువగా అంచనా వేశారు.

వాడు ఊహించినట్టు జయంత్ ఆమె తల్లిదండ్రుల వద్ద బయట

పడలేదు. గాయత్రి ఊనికి రజితకు తెలుసునని అనుమానించాడు. నిఘా వేశాడు. ఆమె ఎక్కడ ఉద్యోగం చేస్తున్నదీ తెలుసుకున్నాడు- కేవలం మూడే మూడు రోజుల వ్యవధిలో. ఆ తర్వాత తన పథకాన్ని ఆచరణలో పెట్టాడు.

గాయత్రి కోసం అతడు రజిత వాళ్ళ ఇంటికి వెళ్ళలేదు, గాయత్రి పనిచేస్తున్న ఆఫీసుకి వెళ్ళలేదు, గాయత్రి ఎక్కడయితే పనిచేస్తుందో ఆ సంస్థ యజమాని ఇంటికి వెళ్ళాడు- అదీ అతడు ఇంట్లో లేని సమయం చూసి, ఆఫీసు వేళలో!

ముందుగా రెండు బుట్టలనిండా ఫ్రూట్స్ పంపాడు.

ఆ ఇంటి యజమానురాలికి అయిదుపదుల వయస్సు వుంటుంది. కూతురికి పెళ్ళిచేసి అల్లుడి దగ్గరికి అమెరికా పంపింది. కొడుకు ఢిల్లీలో వుంటున్నాడు. బాదరబందీ లేని సంసారం.

తమకు ఫ్రూట్స్ పంపిన ఆ పెద్దమనిషి ఎవరా? అని బయటకు తొంగిచూసిందామె. ఫుల్ సూట్‌లో, గాగుల్స్ ధరించి కారు దగ్గర కనిపించాడు జయంత్.

ఆమెను చూస్తూనే గేటు తెరచుకొని లోపలికి వచ్చాడు- "నమస్తే మేడమ్" అంటూ.

జయంత్ డ్రెస్, అతడి నడక, అతడు తనను సంబోధించిన తీరు చూడగానే అప్రయత్నంగా ఆమెలో గౌరవభావం తొంగిచూసింది. "రండి..." అంటూ లోపలికి దారితీసింది.

ఆమె వారిస్తున్నా వినకుండా షూ తీసి లోపలికి వెళ్ళాడు.

"నా పేరు జయంత్..." అంటూ విజిటింగు కార్డు తీసి ఆమెకి ఇచ్చాడు.

తన ఉద్యోగం... తన హోదా... నెలసరి ఆదాయం తదితర వివరాలు తెలియజేశాడు.

అంతటి ఉన్నతోద్యోగి తమ ఇంటికి ఎందుకు వచ్చాడో... ఏం

ఆశిస్తున్నాడో ఆమెకు బోధపడలేదు. కూల్‌డ్రింక్ తీసుకురావడానికి వెళ్ళింది. ఆ వ్యవధిని సద్వినియోగం చేసుకున్నాడు జయంత్. తర్వాత జరగబోయే సన్నివేశాన్ని ఎలా రక్తి కట్టించాలి? అన్నది మనసులోనే రిహార్సల్ చేసుకున్నాడు.

"తీసుకోండి..." అన్న ఆమె మాటలతో ఈలోకంలోకివచ్చినట్లు భోజు పెట్టాడు.

"అమ్మా... నాకు మా అమ్మ ఎలా వుంటుందో తెలియదు. నా పసితనంలోనే కన్ను మూసింది. అటువంటి నాకు స్నేహితురాలు–భార్య నా గాయత్రి... నా దగ్గర స్టెనోగా పనిచేసే ఆమెను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. పెళ్ళయిన తర్వాత ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది... పిన్నిగారూ, మీరయినా చెప్పండి– భార్యాభర్తలు అన్నతర్వాత గొడవ పడకుండా ఎవరైనా వుంటారా? పగలు పోట్లాడుకోవడం, రాత్రికి ఒక టవటం సాధారణమే గదా... అటువంటిది, తన స్నేహితురాలి మాటలు విని నాకు డిపార్టుమెంటు వారిచ్చిన బంగ్లానుంచి నాకు మాటమాత్రమయినా చెప్పకుండా వెళ్ళిపోయింది. తన స్నేహితురాలి ఇంట్లో వుంటూ బాబాయి గారి ఆఫీసులో స్టెనోగా చేరింది. బంగ్లా... కారు— గూర్ఖా... డ్రైవరు– ఇలా ఎన్నో భోగాలు అనుభవిస్తున్న నా గాయత్రి స్టెనోగా ఉద్యోగం చేయవలసిన అవసరం ఏముంది? ఈ విషయం నలుగురికీ తెలిస్తే ఎంత పలచనయిపోతాను? కోరి ఆమెను చేసుకున్నది ఇందుకేనా? మీ కాళ్ళు పట్టుకుంటాను– బాబాయి గారితో మాట్లాడి నా కాపురం నిలబెట్టండి. మీ కన్నకొడుకే మీ కాళ్ళు పట్టుకున్నాడని అనుకోండి..." అంటూ డ్రామటిక్‌గా కళ్ళుకూడా తుడుచుకున్నాడు.

ఈ అస్త్రం వజ్రాస్త్రంలా ఆమెపై బాగా పనిచేసింది.

మరుసటిరోజు–

గాయత్రి ఆఫీసుకి వెళ్ళేసరికి ఆమె టేబుల్‌మీద ఓ కవరు వుంది. ఆ కవరులో కొంత కరెన్సీ వుంది; ఆ కవరుమీద ఆమె పేరు రాసివుంది.

ఆ కవరు ఆంతర్యమేమిటో అర్థంగాక యజమాని దగ్గరికి వెళ్ళింది.

"సారీ గాయత్రీ... రజిత చెప్పగానే నీకు ఉద్యోగం అవసరం వుందనుకుని 'సరే' అన్నాను. కాని నిన్న తెలిసింది. అయినా భార్యా భర్తలు అన్న తర్వాత చిన్నచిన్న తగాదాలు రాకుండా వుంటాయా? నా కూతురూ అల్లుడూ అమెరికాలో వున్నా పోట్లాడుకునే తీరిక మాత్రం లేదని పోట్లాడుకుంటున్నారట... వీమిటమ్మా ఇదంతా? ఇంకా నీవు చిన్న పిల్లవా..." అంటూ ఆయన ఏదో ఏదేదో చెప్పుకుపోతున్నాడు. కాని ఆయన టేబుల్ మీద వున్న జయంత్ విజిటింగ్ కార్డు చూసిన గాయత్రి... ఇహ అక్కడ వుండడం టైమ్ వేస్ట్- అన్నట్టగా బయటకు నడిచింది.

ఆ విధంగా ఉద్యోగం పోగొట్టుకున్న గాయత్రి నుంచి విషయం తెలుసుకున్న రజిత అన్నది- "గాయత్రీ... లేలివి తక్కువ వాడయిన దుర్మార్గుడికన్నా తెలివి గల దుర్మార్గుడు మహా ప్రమాదకారి. జయంత్ విషయంలో నా అంచనా కరెక్టు అని మరోసారి రుజువయింది. దీనికి బాధ పడకు. వేరొక ఉద్యోగం సంపాదిస్తాను- అదీ ఇరవై నాలుగు గంటల లోపు" అని.

అన్నట్టుగానే నాలుగు గంటలలోపు తన పలుకుబడి ఉపయోగించి గాయత్రికి మరో ఉద్యోగం సంపాదించింది రజిత. ఇదే ఆమె చేసిన పొరపాటు-

గాయత్రి ఎక్కడ ఉద్యోగం చేస్తోందో తెలుసుకున్న జయంత్ ఇప్పుడు ఆమె మరో చోట ఉద్యోగం చేస్తుంటే తెలుసుకోలేడా? గాయత్రి ఎక్కడ వుంటున్నదో అతడికి తెలియదా?

గాయత్రి అమాయకత్వం జయంత్‌కి తెలియనిదా ?

గాయత్రికి రజిత ధైర్యం చెప్పి ప్రోత్సహించి ఇంట్లో నుంచి తీసి కెళ్ళి తన ఇంట్లో షెల్టర్ ఇచ్చింది- అన్న నిజం కూడా అతడికి తెలియ నిది కాదు.

మరో మారు మరోచోట ఉద్యోగం.

ఇదే అతడ్ని ఇరిటేట్ చేసింది-

పగ, ప్రతీకారం తీర్చుకోమని వత్తిడి చేసింది.

రజిత ఊహించినట్టు జయంత్ తనకు తానుగా గాయత్రి తల్లి దండ్రుల వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించ లేదు. గాయత్రి తనకు తానుగా తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళేలా చేయడానికి ఓ పథకం ఆలోచించాడు. రజిత గాయత్రికి మరో చోట ఉద్యోగం చూడకుండా చేయడానికి మాస్టర్ ప్లాను సిద్ధం చేశాడు.

ఫుల్ సూట్- రేబాస్ గ్లాసెస్‌తో కారు దిగిన జయంత్‌ని చూడగానే గేటు దగ్గర వున్న వాచ్‌మన్ అప్రయత్నంగా సెల్యూట్ చేశాడు. రిసీవ్ చేసుకున్నట్టుగా తలపంకించి తిన్నగా మేనేజింగు డైరెక్టరు చాంబర్ వైపు నడిచాడు- వాస్తు మూఢ నమ్మకం వున్న ఈ రోజుల్లో ఆఫీసులో మేనేజింగు డైరెక్టరు చాంబర్ ఎక్కడ వుండేదీ జయంత్ వంటి మేధావి తేలిగ్గానే ఊహించగలడు.

ఆ కంపెనీ మేనేజింగు డైరెక్టరు వయస్సు పాతికపైన వుంటుంది ముప్పైకి లోపే ఉంటుంది. ఇంజనీరింగ్ పూర్తి చేసి వచ్చి సొంత ఫ్యాక్టరీ ప్రారంభించాడు.

జయంత్ అతడి చాంబర్‌లోకి వెళ్ళినప్పుడు గాయత్రి అతడికి ఎదురుగా కూర్చీలో కూర్చుని వుంది. అప్పటికి ఆమె జాబ్‌లో చేరి రెండవ రోజు.

అది ఎ.సి. చాంబర్ అయినందున ఆటోమాటిక్ డోరు క్లోజరు వుంది. కాని, డోరు తెరచిపట్టుకుని అలాగే గుమ్మం దగ్గర నిల్చుని ఉన్నాడు జయంత్.

తన చాంబర్‌లోకి తన పర్మిషన్ లేకుండా ఎవరైనా వస్తే ముఖం వాచేటట్లు చివాట్లు పెట్టే వాడాయన. కాని ఆ వచ్చిన వ్యక్తి వేషధారణ చూసి ఆగిపోయాడు. అయినా, ఏ.సి. రూము తలుపు తెరిచి- గుమ్మంలో అతడు

నిల్చున్న తీరు ఆ సంస్థ యజమానికి ఎంతలా చికాకు కలిగించిందో ఆ క్షణాన అతని ముఖం చూస్తే తెలుస్తుంది. పదుపర్లను సంబోధించడం, కూర్చున్న కుర్చీ వేగా అటువైపు కర్ర బలవంతంగా వేయడంలో తొందరతగా అవగాహనకై ప్రయత్నం కొనసాగడం. "ఎవడ్రా నువ్వు... ఏం కావాలి నీకు?"

"నేను ఎవరో... నీ ఎదుటగా కూర్చున్నవాడే ఈ బగవాన్ పదోన్నతం కోసం నీకు పెట్టుకున్న అప్లికేషన్ ని పరిశీలించడం... భర్తీ చేయాలంటే ఎవరిపేరు వుందో, ఆ వ్యక్తిని నేనే"

జయంత్ గొంతులో పెడకారం తొంగిచూసింది.

పైపైన్ట్ హైపిచ్‌లో భూకంపం ప్రారంభించాడు.

ఆ గొడవకి ఆఫీసు స్టాఫ్ మొత్తం చేయడం మానేసి చోద్యం చూస్తున్నట్టు చూస్తుండిపోయారు. జయంత్ కోరుకున్నది కూడా అదే!

వేసుకున్న కోటు, బూటు, మనిషి రూపం- గౌరవనీయమైన వ్యక్తిలని భ్రమింపజేస్తున్నాయి. కాని ఆరడుగు నిల్చున్న తీరు, మాట్లాడుతున్న ధోరణి అందుకు భిన్నంగా వున్నాయి.

"లోపలికిరండి..." అన్నాడు ఆ సంస్థ యజమాని గుమాస్తాన్ని అంతా కూడదీసుకుంటూ.

"ఎందుకు... నా ఇంట్లోనుంచి నేను లేనప్పుడు నా భార్యని లేవదీసుకోచ్చి, స్టెనో పేపతో నీవు వెలగబెడుతున్న రాసలీలలు చూడటానికా?"

జయంత్ మాటలు పూర్తయీ పూర్తికాక పూర్వమే ఓ పేపరు వెయిట్ అతడివైపు దూసుకొచ్చింది. అప్రయత్నంగా జయంత్ వంగడంతో ఆ పేపరు వెయిట్‌కి ఓ అద్దం భళ్ళున బద్దలయింది.

దానితో జయంత్ దివ్యాన ఆఫీసు స్టాఫ్ మధ్యకు వచ్చాడు. "డియర్ ఫ్రెండ్స్... షి ఈజ్ మై వైఫ్... అయామ్ జయంత్, అకౌంట్స్ జనరల్... నా భార్యని నేను లేని సమయంచూసి, నాకు

తెలియకుండా, మీ యజమాని లేపుకొచ్చాడు. నా భార్యని నేను తీసికెళ్ళడానికి వస్తే... నన్ను కొట్టడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఇది న్యాయమా? నాకు బంగ్లా వుంది... కారు వుంది... గొప్ప ఉద్యోగం, హోదా వున్నాయి. ఆమకు నేను ఏం తక్కువ చేశానని వీడితో లేచి వచ్చింది?"- అంటూ ఉపన్యాసధోరణిలో చెప్పుకుపోతున్నాడు జయంత్.

ఈ హఠాత్పరిణామానికి మొదట నిర్ఘాంతపోయినా, తర్వాత లేచుకున్న గాయత్రి ఒక్క ఉదుటున లేచి వీధిలోకి పరుగెత్తింది- ఆ అవమానాన్ని భరించలేక కొంత; మరికొద్దిసేపు అక్కడే వుంటే ఇంకేం ఘోరం చూడవలసి వస్తుందోనన్న భయాందోళనలతో మరికొంత.

"రేయ్... నిమ్మ సరకేస్తాను" అంటూ ఏ. సి. చాంబర్ నుంచి బయటకు పరుగెత్తుకు వచ్చిన ఆ సంస్థ యజమానికి తలపండిన ఉద్యోగులు కొందరు అడ్డుపడ్డారు.

అతడు ఆవేశంతో ఊగిపోతున్నకొద్దీ జయంత్ మనసు ఆనందంతో కుసికింది- తన ధ్యేయం నెరవేరినందుకు.

'ఈ డెబ్బరో గాయత్రి మరోచోట ఉద్యోగం చేయడానికి సాహసించదు; గాయత్రికి ఉద్యోగం పెట్టికే ప్రయత్నం చేయదు రజిత. ఈ అనుభవంతో గాయత్రి పుట్టింటికి అయినా వెళ్ళాలి, లేదా తన దగ్గరకు అయినా రావాలి' అనుకున్నాడు ఆ ప్రదేశాన్ని విడిచిపెడుతూ.

జయంత్ సరిగ్గానే ఊహించాడు.

ఆ సంఘటనతో గాయత్రి ఎంతగా పానిక్ అయిందంటే- నూటరెండు డ్యూటీ వచ్చిందామెకు. గాయత్రి తనకుతానుగా ఏం జరిగిందీ రజితకు చెప్పగలిగే స్థితిలో లేదుగాని, ఫ్యాక్టరీ వర్గాలద్వారా జరిగిందంతా తెలుసుకున్నది. గాయత్రిని హాస్పిటల్‌లో అడ్మిట్‌చేసి, ఆ ఫ్యాక్టరీ యజమానికి స్వయంగా క్షమాపణలు చెప్పుకోవడానికి వెళ్ళింది.

ఆ అవమానాగ్నితో దహించుకుపోతున్న ఆ యువకుడు రాజీలతో

జయంత్‌ని చంపించడమా లేక పోలీసు కేసుపెట్టి అరెస్టు చేయించడమా- అని ఆలోచిస్తున్నాడు ఆ సనుయాసి.

గాయత్రి-జయంత్ భార్య.

అతని భార్య కొరకు అతడు వచ్చాడు.

అతడు నోరుజారి వుండవచ్చు. ఆ సమయంలో ఆ చాంబర్‌లో వారిరువురే వున్నారు.

లోపల ఏం జరిగిందన్నది బయట వున్న స్టాఫ్‌కి తెలియదు-లోపల ఆ ఇద్దర్నీ జయంత్ వివిధంగా చూశాడన్నదికూడా బయటివారికి తెలియదు. వారికి స్పష్టంగా తెలిసింది ఒక్కటే. అతడు జయంత్ మీదకు పేపర్ వెయిట్ విసరడం; ఆ చాంబర్ అద్దం పగిలిపోవడం!

ఈ నేపథ్యంలో జయంత్‌పై ఏ రీతిగా కేసు మోపడమెలా?

మర్డర్- ఎవరు చేస్తారు ఆ పని? ఎవరు చేయిస్తారు అటువంటి హేయమైన పని?

ఎట్టకేలకు అతడికి క్షమాపణలు చెప్పి, అతడ్ని సముదాయించి వెనుదిరిగింది రజిత.

రజిత ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌ని సమాధానపరచగలిగిందికాని గాయత్రిని సముదాయించలేక పోయింది. జ్వరంనుంచి కోలుకున్న గాయత్రి తాను తన పుట్టింటికి వెళతానని పట్టబట్టింది. చేసేదిలేక కన్న వారింటికి గాయత్రిని పంపింది రజిత.

తన ఒంట్లో బాగుండక నాలుగైదు రోజులు వుంటానని కన్నవారికి అబద్ధం చెప్పిందిగాని, నిజం చెప్పలేదు. చెబితే కథ మరో మలుపు తిరిగి వుండేది.

ఈ దేశంలో చాలామంది స్త్రీలు అంతే. భర్త చేతిలో దెబ్బలు తింటారు. హింస భరిస్తారు; అవమానాన్ని ఎదుర్కొంటారు. కాని బయటకు చెప్పుకోరు. ఈ విషయం నలుగురికి తెలిస్తే నామర్దా— తనవలన బయటకు పొక్కిందని తెలిస్తే భర్త మరింతగా హింసిస్తాడని భయం!

-ఏమైలేసేం గాయత్రి ఒంట్లో బాగుండకుండున పుట్టింటికివచ్చానని చెప్పింది. పగిలిపోని బడబిక, సరిగా ఆహారంకూడా లేక చిక్కిపోయిన ఆమెను చూసి "అమ్మాయికి అన్నం సయించకం లేదంటే ఏదో విశేషం వుండి వుండాలి చిన్నపిల్ల సిగ్గుపడుతోండి" అనుకున్నాడు.

'తాను రాత కాబోలున్నాను' అని మురిసిపోయాడు ఆచారి.

* * *

అసలే నీటి ఎద్దడి-

దానికితోడు సరసి ఒకటికి నాలుగుసార్లు స్నానం, రెంటికి పది సార్లు చేతులు కడుక్కోవడం:

-ఒకటి రెండు రోజులు చూసిన అత్తగారు వుండబట్టలేకపోయింది; మాటల్లో పైటపడింది భర్త దగ్గర అననే అన్నది- "అమ్మాయికి గాలి సోకినట్లుంది. వెంటనే ఏ భూత వైద్యుడ్నో పిలవండి" అని:

"అమ్మాయికి చెప్పి చేద్దాం" అన్నాడా పిచ్చి మానవుడు

టాన్‌వేసిన ఆంజనేయులు హెడ్ పడడంతో క్వాలిఫైడ్ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్‌ని సంప్రదించాడు. సరసి రోగ లక్షణాలన్నీ విన్న ఆ డాక్టరు, "మీ శ్రీమతి ఆబ్సెసివ్ కంపల్సివ్ న్యూరోసిస్‌తో బాధపడుతున్నారు. దీనిగురించి మీరు వర్రీ కాకండి. మెడిసిన్స్ వాడదాం, తొందరలోనే తగ్గిపోతుంది. రేపు మీ శ్రీమతిని తీసుకురండి" అని చెప్పారు.

కుమిలిపడ్డ మనసుతో ఇంటికి తిరిగి వెళ్ళిన ఆంజనేయుల్ని తండ్రి ప్రక్కకు పిలిచాడు. "అమ్మాయికి గాలి సోకిందని మీ అమ్మ అంటోంది. ఏమంటావు?" అని అడిగాడు.

"అబ్బే, అదేం లేదు... డాక్టరుగార్ని కలిశాను. ఈ వ్యాధికి మందులు వున్నాయట- రేపు రమ్మన్నారు"

తండ్రీ కొడుకులు ఇద్దరూ మంతనాలు చేస్తుండగా వచ్చింది ఆంజనేయులు తల్లి.

"డాక్టర్లు అలాగే చెబుతారు. తమ ఫీజుకోసం: అమ్మాయికి గాలి

సోకింది. ఎవరో సీళ్ళలో చూసి చచ్చి వుంటుంది అందుకే అమ్మాయి ఒకటికి నాలుగుసార్లు స్నానం చేయడం- అమ్మాయి పెదవుల్లో పిచ్చి పిచ్చిగా ప్రవర్తించినప్పుడే తాపీదు కట్టించి, విబూధి పెట్టకపోతే గర్భం అయినా నిలిచేది. ఇప్పటికయినా జాగ్రత్త పడదాం— రేపు ఆదివారం నాడు అమ్మాయికి తాపీదు కట్టించి, విబూది పెట్టిద్దాం" అన్నది.

—ఆ ముగ్గురూ ఆ విధంగా మంతనాలు జరుపుకుంటుండగా మరో వ్యక్తి వారి సంభాషణను వింటున్నాడని వారికి తెలియదు.

ఆ నాలుగవ వ్యక్తి సరసి- "గారి సోకింది...అందువల్లనే గర్భం పోయింది" అన్న మాటలు ఆమెను విపరీతంగా ప్రభావితం చేశాయి.

"గారి సోకిందంటావా లేక ఎవరైనా ప్రయోగించి వుంటారంటావా?"— ఆంజనేయులు తుర్రికి ఓ ధర్మ సందేహం వచ్చింది.

"అదంతా ఆ మంత్రగాడు చూసుకుంటాడు. అంజనం వేస్తే అన్నీ తెలుస్తాయి. అమ్మాయి వెళ్ళే దోవతో ఎక్కడో ఓ చోట కుంకుమ చల్లి పాతిపెట్టి వుంటారు. అంజనం వేసి చూసి ఎక్కడెక్కడో పాతిపెట్టి వుంచినవన్నీ తీసి పారేస్తాడు; విరుగుడు మంత్రం వేస్తాడు"— ఆంజనేయులు తర్కి చెప్పుకుపోతోంది.

ఈ విషయం కూడా సరసి విన్నది. "నా మీద ఎవరో మంత్ర ప్రయోగం చేశారు. అందుకే నా బిడ్డ నాకు దక్కడంలేదు"

ఆ రాత్రి ఆమెకు తొందరగా నిద్ర పట్టలేదు. ఏ అర్ధరాత్రికో ఆమెకళ్ళకు నిద్ర తొంగి చూసింది. ఆ నిద్రలో కూడా మసకగా ఓ నల్లపిల్లి కనిపించింది. ఆ పిల్లి తమ పెరట్లోని ఓ చెట్టు దగ్గర తచ్చాడుతోంది. ఆ పిల్లి అక్కడ ఏం చేస్తోందా? అని తాను చెప్పింది. అక్కడ ఎముకలు కనిపించాయి. ఎముకలతోపాటు జుత్తు, కోసిన నిమ్మకాయలు, పసుపు నీళ్ళు; వీటితోపాటు అక్కడ మట్టి తవ్వివుంది. ఆ మట్టిని తొలగించింది నేలలో ఓ బొమ్మ పాతి పెట్టబడి వుంది. ఆ బొమ్మ నెత్తి మీద ఓ మేకు కొట్టబడి వుంది.

ఆ దృశ్యం చూస్తూనే కెవ్వుమని అరిచింది సరసి :

—అరిచాను అనుకున్నది, అరిచింది కలలో మాత్రమే: కాని అరవలేదు. ఉలికిపాటుతో నిద్రలేచి చూసింది. ఆంజనేయులు ఆదమరచి నిద్రబోతున్నాడు. దాహమేయడంతో లేచింది.

ఫ్రిజ్ వాటర్ తాగుతూ కిటికీలో నుంచి పక్కకు చూసింది.

పక్క ఇంట్లో- పెరట్లో-బెస్తవాడు అంకయ్య- అంత చీకట్లోను తలారా స్నానం చేసి తడి దుస్తులతోనే పూజ చేస్తున్నాడు. ఆ సమయంలో అతడి ఒంటి మీద నల్లని దుస్తులున్నాయి. అప్పుడు సమయం నాలుగు న్నర గంటలయిందని సరసికి తెలియదు.

బెస్తవాడు- అంత చీకట్లో— తలారా స్నానం చేసి ఆరు బయట పూజ చేయడమేమిటి? నల్లని దుస్తులు ధరించడమేమిటి?

ఆమెకు తన కల గుర్తొచ్చింది. కలలో కనిపించిన నల్లపిల్లిని బెస్తవాడిగా గుర్తించింది. 'వాడే నా మీదకు గాలిని ప్రయోగించాడు'— ఓ నిర్ణయానికి వచ్చింది సరసి.

* * *

కారు ఆగిన శబ్దం వినిపించడంతో బయటకు చూసింది గాయత్రి. ఫ్రూట్ బాస్కెట్‌తో లోపలికి వస్తున్నాడు జయంత్. అతడి వెనుకే సూట్ కేసు పట్టుకుని డ్రైవర్. గాయత్రి గుండెలవిసి పోయాయి.

గతంలో తమ మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ నట్లే ప్రవర్తిస్తున్నాడు. అత్తింటి వారు ముగ్గురూ అక్కడ వున్నారన్న విషయాన్నే గమనించనట్లు చొరవగా "గాయత్రీ..." అంటూ లోపలికి వచ్చాడు.

"ఏమిటోయ్ ఇక్కడ ఏం చేస్తున్నావ్... నిన్ను చూసి ఇరవై నాలుగు గంటలయింది. కాని నాకు ఇరవై నాలుగు యుగాలయినట్లుంది. నిన్ను చూడకుండా వుండడం నా వల్ల కాదు. అందుకే సూట్‌కేసుతో సహా వచ్చేశాను- ఇల్లరికపు అల్లుడుగా."

గాయత్రికి అర్థమయింది– జయంత్ మాటలు బయటకు వినిపిస్తున్నాయని; అయితే ఆ మాత్రం అర్థం కానిది ఒక్కటే– "ఇప్పుడు జయంత్ గురించి నేను ఏం చెప్పినా మీరు నమ్ముతారా?" అని.

ఇది సాధ్యమా?

మనిషి అన్నవాడికి ఇదెలా సాధ్యం!

డెబ్భైరెండు గంటల క్రితం– అది ఆఫీసు అని, అక్కడ కుర్చీలో ఉన్న వ్యక్తి ఓ పెద్ద సంస్థకి అధిపతి అని, అక్కడ ఎంతోమంది పని చెస్తున్నారని కూడా గమనించకుండా అవాకులు చవాకులు పేలింది ఇతడేనా?

అంత ఘోరాన్ని ఇంత తొందరగా ఎలా మర్చిపోగలిగాడు?

రజిత చెప్పినట్టు ఇతడు నూటికి నూరు శాతం సైకో. లేకుంటే ఇంత తొందరగా మర్చిపోవడం, ఎలా సాధ్యం?

మర్చిపోకుంటే ఇంత హాయిగా ఉండగలడా–మనసారా నవ్వుతూ, ఎదుటి వాళ్ళని నవ్వించగలడా?

జయంత్ ఓ సైకో!

ఎప్పుడు ఏం చేస్తున్నాడో అతడికే తెలియదు– అని మనసారా నమ్మింది.

తనను అతడు గతంలో శారీరకంగా, మానసికంగా హింసించింది ఉన్మాదంతో అనుకున్నది!

ఇప్పుడు అదేమీ అతడికి గుర్తు లేదు– అని కూడా అనుకున్నది.

అతడి గురించి తానెంత అపోహ పడిందీ ఓ రాత్రి వేళగాని ఆమెకు అనుభవంలోకి రాలేదు.

తనని పూర్తిగా విపన్న్రు చేసి, మానవ సహజమైన కోరికను తీర్చుకుంటున్నప్పుడు అతనిలోని పైశాచికత్వం పడగ విప్పింది. మంచం మీద నుంచి క్రిందకు తోశాడు. ఆ రోజున బంగ్లాలో మూడో వ్యక్తి లేడు గనుక అలాగే వెళ్ళి సోఫాలో పడుకుంది. కాని ఈ రోజున ఆ పని చేయలేదు. బిగ్గరగా ఏడిస్తే బయట ఉన్న వారికి వినిపిస్తుందని బాధని

దిగ్భ్రమించింది. ఆమె బాధను అణుచుకుంటున్న కొద్దీ అతడు మరింతగా పశువుగా మారాడు. నిత్యం తండ్రి భగవంతుడి పాద స్పృహలో పెరిగించే అగరొత్తులు అంటించి ఆమె ఒంటి మీద చురకలు పెట్టసాగాడు.

"చెప్పు గాయత్రి... నన్ను విడిచి పెట్టి, నాకు తెలియకుండా పారిపోతావా? పాపిపో... ఎక్కడికి పారిపోగలవో, పారిపో... ప్రాణాలతో ఉన్నంతవరకు నేను నిన్ను విడిచిపెట్టను. ఏమంటావు?" అంటూ ఆమె గొంతెల మీద కాలున్న అగరొత్తు అంటించాడు.

ఆ బాధని భరించలేకపోతోంది. కళ్ళవెంట నీళ్ళు కారుతున్నాయి. కాని నోటి వెంట శబ్దం రాకుండా రెండు చేతులతో నోరు నొక్కుకుంది. "యా... వీడువ్వు, గుండె పగిలేలా ఏడువు... నీ ఏడుపు విని మీ ఇంటివ్విపోడి నిద్రలేవాలి. నిన్ను నగ్నంగా— ఇంత నీచమైన స్థితిలో చూసి మీ నాన్న గుండె ఆగి చనిపోవాలి. మీ నాన్న చావు చూసి మీ అమ్మ కూడా చావాలి. కొడుకు చావు చూసి మీ బామ్మ కూడా చావాలి. ఆ మగ్గురి శవాల మీద పడి నీవు ఏడుస్తుంటే నేను చూడాలి... కమాన్ బేబీ..." ఆమెకు మాత్రం వినిపించేలా లోస్వరంతో అంటూ ఎక్కడెక్కడో అగరొత్తులతో కాల్చడం ప్రారంభించాడు.

ఆ బాధ భరించలేక పోతోంది. పేగులు తెగిపోతున్న నరక యాతన... నిజంగానే, తన ఏడుపు వినిపిస్తే తన ఇంట్లోని వాళ్ళు నిద్రలేస్తారు... లోపల జరుగుతున్నదేమిటో తెలిస్తే వాళ్ళు గుండె ఆగి చనిపోతారు... ఒకరికి ముగ్గురు.

బ్రతుకో చావో, తాను ఆ బంగ్లాలోనే వుంటే బాగుండేది...

అంత దుఃఖంలోను రేపటి గురించి ఓ నిర్ణయానికి వచ్చింది. అతడి కాళ్ళమీద పడింది. "తప్పయింది. రేపే మన ఇండియాకి తీసికెళ్ళండి. ఎప్పుడూ మిమ్మల్ని విడిచి పెట్టను"— అతడికి మాత్రమే వినిపించేలా ప్రాధేయపడింది. అప్పుడుగాని అతడికి నిద్ర పట్టలేదు.

'తన గర్భం పోవడానికి కారకుడు- ఆ నల్ల చొక్కాలవాడే'- అని నమ్మింది సరసి.

'వాడే ఏదో గాలిని నా మీద ప్రయోగించి పుంటాడు' అని మాతా అనుకున్నది.

అలా అనుకోవడమే ఆలస్యం ఓ స్టీలు పళ్ళెం తీసుకుంది. ఆ పళ్ళెంలోకి కుంకుమ పోసింది. ఆ పళ్ళెం పట్టుకుని తిన్నగా ఆ నల్ల చొక్కాలవాడి దగ్గరకు బయల్దేరింది.

'గాలిని ఏ వ్యక్తి తన మీద ప్రయోగించాడో ఆ వ్యక్తిచేతనే కుంకుమబొట్టు పెట్టించుకుంటే ఇహ ఆతడి మంత్రం తన మీద పనిచేయదు'- అని సరసి నమ్మకం. అందుకే కుంకుమ పళ్ళెం తీసుకుని ఆతడి ఇంటికి వెళ్ళింది.

నల్లని దుస్తులు ధరించివున్న ఆతడి మెడలో రుద్రాక్ష మాల వుంది. కాళ్ళకు చెప్పులు లేవు. నుదుట గంధం బొట్టు- ఆ బొట్టు మధ్యలో కుంకుమ. కంఠం మీద విబూది. తల, గడ్డం, మీసాలు బాగా మాసి వున్నాయి. ఒక్కపూట భోజనం వల్ల శరీరం శల్యమై వుంది.

'పీడ తప్పనిసరిగా మాంత్రికుడే...' అనుకుంటూ ఆతడి ముందుకి వెళ్ళింది. "నా నుదుట బొట్టు పెట్టండి..." అని అడిగింది.

ఈ ప్రశ్నకు బిత్తరపోయాడు.

"నేనేమిటి-నీకు బొట్టు పెట్టడమేమిటి?" అని అడిగాడు.

"దుష్టశక్తుల్ని ఉపాసించేవారు- ఆ దుష్ట శక్తుల్ని ఆడవాళ్ళ మీద ప్రయోగించేవారు- ఎవరైనా ఆడవాళ్ళకి మెట్టు పెడితే, ఆ ఆడవాళ్ళపై అతడి మంత్రాలు పనిచేయవు."

సరసి మాట్లాడుతున్న దేమిటో అర్థంగాక చూశాడు అర్థమయిన తర్వాత అడిగాడు- "అయితే నే నెందుకు బొట్టు పెట్టాలి?" అని.

"నా బిడ్డ నాకు దక్కకుండా పోయాడు. కారణం- గాలిని నా

మీద ప్రయోగించారు. ఆగాలిని ప్రయోగించింది నీవే. కనుక నీమంత్రాలు నా మీద పనిచేయకుండా వుండాలంటే నీవు నా నుదుట బొట్టు పెట్టాల్సిందే."

మతి భ్రమించిన వాడిలా చూశాడు.

'నేనేమిటి—గాలిని నీ మీద ప్రయోగించడమేమిటి?. అని నిలదీసినట్టుంది ఆ చూపు.

గిరుక్కున తిరిగి పెరట్లోకి వెళ్ళాడు. కాళ్ళు, చేతులూ, ముఖమూ కడుక్కున్నాడు. లోపలికి వెళ్ళి మళ్ళీ నుదుట విబూది-గంధం-కుంకుమ బొట్టు పెట్టుకుని తిరిగి వచ్చాడు. అప్పటికీ అక్కడే సరసి నిలబడి వుండటం గమనించి, "అమ్మా! నేను అయ్యప్ప దీక్షలో వున్నాను. కొన్ని దృశ్యాలు మేము చూడగూడదు, కొన్ని విషయాలు ముచ్చటించగూడదు. దయచేసి వెళ్ళిపొండి" అన్నాడు.

"నీ పెళవ్వేషాలు నా దగ్గర కాదు. అయ్యప్ప భక్తుడయితే నల్ల డ్రెస్ మాత్రమే వేసుకోవాలా? బ్లూ/శాఫ్రాస్ వేసుకోవచ్చుగదా!"

ఎదురు చూడని ఈ ప్రశ్నకు ఖిన్నుడయ్యాడు.

అతడి పరిస్థితి ఆమె అనుమానాన్ని మరింత బలపరచింది.

"మర్యాదగా నా నుదుట బొట్టు పెట్టు. లేదా మా మూవగార్ని పిలుస్తాను. నీకు బదులే పూజ చేస్తారు" హెచ్చరించింది సరసి.

అతడి గుండెలు జారిపోయాయి.

"నీవు మంత్రగాడివి కానప్పుడు-నామీద గాలి ప్రయోగించనప్పుడు నా నుదుట బొట్టు పెట్టడానికి నీకు అభ్యంతర మేమిటి? ఓ అన్నగా చెల్లెలి నుదుట బొట్టు పెట్టాను- అనుకో"

ఆమె వాదనకు ఒక అంచేగాదు, రెండో అంచు కూడా స్ఫురించిందతనికి.

ఆమె కోరుతున్నట్టు తాను ఆమె నుదుట బొట్టు పెడితే- తనని ఇహ ఏ గాలీ ఏమీ చేయలేదన్న అనుభూతికి లోనవుతుందామె. అంటే

తాను ఆమెపై ప్రయోగించిన గాలి విరగడయినట్టుగా ఫీలవుతుంది. అదే ప్రచారమవుతుంది అప్పుడు తాను అందరి దృష్టిలో ఓ మంత్రగాడిగా ముద్రపడటం ఖాయం.

ఒకవేళ, ఆమె కోరుకున్నట్టు తాను ఆమె నుదుట బొట్టు పెట్టలేదనుకో-తాను మంత్రగాడు కానప్పుడు,ఆమెపై ఏగాలీ ప్రయోగించనప్పుడు తానెందుకు వంపపచారి? ఆమె నుదుట బొట్టు పెట్టడానికి తానెందుకు సంశయించాలి- అని ప్రశ్నిస్తోంది.

ముందు నుయ్యి- వెనుక గొయ్యిగా కనిపించింది తన పరిస్థితి.

"తొందరగా బొట్టు పెడతావా లేక మా మావగార్ని పిలవ మంటావా?" మరొక్కమారు హెచ్చరించింది సరసి.

బొట్టు పెడితే ఒక ప్రమాదం- బొట్టు పెట్టకుంటే మరో ప్రమాదం పొంచి వున్నాయని స్ఫురించాయి ఆ అయ్యప్పకి.

'ఈ మూర్ఖురాలిని సమాధాన పరచడం నా వల్లకాదు-' అనుకున్నాడు.

ఓ నిర్ణయానికి వచ్చాడు.

"అలాగేనమ్మా- మీరిక్కడే కూర్చోండి నేను తలారా స్నానం చేసి, లోపల దేవతకు ధూపం వేసి వస్తాను. అప్పుడు మీరు కోరుకున్నట్టుగా మీ నుదుట బొట్టు దిద్దుతా" అని చెప్పి లోపలికి వెళ్ళి తలుపేసుకున్నాడు.

తన అనుమానం నిజమయినందుకు- తనని పట్టి పీడిస్తున్న గాలి విరగడవుతున్నందుకు సంతోషమేసింది సరసికి. అలాగే కుంకుమ పళ్ళెంతో నిలబడి వుంది.

కాని లోపల గడియ పెట్టుకున్న ఆ అయ్యప్ప తన సామానంతా సర్దుకుని, పెరటి గోడ దూకి ఉడాయించాడన్న సంగతి ఆమెకి తెలియదు. ఆ ఆలస్యానికి కారణం- 'దుష్టశక్తి ఉపాసకుడు కదా, పూజకి ఆలస్యమవుతుంది' అని సమాధానం చెప్పుకుంది.

ఇక్కడ పరిస్థితి ఇలా వుంటే-

తన కోపము కుంకుమ పళ్ళెంతో పక్కింటి బ్రహ్మచారి ఇంటి ముందు నిలబడి వుండటం అత్తగారు చూసింది. కంగారు పడింది. ఆమె తన కంగారుని దాచుకోకుండా భర్త చెవినేసింది.

'తన కోపము పక్కింటి బ్రహ్మచారి ఇంటికి వెళ్ళడమేమిటో' అని అని ఆయన ఉలిక్కి పడ్డాడు. హుటా హుటిన అక్కడికి వెళ్ళాడు. "ఏమిటమ్మా- నువ్వు ఇక్కడ ఏం చేస్తున్నావ్?" అని అడిగాడు.

హఠాత్తుగా వినిపించిన పలకరింపులకి ఉలిక్కిపడి చూసింది.

"మీరా మావయ్యా...సమయానికి వచ్చారు. అర్జంటుగా వెళ్ళి ఓ సీసా పట్రండి" అన్నది.

"సీసా ఎందుకమ్మా?" కొంపల్ను మాక్కు ముఖం పెట్టాడు.

"నా మీద గాలిని ప్రయోగించిన మంత్రగాణ్ణి పట్టేశాను. ఇప్పుడు వాడు ప్రయోగించిన గాలి నా ఒంటి మీద నుంచి వెళ్ళిపోయింది. అది మరొకరి ఒంటి మీద వాలకుండా సీసాలో బంధిద్దాం."

గాలి-దుష్ట శక్తులు-వగైరా వగైరా గురించి అప్పటికే భార్యచేత హిప్నటైజ్ చేయబడిన ఆ ముసలాయనపై సరసి కోటలు బాగా పనిచేశాయి. "తొందరగా వచ్చేస్తానమ్మా..." అంటూ తమ ఇంటివైపు 'ఇలా' వెళ్ళినవాడు 'అలా' తిరిగి వచ్చాడు.

కుంకుమ పళ్ళెంతో కోడలు-భార్య సీసాతో మామ అలాగే ఆ ఇంటి ముందు నిబ్బరంగా వున్నారు. క్షణాలు నిముషాలుగా మారి గంటల్లో గడిచి పోతున్నాయి. కాని ఆ ఇంటి తలుపులు తెరుచుకోవడం లేదు.

"మావయ్యా...నాకేదో అనుమానంగా వుంది. ఈ మంత్రగాడు ఖిడ్డతోపాటు తల్లిని కూడా మింగే దుష్టశక్తిని నా మీద ప్రయోగించడం లేదుకదా-లోపల తూష్ణీం"

కోడలి చూపులు ఆ క్షణాన ఆయనపై హిప్నోటిక్‌గా పనిచేశాయి. మరునిమిషం వెళ్ళి ఆ తలుపుల్ని గుద్దాడు- తెరుచుకోలేదు.

మళ్ళీ...మళ్ళీ మళ్ళీ...చివరకు తలుపులు విరిగి పడిపోయాయి.

లోపల అతడుగాని, అతడి వస్తువులుగాని కనిపించలేదు. తెరుచుకుని వున్న పెరటి వైపు తలుపు జరిగిన దానికి ప్రత్యక్ష సాక్షిగా గారికి కొట్టుకుంటోంది.

* * *

"గాయత్రి తమ బంగ్లాకి తిరిగి రావడానికి ఒప్పుకుంది"

-అదీ జయంత్ ఆనందానికి అసలు కారణం.

"గాయత్రీ! నేను సాయంత్రం ఆఫీసు నుంచి తిన్నగా ఇక్కడికే వస్తాను. నీవు నీ సామానంతా సర్దుకుని సిద్ధంగా వుంటే మనం మన బంగ్లాకి వెళ్ళిపోదాం. ఈ రాత్రి మన బంగ్లాలోనే వెళ్లవాలి" అన్నాడు.

అంగీకారంగా చూసింది గాయత్రి.

జయంత్ ఆఫీసుకి వెళ్ళిపోవడంతో స్నానానికి సిద్ధమయింది. ఇక్కడే చిన్న పొరపాటు చేసింది. తమ బంగ్లాలో-అలవాటు ప్రకారం బెడ్ రూములోనే జాకెట్ తీసేసింది.

బెడ్ రూముకి అటాచ్డ్ బాత్ వుండటంవలన బెడ్ రూములోకి మూడో వ్యక్తి వచ్చే అవకాశం లేనందున ఆ అలవాటు ఇప్పటివరకూ ఏ ప్రమాదాన్నీ తెచ్చిపెట్టలేదు. కాని ఇప్పుడు ఆ ప్రమాదం బామ్మ రూపంలో ముంచుకొచ్చింది జయంత్ ఆఫీసుకి వెళ్ళడంతో మనవరాలి గదిలోకి చొరవ చేసింది బామ్మ.

"అమ్మమ్మా... ఏమిటే ఇది" ఆశ్చర్యం, నమ్మలేని తనం, బాధని మించిన భావన ఏదో బామ్మ కంఠంలో తొంగి చూసింది.

ఆ కేకకు ఈ లోకానికొచ్చిన గాయత్రి అప్రయత్నంగా భుజాల చుట్టూ కొంగు కప్పుకోబోయింది. కాని ఆమె ప్రయత్నాన్ని ముడిపడ నీయలేదు బామ్మ. బలవంతాన ఒంటిపీదున్నవి లేసి చూసింది-మూరెడు పిల్లగా వుండగా బామ్మ పెంపకంలోకి వచ్చింది గాయత్రి.

"ఏమిటే నా తల్లీ... ఒళ్ళంతా జ్వరిగొడ్డుల్లా నల్లగా కమిలిన ఈ దెబ్బలేమిటి" బామ్మ కంఠం దుఃఖంతో పూడుకు పోవడంతో, ఆపైన మాటలు పెగలలేదు.

అమ్మను మించిన అమ్మ-బామ్మ బావురుమనడం చూసి తట్టుకో లేక పోయింది గాయత్రి. అప్పటి వరకూ కన్నెపల్ల చాటున గుంభనంగా నున్న ఏడుపు ఒక్కసారిగా చెరియలి కట్టని చేదించింది. వెక్కి వెక్కి ఏగవసాగింది. అలా బామ్మ - మనవరాలు, ఇద్దరూ ఏడుస్తుండటంతో పెరట్లో పని చేసుకుంటున్న గాయత్రి తల్లి చేతిలోని పని వదిలేసి లోపలికి వచ్చింది.

"చూశావా అమ్మాయ్... నా మనవరాలి ఒళ్ళు చూశావా... గట్టిగా నలుగు పెడితే ఒళ్ళెక్కడ కందిపోతుందోనని మిగడ, సున్నితో పైపైన నలుగు పెట్టేదాన్ని. చూడమ్మా...చూడు... నా బిడ్డని గొడ్డుని బాదినట్లు ఎలా బాదారో చూడు..." అంటూ బామ్మ పెద్ద పెట్టున ఏడవ సాగింది.

కూతురు ఒళ్ళు చూసిన తల్లి తట్టుకోలేక పోయింది. "అమ్మా... ఏమిటే ఇది" అంటూ భోరున ఏడవడం ప్రారంభించింది.

ఇహ తనని తాను సంబాళించుకోలేకపోయింది గాయత్రి.

పెదవి విప్పింది... జరిగింది జరిగినట్టు వెక్కుతూనే చెప్ప సాగింది.

"మరి ఇంతకాలం ఒక్క ముక్క అయినా మా చెవినేయ లేదు..." ఏడుస్తూనే యాష్టపడింది తల్లి.

"నాన్నగారి ఆరోగ్య పరిస్థితి నీకు తెలియనిది కాదమ్మా... ఈ విషయం వింటే ఆయన తట్టుకోగలరా?"

"అవును తల్లీ...నా కొడుకు నీ బాధచూస్తే తట్టుకోలేడు. అందుకని నీవు ఇన్నాళ్ళూ ఆ నరకాన్ని భరించావా" మరొక్క మారు బరస్ట్ అయింది బామ్మ.

"ఏడవకు బామ్మా...నాన్నగారు గుడినుంచి రావచ్చు...ఏడవకు...నాన్నగారికి ఈ విషయం తెలిస్తే బ్రతకలేరు..." బామ్మ కన్నీళ్ళు తుడుస్తూ అన్నది గాయత్రి.

కాని ఆ ముగ్గురు ఆడవాళ్ళకీ తెలియదు – ఏ ఆచారికి ఈ విషయం తెలియగూడదని వీరు భయపడుతున్నారో ఆ ఆచారి అంతా విన్నాడని.

"అమ్మా...గాయత్రీ" అన్న పిలుపుతో ముగ్గురూ ఈ లోకానికి వచ్చారు. ఎవరికి వారు దుఃఖపడకుండా వుండడానికి ప్రయత్నించ సాగారు.

"అమ్మా గాయత్రీ...నేను నీ తండ్రినమ్మా... ఏడ్డ ఆకలి లల్లికి తెలుస్తుంది. కూతురు వేదన తండ్రికి వినిపిస్తుందమ్మా... రా, తల్లీ... ఇంక నీవు ఆలస్యం చేస్తే నేను తట్టుకోలేను. త్వరగా రామ్మా–" అన్న తండ్రి కేకలకు అప్రయత్నంగా బయటకు వచ్చింది గాయత్రి...

జనకమహర్షిలా తన జనకుడు.

– తట్టుకోలేక పోయింది గాయత్రి. "నాన్నా..." బావురుమంటూ అతడి గుండెల మీద వాలిపోయింది.

"అమ్మా...స్కూలులో ఫస్టు మార్కొస్తే క్లాసు టీచరు పెన్సిల్ బహుమతిగా ఇచ్చారని గర్వంగా చూపేదానిని...క్లాసు మేట్స్ నీ మార్కులు చూసి ఈర్ష్యతో నీతో మాట్లాడడంలేదని నాతో చెప్పి ఏడ్చే దానివి. అటువంటి నీవు చాలా పెద్దదానివయ్యావని నాకు ఇప్పుడే తెలిసిందమ్మా. ఇంకా నేను ఈ గాయత్రి ఆ గాయత్రే అనుకుంటున్నా నమ్మా...చూశావా మీ నాన్న ఎంత అమాయకుడో..."

"నాన్నా..." తట్టుకోలేక పోయింది, తండ్రి తనని ఉద్దేశించి అలా అనడంతో:

"అవునమ్మా...ఇన్ని గొడవలు, ఇంత హింస, ఇంత అరాచకం నా కూతురు జీవితంలో కాపురం చేస్తున్నాయని ఒక్కమాటకూడా ఈ మనిషికి తెలియకుండా జాగ్రత్తపడ్డావు గదమ్మా..."

"లేదు నాన్నా, మీరు కూడా నన్ను వేరేగా చూడకండి. మీకు ఈ విషయం తెలిస్తే తట్టుకోలేరని...అంతే"

"ఎంత పిచ్చిదానివమ్మా... ఈ దేశంలో ఆడపిల్లల తండ్రులు అందునా మొగుడితో తిట్లు పడుతూ, తన్నులు తింటూ బ్రతికే ఆడపిల్లల్ని కన్న తండ్రులు ఎక్కువ కాలం- బ్రతుకుతారమ్మా. వారికి చావంటే భయం వుండదు, వారికి చావు కొత్త కాదు-వారు రోజూ చస్తూ బ్రతుకుతారు: రోజూ ఆడపిల్ల మొగుడు తిట్టినా, కొట్టినా కన్నవాళ్ళనే తలుచుకుని కన్నీళ్ళు పెట్టుకుంటుందని వీరికి తెలుసు. తాము కూడా లేని రోజున తమ ఆడపిల్ల 'నేను అనాథని - నాకెవరున్నారు' అని ఆత్మహత్య చేసుకుంటుందేమో-అని భయపడి ఏ ఆడపిల్ల తండ్రీ తొందరగా చనిపోడమ్మా, మృత్యువునే వాయిదా వేస్తాడు. తన కూతురు ఒంటరిదయి పోతుందని. భయపడి బ్రతుకు బండిని ముందుకు లాగిస్తాడమ్మా...నీవు చిన్నదానిని ఓ ఆడపిల్లకి తల్లివి అయితేగాని అర్థంకావమ్మా ఇవన్నీ..."

"నాన్నా... నేను మిమ్మల్ని దగా చేసి ఆయనను పెళ్ళి చేసుకుని నేను దగాపడ్డాను. మిమ్మల్ని మోసం చేసినందుకు నన్ను క్షమించగలరా నాన్నా?"

"పిచ్చి దానా-'మోహం'కి మరో పేరు మోసం'

'మోహం'కి లొంగని వారెవరు?

నీవు ఒక రకమయిన 'మోహం'కి లొంగితే నేను మరొక రకమయిన 'మోహం'కి లొంగాను.

కూతురు ఎంత పెద్ద తప్పు చేసినా క్షమించగల ఔదార్యం తల్లిదండ్రులకే వుంటుంది. వారు కోరుకునేది తమ బిడ్డ సుఖమే. కాకపోతే ఓ బిడ్డ చేసిన తప్పు మిగిలిన బిడ్డల భవిష్యత్తుకి గొడ్డలిపెట్టు అవుతుంది-అని అనుకున్న రోజున, మిగిలిన పిల్లల కోసం తప్పుచేసిన ఆ పిల్లని వదులుకున్నట్టు నటిస్తారు.

గాయత్రీ- నీవు భగవద్గీతని చదివావు గానీ నీ తండ్రిని సరిగా చదవలేక పోయావమ్మా...

జీవితమంటే పెళ్ళి ఒక్కటే కాదు... చాలా వ్యాపకాలున్నాయి. గతాన్ని ఓ పీడకలగా మర్చిపో... ఆ ఆధ్యాయం ఈ పుటలనుంచి ఈ గుమ్మం తొక్కడానికి వీల్లేదు... కట్టుకున్న భార్యకు గౌరవించలేని వాడు కన్న కన్నీళ్ళకు కూడా గౌరవించలేడు. ఈరోజునుంచీ వాడు నీకేమీ కాడు"

* * *

తాను గాయత్రిని విడిచి ఆఫీసుకి బయల్దేరిన ప్రతిరోజూ ఇంటికి ముఖ్యమైన మార్పు జరుగుతుందని ఊహించని జయంత్ ఆఫీసు చాలా వరణంలో హఠాత్తుగా వచ్చిన మార్పుకి గల కారణాల్ని కూడా ఊహించ లేకపోయాడు.

ఇంటివద్ద జరిగిన డ్రమటిక్ చేంజెస్ ఏవీ జయంత్‌కి తెలియవు.

ఇంటివద్ద మాత్రమే కాదు- ఆఫీసులో కూడా హఠాత్తుగా వచ్చిన మార్పులేవీ అతడికి తెలియవు.

ఆఫీసు ఆవరణలో పోలీసులు-

ఎందుకొచ్చారో ఏమో అనుకొంటూ కారు పార్క్ చేసి తన చాంబర్ వైపు బయల్దేరినవాడల్లా, తన చాంబర్ వద్దకూడా పోలీసులు కనిపించడంతో అప్రయత్నంగా ఆగిపోయాడు.

అప్పుడు కనిపించాడతనికి-తనవైపే పరుగులాంటి నడకతో వస్తున్న ఆఫీసు బాయ్.

"పెద్దసార్... మిమ్మల్ని అక్కడికి రమ్మన్నారు"

అప్రయత్నంగా ఆవైపు నడిచాడు జయంత్.

జి.ఎం. చాంబర్‌లో జి.ఎం.తోపాటు రజిత, పోలీసు ఆఫీసర్లు, మరి కొంతమంది ఆఫీసు సిబ్బంది వున్నారు. జయంత్‌ని చూస్తూనే వారంతా చాంబర్ వెకేట్ చేసి లాంజ్‌లోకి వచ్చారు.

చాంబర్‌లో జయంత్, జి.ఎం. మిగిలిపోయారు.

"సారీ జయంత్..."

"వద్దు సార్... విషయాన్ని సూటిగా చెప్పండి"

"ఒక కాంట్రాక్టరుకి నువ్వు ఐరవై లక్షలు అదనంగా చెల్లించినట్లు రుజువయింది. ఆ కాంట్రాక్టరు బ్యాంకు అకౌంట్స్ సీజ్ చేయించాం. కానీ ఫలితం శూన్యం. అప్పటికే ఆ మొత్తాన్ని డ్రాచేసి ఊరువిడిచి వెళ్ళిపోయాడు. నువ్వు ఆ కాంట్రాక్టరుతో లాలూచీపడి ఇరవైలక్షలు అదనంగా చెల్లించావని నీపై అభియోగం"

"నేను అటువంటి తప్పుపని చేశానంటే మీరు నమ్ముతారా?"

"ప్రభుత్వోద్యోగికి ఫీలింగ్సుతో పనిలేదు. బ్లాక్ అండ్ వైట్‌లో ఎదురుగా పేది కనిపిస్తే అదే నిజం. ఇందుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలతో రజిత ఫైల్ పుటప్ చేసింది. ఈ కేసులో నీకు డిఫెన్సు అనేది కనిపించడం లేదు. ప్రతి కాగితంమీద నీ సంతకం వుంది. నిన్ను కాపాడటానికి నేను ఏ ప్రయత్నం చేసినా-రేపో మాపో రిటైర్ కాబోతున్న నేనూ పీకలవరకు మునిగిపోతాను. 'సారీ' చెప్పడం మినహా ఇంకేమీ చెయ్యలేను. పైపెచ్చు ఇది ఒకటి రెండు లక్షలు కాదు; ఇరవై లక్షల వ్యవహారం. అంతకుమించి-కాంట్రాక్టరు పరారీలో వున్నాడు. నీ బ్యాంకు అకౌంట్సు, లాకర్స్ సీజ్ చేయడం జరిగింది. నిన్ను అరెస్టుచేయడానికి డాక్టి వారెంట్ జారీ చేశారు. నువ్వు నీ బంగ్లాలో లేవు. అత్తవారింటి దగ్గర వున్నావు. అక్కడ అరెస్టు చేయవద్దని చెప్పాను. కాని బయట పోలీసు నిఘా వుంచారు..." ఇహ ఆ తర్వాత ఏం మాట్లాడాలో తెలియనట్టు ఆగిపోయాడు.

ఇద్దరిమధ్య కొద్దిసేపు నిశ్శబ్దం.

చివరకు ఆ నిశ్శబ్దాన్ని భగ్నంచేస్తూ అన్నాడు జయంత్, "అయితే ప్రస్తుతం నేను సస్పెన్షన్‌లో వుండి వుంటాను. ఆ ఇరవైలక్షలు నేను చెల్లిస్తే కేసు పోతుంది. అంతేనా?"

"అవును..." అన్నట్టుగా తలూపాడు జి.ఎం.

"నేను ఒక్కసారి రజితగారితో మీ సమక్షంలో మాట్లాడాలి..."

"షూర్..." అంటూ ఇంటర్‌కామ్ అందుకున్నాడు.

మరో రెండు నిమిషాలకు రజిత వచ్చింది. ఆమెను చూస్తూనే కూర్చున్న కుర్చీలోనుంచి లేచాడు.

"రజితగారూ... నా పేరు జయంత్. ఈ సంస్థలో అకౌంట్స్ జనరల్‌ని. నా పొట్టి సంతకం విలువ ఇరవై లక్షలు అని మీరు నిర్ణయించారు. నాకు అందం, యవ్వనం, కడుపు, కోపం, గౌరవం-ఒకటనేమిటి ప్రతిదీ నాకుంది నాలాంటివాణ్ణి కొంతం చేసుకోవాలని నీలాంటివారు పోటీ పడడం, ఓడిపోయానన్న ఉక్రోషంతో నా ప్రతిష్టని దిగజార్చే ఇటువంటి ప్రయత్నాలుచేయడం పరిపాటి ఐ కేర్ ఎ ఫిగ్... ఈ ఇరవై లక్షల ఆస్తి-ఈ ఉద్యోగం - ఆఫీసు ఖారిచ్చిన బంగ్లా నా కాలిగోటితో సమానం"

"మిస్టర్ జయంత్, యు ఆర్ ఎ సైకో- ఉన్మాదంతో ఇప్పటికే నీ జీవితాన్ని నువ్వే నాశనంచేసుకున్నావు. ఇప్పటికయినా మించిపోయింది లేదు. అర్జంటుగా సైకియాట్రిస్టుని కన్సల్ట్ చెయ్యి. లేకుంటే ఇంకా హేయమైన స్థితికి దిగజారిపోతావు. నువ్వు ఈ దుస్థితికి వస్తావని నేను నిన్ను ముందే హెచ్చరించాను. నువ్వు నా మాట వినలేదు. ఇప్పటికయినా జాగ్రత్తపడు- సైకియాట్రిస్టుని సంప్రదించు"

"బ్లడీ షిట్... ఐ డోన్ట్ కేర్ యు ఆర్ బ్లడీ టీచెర్స్..." అంటూ నోటికొచ్చినట్లు పేలుతూ బయటకు నడిచాడు జయంత్.

* * *

జయంత్ తన వుద్యోగం పోయినందుకు బాధపడలేదు; ఇరవై లక్షల ఆస్తి పోయినందుకు బాధపడలేదు; బంగ్లా- కారు లేకుండా వీధిపాలయినందుకు చింతించలేదు.

కానీ-

తనని గుడిలోని దేవుడిలా ఆరాధించే తన మామ- కాళ్ళు కడిగి

కన్నాదానం చేసిన ఆచారి తనని మెడపట్టుకుని బయటకు గెంటినప్పుడు భరించలేకపోయాడు.

తన కోసం ప్రాణమయినా ఇస్తుందని ఏ గాయత్రి గురించి తాను అనుకున్నాడో-ఆ గాయత్రి తనకి అంత ఆవమానం జరుగుతున్నా ఇంట్లో నుంచి బయటకు తొంగికూడా చూడనందుకు చలించిపోలేకపోయాడు.

అతడు ఎంతటి డీప్ షాక్‌కి గురయ్యాడంటే... కాళ్ళకు షూస్ కూడా లేవన్న సంగతే మర్చిపోయి బేర్ ఫుట్‌తో ఫుట్‌పాత్‌మీద నడచి పోతున్నాడు- ఆ మాజీ ఆకౌంట్స్ ఆఫీసర్.

* * *

తన కోడలిపై గాలిని ప్రయోగించినవాడు తన పొరుగువాడే.

-తామిద్దరూ గుమ్మం దగ్గర వుండగానే తమ కళ్ళలో కారంచల్లి పారిపోయాడు.

-ఇంతకాలం తమలో ఓ మనిషిగా బ్రతుకుతున్న వ్యక్తి - తమకి ఇంత హాని తలపెట్టాడు.

నల్లదుస్తులు వేసుకుని రాత్రివేళ పూజ చేస్తుంటే తానేమో అనుకున్నాడు. అతడు చేసిన పూజలు ఇవా?

—ఆంజనేయులు తండ్రి పరిపరివిధాల ఆలోచిస్తున్నాడు.

పుట్టబోయే మనవడి గురించి ఎన్ని కలలు కన్నాడు?

—ఆలోచిస్తున్నకొద్దీ ఆవేశం; ఆవేశం పెల్లుబుకుతున్నకొద్దీ ఆవేదన పెల్లుబుకసాగాయి.

కాలాన్ని మర్చిపోయాడాయన.

క్యాలెండరులోని డేటు మారి అప్పటికి నాలుగు గంటలయిందన్న విషయం ఆయన స్మరణకు రాలేదు.

ఏదో చప్పుడయింది- ఆయన ఆలోచనలు చెదిరిపోయాయి. లేచి చూశాడు. పక్కింటి వ్యక్తి తలారా స్నానం చేస్తున్నాడు, అంత చీకటిలోను.

అలాగే చూస్తుండిపోయాడు ఆంజనేయులు తండ్రి.

తలారా స్నానం చేసిన వ్యక్తి అలాగే తడి దుస్తులలో ఓ మొక్క దగ్గరికి వెళ్ళాడు. ఓ ఆకు కోశాడు. బెల్లం ముక్క తీసుకొచ్చి ఆ ఆకులో పెట్టాడు. ఆ నైవేద్యాన్ని ఏ అదృశ్య దేవతకో నివేదిస్తున్నట్టు పూజ చేశాడు. చివరగా ఆకుతోసహా ప్రసాదం తీసికెళ్ళి తన ఇంటి పిట్టగోడమీద వుంచాడు. ఆ పిట్టగోడ ఆంజనేయులు ఇంటికి అతడి ఇంటికి సరిహద్దు గోడ. మరొక్క మారు తలారా స్నానించాడు. అంగోస్త్రీం మార్చుకున్నాడు. అంచరి వలెనే తానూ తదుపరి పూజా కార్యక్రమానికి ఉపక్రమించాడు.

అయితే అతడు ఆకులో బెల్లం ముక్క పెట్టి ప్రసాదంగా సరిహద్దు గోడమీద పెట్టడంలో ఉద్దేశం- శనిదేవునికి ప్రసాదం పెట్టడమే. ఆ బెల్లం ముక్కని కాకి రూపంలో వచ్చి శని స్వీకరిస్తాడని అతడి మూఢ నమ్మకం. కాని ఆ దృశ్యాన్ని చూసిన ఆంజనేయులు తండ్రి పరిస్థితి మరోలా అర్థం జేసుకున్నాడు. వీడేదో దుష్ట శక్తికి పూజచేసి నా ఇంటి మీదకు విడిచి పెడుతున్నాడు అనుకున్నాడు.

ఉదయం అయ్యప్ప వేషంలో గోడ చూకి పారిపోయిన వాడు ఎడమవైపున వుంటే, వీడు ఆంజనేయులు ఇంటికి కుడి వైపున వుంటాడు. పైపెచ్చు పారిపోయిన వాడు, వీడు మంచి స్నేహితులు.

"అమ్మాయి వాడి నల్లడ్రెస్ చూసి వాణ్ణి ఓ మంత్రగాడని భ్రమ పడిందిగాని, అసలు మంత్రగాడు వీడే...కాకుంటే తడి బట్టలతో పూజలేమిటి? అయినా ఇంత అర్ధరాత్రి వేళ తలారా స్నానమేమిటి? అనుకున్నాడు; అంతేకాని అప్పుడు సమయం- తెల్లవారు జామున నాలుగున్నర అయిందని ఆంజనేయులు తండ్రికి తెలియదు.

'వీడు మంత్రగాడే... సందేహం లేదు' అని నిర్ణయించుకుని, నెమ్మదిగా ఆంజనేయులు పడక గది దగ్గరకు వెళ్ళాడు. సరసికి మెళకువ కాకుండా జాగ్రత్తపడుతూ ఆంజనేయుల్ని నిద్రలేపాడు.

తండ్రి సైగల్ని అర్థం చేసుకున్న ఆంజనేయులు పిల్లిలా బయట పడ్డాడు. ఆ సమయంలో పక్కింటివాడు పెరట్లోకి వెళ్ళి ఏవేవో మొక్కలు పీకుతున్నాడు. కామెర్ల రోగులకి నాటు వయిద్యం చేస్తాడతడు. నేల వునికి మొక్కలు తీసుకొచ్చి ఎవరికీ ఆనమాలు దొరక్కుండా మెత్తగా నూరసాగాడు.

"చూశావా... వీడి తంతు ఇది. అర్ధరాత్రి వేళ లేచాడు. తలారా స్నానం చేశాడు. పిండితో బొమ్మని చేసి ఆకులో పెట్టాడు. ఏవేవో మంత్రాలు చదివి, ఆ బొమ్మని ఆకుతోసహా మన ఇంటి గోడమీద పెట్టాడు. ఇప్పుడు కనికట్టు కట్టడానికి పసర్లు తీస్తున్నాడు. అన్నీయి మీద గాదిని ప్రయోగించిన అసలు మంత్రగాడు వీడే. ఏమంటావు?" అని అడిగాడు తండ్రి.

తండ్రి చెప్పిందంతా సబబుగానే కనిపించింది ఆంజయులుకి.

"నాన్నా, ఈ మంత్రగాళ్ళు శత్రువుల మీద మంత్రించి ఉమ్మి వేస్తారట గదా... మన మీద ఆ పనిచేస్తే?"

"వాడికి ఆ అవకాశం ఇవ్వకుండా- వాడికి మంత్రం పని చేయ కుండా- వాడి దంతాలన్నీ రాలగొడదాం. అప్పుడు వాడు మనల్నేం చేయలేడు. అయితే, వాడు తేపుకుని జరుగుతున్న దేమిటో గ్రహించేలోపే మనం వాడి దంతాలు రాలగొట్టాలి. లేకుంటే వాడు మంత్రించి మన మొహాన ఉమ్మివేసే ప్రమాదం వుంది"- అని తండ్రీ కొడుకులు ఇద్దరూ కూడబలుక్కున్నారు.

కామెర్ల రోగులకు పసర మందు తీస్తున్న ఆ నాటు వైద్యుడి మీదకు దండయాత్ర చేశారు- అతడి నోట్లోని దంతాలన్నీ రాలగొట్టారు.

ఆ గొడవకి ఆ నాటు వైద్యుడి ఇంట్లోని వారేకాదు- ఆంజనేయులు ఇంట్లోని వారు, ఆ పక్కింటి వారు కూడా నిద్రలేచారు.

* * *

డాక్టరు అభినయ్ కాలు క్లచ్ మీదకి కుడిచేయి గేరు మీదకు ఆప్రయత్నంగా జరిగాయి.

కారు వేగం తగ్గింది– నెమ్మదిగా ఆగింది.

అభినయ్ కారు అపడానికి కారణం– రోడ్డు పక్కన వున్న పోలీసు స్టేషన్ కాదు, పోలీసు స్టేషన్ నుంచి వస్తున్న వ్యక్తులు.

రజితతోపాటు ఓ నడి వయస్కుడు, ఇద్దరు యువకులు వున్నారు.

ఇద్దరు యువకులలో ఒకరు నల్లకోటు ధరించి వున్నాడు.

పోలీసు స్టేషన్‌లో పని పూర్తయినట్టుంది, ఆ నల్లకోటు వ్యక్తి వారి వద్ద శెలవు తీసుకున్నాడు.

ఆటో కోసం కాబోలు రోడ్డువైపు తేరిపార జూస్తున్న రజిత అప్పుడు గమనించింది– ఓ వారగా ఆగివున్న అభినయ్ కారుని. ఆమె తనని చూసిందని నిర్ధారించుకున్న తర్వాత కారు దిగాడు అభినయ్– పలకరింపుగా నవ్వుతూ.

"హాస్పిటల్ కేనా– అయితే మాకు లిఫ్ట్ ఇవ్వాలి" చొరవగా కారు డోరు తీస్తూ అడిగింది రజిత.

"రండి..." అంటూ బ్యాక్ డోరు తెరిచాడు. మిగిలిన ఇద్దరూ కారులో కూర్చోవడానికి వీలుగా రజిత ఫ్రంట్ సీటులో కూర్చుంది. ఇగ్నిషన్ కీ త్రిప్పుతూ అడిగాడు అభినయ్ "పోలీసు స్టేషన్‌తో ఏం పని వచ్చింది?" అని.

"ఫైదిబై చెప్పడం మరిచాను. ఈయన ఆంజనేయులుగారు. మా ఆఫీసులో పని చేస్తారు. ఈయన మిసెస్ కూడా మా ఆఫీసులోనే పని చేస్తారు. పక్కన వున్నది ఆంజనేయులుగారి ఫాదర్" అంటూ పరిచయం చేసింది.

"హలో..." అంటూ విష్ చేశాడు అభినయ్.

"ఆంజనేయులుగారి మిసెస్‌కి ఈ మధ్య ఒంట్లో బాగుండడంలేదు. గాలి సోకిందని వీరి అనుమానం. పక్కింట్లోని వ్యక్తి ఈ పని చేశాడని

పీరి నమ్మకం. ఆ అభిప్రాయంతో పక్కింటివాడి దంతాలు రాలిపోయేలా కొట్టారు. అతని పరిస్థితి ఆందోళన కరంగా వుంది– హాస్పిటల్‌లో వున్నాడు. హత్యా ప్రయత్నం క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. అడ్వొకేట్ సాయంతో బెయిలు తీసుకున్నాం..." క్లుప్తంగా జరిగిందంతా చెప్పింది రజిత.

"ఆమెకి గాలి సోకిందని మీరు ఎందుకు అనుకున్నారు?"

గర్భం రాకముందు సరసి విపరీత ప్రవర్తన... గర్భిణి సమయంలో కుంకుమపువ్వు గట్రా మింగినవైనం... గర్భస్రావం... మిడ్‌వైఫ్ వ్యాఖ్య... సరసి ఒకటికి నాలుగుసార్లు స్నానం చేయడం... పక్కింటి వాడిని నుదుట కుంకుమ బొట్టు పెట్టమని అడగడం వాడు గోడమీకి పారిపోవడం... బ్లాక్ డ్రెస్ వేసుకున్న అయ్యప్ప భక్తుడు తెల్లవారుజామున మూలికలు, ఆకులు నూరడం... తామిద్దరూ కలిసి అతడ్ని బాదడం... సవివరంగా చెప్పాడు ఆంజనేయులు.

అంతా విన్న అభినయ్ అన్నాడు. "మీరు చదువుకున్నవారు– రీజనింగ్‌ని తెలుసుకునే ప్రయత్నం చేయరా? గాలి సోకింది– బాణామతి ప్రయోగించారు– అని అనుకోకూడదు. ప్రతి నెలా బహిష్టుకి ముందు స్త్రీలు కొందరు ప్రీమెన్‌స్ట్రుల్ టెన్షన్‌కి గురవుతారు. సరసి విపరీత ప్రవర్తనకి కారణం ఇదే. మీరు అనుకుంటున్నట్టు ఇతరత్ర కారణాలు కావు. దానికి మీరు 'గాలి సోకింది' అని పేరు పెట్టారు. ప్రెగ్నెన్సీ రావడంతో రుతుస్రావం ఆగిపోతుంది. ఈ ప్రీమెన్‌స్ట్రుల్ సిండ్రోమ్ తొలగిపోతుంది ప్రెగ్నెన్సీ పోవడమన్నది చాలా కారణాలున్నాయి. గైనకాలజిస్ట్ ఎనలైజ్ చేసి చెప్పవలసిన విషయం. కాని, మిడ్‌వైఫ్ మిడిమిడి జ్ఞానంతో ఏదో అంటే... సరసి మరోలా అర్థం చేసుకున్నారు. మానసికంగా కృంగిపోయారు. ఈ స్థితిని "అబ్సెసివ్ కంపల్సిన్ న్యూరోసిస్" అంటారు. ఒకటికి పదిసార్లు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం, డ్రెస్ చేసుకోవడం చేశారు. మీరు క్వాలిఫైడ్ డాక్టర్ని సంప్రదించి వుంటే ఆ డాక్టరు

పీకు అన్ని విషయాలూ వివరంగా చెప్పేవాడు. మందులు వాడితే వెంటనే తగ్గిపోయేది. పిచ్చి పిచ్చి అనుమానాలతో ప్రవర్తించేటప్పుడు వ్యాధిని ముదరబెట్టాడు. ఆమె మానసికంగా బాధపడేలా చేశాడు. అది చాలవన్నట్టు ఇప్పుడు హత్యానేరం కేసులో చిక్కుకున్నాడు."

తండ్రి కొడుకులు ఇద్దరికీ తను తప్పిదం తెలిసింది.

* * *

"నాన్నా..." అన్న పిలుపుతో గుడిలో బయట్నించి వచ్చినవాళ్లా ఆగిపోయాడు.

గుమ్మం దగ్గరి గాయత్రి- ఆమె చూపులు నేలకు గుచ్చుకుని వున్నాయి. కుడికాలు బొటనవ్రేలితో నేలమీద రాస్తోంది. తండ్రితోటిదైనా మాట్లాడవలసి వచ్చినప్పుడు గాయత్రి ఎన్నడూ తండ్రి ముఖంలోకి సూటిగా చూడదు. ఆ విషయం ఆ తండ్రికి అనుభవంలోనిదే.

"పోనీలేమ్మా..." అంటూ వెనుదిరిగి రెండు అడుగులు వేసిన వాడల్లా, "చెప్పమ్మా..." అన్నట్టుగా లాలనగా తల నిమిరాడు.

"నాకు... నాకు... ఇక్కడ ఏమీ తోచడంలేదు నాన్నా..."

"ఇంతకాలం ఉద్యోగం చేసినదానివి. ఇప్పుడు ఇంట్లో ఖాళీగా వుండడమంటే అలాగే వుంటుందమ్మా"

"నాకు ఇప్పుడు ఉద్యోగం కూడా చేయాలనిపించడం లేదు..."

"నీవు ఉద్యోగం చేయాలనుకున్నా చేయలేవమ్మా..."

"కాని ఒంటరితనాన్ని...నిశ్శబ్దాన్ని భరించలేకున్నాను నాన్నా" తడారిన కళ్ళను పమిటతో అద్దుకుంటూ అన్నది.

"మనసులోని భయం... ఆందోళన, ఒంటరిగా వున్నప్పుడు మరింత భయపెడ్తాయి. నీవు ఒంటరిదాన్ని అనుకోవడం నీ భ్రమ. పంచ భూతాలు లేనిచోటు అంటూ ఏదీలేదు. ధర్మదేవత వేయి కళ్ళతో నిన్ను వీక్షిస్తూనే వుంటుంది. ధర్మాన్ని తప్పినరోజున నీవు భయపడాలి...బాధ

పడాలి. మనసుని భగవంతునిమీద లగ్నం చెయ్యి. గాయత్రీ మంత్రం జపించు. భయాందోళనలు, ఆకలిదప్పులు నిన్ను ఏమీ చేయలేవు. ఇక్కడ ఏకాగ్రత కుదరకపోతే నాలోపాటు ఆలయానికి రా...దైవసాన్నిధ్యంలో ఏకాగ్రత కుదురుతుంది..."

"నాన్నా– కొందరు సిల్లసుందుకి, మరికొందరు నిద్రమాత్రలకి, ఇంకొందరు మద్యానికి అలవాటుపడతారు– మత్తులో జోగడానికి. మీరు నాకూ అటువంటి మత్తు పదార్థాన్నే ఇస్తున్నారు. అయితే ఆ మత్తు పదార్థం పేరు 'భక్తి'. ఉపవాసాలు, ప్రణాచరాలు, మడి తడి పేరుతో మతం మత్తుకి నన్ను బానిసను చేస్తున్నారా"–అని అడిగింది గాయత్రి.

"మానవజన్మే ప్రలోభాల పుట్ట. నాలుక పలురకాల రుచుల్ని కోరుకుంటుంది. శరీరం సుఖంకోసం అర్రులు చాస్తుంది. మనసు చంచల మయింది. భోగభాగ్యాలవైపు పరుగెడుతుంది. ఇవేమీ శాశ్వతం కావని తెలుసు... కడతేరిన తర్వాత కట్టుకున్న ఇల్లాలు వీధి గుమ్మం వరకే వస్తుందని తెలుసు; కన్న కొడుకు చితి రగిల్చే వరకే వుంటాడనీ తెలుసు, శరీరం చితిలో కాలిపోతుందనీ తెలుసు– తెలిసి తెలసే ఈ ఇల్లు, ఇల్లాలు, శరీరం, అందం శాశ్వత మనుకుని పెంపర్లాడతాం. ఆ పెంపర్లాటలో జీవుడు చేసే పాపాలు ఎన్నో; ఆ పాప పరిహారానికి పునర్జన్మ... మళ్ళీ పేదరం, ప్రలోభాలు... నేను సంసార బంధంనుంచి, 'నా' అన్న వ్యామోహం నుంచి బయటపడలేకపోయాను. దురదృష్టంలో అదృష్టం - నీకైనా ఈ బంధాల్ని తెంచుకునే అవకాశం లభించింది. ముక్తిమార్గాన నిన్ను నడిపించడానికే ప్రయత్నం చేస్తున్నాను... చిన్నపిల్లవి, ఇంతకన్నా నీకు అర్థం కాదు..."

"ప్రయత్నిస్తే అర్థమవుతుంది. కాని ఆలోచించే, తర్కించే శక్తి ఇప్పుడు నాకు లేదు; మీమ్మల్ని గుడ్డిగా అనుసరించడం మినహా; నా సొంత నిర్ణయాలు నన్ను ఘోరంగా మోసం చేశాయి. ఆ జ్ఞాపకాలే నన్ను బాధపెట్టకుండా వుంటే అదే చాలు.... పూజలు, వ్రతాలవల్ల ఆ

బాధ నన్ను దహించకుంటే మీరు చెప్పినట్లే చేస్తాను..."

ఆ తండ్రి ఏమనుకున్నాడో ఏమో "అంతా ఆ దేవుడిమీద భారం వేయి తల్లీ... పద, గుడికి వెళ్దాం" అంటూ ఆమెని బయల్దేరదీశాడు.

ఆ రోజున ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా వుంది. ముక్కోటి ఏకాదశి అయినందున ఆ రోజున భక్తులతో గుడి కిటకిటలాడుతోంది.

ఈ నేపథ్యంలో ఓ యువకుడు గుడి ఆవరణలోకి ప్రవేశించాడు. మాసిన జుత్తు-నలిగిపోయిన దుస్తులు-నోరు పక్కకు వాలిపోయి చొరస్తాలో మట్టిగొట్టుకుపోయిన విధంగా వున్నాడు.

ఇంకా స్పష్టంగాచూస్తే చీకిపారేసిన పండుతాటికాయలావున్నాడు. ఆకలవుతోంది కాబోలు-చేయి చాపి అడుక్కుంటున్నాడు.

పూజ పూర్తయిన ముత్తయిదువలు అతడి చేతిలో ప్రసాదం పెడుతున్నారు. ఆబగా ఆ ప్రసాదం తినేసి ఎంగిలిచేతిని చొక్కాకి తుడుచుకుంటున్నాడతడు. అతడి ప్రవర్తన- అలవిదుస్తులు అతడో పిచ్చివాడని చెబుతున్నా అతడి పర్సనాలిటీ, ముఖవర్చస్సు, మేని రంగు అతడి అభిజాత్యాన్ని చాటి చెబుతున్నాయి.

అతడ్నే గమనిస్తున్న ఓ ముత్తయిదువ ప్రక్కామెతో అన్నది: "చూడు అతను చూడటానికి దొరబాబులా వున్నాడు. కాని దేవుడు అతనికి అన్నీ ఇచ్చి మతిస్థిమితం ఇవ్వలేదు. పాపం, ఏ జన్మలో ఏ పాపం చేశాడో—ఈ జన్మలో అడుక్కుంటూ పిచ్చోడిగా బ్రతుకుతున్నాడు"

"అతనా... మన పూజారిగారి అల్లుడు. పెద్ద ఆఫీసరు ఉద్యోగం, కారు, బంగ్లా వుండేవి. మన పూజారిగారి అమ్మాయిని కావాలని వీరికోరి పెళ్ళి చేసుకున్నాడు. కాని ఆ అమ్మాయి ఇతడ్ని ఎదిలేసింది దానితో పిచ్చోడయిపోయాడు. ఉద్యోగం, కారు, బంగ్లా- అన్నీ పోయాయి. ముష్టోడయ్యాడు"

ఆ ఆలయ ప్రాంగణంలోని మహాలక్ష్మమ్మ ప్రాను దగ్గర

నూ.ొక్క వొత్తును వెలిగిస్తున్న గాయత్రి - ఏ వ్యక్తి అయితే ఏది విన రాదో ఆ వ్యక్తి ఆ విషయం విన్నది.

ఆమె చేతిలోని అగరబత్తి జారి క్రిందపడింది.

అప్రయత్నంగా ఆవైపు చూసింది.

కాళ్ళు చెప్పుబు లేపంచా- చూసిన గర్వంతో, నలిగి దుమ్ము కొట్టుకుపోయిన దుస్తులలో - వాడు వీరని చూడకుండా కనిపించిన ప్రతి వాళ్ని చేయిచాపి అడుక్కుంటున్నాడు జయంత్.

అకౌంట్స్ జనరల్‌గా పిన్న వయస్సులోనే పెద్ద ఉద్యోగం నిర్వ హించిన జయంత్—

నెలకు వేలాది రూపాయలు బడ్జించిన జయంత్ -

ఇస్త్రీ మడత చెరగకుండా, గర్వం మాయకుండా ఎప్పటికప్పుడు కొత్త డ్రెస్‌లో ఫ్రెష్‌గా కనిపించే జయంత్-

ఇప్పుడు ఇలా-

ఓ బిచ్చగాడిగా-

అంతకుమించి ఓ పిచ్చివాడిగా -

తట్టుకోలేకపోయింది గాయత్రి. భోరున ఏడ్చేసింది. వీడుస్తూనే అతడి దగ్గరికి పరుగెత్తింది.

కూతురు హఠాత్తుగా పూజ మాని ఆ విధంగా వెళ్ళడం చూసిన తల్లికూడా ఆమెవెంట వెళ్ళింది. వెళ్తూవెళ్తూ భర్తకికూడా పిలుచుకువెళ్ళింది.

"అమ్మా గాయత్రీ- ఏమిటమ్మా ఇది, దాటిపోయిన కష్టాన్ని తిరిగి కోరి కొనితెచ్చుకుంటున్నావా?"

"నాన్నా... మీరు నాకు కర్మసిద్ధాంతాన్ని బోధించారు. మీ సిద్ధాంతం ప్రకారం- నేను ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఈ జన్మలో అనుభవించవలసి వుంటుంది. మరుజన్మ ఎత్తి ప్రాయశ్చిత్తంచేసుకోవలసి వుంటుంది. మరుజన్మని తప్పించడం ఎవరి వశం? మనం కావాలనుకున్నా ఈయన నాకు భర్త, నీకు అల్లుడు కాకపోడు. నా భర పిచ్చివాడిగా

వీధులలో తిరిగుతుంటే నేను హాయిగా, ప్రశాంతంగా వుండగలనా? చిన్న ప్పట్నుంచి సతీ సావిత్రి, అనసూయ, దమయంతి, సీత కథల్ని విన్న నేను ఆయనను ఎలా విడిచి పెట్టగలను? నా నుదుట రాత ఎలా వుంటే అలాగే జరగనివ్వండి. బ్రహ్మరాతను మార్చడానికి నేనెవర్ని?

నాన్నా- అంతకు మించి మానవతా సిద్ధాంతాన్ని నమ్మిన దాన్ని. ఈయన నా భర్తగా, ఒకప్పటి నా బాస్‌గా కాకపోయినా సాటి మనిషిగా నేను స్పందించకపోతే 'నేను మనిషిని ఎలా అవుతాను? మనకు తెలిసిన వ్యక్తి మతి స్థిమితం తప్పి బజారు పాలయితే- అతడ్ని సైకియాట్రిస్టుకి చూపించడం మన నైతిక బాధ్యత. మన బాధ్యతని మనం విస్మరించిన రోజున ఈ సమాజంలో- ఏ రోడ్డు చూసినా పిచ్చివాళ్ళే కనిపిస్తారు. మతిస్థిమితం లేని వ్యక్తిని వెంటనే డాక్టరుకి చూపిస్తే ఈ దుర్గతి పట్టదు. జయంత్‌గారి భార్యగా- స్నేహితురాలిగా కాక సాటి మనిషిగా నా మాట నన్ను చేయనివ్వండి. మీరు చెప్పే పాప పుణ్యాలు నిజమయితే- ఈ గుడిలో లక్ష దీపాలు వెలిగించిన పుణ్యం ఓ మతిస్థిమితం లేని వ్యక్తికి సేవ చేయడం వలన; మామూలు మనిషిని చేయడం వలన వస్తుంది. చంపజేసి నా ప్రయత్నానికి అడ్డు రాకండి" అంటూ చేతులు జోడించింది గాయత్రి.

* * *

జయంత్ కేసు హిస్టరీ మొత్తం తీసుకున్న డాక్టర్ అభినయ్ జయంత్‌కి సెడేషన్ ఇచ్చాడు.

"మీ పరిచయానికి పూర్వం- అంటే తన బాల్యం, కుటుంబ చరిత్ర, పరిసరాలు- ఎడ్యుకేషన్ వగైరా వగైరా తెలిసి వుంటే చికిత్సకి చాలా ఉపయోగపడేది. ఇప్పటికయినా పర్వాలేదు. మెడిసిన్స్ వాడుతూ కరెంటు షాక్ ఇస్తే మామూలు మనిషి అవుతాడు..." తన ఎదురుగా కూర్చుని ఉన్న గాయత్రి, రజితలనుద్దేశించి అన్నాడు డాక్టర్ అభినయ్.

'కరెంటు షాక్' అన్న పదం వింటూనే అదిరిపడింది గాయత్రి.

"కరెంటు షాక్-అంటే ఎందుకు అంతగా భయపడతారు? బ్యాటరీ లోకి ప్రసరించే కరెంటు మాత్రం ఇస్తాం... కొద్దిగా "జిమ్ జిమ్" అంటుంది. ఇంకా చెప్పాలంటే-రోగికి కరెంటు షాక్ ఇచ్చినట్లే తెలియదు. ఆ షాక్ కూడా రెప్పపాటు కాలం మాత్రం ఇస్తాం. కరెంటు షాక్ ఇవ్వకుండా మెడిసిన్స్ వాడడం వలన కూడా ట్రీట్‌మెంట్ ఇవ్వచ్చు. కాని షాక్ ట్రీట్‌మెంట్- రికవరీ ఈజ్ ఫాస్ట్. కరెంటు షాక్ వలన ప్రాణానికి ఏ ముప్పుకాదు. డాక్టరుగా హామీ ఇస్తున్నాను..."

జయంత్ అనగానే ఫుల్ సూటులో, రేబాన్ గ్లాసెస్‌తో కారు దిగే ఓ యువకుడ్ని మస్తిష్కంలో ఊహించుకునే గాయత్రి, పిచ్చివాడుగా జయంత్‌ని భరించలేక పోతోంది. అలాగని అతడికి కరెంటు షాక్... అంటే తట్టుకోలేక పోతోంది.

"డాక్టరుగారూ... ఆయన నా మీద అనుమానంతో బెల్టుతో తనని తాను బాదుకున్నప్పుడు- ఆయన ఒంటిమీద దెబ్బల్ని చూడలేక పోయాను. నన్ను అనుమానించిన దానికన్నా, ఆయన ఒంటి మీది దెబ్బల్ని భరించలేకపోయాను. అటువంటి నేను ఆయనకు కరెంట్‌షాక్ ఇస్తుంటే చూడలేను, తట్టుకోలేను" అంటూ ఏడ్చేసింది.

"ప్లీజ్... కంట్రోల్ యువర్‌సెల్ఫ్... కరెంటు షాక్ అంటే మీకు వున్న అపోహ వలన మీరిలా మాట్లాడుతున్నారు. నా మాట మీద గౌరవం వుంచి ఒకసారి కరెంటు షాక్ ఇవ్వనివ్వండి... ఆ తర్వాత మీ నిర్ణయాన్ని గౌరవిస్తాను."

కాదనలేకపోయింది గాయత్రి...

లీగల్ ఫార్మాలిటీస్ పూర్తయ్యాయి...

జయంత్‌కి కరెంటు షాక్ ఇవ్వడానికి, అదీ గాయత్రి సమక్షంలో రంగం సిద్ధమయింది.

'కరెంటు షాక్ ఇస్తారు... రియాక్షను ఎలా వుంటుందో... ఏమో' అని టెన్షన్‌తో చూస్తున్న గాయత్రి, డాక్టరు అభినయ్ తన

కన్సల్టింగ్ రూముకి వెళ్ళడానికి ఉద్యుక్తుడు కావడం గమనించి-"డాక్టరు గారూ! వారికి కరెంటు షాక్ ఇవ్వడం లేదా?" అని అడిగింది.

"షాక్ ఇచ్చాం... మీరు చూస్తూనే వున్నారు గదా-"

ఈ తఫా ఆశ్చర్యపోవడం గాయత్రి వంతయింది.

"మీరు ఇక్కడే వుండండి... పది నిమిషాలకి జయంత్ గారికి స్పృహ వస్తుంది. అప్పుడు నన్ను పిలవండి. ఈ లోపు జయంత్‌గారు కదలవచ్చు, క్రింది పడిపోవచ్చు. జాగ్రత్తగా చూస్తూ వుండండి" అని చెప్పి తన కన్సల్టింగు రూము వైపు నడిచాడు.

డాక్టరు అభినయ్ కరెంటు షాక్ ఎప్పుడు ఇచ్చాడు ?

కరెంటు షాక్ అంటే ఇంతేనా ?

కరెంటు షాక్ ఇస్తానంటే తాను ఎందుకు అంతగా భయపడింది?

సవాలక్ష సందేహాలతో, అచేతనంగా పడి వున్న జయంత్ ప్రక్కనే స్టూలు మీద కూర్చుని వున్నది గాయత్రి.

* * *

కాలం గడవనితనం కాదు... ఏమీ తోచనితనం...ప్రతి సెకనూ ఓ నిమిషంలా భారంగా గడుస్తున్న సమయం...

జయంత్‌లో కదలిక లేకపోవడంతో పక్కనే ఉన్న డాక్టరు అభినయ్ కన్సల్టింగు రూము వైపు నడిచింది గాయత్రి...

డాక్టరు అభినయ్‌కి ఎదురుగా ఓ అపరిచితుడు కూర్చుని ఉన్నాడు. అతడి రూపం చూస్తే అర్థమవుతుంది- ఈ సొసైటీలో అతడి సోషల్ స్టేటస్ ఏమిటి అన్నది. అతడు డాక్టరు అభినయ్‌కి ఏదో చెబుతున్నాడు. ప్రయత్నం లేకుండానే అతడి మాటలు గాయత్రికి వినిపిస్తున్నాయి. చూడటానికి అతడు మోటు మనిషిలా కనిపిస్తున్నా, అతడు సొంత విషయాలు డాక్టరుతో డిస్కస్ చేస్తున్నందున డోరు దగ్గరే ఆగిపోయింది గాయత్రి.

"నేను లారీ డ్రైవర్‌ని డాక్టరుగారూ... నెలకు ఇరవై రోజులు

తగ్గకుండా డ్యూటీ వేస్తూ వుంటాను. ఏ డ్రైవరు డ్యూటీ ఎక్కడకపోయినా వాడి డ్యూటీ కూడా నేనే చేస్తాను. ఎందుకో తెలుసా—నాకు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి. అబ్బాయి యింటర్ చదువుకున్నాడు రెసిడెన్షియల్ కాలేజీలో. అమ్మాయి పదో తరగతికి వచ్చింది. నా పిల్లలు యిద్దరూ పెద్ద చదువులు చదవాలి- వారి చదువులకి చాలా ఖర్చు అవుతుంది. అందుకే నేను కష్టపడేది. కానీ మా ఆవిడ మరోలా అర్థం చేసుకుంటోంది ఇంటి పట్టున వుండకుండా వుండేందుకే నేను డ్యూటీ ఎక్కువ తున్నానని దాని అనుమానం. లైనులో మజా చేసుకుంటానని కూడా అనుకుంటోంది. కాని నిజానిజాలు నాకు తెలుసు. నేను డ్యూటీ దిగీ దిగగానే వేణ్ణీళ్ళు పెడుతుంది. కోడి కూర వండుతుంది. మల్లెపూలు ముడుచుకుంటుంది. పిల్లది స్కూలుకి వెళ్ళగానే తలుపేస్తుంది- పగలయినా: మనిషి మహా స్పీడు. ఒక్కోసారి నాకే అనిపించేది- సెక్స్ అంటే ఇంత పడిచచ్చే మనిషి నేను లైనుకి వెళ్ళిన తర్వాత ఎలా వుండగలుగుతుందా? అని... మొదట్లో ఈ భావన ప్రశ్నగానే వుండేది. తర్వాత ఈ భావం అనుమానంగా మారింది. పిల్లవాడు రెసిడెన్షియల్ కాలేజీలో చదువుకున్నాడు గనుక, వాడు పండుగలకి తప్ప మిగతా రోజులలో ఇంటికి వచ్చే అవకాశం లేదు. అమ్మాయి స్కూలుకి వెడితే తిరిగి వచ్చేది సాయంకాలమే:

ఈ లోపు ఇంట్లో ఏం జరిగినా బయట ప్రపంచానికి తెలియదు. ఆమెకి సెక్స్ అంటే చాలా ఇష్టం. నేను నెలకి పాతిక రోజులు ఇంట్లో వుండను. ఈ మధ్య కాలంలో ఆమె ఏ వెధవపనీ చేయటం లేదంటే నమ్మడమెలా: మా ఇంటికి పాలవాడు... కూరగాయలవాడు... ఆఖరికి చీరెల మూటవాడు కూడా వస్తాడు. వీరిలో ఏ ఒక్కడితోనయినా ఆమె తన సరదా తీర్చుకోవచ్చుగదా... అన్న అనుమానం నాలో బలపడ సాగింది. దానికితోడు కూరగాయల వాడు... పాలవాడు ఆమెకి అప్పు యిస్తారు... చీరెల మూటవాడు అయితే చీరె వెల అయిదారు నెలల్లో వాయిదాలుగా తీసుకుంటాడు... వారికి ఆమెపట్ల ఎంతో నమ్మకం. వారు

మా ఇంట్లో సభ్యులుగానే మెలుగుతారు. నాది అనుమానం కాదు నిజమే- అన్న అభిప్రాయం నాలో రోజు రోజుకి బలపడుతోంది. దానికి తగట్టు ఆమె ప్రవర్తనలో నాకు తేడా కనిపిస్తోంది. ఆమెకీ వారికీ శారీరక సంబంధం వుందని నాకు సాక్ష్యాధారాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు నేను డ్యూటీకి వెడితే అనుక్షణం నా భార్య గురించే ఆలోచిస్తున్నాను. ఆమె వారితో లైంగిక చర్యలో వున్నట్టు నా కళ్ళకు కనిపిస్తోంది. నేను ఇది భరించలేను... ట్రీట్ మెంట్ ఇవ్వండి డాక్టర్..."

డాక్టరు అభినయ్‌కి విషయం అర్థమయింది. కాని అర్థం కానిది ఒక్కటే- ఎవరికి ట్రీట్‌మెంట్ అడుగుతున్నాడు ఇతను? అని...

"డాక్టరుగారూ, మీకు చేపులెత్తి నమస్కరిస్తాను. నాకు నా ప్రాణం కన్నా నా పిల్లల భవిష్యత్తు ఎక్కువ. మా కలతలవల్ల, అపార్థాలవల్ల, అనుమాన రోగంవల్ల నా పిల్లల చదువు- నా పిల్లల భవిష్యత్తు నాశనం అయ్యే ప్రమాదం వుంది డాక్టర్...

నాది అనుమానపు రోగమని నాకు తెలుసు. ఈ రోగం ముదిరిన కొద్దీ అనుమానం నిజంగా కనిపిస్తోంది. అందుకు తగిన సాక్ష్యాధారాలు కూడా నాకు కనిపిస్తున్నాయి. ఆ యావ మినహా మరో విషయం స్మరణకు రావడం లేదు. ఈ పిచ్చి ముదరక మునుపే నాకు ట్రీట్ మెంట్ ఇవ్వండి డాక్టరుగారూ...

నాకు తెలుసు... నాకు 'పారనాయిడ్' అని. ఈ పారనాయిడ్ పేషెంట్స్ అందరికీ అనుమానపు రోగం... అనుమానం నిజంలా కనిపిస్తుంది. నిజమని నమ్మిస్తుంది. తొందరగా ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే నా పిచ్చి ముదురుతుంది. భార్యాభర్తల మధ్య అపార్థాలు... సంసారం చిన్నాభిన్నమవుతుంది... నా బిడ్డల భవిష్యత్తు నాశనమవుతుంది. అది నేను భరించలేను డాక్టరుగారూ... వెంటనే నాకు ట్రీట్‌మెంట్ ప్రారంభించండి... నేను పారనాయిడ్ అయినందునే నాకు నా భార్య శీలంమీద

అనుమానం వస్తూంది... నా అనుమానం నిజంగా కనిపిస్తూంది...మీకు తెలియదు డాక్టరుగారూ, మాకు పాలు పోసే కుర్రవాడి వయసు మా అబ్బాయి వయసంత వుంటుంది. కాని వాడికీ మా ఆవిడకీ సంబంధం వుందని నా అనుమానం... అలాగే మా ఇంటికి చీరెలు తెచ్చేవాడి వయసు మా మావగారి వయసంత వుంటుంది. కాని అతడికీ మా ఆవిడకీ సంబంధం వుందని నేను నమ్ముతున్నాను. ఓ వైపు కొడుకు వయసున్న వాడితో-మరోవైపు తండ్రి వయసున్నవాడితో నా భార్యకు సంబంధం వుందని నేను నమ్ముతున్నాను. ఇది పారనాయిడ్ లక్షణం డాక్టర్... నాకు వెంటనే ట్రీట్‌మెంట్ ప్రారంభించండి. అవసరమయితే కరెంటు షాక్ ఇవ్వండి..." అని ప్రాధేయ పడుతున్న ఆ లారీడ్రైవర్ని ఉద్దేశించి డాక్టర్ అభినయ్ అడిగిన ప్రశ్న: "మీరేం చదువుకున్నారు..." అని.

"తెలుగు చదవనూ రాయనూ వచ్చు. కాని డ్యూటీ ఎక్కిన తర్వాత మధ్యలో బండి ఆపుకున్నప్పుడు– లోకల్ డ్రైవర్‌కి బండి ఇచ్చినప్పుడు ఏదో ఒక పత్రిక చదువుతూ కాలక్షేపం చేస్తాను. మా ఆవిడ అనుమానపడుతున్నట్లు నేను ఏ సరదా తీర్చుకోను..."

డోరు దగ్గర నిల్చుని వారి సంభాషణ అంతా వింటున్న గాయత్రి పూర్తిగా మెల్ట్ అయిపోయింది. 'మగవాళ్ళలో ప్రత్యేకించి భర్తలలో కూడా ఇలాంటివాళ్ళు వుంటారా? దేవుడు అంటే గుళ్ళోని రాతి విగ్రహాలు కాదు... ఇతడే, ఇలాంటి భర్తలే' అనుకున్నది. వెళ్ళి అతడి కాళ్ళపై పడాలి–అన్న కోరికను బలవంతాన అణచుకుంది.

గుమ్మం దగ్గర ఏదో అలికిడయినట్లుండి, దృష్టి ప్రక్కకు మరల్చిన అభినయ్ గాయత్రిని చూసి, "స్పృహలోకి వచ్చారా?" అని, "జస్ట్ ఎ మినిట్..." లారీడ్రైవర్‌ని ఉద్దేశించి అంటూ జయంత్‌వైపు దారి తీశాడు.

అప్పుడే జయంత్ స్పృహలోకి వస్తున్నాడు.

"మీరు ఏమీ జరగనట్టే మాట్లాడండి. ఆయనకి జ్ఞాపకశక్తి తగ్గించడానికి... ఎక్కువసేపు మత్తులో వుండటానికి... మానసికంగా పూర్తి విశ్రాంతి ఇవ్వడానికి, వ్యాధి కుదరడానికే ఈ మందులు, కరెంట్ షాక్..."

స్పృహలోకి వచ్చిన జయంత్ గాయత్రిని ఉద్దేశించి అడిగిన మొదటి ప్రశ్న: "ఎవరు నువ్వు?"

అతడి మాటలు ముద్దగా, అస్పష్టంగా వెలువడుతున్నాయి.

ఆమె సమాధానం ఇచ్చేలోపునే "ఇప్పుడు నేను ఎక్కడ వున్నాను" అని అడిగాడు.

"హాస్పిటల్‌కి వచ్చాం– మీరు కళ్ళు తిరిగి పడిపోయారు."

'అలాగా...' అన్నట్టుగా తలూపి మళ్ళీ నిద్రలోకి జారుకున్నట్టుగా కళ్ళు మూసుకున్నాడు.

"కొద్దిసేపు ఇలాగే మత్తులో వుంటారు– మెడిసిన్స్ రాసిస్తాను. మళ్ళీ వచ్చేవారం షాక్‌కి తీసుకురండి...ఈ వేళ వాంతులయితే కంగారు పడకండి" అంటూ ప్రిస్క్రిప్షన్ పాడ్ తీసుకున్నాడు డాక్టర్ అభినయ్.

అంతలో బయట పని ముగించుకొని, ఆటోలో వచ్చింది రజిత.

ఓ పసిపిల్లవాడిలా తన భారాన్నంతా గాయత్రిపై మోపి తడబడే అడుగులతో, మూతబడుతున్న రెప్పలతో ఆటోవైపు నడుస్తున్నాడు జయంత్.

* * *

కాల చక్రంలో ఓ ఆరు నెలలు గడిచిపోయాయి.

ఆ ఇంటి గోడకి ఓ బోర్డు పిన్ చేసి వుంది. ఆ నీలంరంగు బోర్డు మీద 'గాయత్రి షేర్ కన్సల్టెన్సీ' అన్న తెల్లటి అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ ఇంటి వరండాలో గోద్రెజ్ కుర్చీలు వున్నాయి. ఆ వరండా జనంతో నిండి వుంది.

ఇప్పుడు జయంత్‌కి ఉద్యోగం లేదు. కాని తెలివితేటలు వున్న వాడికి డబ్బు సంపాదించడానికి ఉద్యోగమే చేయనవసరం లేదు.

ఇప్పుడతను గాయత్రి పేరు మీద షేర్ కన్సల్టెన్సీ ప్రారంభించాడు. అతడు ఇచ్చే టిప్స్ అమోఘం. అతడు చెప్పిన షేర్స్ రేట్లు పెరుగుతున్నాయి. అతడి సలహా పాటించినవారు ఆర్థికంగా బలపడుతున్నారు. అందుకే అక్కడ అంతమంది చేరింది.

అయితే అక్కడున్న వారంతా షేర్ ఇన్వెస్టర్సు కాదు; గాయత్రి తండ్రి వద్ద జాతక చక్రం రాయించుకోవడానికి-ముహూర్తాలు పెట్టించుకోవడానికి-శాంతి పూజలు చేయించుకోవడానికి వచ్చిన వారు కూడా వున్నారు.

"హమ్మయ్య-ఇప్పుడు ఖాళీ అయ్యాను, రండి టిఫిన్ చేద్దురు గాని" అని తండ్రిని, భర్తని పిలిచింది గాయత్రి.

"అల్లుడుగారూ, రోజూ మన ఇంటికి వచ్చే వారిలో నా కోసం ఎక్కువ మంది వస్తున్నారా? మీ కోసమా?" చేతులు శుభ్రం చేసుకుంటూ జయంత్‌ని ఉద్దేశించి అడిగాడాయన.

"మామయ్యగారూ-మీరు చూడవలసింది పుట్టిన తేదీలు, నక్షత్రాలు, గ్రహాల స్థితి కాదు. ఆ వ్యక్తి తల్లిదండ్రులు-పెరిగిన పరిసరాలు-పెరిగిన వాతావరణం-చిన్నతనం నుంచీ అతడి మానసిక స్థితి-అతడి కుటుంబ పరిస్థితి-వారసత్వంగా వచ్చిన జబ్బులు ఏమైనా వున్నాయా అనేవి చూడాలి. ప్రత్యేకించి పెళ్ళి సమయంలో... లేకుంటే నావంటి వాడే అల్లుడుగా దొరికే ప్రమాదం వుంది" నవ్వుతూ అన్నాడు జయంత్.

కాని ఆ ఆడపిల్ల తండ్రి అతడితో నవ్వు కలపలేక పోయాడు.

"సైకో" వైద్య విజ్ఞాన అనుబంధం

మానసిక వ్యాధులెందుకు వస్తాయి ?

కొందరికి వంశపారంపర్యంగా మానసిక వ్యాధులు సంక్రమిస్తాయి. తల్లికిగాని, తండ్రికిగాని పిచ్చి ఉంటే పిల్లలకి తప్పక వచ్చి తీరాలనీ లేదు తల్లితండ్రు లిద్దరికీ పిచ్చి ఉంటే పిల్లలకు వచ్చే అవకాశం ఎక్కువ.

న్యూరోట్రాన్స్‌మీటర్స్ (మెదడులో ఉండే ఒక విధమైన జీవరసాయన పదార్థాలు) నిష్పత్తిలో తేడాలు వచ్చినా తీవ్రమైన మానసిక వ్యాధులు వస్తాయి.

మద్యం, మత్తుమందులకి అలవాటు పడ్డవారిలో మెదడు, నాడీ మండలం దెబ్బతిని మానసిక వ్యాధులు వస్తాయి.

మెదడుకు బలమైన గాయం తగిలినా, మెదడువాపు వ్యాధి, మెదడులో కంతులు వచ్చినా మానసిక వ్యాధి లక్షణాలు కలుగుతాయి. మూర్ఛవ్యాధి ఉన్నవారు కూడా మానసిక రోగులుగా మారే ప్రమాదం ఉంది.

వ్యక్తిత్వం లోపం వల్ల జీవితంలో ఒడుదుడుకులకి తట్టుకోలేక కొందరు మానసిక రోగులవుతారు. ఆఘాతంగాలు కొందరిని మెంటల్‌గా మారుస్తాయి.

మానసిక వ్యాధి వస్తే తగ్గదా ?

మానసిక వ్యాధి అంటే 'పిచ్చి' ఒక్కటే అనే అపోహ ఉంది మానసిక వ్యాధులు కొన్ని వందలు ఉన్నాయి. 'పిచ్చి' అనేది వాటిల్లో ఒకటి మాత్రమే శరీరానికి జబ్బులెలా వస్తాయో మనసుకు కూడా అలాగే జబ్బులు వస్తాయి.

మానసిక వ్యాధికి మందులేదనే అపోహ ఎందరిలోనో ఉంది. అది అపోహ తప్ప నిజం కాదు. మందుల ద్వారా శారీరక వ్యాధులను ఎలా నయం చేసుకుంటున్నామో మానసిక వ్యాధులని కూడా అలాగే పూర్తిగా నయం చేసుకోవచ్చు. మళ్ళీ పూర్తి మామూలు మనిషి కావచ్చు శారీరక వ్యాధిని ముదరపెట్టేసుకున్న తరువాత కొన్ని సందర్భాలలో ఎలా పూర్తిగా తగ్గకపోవచ్చో, అదే విధంగా ముదిరిన కొన్ని మానసిక వ్యాధులు పూర్తిగా తగ్గకపోవచ్చు. అందుకని శారీరక వ్యాధి అయినా, మానసిక వ్యాధి అయినా మొదటి దశలోనే పూర్తి చికిత్స పొందడం మంచిది.

మానసిక వ్యాధులలో రకాలు

మానసిక వ్యాధులు ముఖ్యంగా రెండు రకాలు.

1. న్యూరోసిస్ 2. సైకోసిస్.

న్యూరోసిస్ :- న్యూరోసిస్ చిన్న తరహా మానసిక వ్యాధి. న్యూరోసిస్ ఉన్నవారికి అనవసరమైన ఆందోళన, భయం, కంగారు, నిద్రపట్టకపోవడం, ఏకాగ్రత లోపం, అతి ఆలోచన, జ్ఞాపకశక్తి తగ్గడం, నిరాశ, నిస్పృహ, దిగులు, విచారం, చిన్న విషయాలకే చలించిపోవడం, చేసిన పనినే మళ్ళీ మళ్ళీ చేయడం, దయ్యంపట్టినట్లు ప్రవర్తించడం, పూనకం రావడం వంటి లక్షణాలు ఉంటాయి.

సైకోసిస్ :- 'సైకోసిస్' అనేది తీవ్రమైన మానసిక రోగం. వింతగా మాట్లాడటం, అరవశం, తనలో తాను నవ్వుకోవడం, గొణుక్కోవడం, అర్థంపర్థంలేని అనుమానాలు, మందు పెట్టారనో, చేతబడి చేశారనో, తనకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారనో అనుమానించడం, ఆత్మహత్యకు ప్రయత్నించడం 'సైకోసిస్' లేని ప్రధాన లక్షణాలు.

మానసిక వ్యాధులు పై రెండే కాకుండా ఇంకా కొన్ని ఉన్నాయి.

పర్సనాలిటీ డిజార్డర్ : పర్సనాలిటీ డిజార్డర్ మానసిక వ్యాధులలో ఒకటి. పర్సనాలిటీ డిజార్డర్ ఉన్నవారు చిన్న వయస్సులోనే అతిగా అబద్ధాలాడటం, దొంగతనాలు చేయడం, బడి ఎగ్గొట్టడం, ఇల్లు వదిలి పారిపోవడం, నేరాలు చేయడం ఉంటాయి.

మత్తు మందుల అలవాటు : మత్తు మందులకు, మద్యానికి అలవాటుపడడం, వాటిని మానలేకపోవడం కూడా ఒక విధమైన మానసిక వ్యాధే.

చిన్నపిల్లల్లో మానసిక వైపరీత్యం :- చిన్నపిల్లల్లో కొన్ని మానసిక వ్యాధులు వుంటాయి. నిద్రలో మూత్రవిసర్జన చేయడం, నిద్రలో మాట్లాడడం, నిద్రలో లేచి నడవడం, నత్తిగా మాట్లాడటం, తెలివితేటలు తక్కువ ఉండటం, అల్లరి అతిగా చేయడం, పెద్దల మాటకి ఎదురు తిరగడం వంటివి చిన్నపిల్లల మానసిక వ్యాధి లక్షణాలు.

చాలామంది మానసిక వ్యాధులని దయ్యం పట్టిందనో, గాలి ఆవహించిందనో, చేతబడి అయిందనో భూతవైద్యుల చుట్టూ తిరుగుతూ

ఉంటారు. గాలి, దయ్యం, భూతం, చేతబడి అనేవి లేనేలేవు. ఏ వ్యక్తి అయినా అసాధారణంగా ప్రవర్తిస్తూ వుంటే మానసిక వ్యాధి వచ్చిందని వెంటనే సైకియాట్రిస్టుని సంప్రదించాలి. మానసిక చికిత్స పొందాలి.

'సైకో'లో ఎటువంటి లక్షణాలు ఉంటాయి ?

'సైకోసిస్' మానసిక వ్యాధి ఉన్న వ్యక్తిని "సైకోటిక్" అని, 'సైకోపాత్' అనీ, 'సైకో' అనీ అంటూ వుంటారు.

సైకోలో వివేకం లోపిస్తుంది. ఏది నిజం ఏది అబద్ధం అని ఆలోచించే జ్ఞానం పోతుంది. రీజనింగ్ వుండదు. తన మనసులో కలిగిన ఆలోచననే నిజం అనుకుంటాడు. పైగా అతనికి రకరకాల భ్రమలు-భ్రాంతులు కలుగుతాయి. ఆ భ్రమలు-భ్రాంతులని నిజం అనుకుంటాడు.

సైకోలో కనబడే కొన్ని ప్రధానమైన తేడాలు.

1. ఆలోచనా విధానంలో లోపం :- వివేకం, విచక్షణ కోల్పోతాడు. ఆలోచనల్లో, చేతల్లో ఒకదానికొకటి పొంతన వుండదు. అర్థంపర్థం లేకుండా మాట్లాడతాడు. ఒక్కొక్కసారి తనకితెలియకుండానే తనలోతాను మాట్లాడుకుంటూ వుంటాడు, నవ్వుకుంటూ వుంటాడు.

2. డెల్యూజన్స్ :- అబద్ధాలని నిజంగా భావిస్తాడు. భార్య ఎవరితోనే సంబంధం పెట్టుకున్నట్లు, ఇంట్లోకి ఎవరో వచ్చి పెత్తనం చేస్తున్నట్లు, తనని చంపడానికి ప్రయత్నిస్తున్నట్లు, తన సన్నిహితులే తనకి హాని తలపెట్టినట్లు; తాగే నీటిలో, తినే ఆహారంలో విషం కలిపి పెట్టుతున్నట్లు- ఇలా అనుమానాలతో ఎంతో గందరగోళం సృష్టిస్తాడు తాను అనుకున్నవన్నీ నూటికి నూరుపాళ్లు నిజంగా భావిస్తాడు.

భ్రమలు :- చెవిలో ఏదో మాటలు వినబడుతున్నట్లు తన గురించే మాట్లాడుకుంటున్నట్లు ఏవేవో చెబుతాడు. ఎవరూ మాట్లాడకపోయినా మాట్లాడుతున్నట్లు తనకి వినబడుతున్న మాటలు చెబుతాడు అలాగే అక్కడ ఏమీ లేకపోయినా రకరకాల వాసనలు వస్తున్నట్లు, చికాకుపరుస్తున్నట్లు బాధపడతాడు. అలాగే శరీరంమీద జెర్రులు ప్రాకుతున్నట్లు, మంటలు మండిపోతున్నట్లు గోలపెడతాడు.

ఇల్యూజన్స్ :- రజ్జు సర్ప భ్రాంతి అన్నట్లు ఒకదానికొకటి భ్రాంతి పొంది నానా హైరానాపడతాడు. నానా గోల చేస్తాడు.

రిమోట్ కంట్రోలు :- ఎక్కడో దూరప్రాంతాల నుంచి, సుదూర గ్రహాలనుంచి తన ఆలోచనలని ఎవరో పసిగట్టేస్తున్నట్లు, రిమోట్ కంట్రోలుతో తనని కంట్రోలు చేస్తున్నట్లు గోలచేస్తాడు.

డిజ్ ఓరెంటేషన్ :- తాను ఎక్కడ ఉన్నదీ, టైం ఎంతైనదీ, పగలు-రాత్రి అనేది చెప్పలేని స్థితికూడా ఏర్పడుతుంది. పైగా ఒకటి కొకటి అనుకోవడం ఉంటుంది.

ఎమ్నేషియా :- మతిమరుపు కలుగుతుంది తన సన్నిహితులని కూడా గుర్తించలేని స్థితి, జ్ఞాపకం తెచ్చుకోలేనిస్థితి ఉంటుంది.

సైకోలు మామూలు మనుష్యుల మధ్యే వుంటారా ?

పైన చెప్పిన సైకోసిస్ లక్షణాలు ప్రతీ సైకోటిక్ వ్యక్తిలోనూ ఉండాలని లేదు. సైకోసిస్ కలిగిన మొదటిదశలో కేవలం డెల్యూజన్స్ వుండవచ్చు. అనుమానం జబ్బు ఏదో ఒక విషయంలోనే ఉండవచ్చు. సాధారణంగా "అనుమానం" అనేది భార్యమీద సెక్సు విషయంలో అధికంగా వుంటుంది. అలాగే స్త్రీ అయితే భర్తమీద ఉంటుంది.

సైకో మొదట్లో ఏదో ఒక విషయంలోనే విలక్షణంగా ఉండి తక్కిన విషయాల్లో మామూలుగా ఉంటాడు. తక్కినవారిలో పెద్దమనిషి లాగా ఉంటాడు. అందుకని అతను 'అనుమానం రోగం'(డెల్యూజన్స్)తో చెప్పిన విషయాలని మొదట్లో నిజమేనని తక్కినవారు నమ్మేస్తారు. అసలు వాళ్ళు అదంతా అబద్ధమని నెత్తి నోరు మొత్తుకున్నా ఆ 'పెద్ద మనిషి' అబద్ధం ఎందుకు చెబుతాడని అంటారు. తొండముదిరి ఊసరవెల్లి అయినట్లు అసలు రూపం పయటపడినప్పుడుగాని ఇతరులకి తెలిసిరాదు. అందులోనూ బాగా తెలివితేటలు ఉన్నవారు సైకోలుగా మారినప్పుడు 'మేధావి'గా అంతుపట్టని విషయాలని, మామూలు మనుష్యుల మేధస్సుకి అర్థంకాని విషయాలని మాట్లాడుతున్నాడని అనుకునేవారూ ఉన్నారు.

'సైకోసిస్'లో రకాలు ఉన్నాయా ?

'సైకోసిస్'లో వ్యక్తిత్వం విలక్షణంగా మారుతుంది అతనిధోరణి వాస్తవికతకు సంబంధం లేకుండా మారుతుంది. భ్రమలు-భ్రాంతులు నిజాలుగా భావింపబడతాయి.

సైకోసిస్ తరగతిలో ఈ క్రింది మానసిక వ్యాధులు వస్తాయి.

1] స్కిజోఫ్రినియా : ఈ వ్యాధి చిన్న వయస్సులోనే మొదలవ వచ్చు. ఈ వ్యాధికి మొదటి దశలోనే చికిత్స జరగకపో తే పూర్తిగా పిచ్చి వాళ్ళుగా మారే ప్రమాదం ఉంది.

2] డిప్రస్సివ్ సైక్రోసిస్.

3] మానిక్ డిప్రెన్సివ్ సైకోసిస్ :- ఈ వ్యాధి వున్నవారు కొంతకాలం అతిగా మాట్లాడటం, ఉషారుగా వుండటం, మరికొంతకాలం దిగులుగా మారడం వుంటుంది.

4] ఆర్గానిక్ సైకోసిస్ :- మెదడులో వచ్చిన మార్పులవల్ల కలిగే మానసిక వ్యాధి.

5] వ్యాధులు వచ్చి తగ్గిన తరువాత సైకోసిస్ :- మెదడువాపు వ్యాధి, న్యూమోనియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చిన తరువాత వచ్చే మానసిక వ్యాధి.

6] కాన్పు తరువాత సైకోసిస్ :- కొందరు స్త్రీలు కాన్పుతరువాత పిచ్చివాళ్ళలాగా ప్రవర్తిస్తారు.

7] సెనైల్ సైకోసిస్ :- వృద్ధాప్యంలో వచ్చే మానసిక వ్యాధి.

8] టాక్సిక్ సైకోసిస్ :- కొన్ని వ్యాధులు, మందుల, రసాయన కాల వల్ల శరీరంలో విషఫలితాలు ఏర్పడి వచ్చే మానసిక వ్యాధి.

9] ట్రామాటిక్ సైకోసిస్ :- తలకి దెబ్బతగిలిన తరువాత వచ్చే మానసిక వ్యాధి.

పై తరగతులకి చెందిన మానసిక వ్యాధుల్లో వ్యక్తి మెంటల్‌గా ప్రవర్తిస్తాడు.

మెంటల్ వస్తే తగ్గదా ?

కొన్ని మెంటల్ జబ్బులు తాత్కాలికమే. అవి రావడానికి మూల కారణాన్ని గుర్తించి దాని నివారణకి కృషిచేసి మానసిక చికిత్స చేస్తే వ్యక్తి పూర్తిగా మామూలు అయిపోతాడు.

స్కిజోఫ్రినియా, పారనాయిడ్ సైకోసిస్ (అనుమానం జబ్బు), మానిక్ డిప్రస్సివ్ సైకోసిస్ వంటి వ్యాధుల్లో మొదటి దశలోనే చికిత్స

చేస్తే వ్యాధి పూర్తిగా తగ్గుతుంది. మొదట్లో ముదిరిన తరువాత వ్యక్తి పూర్తిగా మామూలు అవడం కష్టం. అయినప్పటికీ మానసిక చికిత్సలతో చాలావరకు నార్మల్ చేయవచ్చు.

సైకోలకి చికిత్స ఎంతకాలం చేయాలి ?

రియాక్టివ్ సైకోసిస్, పోస్ట్ ఇన్ఫెక్షన్ సైకోసిస్, పోస్ట్‌పార్టమ్ సైకోసిస్, టాక్సిక్ సైకోసిస్ వంటి మానసిక వ్యాధుల్లో కొద్దిరోజులు లేదా కొద్దిమాసాలు చికిత్స చాలు. దానితో వ్యక్తి పూర్తిగా మారిపోతాడు.

స్కిజోఫ్రినియా, మేనియా, మానిక్ డిప్రెస్సివ్ సైకోసిస్, డిప్రెస్సివ్ సైకోసిస్ వంటి కేసుల్లో కొన్ని నెలలపాటు మందులు వాడవలసి ఉంటాయి. కొందరికి 2-3 సంవత్సరాలపాటు వాడవలసి ఉంటుంది.

రక్తపోటు, మధుమేహం వచ్చినవారు జీవితాంతం మందు బిళ్ళలు ఎలా వేసుకోవలసి ఉంటుందో కొందరు సైకోలు పిచ్చి తిరగబెట్టకుండా ఎల్లప్పటికీ మందు వాడవలసి ఉంటుంది. అయితే ఎల్లప్పటికీ మందులు వాడవలసి రావడం కొద్ది మందిలోనే.

తల్లితండ్రులకి పిచ్చి ఉండి పిల్లలకి కూడా పిచ్చి వచ్చినపుడు తక్కిన వారి కంటె వీరు ఎక్కువ కాలం మందులు వాడవలసి ఉంటుంది.

సైకో మందులు వేసుకోకపోతే ఏం చేయాలి ?

బలవంతంగా పట్టుకుపోయి మానసిక చికిత్సాలయంలో చేర్చి మామూలు అయ్యేవరకు మందులు వాడవలసిందే. అనుమానం జబ్బు ఉన్నవారు వైకి అంతా బాగుంటారు కనుక మాటవినరు. మందువాడరు-డాక్టరు దగ్గరికి రారు. ఇటువంటి వారి విషయంలో మందులు వాడడం కష్టమైన పనే. కాని డాక్టరుని సంప్రదించి డాక్టరు చెప్పినట్లు చేయాలి. సైకోలకి కూడా మొట్లో కొంత రీజనింగు ఉంటుంది. అందుకని భార్యగాని, బంధువులుగాని తన ప్రవర్తనలో మార్పు వస్తూందని చెప్పినప్పుడు ముందుగానే ఆ వ్యక్తి డాక్టరుని సంప్రదిస్తే బాగుపడటం ఉంటుంది. అకస్మాత్తుగా సైకోసిస్ ముంచుకొస్తే ఎవరూ ఏమి చేయలేరు గాని నిదానంగా మానసిక వ్యాధి కలుగుతున్నప్పుడు మొదట్లోనే డాక్టరుని సంప్రదిస్తే చక్కని ఫలితం ఉంటుంది. ఒక వ్యక్తిలో తేడా కనబడు

తున్నప్పుడు అతనికి ఆఫీసులో పని ఎక్కువై అలా ఉన్నాడనో, ఆర్థిక ఇబ్బందులచల్ల, ఇతర సమస్యలవల్లో అలా అవుతున్నాడని తక్కినవారు భరిస్తూ ఊరుకుంటారు. కాని అది సరైన పద్ధతి కాదు. మానసికంగా మార్పు వచ్చినప్పుడు వెంటనే డాక్టరుని సంప్రదించాలి. దానితో రాబోయే ఉపద్రవాన్ని ముందుగా అరికట్టవచ్చు.

అనుమానం జబ్బు పురుషులలోనేనా, స్త్రీలలో కూడా ఉంటుందా ?

అనుమానం జబ్బు ఒక స్థాయిలో స్త్రీ పురుష రిద్దరిలోనూ ఉంటుంది. మానసిక వ్యాధులు స్త్రీ పురుషులిద్దరికీ కలుగుతాయి. స్త్రీ అయినా, పురుషుడైనా చికిత్స ఒకే విధంగా ఉంటుంది.

సైకోకి చికిత్స ఏమిటి ?

చిన్నతరహా మానసిక వ్యాధిని 'న్యూరోసిస్' అంటారని ముందుగా తెలుసుకున్నాం. ఈ వ్యాధి చాలా వరకు ట్రాంక్విలైజర్స్, హిప్నోటిక్స్‌తో తగ్గిపోతుంది.

మందులు :- సైకోసిస్ ఉన్నవారికి యాంటి సైకోటిక్ మందులు వాడాలి. ఈ మందులు బిళ్లలు, ఇంజక్షన్ల రూపంలో ఉంటాయి.

ఇ సి టి :- సైకోసిస్ ఎక్కువ ఉన్నవారికి ఇ.సి.టి. (ఎలక్ట్రో కన్వల్సివ్ ట్రీట్‌మెంట్) చేస్తారు. ఇ.సి.టి.నే వాడుకలో కరెంటు పెట్టడంగా వ్యవహరిస్తారు. కరెంటు చికిత్స అంటే డైరెక్టుగా కరెంటు తగిలిస్తారనే భయం ఉంది. దానివల్ల కొందరు ఇ.సి.టి.కి అభ్యంతరం చెబుతారు. ఇ.సి.టి.లో డైరెక్టుగా కరెంటు పెట్టరు. మామూలు కరెంటుని వేరే రెగ్యులేటరుతో కంట్రోలు చేసి 70-120 ఓల్టు మాత్రమే ఇస్తారు. పైగా కరెంటు షాక్ 0.4-0.6 సెకండ్లుపాటే ఇస్తారు. అందుకని ఇ.సి.టి. గురించి భయం అనవసరం. ఇ.సి.టి వల్ల రోగి త్వరగా కోలుకుంటాడు.

ఇ.సి.టి. అన్ని రకాల మానసిక వ్యాధులకి అవసరంలేదు. ప్రత్యేకంగా కొన్ని మానసిక వ్యాధుల్లోనే అవసరం అవుతుంది. ముఖ్యంగా స్కిజోఫ్రినియా, మానిక్ డిప్రస్సివ్ సైకోటిక్ పరిస్థితుల్లోనే అవసరమవుతుంది.

వ్యక్తిగత శ్రద్ధ :- సైనోసిస్‌కి మందులు ఇ.సి.టి.తో చికిత్స చేసిన తరువాత అతనిలో కొంత వివేకం వస్తుంది. అప్పుడు ఆలోచనా ధోరణిని సరిదిద్దడానికి కొంత కృషి చేస్తాడు. దానితో ఆ వ్యక్తి తన ఆలోచనల్లోని తప్పుని సరిదిద్దుకోవడానికి ఆస్కారం కలుగుతుంది. ఈ రకంగా ఇండివిడ్యువల్ కౌన్సిలింగ్ తోడ్పడుతుంది.

గ్రూప్ కౌన్సిలింగ్ : సైకోని మార్చడానికి గ్రూప్ కౌన్సిలింగ్ కూడా కొంత తోడ్పడుతుంది. చికిత్స ద్వారా కొంత కోలుకున్న మానసిక రోగులని కొందరిని గ్రూప్‌గా చేర్చి వారితో ముచ్చటించినట్లయితే, వాళ్ళ వాళ్ళ అనుభవాలు, వాళ్ళ ధోరణులు చెప్పుకున్నట్లయితే తప్పు సరిదిద్దు కోవడానికి, రీజనింగు తెచ్చిపెట్టుకోవడానికి కొంత వీలు అవుతుంది.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ :- మానసిక రోగి వున్న కుటుంబ సభ్యులు ఆ వ్యక్తిని ఎలా చూడవలసిందీ, అతను మారడానికి ఎటువంటి కుటుంబ వాతావరణం నెలకొల్పవలసిందీ తెలియజేయడానికే ఫ్యామిలీ కౌన్సిలింగు కుటుంబ వాతావరణం సహృదయంతోనూ, సహనంతోనూ ఉంటే మానసిక రోగి త్వరగా కోలుకోవడానికి వీలు అవుతుంది. అదే కాక మానసిక రోగి వల్ల ఇటువంటి ప్రమాదాలు కలగవచ్చు. తీసుకో వలసిన జాగ్రత్త లేమిటో వివరించడమవుతుంది. కొందరు మానసిక రోగాలు కారణం లేకుండా ఆత్మహత్య చేసుకుంటారు. మరికొందరు అకస్మాత్తుగా హింసా ప్రవృత్తితో విజృంభిస్తారు. వీటిని వివరించి తీసు కోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తారు. అలాగే క్రమం తప్పకుండా చేయవలసిన చికిత్స వివరిస్తారు.

వివేకంతో వ్యవహరించండి

మానసిక వ్యాధికి గాలి, దయ్యం, భూతం, చేతబడి అని భావించక సరైన మానసిక చికిత్స చేయించండి.

మానసికరోగి వ్యాధి మొదటి దశలోనే కుటుంబసభ్యులు, మిత్రులు తన ప్రవర్తనలో మార్పు కనబడుతోందని హెచ్చరిస్తే త్రోసిపుచ్చక వెంటనే సైకియాట్రిస్టుని సంప్రదించాలి.

పరిణామం

డా॥ సమరం

నవభారత్ బుక్ హౌస్